



KANCHARLA

# మనసులో మాట

సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 216: శనివారం 4 ఏప్రిల్ 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు30:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




## భారత నౌకాదళానికి మరో బలం

- అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం
- విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- స్టెల్త్ సాంకేతికతతో రూపొందిన నూతన ఫ్రిగేట్
- బ్రహ్మోస్, బరాక్-8 క్షిపణులతో సన్నద్ధం
- స్వదేశీ సాంకేతికతకు మరింత బలం
- అణు నిరోధక శక్తిలో భారత్‌కు మరో అడుగు

4



## కువైట్ చమురుశుద్ధి కర్మాగారంపై దాడి

- డ్రోన్లతో విరుచుకు పడ్డ ఇరాన్

4



## అలసత్వం వద్దు.. మార్పు రావాలి

- రేపటిలోగా అంచనాలు ఇవ్వాల్సిందే!
- ఇరిగేషన్ అధికారుల తీరుపై నిమ్మల ఆగ్రహం
- సీఈలతో వీడియో కాన్ఫరెన్స్‌లో హెచ్చరిక

2

రాష్ట్రంలోని సాగునీటి కాలువల నిర్వహణ, పూడికతీత పనుల అంచనాల తయారీలో అధికారుల అలసత్వంపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## పెండింగ్ పనుల్లో వేగం పెంచండి

- ఢిల్లీలో కేంద్ర రవాణా శాఖ కార్యదర్శితో భేటీ
- రాష్ట్ర జాతీయ రహదారుల పనులపై సమీక్ష

2

# దేశానికి ఫ్యూచర్ సిటీ అమరావతి

### వైసీపీ నాశనం చేస్తే -మేం శాసనం చేశాం

- దేశమంతా మద్దతిస్తే వైసీపీ ఒక్కటే వ్యతిరేకించింది
- పార్లమెంటులో చేసిన చట్టాన్నీ గౌరవించరా?
- వైసీపీకి రాష్ట్ర ప్రజలు, వారి ప్రయోజనాలంటే లెక్కలేదు
- ఇక అమరావతిని ఎవరూ మార్చలేరు,కదల్చలేరు
- మీడియా సమావేశంలో సీఎంచంద్రబాబు నాయుడు



**అమరావతి, ఏప్రిల్ 3 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి దేశంలోని అన్ని రాజకీయ పార్టీల మద్దతు లభించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు వైసీపీ మినహా అన్ని పార్టీలు అనుకూలంగా ఓటు వేసినట్లు పేర్కొన్నారు. దేశంలోని అన్ని పార్టీలు ఒక వైపు నిలిస్తే, వైసీపీ మాత్రం రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడుతూ, రాష్ట్రపతి ఆమోదం అనంతరం అమరావతికి పూర్తి స్థాయి చట్టబద్ధత లభిస్తుందని చెప్పారు.

మిగతా 2 లో



## పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు

మాజీమంత్రి పేర్ని నానిపై పోలీస్ కేసు

.. వివరాలు 2లో

## ఎమ్మెల్యే అరవింద్‌పై సీఎం సీరియస్

- పార్టీ పరువుకు భంగం కలిగిస్తే సహించమని హెచ్చరిక
- ఎస్పీ కార్యాలయంలో బైఠాయింపుపై ఆగ్రహం
- భవిష్యత్తులో జాగ్రత్తగా ఉంటానన్న అరవింద్ బాబు

పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పార్టీ పరువుకు భంగం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎస్పీ కార్యాలయంలో బైఠాయించడం ఎంతమాత్రం సహించరాని విషయమని అరవింద బాబుకు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే పార్టీ తరపున తీవ్ర చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు.



2




## ఆపదలో ప్రాణదాత 108

- మూడు నెలల్లో 9,183 మంది గుండెపోటు బాధితులకు పునర్జన్మ!
- కాలంతో పోటీపడి ప్రాణాలు కాపాడుతున్న అత్యవసర సేవలు..
- ఏపీలో భవ్య హెల్త్ సర్వీసెస్ రికార్డు


2

## నేటి నుంచి ధాన్యం కొనుగోళ్లు



- రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాలు
- వెల్లడించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల

2






## ఏపీలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు

- ఏపీఎస్పీడీసీఎల్‌లో 69 మంది ఉద్యోగుల తొలగింపు
- సీఎండీ శివశంకర్ లోతేటి కఠిన చర్యలు

.. వివరాలు 3లో

## అమరావతికి సొంత చిరునామా

త్వరలో రాజధానికి సరికొత్త పిన్ కోడ్!

అధికారిక గుర్తింపు దిశగా తపాలా శాఖ అడుగులు..

జనరల్ పోస్ట్ ఆఫీస్ నిర్మాణానికి భూమి సేకరణ



.. వివరాలు 2లో

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అలసత్వం వద్దు.. మార్పు రావాలి

### ఇరిగేషన్ అధికారుల తీరుపై మంత్రి నిమ్మల ఆగ్రహం

**అమరావతి, ఏప్రిల్3 (మనసులో మాట):** రాష్ట్రంలోని సాగునీటి కాలువల నిర్వహణ, పూడికతీత పనుల అంచనాల తయారీలో అధికారుల అలసత్వంపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చీఫ్ ఇంజనీర్లతో (సిఈలు) నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, అధికారులు తమ పాత పద్ధతులను మార్చుకోవాలని హెచ్చరించారు. నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క తొలగింపు మరియు పూడికతీత పనులకు సంబంధించి మార్చి 25వ తేదీలోపే అంచనాలు పంపాలని ఆదేశించినా, ఇంకా కొందరు అధికారులు నిర్లక్ష్యం వహించడంపై మంత్రి మండిపడ్డారు. కాలువల్లో మట్టి పూడిక తీత వంటి పనులు చేయడానికి ఏప్రిల్, మే నెలలు మాత్రమే అనువైన సమయమని మంత్రి గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో జూన్ నెలలో అనుమతులు ఇచ్చేవారని, పనులు మొదలవ్వగానే కాలువలకు నీళ్లు వదలడం వల్ల పనులు సగంలోనే ఆగిపోయేవారని ఆయన విమర్శించారు. దీనివల్ల ఆయకట్టు చివరన ఉన్న పొలాలకు సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని, అందుకే ముందుగానే అంచనాలు రూపొందించి ఆర్థిక శాఖ అనుమతులు పొందితే, సీజన్ మొదలయ్యేలోగా పనులు పూర్తి చేయవచ్చని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో, నియోజకవర్గాల వారీగా పనుల అంచనాలను ఆదివారం సాయంత్రం లోగా కచ్చితంగా పంపాలని సీఈలను మంత్రి ఆదేశించారు. గడువులోగా నివేదికలు సమర్పించని అధికారులు సోమవారం అమరావతి సచివాలయానికి స్వయంగా వచ్చి సంజాయిషీ ఇచ్చుకోవాల్సి ఉంటుందని ఆయన కఠిన హెచ్చరికలు జారీ చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీస నిర్వహణ పనులను కూడా పట్టించుకోలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అత్యవసర నిధులు విడుదల చేసి రైతులకు అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి, నాణ్యతతో కూడిన పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

## పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు



### మాజీమంత్రి పేర్ని నానిపై పోలీస్ కేసు

**మచిలీపట్నం, ఏప్రిల్ 3:** మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నానిపై చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. గురువారం మచిలీపట్నం కొబ్బరి తోటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత ఘటన నేపథ్యంలో పోలీసులపై మాజీ మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేశారు. చిలకలపూడి సీఐ పరమేశ్వరరావును బాడీ షేమింగ్ చేస్తూ అవమానించారు. అంతేకాకుండా పోలీసులను బెదిరించారు. పోలీసుల పట్ల మాజీ మంత్రి వ్యవహరించిన తీరుపై కృష్ణా జిల్లా పోలీస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పోలీస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో పేర్ని నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్న మచిలీపట్నం కొబ్బరితోటలో అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై స్పందించిన పేర్ని నాని పోలీసులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎవ్వరినీ వదలమని, తమ ప్రభుత్వం వచ్చాక అంతు చూస్తామంటూ పోలీసులను ఉద్దేశించి పేర్ని నాని వ్యాఖ్యలు చేశారు.

## అమరావతికి సొంత చిరునామా

### త్వరలో రాజధానికి సరికొత్త పిన్ కోడ్!

### అధికారిక గుర్తింపు దిశగా తపాలా శాఖ అడుగులు..

### జనరల్ పోస్ట్ ఆఫీస్ నిర్మాణానికి భూమి సేకరణ

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించే ప్రక్రియ వేగవంతమైంది. పార్లమెంటులో రాజధాని బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో, అమరావతి నూతన రాజధానికి త్వరలోనే సరికొత్త పిన్ కోడ్‌ను కేటాయించనున్నట్లు భారత తపాలా శాఖ వెల్లడించింది. దీనివల్ల అమరావతికి ఒక ప్రత్యేక భౌగోళిక, పరిపాలనాపరమైన చిరునామా లభించనుంది. అడ్వకేట్ మరియు సామాజిక కార్యకర్త వి. రమేశ్ చంద్ర వర్మ దాఖలు చేసిన ఫిర్యాదుపై తపాలా శాఖ సానుకూలంగా స్పందిస్తూ శుక్రవారం ఈ వివరాలను వెల్లడించింది. రాజధాని ప్రాంతంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన జనరల్ పోస్ట్ ఆఫీస్ నిర్మాణానికి ఇప్పటికే భూమిని సేకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ జీపీఓ నిర్మాణం పూర్తయిన వెంటనే, సర్కిల్ కార్యాలయ అనుమతితో ప్రత్యేక పిన్ కోడ్‌ను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఆధార్, పాస్‌పోర్ట్ సేవలు మరియు ఇతర అధికారిక కార్యకలాపాల కోసం ప్రత్యేక పిన్ కోడ్ అవసరమన్న రమేశ్ చంద్ర వర్మ సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని పోస్టల్ శాఖ స్పష్టం చేసింది. ఈ కొత్త కోడ్ అందుబాటులోకి వచ్చే వరకు ప్రస్తుతం ఉన్న సబ్-ఆఫీసుల ద్వారానే తపాలా సేవలు కొనసాగుతాయని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ) బిల్లు - 2026 నేపథ్యంలో, రాజధానికి చట్టబద్ధతతో పాటు ఇలాంటి అధికారిక గుర్తింపులు లభించడం రైతులకు, ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని అడ్వకేట్ రమేశ్ చంద్ర వర్మ హర్షం వ్యక్తం చేశారు. ఇది పాలనా సౌలభ్యంతో పాటు అమరావతి బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.



# దేశానికి ఫ్యూచర్ సిటీ అమరావతి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పార్లమెంట్‌లోని అన్ని పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ సహకరించారని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఏర్పడిన పరిస్థితులను గుర్తుచేసిన సీఎం, రాజధాని లేకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. విజయవాడలో తాత్కాలికంగా కార్యకలాపాలు ప్రారంభించి, అనంతరం అమరావతిని రాజధానిగా ఎంపిక చేసినట్లు చెప్పారు. శివరామకృష్ణన్ కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని, భౌగోళికంగా అనుకూలమైన ప్రాంతాన్ని రాజధానిగా నిర్ణయించామని వివరించారు. రైతుల భాగస్వామ్యంతో ల్యాండ్ పూలింగ్ విధానంలో సుమారు 34 వేల ఎకరాలు సమీకరించామని, ప్రభుత్వ భూములతో కలిపి 54 వేల ఎకరాలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. భూములు ఇచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు, వార్షిక భత్యం వంటి ప్రయోజనాలు కల్పించామని చెప్పారు. సింగపూర్ సహకారంతో ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ రూపొందించామని, అమరావతిని ఆధునిక నగరంగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన సీఎం, అమరావతి అభివృద్ధిని అడ్డుకునేందుకు అనేక కుట్రలు జరిగాయని ఆరోపించారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో గందరగోళం సృష్టించారని, ప్రపంచ బ్యాంకు సహకారాన్ని కూడా దెబ్బతీశారని అన్నారు. అయినప్పటికీ ప్రజలు ఆ ప్రయత్నాలను తిరస్కరించి



తిరిగి తమ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం రాజధానిలో సుమారు రూ.56 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, 2028 నాటికి ప్రధాన నిర్మాణాలు పూర్తయ్యే అవకాశముందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతి దేశానికి గర్వకారణంగా నిలిచే ఫ్యూచర్ సిటీగా అవతరిస్తుందని, విద్య, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారుతుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో అమరావతి కీలక పాత్ర పోషిస్తుందని, 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యానికి ఇది చోదకశక్తిగా ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఆర్థిక ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించారు. "అమరావతి అజేయం, శాశ్వతం. దీనిని ఎవరూ మార్చలేరు, కదల్చలేరు. ఇది ప్రజల రాజధాని" అని సీఎం ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు పార్లమెంటు ఉభయ సభల్లోనూ అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందటంపై ముఖ్యమంత్రికి మీడియా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వారికి మిఠాయిలు పంచి సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## పెండింగ్ పనుల్లో వేగం పెంచండి

### ఢిల్లీలో కేంద్ర రవాణా శాఖ కార్యదర్శితో భేటీ.. రాష్ట్రంలోని జాతీయ రహదారుల పనుల పురోగతిపై సమీక్ష

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** కేంద్ర రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి వీ ఉమాశంకర్‌ను రాష్ట్ర ఆర్ అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్ అండ్‌బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు కూడా పాల్గొన్నారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి, విస్తరణ పనులు, పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి జాతీయ రహదారులు కీలకమని, పనులను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కర్నూలు జిల్లాలోని బనగానపల్లి పట్టణంలో ప్రస్తుతం ఉన్న 2 లేన్ల రహదారిని రూ.60 కోట్ల వ్యయంతో 4 లేన్ల రహదారిగా విస్తరించే ప్రతిపాదనకు ఆమోదం తెలపాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు అమలైతే ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వాణిజ్య కార్యకలాపాలు కూడా పెరుగుతాయని వివరించారు. జాతీయ రహదారుల అభివృద్ధి పనుల్లో ఎదురవుతున్న సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ కమిటీ పనిచేస్తూ పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తోందని చెప్పారు. ఇక కొత్త ప్రతిపాదనలకు అనుమతులు, పెండింగ్ సమస్యల పరిష్కారంపై కేంద్ర కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన అన్ని అంశాల్లో కేంద్రం సహకారం అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేటి నుంచి ధాన్యం కొనుగోళ్లు

### రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాలు

### వెల్లడించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల

కాకినాడ, ఏప్రిల్ 3: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది.. నేటి నుంచి రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలియజేశారు.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,917 కొనుగోలు కేంద్రాల ద్వారా సుమారు 23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు పక్రియను సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇక, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. రైతులు తమ పంటకు సరైన ధర పొందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ధాన్యం నిల్వ మరియు రవాణా విషయంలో కూడా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేసింది. మొత్తం 5.40 కోట్ల గోతాలను సిద్ధం చేసినట్లు, గోతాల కొరత రాకుండా మిల్లర్లతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలిపారు. అలాగే ధాన్యం రవాణా కోసం 17,200 లారీలను జీపీఎస్ సదుపాయంతో సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మొత్తంగా, ఈసారి రబీ ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా జరిగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు ..

## ప్రాణదాత 108

### 3 నెలల్లో 9,183 మంది గుండెపోటు బాధితులకు పునర్జన్మ!

### కాలంతో పోటీపడి ప్రాణాలు కాపాడుతున్న అత్యవసర సేవలు

### ఏపీలో భవ్య హెల్త్ సర్వీసెస్ రికార్డు

**అమరావతి, విశాఖపట్నం, ఏప్రిల్ 3:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భవ్య హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 108 అత్యవసర సేవలు ఆపదలో ఉన్నవారికి నిజమైన ప్రాణదాతగా నిలుస్తున్నాయి. అత్యంత ప్రమాదకరమైన గుండెపోటు (ఝుతీఽఱఝుఎ జుఎవతీస్త్రవఅఎఱవం) కేసుల్లో కాలంతో పోటీపడి స్పందిస్తున్న ఈ సేవలు, గత మూడు నెలల కాలంలోనే ఏకంగా 9,183 మంది బాధితులను మృత్యువు అంచున నుంచి కాపాడటం విశేషం. 108 అంబులెన్స్ సేవలు కేవలం రవాణా వ్యవస్థ మాత్రమే కాకుండా, అత్యాధునిక వైద్య పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బందితో కూడిన 'మొబైల్ ఎమర్జెన్సీ యూనిట్'గా మారి ప్రజలకు భరోసానిస్తున్నాయి. గుండెపోటు వచ్చిన మొదటి గంటను వైద్యశాస్త్రంలో 'గోల్డెన్ అవర్'గా పరిగణిస్తారు. ఈ కీలక సమయంలో 108 సిబ్బంది వేగంగా స్పందించి, ఘటనా స్థలానికి చేరుకుని అంబులెన్స్‌లోనే ప్రాథమిక చికిత్స అందించడం ద్వారా మరణాల రేటును గణనీయంగా తగ్గిస్తున్నారు. శిక్షణ పొందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ (జుమీం) రోగికి ఆక్సిజన్ అందించడం, సీపీఆర్ (బ్రూ=) చేయడం, రక్తపోటును నియంత్రించడం వంటి అత్యవసర చర్యలను ఆసుపత్రికి చేరకముందే ప్రారంభిస్తున్నారు. ప్రైవేట్ అంబులెన్స్‌లు కేవలం రవాణాకే పరిమితమైతే, కూటమి ప్రభుత్వంలో 108 సేవలు 24/7 వైద్య పర్యవేక్షణతో పూర్తిస్థాయి వైద్య సేవలను అందిస్తున్నాయి. అంబులెన్స్‌లలో అమర్చిన డోమ్ కెమెరాల ద్వారా ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ లోని వైద్యులు (జు=బ్రూ) రోగి పరిస్థితిని ప్రత్యక్షంగా గమనిస్తూ, క్షేత్రస్థాయిలోని సిబ్బందికి తగిన సూచనలు ఇస్తున్నారు. ఈ సాంకేతికత వల్ల అత్యవసర పరిస్థితుల్లో సరైన నిర్ణయాలు తీసుకోవడం సాధ్యమవుతోంది. కేవలం గుండెపోటు బాధితులే కాకుండా, అత్యవసర ప్రసూతి సేవల్లోనూ 108 సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆసుపత్రికి వెళ్లేలోపే ప్రసవం అనివార్యమైన క్లిష్ట పరిస్థితుల్లోనూ ఈఎంటీలు అంబులెన్స్‌లోనే సురక్షితంగా డెలివరీ నిర్వహిస్తూ తల్లీబిడ్డల ప్రాణాలను కాపాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు సమర్థవంతమైన కాల్ సెంటర్ వ్యవస్థతో సమన్వయం చేసుకుంటూ 108 సేవలు రికార్డు స్థాయి స్పందనను కనబరుస్తున్నాయి. ఛాతీలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి గుండెపోటు లక్షణాలు కనిపించిన వెంటనే ప్రజలు ఆలస్యం చేయకుండా ఉచితంగా అందుబాటులో ఉన్న 108 నంబర్‌కు కాల్ చేయాలని మీడియా సమన్వయకర్త విజ్ఞప్తి చేశారు. సమయానికి తీసుకునే నిర్ణయం ఒక నిండు ప్రాణాన్ని కాపాడగలదని, ఈ సేవలను ప్రజలు నిరభ్యంతరంగా వినియోగించుకోవాలని కోరారు.

## అలసత్వం వద్దు.. మార్పు రావాలి

### రేపటిలోగా అంచనాలు ఇవ్వాల్సిందే!

### ఇరిగేషన్ అధికారుల తీరుపై మంత్రి నిమ్మల ఆగ్రహం

### సీఈలతో వీడియో కాన్ఫరెన్స్‌లో రామానాయుడు హెచ్చరిక

**అమరావతి, ఏప్రిల్3 (మనసులో మాట):** రాష్ట్రంలోని సాగునీటి కాలువల నిర్వహణ, పూడికతీత పనుల అంచనాల తయారీలో అధికారుల అలసత్వంపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చీఫ్ ఇంజనీర్లతో (సిఈలు) నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, అధికారులు తమ పాత పద్ధతులను మార్చుకోవాలని హెచ్చరించారు. నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క తొలగింపు మరియు పూడికతీత పనులకు సంబంధించి మార్చి 25వ తేదీలోపే అంచనాలు పంపాలని ఆదేశించినా, ఇంకా కొందరు అధికారులు నిర్లక్ష్యం వహించడంపై మంత్రి మండిపడ్డారు. కాలువల్లో మట్టి పూడిక తీత వంటి పనులు చేయడానికి ఏప్రిల్, మే నెలలు మాత్రమే అనువైన సమయమని మంత్రి గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో జూన్ నెలలో అనుమతులు ఇచ్చేవారని, పనులు మొదలవ్వగానే కాలువలకు నీళ్లు వదలడం వల్ల పనులు సగంలోనే ఆగిపోయేవారని ఆయన విమర్శించారు. దీనివల్ల ఆయకట్టు చివరన ఉన్న పొలాలకు సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని, అందుకే ముందుగానే అంచనాలు రూపొందించి ఆర్థిక శాఖ అనుమతులు పొందితే, సీజన్ మొదలయ్యేలోగా పనులు పూర్తి చేయవచ్చని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో, నియోజకవర్గాల వారీగా పనుల అంచనాలను ఆదివారం సాయంత్రం లోగా కచ్చితంగా పంపాలని సీఈలను మంత్రి ఆదేశించారు. గడువులోగా నివేదికలు సమర్పించని అధికారులు సోమవారం అమరావతి సచివాలయానికి స్వయంగా వచ్చి సంజాయిషీ ఇచ్చుకోవాల్సి ఉంటుందని ఆయన



కఠిన హెచ్చరికలు జారీ చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీస నిర్వహణ పనులను కూడా పట్టించుకోలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అత్యవసర నిధులు విడుదల చేసి రైతులకు అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి, నాణ్యతతో కూడిన పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.



# ఎమ్మెల్యే అరవింద్ బాబుపై సీఎం సీరియస్

**పార్టీ కార్యాలయంలో చర్చించిన అధ్యక్షుడు పల్లా**

**అమరావతి, ఏప్రిల్ 3:** పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద బాబుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పార్టీ పరువుకు భంగం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇటీవల తాను చెప్పిన వ్యక్తికి లీగల్ అడ్వైజర్ పోస్ట్ ఇవ్వలేదని అరవింద బాబు హల్ చల్ చేశారు. ఏకంగా పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ విషయం కాస్తా పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది. ఎమ్మెల్యేతో మాట్లాడాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి అరవింద బాబును పల్లా శ్రీనివాసరావు పిలిపించారు. ఎస్పీ కార్యాలయంలో బైఠాయించడంపై వివరణ కోరారు. ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారని.. ఇది ఎంతమాత్రం సహించరాని విషయమని అరవింద బాబుకు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. లీగల్ అడ్వైజర్ నియామకం జరగకపోతే పార్టీ జిల్లా అధ్యక్షుడు, రీజనల్ కోఆర్డినేటర్ లేదా తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. అంతేకాని ఇలా పార్టీ పరువుపోయేలా ప్రవర్తించడం ఏంటని నిలదీశారు. సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో బైఠాయించడం, పార్టీ పరువుకు భంగం కలిగించే ప్రయత్నాలను ఖండించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే పార్టీ తరఫున తీవ్ర చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే అరవింద బాబు హామీ ఇచ్చారు.

# తవణంపల్లిలో దారుణ ఘటన

**యువకుడిని హత్యచేసి చెరువుల పడేసిన దుండగులు**

**చిత్తూరు, ఏప్రిల్ 3 :** చిత్తూరు జిల్లాలోని తవణంపల్లి మండలంలో దారుణ ఘటన వెలుగుచూసింది. మొదలపల్లి గ్రామానికి చెందిన లవ కుమార్ (28) అనే యువకుడిని గుర్తు తెలియని దుండగులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని సమీప చెరువులో పడేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికుల సమాచారం ప్రకారం.. లవకుమార్ గత కొంత కాలంగా అమర్ రాజా కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అతడిని హతమార్చి, మృతదేహాన్ని సమీపంలోని చెరువులో పడేశారు. చెరువులో మృతదేహం తేలడాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పాత కక్షల వల్ల ఈ హత్య జరిగిందా? లేక మరేదైనా కారణం ఉందా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించిన పోలీసులు, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# బైక్‌ను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

**ముగ్గురు యువకుల దుర్మరణం**



**అనకాపల్లి, ఏప్రిల్ 3:** అనకాపల్లి జిల్లాలో అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఎలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం జంక్షన్ వద్ద రాత్రి 12 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనాన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు అనకాపల్లికి తరలిస్తుండగా చనిపోయారు. మృతి చెందిన ముగ్గురు యువకులు ఎలమంచిలి మండలం పురుషోత్తపురం గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. మృతులు బంగారు నాని(24), గోవిందు (25), పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన బంగారి దుర్గాప్రసాద్(16)గా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు పెయింటింగ్ పనులు చేసుకోగా, మరో యువకుడు చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువకుల మృతి సమాచారాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

**ఎన్టీఆర్ జిల్లా, ఏప్రిల్ 3:** తిరువూరు రూరల్ మండలం లక్ష్మీపురం జాతీయ రహదారిపై ఈరోజు(శుక్రవారం) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్‌పై ఉన్న ఐదుగురు మైనర్లను గుర్తు తెలియని లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. క్యాటరింగ్ పని నిమిత్తం మైనర్లు నూజివీడు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. పల్సర్ బైక్‌పై ఐదుగురు మైనర్లు ప్రయాణించారు. లక్ష్మీపురంలో ఒకర్ని ఇంటి వద్ద దింపేందుకు ఎన్‌హెచ్ 216హెచ్ వద్ద బైక్ దిగిన వెంటనే ప్రమాదం జరిగింది. రహదారిపై ఉన్న వీరిని గుర్తు తెలియని లారీ వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నక్కా ఈశ్వర్(16), మోదుగు సన్నీ(17) అనే ఇద్దరు మైనర్లు స్పాట్‌లోనే చనిపోయారు. ఇద్దరి మృతదేహాలు ఛిద్రంగా మారడంతో స్థానికంగా భయానక వాతావరణం నెలకొంది. మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అవగా.. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వెంటనే వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులు దైదా వెంకటేశ్వరరావు (16), ధారావతు రామ్ చరణ్ (17), బాలమర్తి చరణ్ తేజ్(17)గా గుర్తించారు. వీరిలో చరణ్ తేజ్ పరిస్థితి విషమంగా ఉండటంతో అత్యవసర చికిత్స కోసం విజయవాడకు తరలించారు.

# నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు

- ఏపీఎస్‌పీడీసీఎల్‌లో 69 మంది ఉద్యోగుల తొలగింపు
- ఐటీఐ అర్హత లేకుండానే షిఫ్ట్ ఆపరేటర్ పోస్టులు
- విచారణలో బట్టబయలైన నకిలీ ధ్రువపత్రాల మోసం
- సీఎండీ శివశంకర్ లోతేటి కఠిన చర్యలు



**అమరావతి, ఏప్రిల్ 3(మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ సదర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్‌పీడీసీఎల్)లో నకిలీ ధ్రువపత్రాల కలకలం రేగింది. అర్హత లేకపోయినా అక్రమ మార్గాల్లో షిఫ్ట్ ఆపరేటర్లుగా కొలువులు పొందిన 69 మందిని విధుల్లో నుంచి తొలగిస్తూ ఉన్నతాధికారులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఐటీఐ (ఎలక్ట్రీషియన్) కోర్సు పూర్తి చేయకపోయినా, చేసినట్లుగా తప్పుడు సర్టిఫికెట్లు సృష్టించి విధుల్లో చేరినట్లు విచారణలో తేలింది. దీంతో ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి వీరిని తక్షణమే తొలగించాలని సంబంధిత అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ శాఖ వంటి అత్యంత ప్రమాదకరమైన రంగంలో సాంకేతిక పరిజ్ఞానం లేని వారు నకిలీ పత్రాలతో చేరడం వల్ల క్షేత్రస్థాయిలో ప్రాణాపాయం జరిగే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు. గత కొంతకాలంగా వీరి విద్యార్హతలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చేపట్టిన అంతర్గత విచారణలో షాకింగ్ నిజాలు వెలుగుచూశాయి. పక్కా ప్రణాళికతో దొంగ సర్టిఫికెట్లు తయారు చేయించి వీరంతా కొలువులు సాధించినట్లు నిర్ధారించారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తున్న తరుణంలో ఈ ఉదంతం బయటపడటం శాఖలో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో అత్యధికంగా కడప జిల్లాకు చెందిన వారు ఉండటం గమనార్హం. కడప జిల్లాకు చెందిన వారు 38 మంది, కర్నూలు జిల్లాకు చెందిన వారు 16 మంది, చిత్తూరు జిల్లాకు చెందిన వారు 4 మంది, నెల్లూరు జిల్లాకు చెందిన వారు 4 మంది, తిరుపతి జిల్లాకు చెందిన వారు 3 మంది, అనంతపురం జిల్లాకు చెందిన వారు 3 మంది, అన్నమయ్య జిల్లాకు చెందిన వారు ఒకరు.. మొత్తం 69 మందిపై వేటు వేయడం ద్వారా అక్రమాలకు తావులేదని అధికారులు సంకేతాలు పంపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సీఎండీ కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది అంతా విధిగా మీసేవ కేంద్రాల ద్వారా పోలీస్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ సమర్పించాలని ఆదేశించారు. క్రిమినల్ రికార్డులు ఉన్నా, తప్పుడు సమాచారం ఇచ్చినా సహించేది లేదని హెచ్చరించారు. అక్రమ మార్గాల్లో కొలువులు పొందిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసే దిశగా కూడా అడుగులు పడుతున్నాయి. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై కూడా నిఘా పెంచారు.

# అమరావతిపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

- జగన్ మానసిక పరిస్థితిపై ఆందోళన
- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 3:** అమరావతిపై జగన్ మాట్లాడిన మాటలు చూస్తే ఆయన మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అమరావతిపై జగన్‌లా ఇన్ని ప్రకటనలు చేసిన వ్యక్తి ప్రపంచంలో మరెవరూ ఉండరంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. మతిస్థిమితలం లేని వ్యక్తిలా ఆయన మాటలు ఉన్నాయని అన్నారు. పరస్పర విరుద్ధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో అమరావతి రాజధాని బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వివిధ సందర్భాల్లో రాజధాని గురించి మాట్లాడిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే విడుదల చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా అమరావతిని అంగీకరించారని.. గెలిచిన తర్వాత మూడు రాజధానులు అన్నారని గంటా శ్రీనివాస్ తెలిపారు. అమరావతి తీర్మానంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి కూడా హాజరు కాలేదన్నారు. పార్లమెంట్‌లో అమరావతికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక పార్టీ వైసీపీ అని తెలిపారు. మొన్నటి వరకు ఉత్తరాంధ్ర అన్న జగన్.. ఇప్పుడు మావిగన్ అని అంటున్నారని అన్నారు. మాజీ సీఎంకు ఏ అంశంపైనా ఒక స్థిరమైన అభిప్రాయం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. వైసీపీకి 151 సీట్ల నుంచి 11 సీట్లకు ప్రజలు తీర్పు ఇచ్చినా జగన్ మారడం లేదన్నారు ఎమ్మెల్యే. ఏప్రిల్ 15వ తేదీ లోపు గూగుల్ శంకుస్థాపన చేయొచ్చని వెల్లడించారు. అమరావతి కలల రాజధానిని సాధించుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం అమరావతి ప్రజలను ఎన్ని ఇబ్బందులు పెట్టిందో అంతా చూశారన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో జగన్ రాజధాని అమరావతిని ఇంచు కూడా కదపలేరని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# అమరావతికి కాదు.. ఆ బిల్లుకే మా వ్యతిరేకత

**ఎంపీ వైవీ సుబ్బారెడ్డి స్పష్టీకరణ**

**రాజ్యసభలో మా గొంతు నొక్కారు**

**స్క్వేర్ ఫీట్‌కు రూ. 14 వేల ఖర్చుతో ప్రజాధనం లూటీ!**



**న్యూఢిల్లీ:** రాజధాని అమరావతికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని, అయితే ప్రస్తుతం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లులోని నిబంధనలను మాత్రమే తాము వ్యతిరేకిస్తున్నామని ఆ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా తమ పార్టీ ఎంపీల గొంతు నొక్కే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. తమకు కేటాయించిన సమయం కంటే తక్కువ ఇచ్చి, మైక్ కట్ చేయడంపై రాజ్యసభ చైర్మన్‌కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. రాజ్యసభలో తమకు ఏడుగురు ఎంపీలు ఉన్నారని, నిబంధనల ప్రకారం 20 నిమిషాల సమయం ఇవ్వాల్సి ఉండగా కేవలం 5 నిమిషాలు మాత్రమే ఇచ్చారని వైవీ సుబ్బారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. తమకంటే తక్కువ మంది ఎంపీలున్న బీఆర్‌ఎస్, టీడీపీ వంటి పార్టీలకు ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఆయన తప్పుబట్టారు. తాము చెప్పదలచుకున్న అంశాలను పూర్తిస్థాయిలో వివరించనీయలేదని, దీనిపై ఉపరాష్ట్రపతి సానుకూలంగా స్పందించి తమ మిగిలిన ప్రసంగాన్ని రికార్డుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. రాజధాని నిర్మాణం పేరుతో అమరావతిలో భారీ ఎత్తున అవినీతి, దోపిడీ జరుగుతోందని వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా స్క్వేర్ ఫీట్ నిర్మాణానికి రూ. 14 వేలు ఖర్చు చేయడం ప్రజాధనాన్ని లూటీ చేయడమేనని విమర్శించారు. 29 వేల మంది రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తారో బిల్లులో స్పష్టత ఇవ్వాలని తాము డిమాండ్ చేశామన్నారు. అలాగే, రాజ్యసభ నిబంధనలకు విరుద్ధంగా గ్యాలరీలో ఉన్న టీడీపీ నేతలను టీవీల్లో చూపించడం, వారి ఫోటోలు పత్రికల్లో రావడంపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. రాజధాని అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఈ అక్రమాలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# పోలీసులు తీరు దారుణం

**అక్రమ కూల్చివేతలు అడ్డుకుంటే కేసులా**

**మాజీమంత్రి పేర్నినాని ఘాటు విమర్శలు**

**మచిలీపట్నం, ఏప్రిల్ 3:** మచిలీపట్నం కొబ్బరితోటలో అక్రమ నిర్మాణాల కూల్చివేత ఘటనలో పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కారణంగా రాష్ట్ర మాజీ మంత్రి పేర్ని నానిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. అయితే.. దీనిపై పేర్ని నాని స్పందించారు. గురువారం జరిగిన ఈ ఘటనపై జిల్లా పోలీస్ అధికార సంఘం అధినేత జయపాల్.. ప్రెస్‌మీట్లో మాట్లాడిన విధానాన్ని తప్పుబట్టారు. నిన్న జరిగిన సంఘటనకు సంబంధించిన వీడియోను చూసి జయపాల్ మాట్లాడిఉంటే బాగుండేది. అక్కడ జరిగిన సంఘటన ఏమిటి? ఆయన ప్రెస్ మీట్లో మాట్లాడిందేమిటి.? వైసీపీ తరఫున శాసనసభ ఎన్నికల్లో పోటీచేసిన వ్యక్తి పేర్ని కిట్టు. ఆయనతో పాటు కార్పొరేటర్లు వచ్చి అండగా నిలబడ్డారు. గత ప్రభుత్వంలో ఏ పేదవాని ఇంటినీ మేం కూల్చలేదు. కానీ మున్సిపల్ అధికారులు ఇప్పుడు కొబ్బరితోటలను కూల్చడం ప్రారంభించారు. గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని తెలిపారు.. బాగుంది. కానీ అక్కడ ఏం జరిగిందో జయపాల్ తెలుసుకోకుండా.. బాడీ షేమింగ్ చేశారని ఎలా మాట్లాడారు? అసలు ఆ సీఐని మేమెక్కడా ఉదహరించలేదు. ఆయన పేరుతో ఏమీ అనలేదు. అయినా ఏకవచనంతో మీరు మాట్లాడవచ్చా?' అని పేర్ని నాని ప్రశ్నించారు. నా మీద, నా కొడుకు మీద అక్రమ కేసులు కట్టారు. కేవలం పబ్లిసిటీ కోసం ఎవరు ఎదిగారు? ఎవరు ఆరాటపడుతున్నారు? జయపాల్.. నాకు రాజకీయ పబ్లిసిటీ దేనికి? నేను ప్రజలకోసం పోరాటంచేసే వ్యక్తిని? కొందరు పోలీసులు భయంలేకుండా తప్పులు చేస్తున్నారు. మీలా అందరూ మంచి వ్యక్తులు లేరు. పోలీస్ వ్యవస్థ మారింది. పోలీసులు మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తే అప్పుడు ప్రజలకు పోలీసులతో అవసరమేమీ ఉండదుగా.!' అని వ్యాఖ్యానించారు మాజీ మంత్రి. రెడ్‌బుక్ రాజ్యాంగం రాగానే పామర్రులో ఓ అధికారికి ఎందుకు పోస్టింగ్ ఇచ్చారని ప్రశ్నించిన ఆయన.. ఆ తర్వాత మళ్లీ నాలుగు జిల్లాల అవతలికి ఎందుకు పంపారన్నారు. పోలీస్ వ్యవస్థలో తప్పుచేసిన కొందరు అధికారులను ప్రశ్నించడం తప్పా అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు పేర్ని నాని. మంత్రి కొల్లు రవీంద్ర ఎన్నోసార్లు పోలీస్ అధికారులను తిట్టారుగా.? అప్పుడీ పోలీస్ జిల్లాధ్యక్షుడికి(జయపాల్‌ను ఉద్దేశించి) కనపించలేదా.? మరప్పుడెందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. 'పోలీసులు సుదీర్ఘ కాలం పనిచేస్తారు. కానీ ఎక్కడా ఎక్కువ కాలం ఉండరు. పవిత్రమైన యూనిఫామ్ వెనుక తప్పుచేసే అధికారిని మాత్రమే మేం ప్రశ్నించాం. అంతేతప్ప నేనెప్పుడూ ఏ పోలీస్ అధికారినీ ఉద్దేశపూర్వకంగా అనలేదు. తప్పుచేసే వ్యక్తులను నిలదీయడం మీ దృష్టిలో తప్పా?' అని చెప్పుకొచ్చారు.



సంపాదకీయం

# ట్రంప్‌కు జ్ఞానోదయం అయ్యేనా?

పిల్లికి చెలగాటం.. ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఇప్పుడు అమెరికా, ఇరాన్‌ల యుద్ధం తయారయ్యింది. ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..ఇరాన్ కోలుకోలేకుండా చేయడమే లక్ష్యంగా ట్రంప్ మూర్ఖంగా ముందుకు సాగుతున్నారు. ట్రంపం ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ఇంటాబయటా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇకముందు ప్రపంచంలో ఇంధన కొరత తీవ్ర రూపం దాల్చడం ఖాయంగా కనిపిస్తుంది. ఇంధన కొరత అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనిగురించి ట్రంప్‌కు పెద్దగా బెంగ లేదు. ప్రజలు ఏమయితే ఏమిటన్న ధోరణిలో ఆయన యుద్ధాన్ని ప్రేరేపించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏమి జరిగినా అది మన ఇంట్లో పొయ్యిలో పిల్లి లేవాలా వద్దా అన్నంత ప్రభావం చూపుతోంది. ఇప్పటికే మనదేశంలో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. ఇలాగే యుద్ధం కొనసాగితే దాని ప్రభావం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేం.ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టి ఇరాన్÷-ను దెబ్బతీసినందుకు గాను ఇరాన్ కూడా గట్టిగానే ఎదురిస్తోంది. అంతు చూస్తామని అమెరికాను హెచ్చరి స్తోంది. తమకు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా మీద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నాడంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కింపులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్ తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే సేఫ్ ప్యాసేజ్ లభించింది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పడంలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హర్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు మిత్ర దేశాల వత్తాసు లభించడం లేదు. ఇరాన్ వార్ కారణంగా ఖతార్ ఎల్ఎన్జి ఎగుమతులకు 5 ఏళ్ల పాటు దారి దొరికే పరిస్థితి లేదని తేలిపోయింది. ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మానవ రహిత కార్యాచరణగా సాగుతోంది. కేవలం ఆయా దేశాల మౌలిక వనరుల విచ్ఛిత్తి పైనే దాడిగా చెప్పుకోవాలి. నెల రోజులుగా జరుగుతున్న యుద్ధాన్ని విశ్లేషిస్తున్న వారెవరైనా ఈ యుద్ధం ఆగేందుకు దారి లేదని, ఆపేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని వారి వైఖరులే స్పష్టపరుస్తున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు హిందూ మహా సముద్రానికి విస్తరించాయి. అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం డిగో గారియాను ఇరాన్ లక్ష్యం చేసుకోవడంతో అమెరికాలో కలవరం బయలుదేరింది. ఇరాన్ వద్ద ఇలాంటి శక్తివం తమైన బాంబులున్నట్లు అంచనా వేయడంలో అమెరికా దాదాపు విఫలమైనట్లే. ఇప్పుడు అమెరికా ఆత్మరక్షణలో పడిపోయింది. అయినా ట్రంప్ తన అహంకారాన్ని వీడడం లేదు. యురేనియం శుద్ధి చేసే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, అలాగే బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యం కూడా లేకుండా చేసి తాము విజయం సాధించినట్లేనని ఈ మధ్యనే ఇజ్రాయిల్ ప్రధ్రాని బెంజి మెన్ నెతన్యాహు ఒక సందర్భంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర తయారీ వరకు వెళ్లకుండా చేయడమే తమ అంతిమ లక్ష్య మని అమెరికా ఇజ్రాయిల్ ప్రకటించుకున్నాయి. అదే నిజమైతే ఇప్పుడు వాళు ్ళ ఆ దిశగా విజయం సాధించినట్లే. ఇజ్రాయిల్ లక్ష్యం అదే అయినప్పుడు మరికొంత కాలం యుద్ధాన్ని సాగతీయడం ఉభయులకూ, ఈ ప్రపంచానికీ మంచిది కాదు. టెహ్రాన్‌పై అమెరికా- ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు. అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశవ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. అమెరికా-ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడులను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా అమెరికాను ఎదిరించే సాహసం ఇరాన్ చేస్తోంది. ఇది అమెరికాకు ముఖ్యంగా ట్రంప్‌కు గుణపాఠం కావాలి.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం

- అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం
- విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



**విశాఖపట్నం, ఏప్రిల్ 3:** భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ (ఎనిటతిజీని ఔజీలా) వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా



పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు. 149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు. ఇందులో నిశ్శబ్ద ఫిరంగులతో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది.అరిదమన్ అనేది ఒక పదం కాదని.. ఒక శక్తి అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. భారత్ మూడో స్వదేశీ అణు సబ్‌మెరైన్ అరిదమన్ అని తెలిపారు. దీంతో సముద్ర ఆధారిత అణు నిరోధకశక్తి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పని చేస్తున్న నావెల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లెబోరేటరీ (ఎన్ఎస్‌టీఎల్)ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అందులోని కావిటేషన్ టన్నెల్‌కు సైతం ఆయన శంకుస్థాపన చేశారు. 2016లో ఐఎన్ఎస్ అరిహంత్, 2024 ఆగస్టులో ఐఎన్ఎస్ అరిఘాట్‌ల సరసన తాజాగా ఐఎన్ఎస్ అరిదమన్ చేరింది. అరిదమన్ చేరికతో.. అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాములను సొంతంగా నిర్మించి, నిర్వహిస్తున్న అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వంటి ఎంపిక చేసిన దేశాల క్లబ్‌లో భారత్ చేరింది. ఈ జలాంతర్గాములు శుత్రువుల కంటపడకుండా నెలల తరబడి సముద్రగర్భంలో ఉంటాయి. శత్రు దేశాల నుంచి అణు దాడి జరిగితే.. సముద్రం లోపలి నుంచే దీటుగా ఇవి బదులిస్తాయి.

# కువైట్ చమురుశుద్ధి కర్మాగారంపై దాడి

- డ్రోన్లతో విరుచుకు పడ్డ ఇరాన్
- పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ ప్రకటన



**కువైట్ సిటీ, ఏప్రిల్ 3:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. శుక్రవారం కువైట్‌లోని ప్రధాన చమురుశుద్ధి కర్మాగారం మీనా అల్-అహ్మదిపై ఇరాన్ డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ఆ ప్రాంతంలో భారీఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రకటించింది. మంటలు అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొంది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారాల్లో మీనా అల్-అహ్మది ఒకటి. కువైట్ చమురు ఉత్పత్తికి ఇది చాలా కీలకం. మీనా అల్-అహ్మది కర్మాగారం నుంచి రోజుకు 3,46,000 బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తారు. దాదాపు లక్షల బ్యారెళ్ల మేర డీజిల్, ఇతర శుద్ధి చేసిన ఇంధనాలను ఆసియా, యూరప్‌లోని మార్కెట్లకు ఎగుమతి చేస్తూ.. ప్రభుత్వానికి కీలకమైన ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఈ కర్మాగారం లేకపోతే అక్కడ ఉత్పత్తి అయ్యే చమురును శుద్ధి చేయలేక బావులను మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఇక్కడినుంచి భారత్‌తో సహా ఇతర ప్రపంచదేశాలు చమురు దిగుమతి చేసుకుంటాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం భారత్.. కువైట్ నుంచి చమురు దిగుమతులు నిలిపివేసింది. జాతీయ ఆయిల్ కంపెనీపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ శుక్రవారం పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. ఉదయం మినా అల్-అహ్మదీ ర్గి÷నైరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పోరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది. ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయని బహ్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది.

# రెండో ఎఫ్-35ను కూల్చేశాం: ఇరాన్

## అమెరికా ఆధునిక యుద్ధవిమానంపై సంచలన ప్రకటన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** అమెరికా వాయుసేనకు చెందిన అత్యాధునిక ఎఫ్-35 యుద్ధవిమానాన్ని తమ గగనతలంలో కూల్చేశామని ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. తాజా ఘటనతో తమ చేతిలో కూలిన ఎఫ్-35ల సంఖ్య రెండుకు చేరిందని వెల్లడించింది. ఈ ఘటనలో విమానం పైలట్ తీవ్రంగా గాయపడినట్లు, అతడు ప్రాణాలతో బయటపడే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు ఇరాన్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ ప్రకటనపై యూఎస్‌సెంట్రల్ కమాండ్‌నుంచి ఎలాంటి అధికారిక ధ్రువీకరణ రాలేదు. ఇరాన్ చేసిన ఈ ప్రకటన నిజమైతే అమెరికాకు ఇది పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది. ప్రపంచంలో అత్యంత ఆధునిక యుద్ధవిమానాల్లో ఒకటైన ఎఫ్-35 లైటినింగ్2 తొలిసారి ప్రత్యక్ష యుద్ధంలో శత్రువుల దాడికి గురైనట్టు భావిస్తున్నారు. ఈ స్టెల్త్ యుద్ధవిమానం ఖరీదు 10 కోట్ల డాలర్లకు పైగా ఉంటుంది. స్టెల్త్ సాంకేతికత, అధునాతన సెన్సర్లు, నెట్‌వర్కింగ్ సామర్థ్యాలతో ఇది అమెరికా, దాని మిత్రదేశాల వాయుసేనకు కీలక భాగంగా నిలిచింది. ప్రస్తుతం 19 దేశాలు ఈ యుద్ధవిమానాన్ని వినియోగిస్తున్నాయి.

### జపాన్‌కు తోమహాక్ క్షిపణుల సరఫరా ఆలస్యం

ఇదే సమయంలో జపాన్‌కు అమెరికా సరఫరా చేయాల్సిన తోమహాక్ క్షిపణుల డెలివరీ ఆలస్యమవుతున్నట్లు సమాచారం. వందల సంఖ్యలో క్షిపణుల కొనుగోలుకు గతంలో ఒప్పందం కుదిరినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో సరఫరా ప్రభావితమైందని తెలుస్తోంది. ఇరాన్‌తో ఉద్రిక్తతలు పెరగడంతో అమెరికా తన సైనిక వనరులను ఇతర అవసరాలకు మళ్లిస్తున్నందున ఈ ఆలస్యం జరుగుతున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు.

# మరో 3 రోజులు పార్లమెంట్

## 16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం

## మహిళా రిజర్వేషన్, ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లులపై చర్చ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16న ఉదయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించేందుకే సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే. కేరళం శాసనసభ ఎన్నికల ముందు ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహించింది. కేరళలో ఎన్నికల తరువాత పార్లమెంట్ తిరిగి సమావేశమవుతుంది. ఈ పరిస్థితుల్లో, ప్రత్యేక సమావేశంలో ఎఫ్‌సిఆర్ఎ బిల్లును కూడా ఆమోదిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలను ఎలా అమలు చేయాలన్న ప్రతిపక్షాల ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇంకా సమాధానం ఇవ్వలేదు. రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్షాల మద్దతు కూడా అవసరం. అయితే, అఖిలపక్ష సమావేశం నిర్వహించడానికి గానీ, ప్రతిపక్షాల సందేహాలకు వివరణ ఇవ్వడానికి గానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందన్న అనుమానం వ్యక్తమవుతోంది. లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెంపు, మహిళా రిజర్వేషన్ చట్టం సత్వర అమలు వంటి కీలక బిల్లుల కోసం మూడురోజుల పాటు సమావేశాలు కొనసాగే అవకాశాలున్నాయని, ఈ విషయాన్ని విపక్షాలకు ప్రభుత్వం తెలిపిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మహిళా రిజర్వేషన్ కోటా అమలు బిల్లుపై, జనగణనతో నియోజకవర్గాల పునర్విభజనకు ఉన్న లంకెను విడదీయడంపై విపక్షంతో ప్రభుత్వం లోపాయికారీ సంప్రదింపులు జరుపుతోందని తెలుస్తోంది. కేంద్ర సాయుధ పోలీసు దళాల (సీఏపీఎఫ్‌ల)కు ఒకే విధమైన ఉద్యోగ నిబంధనలు ఉండేందుకు ప్రతిపాదించిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభ ఆమోదించి పంపిన ఈ బిల్లును లోక్‌సభ కూడా మూజువాణి ఓటుతో ఆమోదించింది.




మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

శనివారం 4 ఏప్రిల్ 2026




# ముహూర్తం ఫిక్స్..!!




- నియోజకవర్గాల పునర్విభజననకు రఢీ
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశంకు కసరత్తు
- మూడురోజులు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు
- ఈ నెల 16 న మహిళా బిల్లు ప్రవేశపెట్టే యోచన
- వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్
- 16 తేదీలలో కొన్ని రాష్ట్రాలలో ఎన్నికలు
- ఓటర్ల ప్రభావితం చేసేందుకే ఎన్‌డిఏ ఎత్తుగడ
- కోడ్ ఉల్లంఘిస్తున్నారంటూ ఆరోపటణలు
- ఎట్టకేలకు 2026లోనే పునర్విభజన పూర్తి చేయాలని కేంద్రం





**అమరావతి, పొలిటికల్ బ్యూరో**
**(మనసులో మాట)**

ముహూర్తం ఫిక్స్ అయింది. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేస్తోంది.ఈ నెల 16 మారుతున్నాయి. పునర్విభజన కారణంగా దేశ వ్యాప్తంగా నియోజవర్గాల నైసర్గిక స్వరూపమే మారిపోనుంది. దేశంలో నియోజకవర్గాల పెంపుకు సంబంధించి గతంలోనే రాజ్యాంగ సవరణ జరిగింది. 2026లో నియోజకవర్గాలను పునర్విభజన చేస్తామని అప్పట్లో కేంద్రం వెల్లడించిన నేపథ్యంలో 2026లో దేశ వ్యాప్తంగా నియోజకవర్గాలను పెంచాలని నిర్ణయం తీసుకుంది. అది కూడా 50 శాతం పెంచాలని నిర్ణయం తీసుకోవడం ఎవరికి లాభమో..నష్టమో అర్ధం కావడంలేదు. ఇందులో భాగంగా దేశంలోని అన్నీ ప్రాంతాలను సమతుల్యం చేయాలన్న భావనతో ఇప్పుడున్న నియోజకవర్గాలకు తోడు మరో 50 శాతం పెంచాలని భావిస్తోంది. ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశంలో ఎక్కడ ఎక్కువ,తక్కువ కాకుండా సమతుల్యం పాటించాలని కేంద్రం భావిస్తోంది. ఇప్పుడు 548 లోక్ స్థానాలు 848 అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ 13, అసెంబ్లీ 87 స్థానాలు అధనంగా పెరుగుతున్నాయి. అంటే 263 అసెంబ్లీ స్థానాలు, 38 లోక్ స్థానాలు పెరుగుతున్నాయి. 2004లో గెలిచిన కాంగ్రెస్ 2009 లో మళ్ళీ గెలవాలన్న భావనతో 2006 నుంచే పునర్విభన ప్రక్రియను మొదలు పెట్టింది. 2009లో తమకు అనుకూలంగా ఉన్న నియోజకవర్గాలను మార్చిందన్న ఆరోపణలు ఉన్నాయి. మళ్ళీ రెండు దశాబ్దాల తరువాత జరుగుతోన్న పునర్విభజన ప్రక్రియ రాష్ట్రంలో మళ్ళీ జరుగుతోంది.

ఇదిఇలావుండగా, అమరావతికి చట్టబద్దత కోసం అన్నీపార్టీలు ఏకపై తీర్మాణం చేసిన నేపథ్యంలోనే మళ్ళీ పునర్విభనజపైన కూడా పార్లమెంట్ ఏకగ్రీవంగా చేయాలని భావిస్తున్నారు. దీనితో పాటుగా మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా ఆమోదం పొంది విధంగా కేంద్రం చర్యలు తీసుకుంటుంది.

**కేంద్ర ఎన్నికల కోడ్ ఉల్లగిస్తుందంటోన్న కాంగ్రెస్ :**

కావాలనే కేంద్రం ఈ నెల 16 వతేదీన మహిళా బిల్లు పెట్టాలని చూస్తుందని ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘించడమేనని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కొన్న రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఓటర్ల ప్రభావితం చేయాలన్న భావనతో ఎన్‌డిఏ కూటమి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెడుతుందని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. ఈ నేపథ్యంలో పార్టీమెంట్‌లో మహిళా బిల్లుపై వాటి వేడి చర్చ జరగనుంది.

**ఆత్రుతగా ఎదురు చూస్తున్న ఔత్సాహికులు:**

పునర్విభజన బిల్లును కేంద్ర ఎప్పుడు పార్లమెంట్‌లో ప్రవేశ పెడుతుందా..అన్న ఉత్సకతతో ఉన్న పోటీ చేయాలనుకున్న ఔత్సాహికులకు కేంద్రం ఈ 16 న పార్లమెంట్ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించగానే వారిలో ఉత్సాహం ఉరకలు వేస్తోంది. రాష్ట్రంతో ప్రధానంగా మూడు పార్టీలు బలంగా ఉన్నాయి. సుమారు 87 అసెంబ్లీ సీట్లు,13 పార్లమెంట్ సీట్లు పురుగతున్నాయి. దీంతో మూడు పార్టీలకు కలిపి ఒక్కొక్క సీటుకు అనేక మంది పోటీచేయాలని ఉబలాట పడుతున్నారు. అయితే సామాజిక సమీకరణాలతో పాటుగా అర్ధ,అంగ బలం ఉన్న నేతలను రంగంలోకి దించాలని పార్టీలు భావిస్తాయడంలో ఏ మాత్రం సందేహం లేదు. అదే విధంగా రిజర్వేషన్ ప్రాతికన ఎన్ని సీట్లు పెరగనున్నాయో అంచనా వేస్తున్నారు. మహిళలకు సుమారు 88 సీట్లు వెళ్ళే అవకాశం ఉంది. అయితే స్థానిక సంస్థలలో మహిళలను కేవలం సీటుకే పరిమితం చేసి భర్తలు ఏలుతుంటారు. కాని ఎమ్మెల్యేల విషయంలో కుదరదు. అసెంబ్లీలో వారే మాట్లాడాలి..ఇక్కడ భర్తలకు అవకాశం లేదు. కాబట్టి బాగా చదువుకున్న వారినే భరిలోకి దించాల్సిన అవసరం ఉంది.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# హిందూ వ్యతిరేకి జగన్

**హిందూ ఆధ్యాత్మికత ఉట్టిపడుతోందన్న ఆక్రోశం తోనే అమరావతి పేరు మార్చి మావిగన్ పెట్టాలంటూ పిచ్చి ప్రేలాపన**

----------------------------

## చంద్రబాబు లోకేష్ నేతృత్వంలో ఆంధ్రుల శాశ్వత రాజధానిగా అమరావతి నిర్మాణం

**అమరావతి , ఏప్రిల్ 3, (మనసులో మాట):** వైయస్సార్ పార్టీ అధ్యక్షులు పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్ ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రాష్ట్ర రాజధాని అమరావతి పేరును మార్చాలని సూచిస్తూ మావిగన్ అనే పేరును ప్రస్తావించడం రాజకీయ, సామాజిక వర్గాల్లో హాస్యాస్పద వ్యాక్యలు చర్చకు దారితీసిందంటూ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మీడియా వేదికగా ఆయన మాట్లాడుతూ హిందూ భావోద్వేగాలపై దాడిగా అభివర్ణించారు.అమరావతి అనేది కేవలం ఒక నగరపేరు కాదు. ఇది ఆధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన పవిత్రమైన పేరు. పురాణాల్లో దేవతల రాజధానిగా గుర్తింపు పొందిన ఈ పేరును వ్యంగ్యంగా మార్చాలని ప్రయత్నించడం బాధాకరం అని అన్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ప్రజల విశ్వాసాలకు ప్రతీకగా ఉన్న పేర్లను ఇలా తేలికగా తీసుకోవడం ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదని తెలిపారు.

ఇకపై ఆయన గతంలో చోటుచేసుకున్న కొన్ని ఘటనలను ప్రస్తావిస్తూ జగన్ ఆయన కుటుంబం హిందూ సంప్రదాయాల పట్ల గౌరవం చూపలేదనే విమర్శలు ముందుకు తెచ్చారు. తిరుమలలో వెంకటేశ్వర స్వామివారి ప్రసాదం తీసుకోకపోవడం, ఆయన సతీమణి స్వామివారి తీర్థాన్ని టిష్యూ పేపర్‌తో తుడుచుకున్న ఘటనల వంటి ఉదాహరణలను ప్రస్తావిస్తూ, ఇవన్నీ ప్రజల్లో అనుమానాలను కలిగించాయని పేర్కొన్నారు.ఇవి చిన్న విషయాలుగా కనిపించినా, కోట్లాది మంది భక్తుల భావోద్వేగాలకు సంబంధించిన అంశాలన్నారు. దేవాలయ ఆచారాలను గౌరవించకపోవడం, ఇప్పుడు అమరావతి వంటి పవిత్ర పేరును వ్యంగ్యంగా ప్రస్తావించడం ఈ సందర్భాలన్నీ జగన్ ఆయన కుటుంబంలో హిందూ ద్వేషాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయని నరహరి వ్యాఖ్యానించారు.

అమరావతి పేరు వెనుక ఉన్న ఆధ్యాత్మికతను వివరించిన ఆయన అమరావతి అంటే అమరుల నివాసం. ఇది దేవతల రాజధాని అనే భావనతో అనుసంధానమై ఉంది. ఇలాంటి పేరును మార్చాలని సూచించడం అనేది కేవలం రాజకీయ నిర్ణయం కాదు ఒక సంస్కృతిని తక్కువ చేసి చూపించే ప్రయత్నంగా కనిపిస్తోంది.అదేవిధంగా, ప్రజల విశ్వాసాలను గౌరవించడం ప్రతి ప్రజాప్రతినిధి కర్తవ్యమని, ముఖ్యంగా పెద్ద పదవుల్లో ఉన్న నాయకులు మాట్లాడే ప్రతి మాటకు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన సూచించారు. ప్రెస్‌మీట్‌లలో చేసే వ్యాఖ్యలు సమాజంపై ప్రభావం చూపుతాయి. అవి విభజనకు దారి తీసేలా కాకుండా ఐక్యతను పెంపొందించేలా ఉండాలి అంటూ విమర్శించారు. అమరావతి నిర్మాణం జరిగితే చంద్రబాబు నాయుడుకి లోకేష్ కి ఎనలేని కీర్తి లభిస్తుంది అన్న అక్కస్సుతోనే మొదటి నుంచి అమరావతి పై విషం కక్కుతూ జగన్ మోహన్ రెడ్డి పబ్బం గడుపుతున్నాడు ఆ అసూయతో కక్షగట్టి మొదటి నుంచి అమరావతికి వ్యతిరేకంగా కొన్ని వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులకు తూర్పా పట్టడం, అవహేళన చేయటం ప్రజాస్వామ్యంలో ఇటువంటి నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండడం దౌర్భాగ్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. తలకిందులుగా తపస్సు చేసిన ఆధునిక అభినవ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి నిర్మాత చంద్రబాబు చేతుల్లో యువనేత నారా లోకేష్ నేతృత్వంలో అద్భుతమైన ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణం కాబోతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లోక్ సభలో శాశ్వత రాజధానిగా అమరావతి ధర్మానానికి చట్టబద్ధత రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# క్రీస్తు బోధనలే మనకు మార్గదర్శకం

## ముళ్ళ కిరీటం ధరించి,సిలువ మోసిన ఎమ్మెల్యే అరవింద బాబు

**పల్నాడు, ఏప్రిల్ 3, (మనసులో మాట):** నరసరావుపేట:లోక రక్షకుడు యేసుక్రీస్తు త్యాగానికి ప్రతీకగా జరుపుకునే గుడ్ ఫ్రైడే వేడుకలు నరసరావుపేట పట్టణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. పట్టణంలోని 5వ వార్డు క్రిస్టియన్ పాలెం నందు క్రైస్తవ సోదరులు చేపట్టిన సిలువ యాత్రలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని,తలపై ముళ్ళ కిరీటాన్ని ధరించి,భుజంపై సిలువను మోసి తన భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే మానవాళి కోసం యేసుక్రీస్తు చేసిన అపారమైన త్యాగాలను



మనకు గుర్తుచేస్తుందని,లోక పాపాలను కడిగివేసేందుకు ఆయన మరణాన్ని సైతం చిరునవ్వుతో ఆహ్వానించారని కొనియాడారు. మన ప్రవర్తన ద్వారా క్రీస్తు త్యాగాన్ని గౌరవిస్తూ సమాజంలో ప్రేమ,శాంతి,దయను వ్యాప్తి చేయాలని,ఈ పవిత్రమైన రోజున క్రీస్తు బోధనలను స్మరిస్తూ ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు.క్రీస్తు చూపిన ప్రేమ మార్గం అందరికీ ఆదర్శనీయమని,తోటివారి పట్ల దయతో మెలగడమే దేవునికి ఇచ్చే నిజమైన గౌరవమని పేర్కొంటూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ మత పెద్దలు,విశ్వాసులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారమే లక్ష్యం

## - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, ఏప్రిల్ 3, (మనసులో మాట):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే గళ్ళా మాధవికి వివరించగా, వాటిని సంబంధిత శాఖలకు వెంటనే పంపించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రజలకు ఉపయోగకరంగా మారిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల అర్జీలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలకు వెంటనే స్పందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# శాశ్వత రాజధానిగా అమరావతి ఆమోదంపై ఆంధ్రుల హర్షం

## - రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు

**పల్నాడు, ఏప్రిల్ 3,( మనసులో మాట):** నరసరావుపేట:పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 కోట్ల ప్రజలు అమరావతి రాజధాని ఆమోదం పై చాలా ఆనందంగా ఉన్నారు.రాష్ట్ర విభజన జరిగిన తరువాత రాజధాని లేకపోవడం చాలా దురదృష్టకరం అని అన్నారు.నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని కోసం రైతుల దగ్గరకు వచ్చి అడగగా పూర్వికులు సంపాడించిన ఆస్తులను 34వేల ఎకరాలను 29వేల మంది రైతులు ఇచ్చారన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ



చేతులమీదుగా ప్రారంభించిన రాజధానిని మధ్యలో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏవిధంగా అధోగతి పాలుచేసాడో రాష్ట్రప్రజలందరికి తెలిసిందే,మన రాష్ట్రం కాదు ఇతర రాష్ట్రాలు,దేశాల ప్రజలు నివ్వెరపోవే విధంగా చేసిన దుర్మార్గడు జగన్మోహన్ రెడ్డి అని, మన కూటమి ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చాక మన రాజధానిని శాశ్వత రాధానిగా పార్లమెంట్,రాజ్యసభల్లో ఆమోదింపచేశారన్నారు. శాశ్వత రాజధానిగా ఆమోదం చేసాక జగన్మోహన్ రెడ్డి మావిగన్ అంటూ కొత్త పేర్లను సృష్టించిన వ్యక్తి ఇతను ఒక్కడే అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో అమరావతి ప్రపంచ స్థాయి రాజధాని దిశగా అడుగులు వేస్తుందని, ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పంతో వికసిత్ ఆంధ్రప్రదేశ్‌కు బలమైన పునాది ఏర్పడుతుందని గోనుగుంట్ల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి గొట్టిపాటి జనార్ధన్ బాబు, జిల్లా పార్టీ విభిన్న ప్రతిభావంతులు బాలరాజు, నాయకులు మందలపు వెంకటరత్నం, సుభాని పాల్గొన్నారు

# అమరావతి శాశ్వత రాజధాని తీర్మానం పై పిడుగురాళ్లలో భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ

**పల్నాడు ,ఏప్రిల్ 3 , (మనసులో మాట):** నవ్యాంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా పార్లమెంట్ ఉభయసభల్లో అమరావతి ఏ రాజధాని అని తీర్మానం చెయ్యడం కోట్లాది మంది ఆంధ్రుల కళ సాకారం అయ్యేలా కృషి చేసిన దేశ ప్రధాని నరేంద్రమోడీ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కూటమి నాయకులు కేక్ ని కట్ చేసి అమరావతి కి భూములు



ఇచ్చిన రైతులకు, పార్లమెంట్ సాక్షిగా ఉభయసభల్లో ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని అమరావతి అని మద్దత్తు తెలిపిన ప్రతీ ఒక్కరికి యరపతినేని ధన్యవాదములు తెలియజేయటం జరిగింది. "అమరావతి ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని" భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా రాజధానిని మార్చడానికి వీలు లేకుండా దీనికి చట్టబద్ధమైన హోదా కల్పించారు అని అమరావతి రైతుల త్యాగానికి ఇది ఒక చారిత్రాత్మక విజయం అని యరపతినేని తెలియజేసారు. అనంతరం అమరావతి రాజధాని కి తెలుగుదేశం కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు యరపతినేని ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు పిడుగురాళ్ల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉన్నశీ నాగమల్లికార్జునరావు. కూటమి నాయకులు, కార్యకర్తలు.



# ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పార్లమెంట్లో అమరావతి బిల్లు పాస్ కావడంపై హర్షం
- కేంద్రానికి, ప్రధాని మోదీకి, ఎంపీలకు మంత్రి సవిత ధన్యవాదాలు
- రాజధాని రైతులు, మహిళల త్యాగాలు వృథా కాలేదు
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి పరుగులు
- అమరావతికి పార్లమెంట్ ఆమోదంతో పనిచేయని జగన్ మైండ్
- మావిగన్ అంటూ పిచ్చి ప్రేలాపనలు
- ఇక జన్మలో జగన్ కు అధికారం కల్ల : మంత్రి సవిత
- పెనుకొండలో మంత్రి సవిత నేతృత్వంలో అంబరాన్నంటిన సంబరాలు

**పెనుకొండ/శ్రీసత్యసాయి, ఏప్రిల్ 3, (మనసులో మాట) :** పార్లమెంట్ లో అమరావతి బిల్లు పాస్ కావడంతో, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రపంచం మెచ్చుకోదగిన రాజధాని నిర్మాణం కాబోతోందని, స్వర్ణాంధ్రప్రదేశ్ కు బలమైన పునాదులు పడుతున్నాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వెలిబుచ్చారు. అమరావతి బిల్లుకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోడికి, కేంద్రమంత్రులు అమిత్ షాకు, నిర్మలా సీతారామన్ కు, పార్లమెంట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అమరావతికి పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, జగన్ మైండ్ పని చేయడం లేదన్నారు. నిన్నటి వరకూ మూడు ముక్కలాట ఆడిన జగన్ ... నేడు మావిగన్ అంటూ పిచ్చి ప్రేలాపన చేస్తున్నాడని మండిపడ్డారు. పిచ్చోడి చేతికి అధికారం ఇచ్చి ఏం జరిగిందో ప్రజలందరూ గమనించారని, భవిష్యత్తులో జగన్ కు ప్రజలు అధికారం ఇవ్వడం కల్లని అని అన్నారు. రాజ్యసభలో అమరావతి బిల్లుకు ఆమోదం లభించడంతో, మంత్రి సవిత నేతృత్వంలో గురువారం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పట్టణ ప్రజలను, కూటమి నాయకులను, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. నేడు నవ్యాంధ్రప్రదేశ్ కు శుభ దినమన్నారు. బుధవారం లోక్ సభలో, నేడు రాజ్యసభలో అమరావతికి బిల్లుకు వైసీపీ మినహా అన్ని పార్టీల ఎంపీలూ ఆమోదం తెలపడం ఆనందకరమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ప్రపంచం మెచ్చదగిన రాజధానిగా అమరావతి ఆవిర్భవించనుందన్నారు. ఇప్పటికే సైబారాబాద్ ను నిర్మించి హైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కూర్చోడానికి సీటు కూడా లేదన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, సీమాంధ్రుల కలలు నెరవేర్చడానికి సీఎం చంద్రబాబునాయుడు అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత గుర్తు చేశారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి నడుం బిగించిన సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు.

**రాజధాని రైతులు, మహిళల త్యాగాలు వృథా కాలేదు**

ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా, తమ రాష్ట్రానికి రాజధాని ఉండాలన్న తపనతో, సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వం మీద ఉన్న నమ్మకంతో అమరావతి ప్రాంత రైతులు ఉచితంగా 33 వేల ఎకరాలు ఇచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో రూపాయి కూడా ఖర్చు చేయకుండా వేల ఎకరాలు సేకరించడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. పిచ్చోడి చేతికి రాయి దొరికినట్లు...అందివచ్చిన అధికారంతో జగన్ అమరావతిని, రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారన్నారు. ఆయన అసమర్థ పాలనతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. మూడు రాజధానులంటూ అమరావతికి భూములిచ్చిన రైతులపై, వారి మహిళలపై దాడులకు, వేధింపులకు దిగారన్నారు. అమరావతి ప్రాంత రైతుల త్యాగం వృథా కాలేదని, పార్లమెంట్ సాక్షిగా అయిదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధానికి చట్టబద్ధత లభించిందన్నారు.

**జగన్ ఈ జన్మకు అధికారంలోకి రాలేడు..**

అమరావతిపై జగన్ కుట్ర పన్నారని మంత్రి సవిత మండిపడ్డారు. రాజధానిపై రోజుకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. విపక్షంలో ఉన్నప్పుడు అమరావతికి జై కొట్టిన జగన్, అధికారంలోకి రాగానే మాట మార్చేశారన్నారు. ఏపీలో మూడు రాజధానులంటూ రాష్ట్ర ప్రజలను మనోవేదనకు గురిచేశారన్నారు. ఇప్పుడు పార్లమెంట్ లో అమరావతి బిల్లుకు ఆమోదం లభించడంతో, జగన్ మైండ్ పనిచేయడం లేదన్నారు. నిన్నటి వరకూ మూడు ముక్కలాట ఆడిన జగన్... ఇప్పుడు మావిగన్ అంటూ పిచ్చి ప్రేలాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంట్ లో అన్ని పార్టీలూ అమరావతికి ఆమోదం తెలిపితే, వైసీపీ మాత్రం బాయ్ కాట్ చేసి విషం కక్కిందన్నారు. పిచ్చోడి చేతికి రాయి ఇచ్చినట్లు మరోసారి జగన్ కు ప్రజలు అధికారం ఇవ్వడానికి సిద్ధంగా లేరని అన్నారు. ఇక జగన్ భవిష్యత్తులో అధికారంలోకి రావడం కల్లని అని స్పష్టంచేశారు.

**పెనుకొండలో అంబరాన్నంటిన సంబరాలు**

అంతకుముందు పార్లమెంట్ ఉభయ సభల్లోనూ అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు ఆమోదం తెలపడంపై పెనుకొండ పట్టణంలో మంత్రి సవిత నేతృత్వంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని అన్న క్యాంటీన్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకూ ర్యాలీగా వెళ్లారు. సీఎం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. సర్కిల్ వద్ద అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేశారు. బాణా సంచా కాలుస్తూ ఆనందం వ్యక్తంచేశారు. అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలతో మంత్రి సవిత నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు తరలొచ్చారు.



# విశాఖ నగరాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళడమే లక్ష్యం

## జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్ ,జీవీఎంసీ ప్రత్యేక అధికారి ఎం.అభిషిక్త్ కిషోర్



**విశాఖపట్నం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** విశాఖ నగరాన్ని ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలక్టరు ఎం. అభిషిక్త్ కిషోర్ అన్నారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం లో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర జీవీఎంసీ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా నూతన విశాఖ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి మొదటిసారి జీవీఎంసీ ప్రత్యేక అధికారి హోదాలో జీవీఎంసీ కి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ,జీవీఎంసీ ప్రత్యేక అధికారికి జీవీఎంసీ కమిషనర్ తోపాటు అదనపు కమిషనర్లు ఇతర ఉన్నతాధికారులు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ విశాఖ నగరం పై అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరుగుతుందని అందరి దృష్టి విశాఖ పై కేంద్రీకృతమవుతు న్నదని అందుకు మునిసిపల్ యంత్రాంగం అందుకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించి పనిచేయాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అమలవుతున్న అత్యుత్తమ ప్రాజెక్ట్ ను స్ఫూర్తి గా తీసుకొని విశాఖలో నూతన పనులు ప్రారంభించాలని సూచించారు. అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలు తెలుసుకొని ప్రజాప్రతినిదుల సూచనల మేరకు పనులు చేపట్టాలని కో రారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పనులు చేపట్టాలన్నారు. జీవీఎంసీ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టేలా సిబ్బంది పనితీరు ఉండాలని పేర్కొన్నారు.వార్డు సేక్రేటేరియట్ సిబ్బంది పై వస్తున్న ఆరోపణలను దృష్టిలో ఉంచుకుని వారిపై కటినంగా వ్యవహరించాలని అన్నారు. విశాఖను ప్రపంచంలోనే పరిశుభ్రమైన, నివాశయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరు అంకితభావంతో పనిచేయాలని కలక్టర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్థాయికి నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ ఆదాయ పరిపుష్టికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తదుపరి జీవీఎంసీ కమిషనర్ జీవీఎంసీ విభాగాల వారీగా ఉన్నతాధికారుల పేర్లు , విధులు జీవీఎంసీ ప్రత్యేక అధికారికి పరిచయం చేశారు. తదుపరి ప్రత్యేక అధికారి విభాగాల వారీగా సమీక్షిస్తూ జీవీఎంసీ ఆదాయ వ్యయలపై వ్యయ పరిశీలకులు,, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకొని విశాఖ నగర అభివృద్ధి లక్ష్యంగా జిపిఎంసి ఆర్థిక పరిపుష్టికి అధికారులు కృషి చేయాలన్నారు. నగరాన్ని 7 స్టార్ రేటింగ్ కు తీసుకు వెళ్లడా నికి ,మొదటి ర్యాంక్ కు కోసం కృషి చేయాలని ,సాసా కార్యక్రమంలో ప్రభుత్వ తీమ్ ప్రకారం నెలంతా కార్యక్రమాలు నిర్వహించాలని, డ్రైనేజీ లలో మురుగు నిలువ లేకుండా చూడాలని, ప్రజలకు జారీచేసే బర్త్ , డెత్ సర్టిఫికేట్ విషయంలో సర్వీసులు పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేయాలని ,ఇలాంటివి ప్రజల డోర్ స్టెప్ వద్దకు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నం చేయాలన్నారు. నగరపాలక సంస్థ ఏర్పాటు చేసే వేసవి చలివెంద్రాలలో సియేస్ఆర్ ఫండ్స్ ద్వారా త్రాగునీటి తో పాటు మజ్జిక, ఓఆర్ఎస్ అందించడానికి కృషి చేయాలని అన్నారు.భోగాపురం ప్రారంభం నాటికి రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని, ఎక్కడైనా భూ సమస్య ఉంటె జాయింట్ కలక్టర్ తో చర్చించి పరిష్కరించాలన్నారు. తదుపరి ప్రజారోగ్యం పై సమీక్ష నిర్వహిస్తూ నగరంలో పారిశుధ్య నిర్వహణ, క్లాప్ వాహనాలు, పారిశుధ్య కార్మికుల వివరాలు, వ్యర్థాల సేకరణ, తరలింపు, కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ లోని కంపోస్టు తయారీ, విద్యుత్ ప్లాంటు, బయోగ్యాస్ ప్లాంటు, రీసైకిల్ విధానం, తోపాటు వ్యర్థాల నిర్వహణ , మిద్దె తోటల తో పచ్చదనం అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్లు, వెటర్నరీ విభాగం, మలేరియా విభాగం, స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం మొదలైనవి అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి ర్యాంకు లక్ష్యంగా అధికారులు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం పై సమీక్షిస్తూ నగరంలో రోడ్లు, కాలువలు, ఇతర పబ్లిక్ వర్క్స్ కు కేటాయించిన బడ్జెట్ వాటి వివరాల తో పాటు భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, పార్కులు, గ్రీన్ బెల్టులు, సెంటర్ మీడియన్ల , పచ్చదనం అభివృద్ధి,నిర్వహణ, పలు ఆధునిక సౌకర్యాలతో కూడిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్స్ , స్మార్ట్ సిటీ కార్పోరేషన్ ద్వారా నిర్వహిస్తున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ నిర్మాణం పురోగతి, భోగాపురం ఎయిర్ పోర్టుకు అనుసంధాన రోడ్లు పనుల పురోగతి, పలుచోట్ల చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులు, జీవీఎంసీ స్టేడియంలు, వీధి దీపాలు, తాగునీరు, మెకానికల్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం, టిడ్కో ఇల్లు నిర్మాణం, అన్న క్యాంటీన్లు నిర్వహణ, మొదలైనవి జీవీఎంసీ కమిషనర్ ప్రత్యేక అధికారికి వివరించారు.

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటుకు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. విశాఖపట్నం ఎంతో సువిశాలమైన అందమైన నగరమని , నగర ప్రజలు విశాఖ నగర అభివృద్ధికి ఎంతో సహకరిస్తారని తెలిపారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థరాష్ట్రంలోని పెద్ద కార్పొరేషన్ అని ప్రజలకు కావలసిన అన్ని సర్వీసులు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్. ఎస్ .వర్మ, పి.నలనయ్య, జాయింట్ డైరెక్టర్ అమృత్ విజయభారతి, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఏ .ప్రభాకర్ రావు, డిసిఆర్ శ్రీనివాసరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, ఇంచార్జ్ డిడిహెచ్ వాసుకి, వ్యయ పరిశీలకులు సి. వాసు దేవ రెడ్డి, ఇంచార్జ్ స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ ఎ రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, ప్రణాళిక అధికారులు, జోనల్ కమిషనర్లు, ఇతర అధికారులుపాల్గొన్నారు.

# బ్రహ్మానందాన్ని తలపిస్తున్న జగన్: ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** అధికారంలో ఉండగా విశాఖను రాజధానిగా ప్రకటించిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మావిగన్ ను రాజధాని చేయాలని యు టర్న్ తీసుకుని విశాఖను వదిలేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శించారు. శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాజధాని విషయంలో జగన్మోహన్ రెడ్డి మాటలు మారుస్తూ ఊసరవిల్లిని మించిపోయారని పేర్కొన్నారు. అమరావతి రాజధానిగా స్వాగతిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ 2019 లో అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ పరిపాలన రాజధాని అంటూ మాట మార్చారన్నారు. తాజాగా మచిలీ పట్నం - విజయవాడ - గుంటూరు (మావిగన్) ను రాజధాని చేయాలని ప్రతిపాదించారంటే విశాఖ వద్దని పరోక్షంగా చెప్పినట్టేనని పేర్కొన్నారు. ఆల్ ఫూల్స్ డే ఏప్రిల్ 1వ తేదీన మావిగన్ ను రాజధాని చేయాలనడం ఆయన మానసిక స్థితిపై అనుమానం రేకెత్తిస్తోందన్నారు. సినీ నటుడు బ్రహ్మానందం సినిమాలు తగ్గించిన లోటును జగన్మోహన్ రెడ్డి తన కామెడీతో భర్తీ చేస్తున్నారని చెప్పారు. అమరావతి రాజధాని బిల్లు లోక్ సభ, రాజ్య సభలలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించగా.. వైసీపీ మాత్రమే వ్యతిరేకించి చరిత్రహీనంగా మారిందని తెలిపారు. అమరావతిపై మొదటినుంచి జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రాలకు అసలు రాజధానే అవసరం లేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. విశాఖ ఎయిర్ పోర్టు ఈగలు తోలుతుంటే భోగాపురంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఎందుకని.. ఎర్ర బస్సు రాని భోగాపురానికి ఎయిర్ బస్సు ఎందుకని.. ప్రశ్నించిన జగన్ ఆ తర్వాత మాట మార్చి భోగాపురం ఎయిర్ పోర్టు రావడానికి కారణం తానేనని చెప్పుకోవడం ఆత్మవంచనగా వ్యాఖ్యానించారు. ఒరిస్సాలో లక్ష కోట్లతో స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేసిన నిప్పాన్ అనకాపల్లి జిల్లాలో ఎందుకు ప్రతిపాదిస్తుందని వెటకారంగా ప్రశ్నించిన జగన్.. ఆ ప్లాంట్ కు శంకుస్థాపన చేయడంతో దావోస్ లో మిట్టల్ తో మాట్లాడి స్టీల్ ప్లాంట్ తీసుకువచ్చింది తానేనని చెప్పుకోవడం దిగజారుడుతనమన్నారు. గూగుల్ డేటా సెంటర్ విషయంలోనూ క్రెడిట్ చోరీకి పాల్పడ్డారని చెప్పారు. కూటమి నాయకులు పంచకర్ల సందీప్, చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, పీవీ నరసింహం, శాఖరి శ్రీనివాస్, లొడగల అప్పారావు, కంటుభుక్త రామానాయుడు, కాళ్ల నగేష్ కుమార్, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ పాల్గొన్నారు.

# కూటమితోనే మత్స్యకారుల అభివృద్ధి సాధ్యం..!



**విశాఖపట్నం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** మత్స్యకారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నడుకుదిటి అర్జున, ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు అన్నారు. డాబా గార్డెన్స్, వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకార సామాజిక వర్గంలో గల 14ఉప కులాలకు వారి జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆయా కులాల అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాలలో అక్రమంగా చేపల వేట చేస్తూ మత్స్య సంపదను అక్రమంగా దోచుకు వెళ్తూ, రాష్ట్ర మత్స్యకారులపై దాడులు చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితులలో మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి మోపిదేవి వెంకట రమణరావు, నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ విషయం తీసుకు వెళ్లారని తెలిపారు. స్పందించిన ముఖ్య మంత్రి రాష్ట్ర సముద్ర జలాల్లో రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు మాత్రమే చేపల వేట చేసుకోవాలని నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాల మత్స్య కారుల చేపల వేటను ఆపాలని ఉద్దేశంతో గస్తీ బోట్లను మంజూరు చేసి నిరంతరం సముద్రంలో పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, సమస్య పరిష్కారానికి కృషి చేసిన మత్స్య కారుల నాయకులకు సమాఖ్య తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు అర్జున, ముత్యాలు తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో అధిక సంఖ్యలో ఉన్న వాడ బలిజ కులానికి చెందిన వారికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ పార్లమెంట్ స్థానాలలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఎటువంటి నామినేటెడ్ పదవులు ఇవ్వలేదన్నారు.

## గంటా వ్యాఖ్యలను ఖండించిన వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు : కెకె రాజు

**విశాఖపట్నం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పై గంటా శ్రీనివాసరావు చేసిన అనుచిత వ్యాఖ్యలు పూర్తిగా ఖండనీయమని, విశాఖ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కె కె రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి విశాఖ ప్రజల మద్దతు తీసుకున్న గంట శ్రీనివాసరావు , అదే విశాఖను రాజధానిగా సమర్థించకుండా అమరావతి వైపు మొగ్గు చూపడం ప్రజల విశ్వాసానికి చేసిన మోసం అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు ఇది ప్రజల ప్రయోజనాల కోసం కాదు కేవలం నారా చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ మెప్పు కోసం, వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం చేసిన వ్యాఖ్యలు మాత్రమే అని ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారుఅన్నారు ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం నాటి ముఖ్య మంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి విశాఖ ను రాజధానిగా ప్రకటించినప్పుడు కనీస మద్దతు తెల్పకుండా గతంలో మౌనం వహించిన గంట శ్రీనివాస రావు ఇప్పుడు అమరావతిని రాజధానిగా ప్రకటించగానే హర్షం వ్యక్తం చేయడం ఆయన రాజకీయ ద్వంద్వ వైఖరికి అద్దం పడుతోంది.ప్రజాధనాన్ని కాపాడాలని, రాష్ట్రాన్ని సమానంగా అభివృద్ధి చేయాలని భావించిన దూరదృష్టి నాయకుడు జగన్ అన్నారు

# గంటికొండపై కార్చిచ్చు



**శృంగవరపుకోట , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** వేసవి కాలం వచ్చిందంటే ఏటా అడవులు తగలబడిపోవడం సర్వసాధారణమై పోయింది. దీనివల్ల వృక్ష సంపదకు, వన్యప్రాణులకు హాని కలుగుతుంది. తద్వారా వాతావరణ సమతుల్యం దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు సైతం హెచ్చరిస్తున్న ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. కార్చిచ్చును ఆపేందుకు అధికారులు, ప్రభుత్వం ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదు. దీంతో అడవికి నష్టం వాటిల్లుతోందని పర్యావరణ ప్రేమికులు ఆవేదన చెందుతున్నారు.శృంగవరపుకోట, గంట్యాడ మండలాల పరిధిలో గంటికొండ విస్తరించి ఉంది. ఇక్కడున్న రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో 18 కిలోమీటర్ల మేర అడవి విస్తరించి ఉంది. ఇందులో టేకు ప్లాంటేషన్లు కూడా ఉన్నాయి. విస్తారమైన ఈ ప్రాంతంలో ఏటా వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించి, అడవి, అందులోని అనేక జంతువులు ఖాళీ బూడిదవుతున్నాయి. వీటిని కాపాడేందుకు జాగ్రత్తలు తీసుకోవలసిన అటవీ అధికారులు, ఇతర ప్రభుత్వ విభాగాలు ఎటువంటి చర్యలూ తీసుకున్న దాఖలాలు లేవు. దొర్లపాలెం నుంచి మొదలుకొని నక్కల పాడు వరకు ప్రతిరోజూ ఏదో ఒకచోట అడవి తగలబడుతూనే ఉంది. దీనివల్ల విలువైన వృక్ష సంపద మాడి మసవుతోంది. ప్రకృతి సిద్ధమైన వాతావరణం కూడా దెబ్బతింటుంది. తద్వారా కాలుష్యం ఏర్పడుతుంది. సాంకేతికతను వినియోగించుకొని అటవీ అధికారులు... మంటలు, పొగలు ఏర్పడిన వెంటనే గూగుల్ ఎర్త్ ద్వారా అటవీ సిబ్బంది వద్ద ఉన్న లేట్ లాంగ్‌కు సమాచారం వస్తుంది. అందులో జిపిఎస్ ద్వారా మంటలు ఏర్పడిన రూటు సమాచారం తెలుసుకొని కార్చిచ్చును అదుపు చేసే అవకాశాలు ఉన్నాయి. అయినా అటవీ శాఖ అధికారులు కనీసం స్పందించిన దాఖలాలు లేవని స్థానికులు వాపోతున్నారు.

# పోరం గ్రామంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

## - ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగ మాధవి

**నెల్లిమర్ల , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** పూసపాటిరేగ మండలం, పోరం గ్రామంలో నిర్మించనున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయానికి నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి శుక్రవారం శంకుస్థాపన చేశారు. గ్రామస్తుల కోరిక మేరకు, ఈ ఆలయ నిర్మాణానికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి పునాది రాయి వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం ఉండటం వల్ల ప్రశాంతత లభిస్తుందని, దేవాలయాలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. పోరం గ్రామ ప్రజల చిరకాల కోరిక అయిన పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా గానీ, వ్యక్తిగతంగా గానీ ఆలయ అభివృద్ధికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని వెల్లడించారు. గ్రామ పెద్దలు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి, వేద పండితుల ఆశీర్వచనాల మధ్య కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన



నాయకులు కోట్ల రఘు,స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# క్షేత్ర స్థాయిలో ఎంఎస్‌పి లు మరియు పోలీసు సిబ్బంది విధులే క్రియాశీలకం

## విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 :** నేర నియంత్రణకు క్షేత్ర స్థాయిలో మహిళా సంరక్షణ పోలీసులు (ఎం.ఎస్.పి.లు), పోలీసు సిబ్బంది నిర్వహించే విధులే క్రియాశీలకమని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ ఏప్రిల్ 2న అన్నారు. గుర్ల పోలీసు స్టేషను లో నూతనంగా నిర్మించిన ఉమెన్ హెల్ప్ డెస్క్ , సిసి రోడ్డును మరియు వాహనముల కోసం నిర్మించిన రేకుల షెడ్ ను మరియు చీపురుపల్లి పోలీసు స్టేషను ప్రాంగణం లో నూతనంగా నిర్మించిన సిఐ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రారంభించారు. అనంతరం, మహిళా సంరక్షణ పోలీసులు (ఎం.ఎస్.పి.లు), పోలీసు స్టేషను సిబ్బందితో జిల్లా ఎస్పీ ఎఆర్.దామోదర్,ఐపిఎస్ సమావేశమై, వారు నిర్వర్తించాల్సిన విధుల గురించి దిశా నిర్దేశం చేసారు. పోలీసు అధికారులు, సిబ్బంది, మహిళా పోలీసులు, వేద పండితులు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కు సాదరంగా స్వాగతం పలకగా, జిల్లా ఎస్పీ గుర్ల పోలీసు స్టేషను ప్రాంగణంలో నిర్మించిన ఉమెన్ హెల్ప్ డెస్క్, సిసి రోడ్డు, వాహనాల షెడ్ను మరియు చీపురుపల్లిలో నిర్మించిన సర్కిల్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - పోలీసు స్టేషను ప్రాంగణంను అందంగా, ఆహ్లాదకరంగా, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గుర్ల పోలీసు స్టేషను ప్రాంగణంలో ఉమెన్ హెల్ప్ డెస్క్ ను, సిసి రోడ్డు, వాహనాల పార్కింగు షెడ్ ను మరియు చీపురుపల్లిలో నూతనంగా సర్కిల్ కార్యాలయాన్ని నిర్మించామన్నారు. వీటిని పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీసు స్టేషను ప్రాంగణంను ఎప్పుడు పరిశుభ్రంగా, సుందరంగా ఉండే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత పోలీసు సిబ్బందిపైనే ఉందన్నారు. అనంతరం, జిల్లా ఎస్పీ మహిళా సంరక్షణ పోలీసులతో సమావేశమై, వారు నిర్వర్తించాల్సిన విధులు గురించి దిశా నిర్దేశం చేసారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు సైబరు మోసాలకు గురికాకుండా అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా, రహదారి భద్రత ప్రమాణాలను వివరించాలని, ప్రతీ ద్విచక్ర వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా చూడాలన్నారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్ధాల జోలికి పోకుండా వారిని చైతన్యవంతులను చేయాలని, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వారికి వివరించాలన్నారు. నేరాలను నియంత్రించేందుకు క్షేత్ర స్థాయిలో మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా గ్రామస్థులు, వ్యాపారులను ప్రోత్సహించాలన్నారు. గ్రామంలో నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని, నేరాలు జరగకుండా చూడాలని, క్రికెట్ బెట్టింగ్ నిర్వహించిన, అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని పోలీసు స్టేషను అధికారులకు అందజేయాలన్నారు. పోలీసు స్టేషను పరిధిలో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు అధికారులు, సిబ్బంది, ఎం.ఎస్.పి.లు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ ఎఆర్.దామోదర్ ఆదేశించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## బరువు నియంత్రిత ఔషధం సెమాగ్లూటైడ్ను నిపుణుడైన ఎండోక్రైనాలజిస్ట్ పర్యవేక్షణలోనే వాడాలి

ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డా.రవితేజ



**విశాఖ / ఎంవిపి కాలని , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** ఇటీవల మంచి ప్రాచుర్యంలోకి వచ్చిన బరువు నియంత్రిత ఔషధం సెమాగ్లూటైడ్ను నిపుణులైన ఎండోక్రైనాలజిస్ట్ పర్యవేక్షణలోనే వాడాలని నగరంలోని ఎంవిపి కాలని సెక్టార్ 10 అడ్వాన్స్ సెంటర్ ఫర్ ఎండోక్రైనాలజీ అధిపతి డాక్టర్ కె.వి.రవితేజ హెచ్చరించారు. బరువు నియంత్రణలో సమర్ధవంతంగా పని చేస్తున్న ఈ మందు వైద్య నిపుణుల పర్యవేక్షణ లేకుండా విచ్చల విడిగా వినియోగిస్తే శరీరంలో పలు విపరిణామాలకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. ఈ మందు ముఖ్యంగా శరీరంలోని కోట్లాది జీవకణాలపై ఉండే గ్రహకాలకు బంధించబడి సహజ పదార్థాల మాదిరిగానే పనిచేస్తూ నిర్దిష్ట జీవక్రియను ప్రేరేపించే జిఎల్పి-1వ రకం రసాయన మందన్నారు. అధిక బరువును తగ్గించడంలో ఇది అత్యంత ప్రభావ వంతంగా పనిచేస్తున్నప్పటికీ తగిన జాగ్రత్తలు తీసుకోకుండా వాడితే కొన్ని అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా దీనిని వాడిన తరువాత దీని ప్రభావంతో బరువు వేగంగా తగ్గుతుందని అటువంటి పరిస్థితుల్లో శరీరానికి ప్రోటీన్ల అవసరం ఎక్కువగా ఉంటుందన్నారు. అదే సమయంలో తగినంత శారీరక శ్రమ లేకపోతే జీవక్రియ సంబంధిత అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. బరువు తగ్గడం అనేది ప్రధానంగా శరీరంలో అదనంగా పేరుకున్న క్రొవ్వు నిల్వలను లక్ష్యంగా చేసుకోవాలి కానీ ఆ ప్రయత్నంలో శరీరం కండర క్షీణతకు గురికాకుండా తగిన జాగ్రత్తలు వైద్యుల పర్యవేక్షణలో తీసుకోవాలన్నారు. అందుకే ఈ మందులు అందరికీ ఒకే విధంగా సరిపోక పోవచ్చన్నారు. పాంక్రియాటైటిస్, కొన్ని రకాల జీర్ణ కోశ రుగ్మతలు, మెడుల్లరీ థైరాయిడ్ కార్సినోమా తదితర రుగ్మతలు ఉన్న వారు వీటిని వాడటంలో కఠిన మైన పరిమితులు ఉన్నాయన్నారు. అత్యంత ప్రభావ శీలమైన ఈ మందులు సాధారణ ఆరోగ్య మందుల వలె మందుల షాపుల్లో దొరికేవి కావన్నారు. వీటి వినియోగదారుల ఆరోగ్య పరిస్థితులను నిపుణులైన ఎండోక్రైనాలజిస్ట్ ల సమగ్ర మూల్యాంకనం అవసర మన్నారు. ఎంవిపి కాలని సెక్టార్ 10లో ఉన్న తమ అడ్వాన్స్ సెంటర్ ఫర్ ఎండోక్రైనాలజీ(ఎసిఇ) లో రోగులకు వ్యక్తిగతీకరించిన ఆహార ప్రణాళిక, వ్యాయామ మార్గదర్శకత్వం, నిరంతర పర్యవేక్షణ తదితర జాగ్రత్తలు తీసుకుని వైద్యం అందిస్తా మన్నారు. దీని వల్ల తమ వద్దకు వచ్చే రోగులకు ఆరోగ్యకరమైన రీతిలో బరువు తగ్గడమే కాకుండా స్థిరమైన జీవక్రియ ఫలితాలు కూడా వస్తాయన్నారు.

## మరిడమ్మ పండుగ విజయాన్ని తట్టుకోలేకనే ప్రతిపక్షాల బురదజల్లే రాజకీయం : చింతకాయల విజయ్



**నర్సీపట్నం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** నర్సీపట్నం: సుమారు 3 లక్షల మంది భక్తులు వచ్చినా, చిన్న అవాంఛనీయ సంఘటన లేకుండా మరిడమ్మ పండుగ అత్యంత వైభవంగా ముగియడం పై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సంతోషం వ్యక్తం చేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడి పర్యవేక్షణలో అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి లోటు లేకుండా పండుగను ఘనంగా నిర్వహించామన్నారు. అయితే, ఈ విజయాన్ని చూసి తట్టుకోలేకనే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అనవసరంగా బురదజల్లుతున్నాయని ఆయన మండిపడ్డారు. పండుగ ప్రశాంతంగా జరిగితే చూడలేని ప్రతిపక్ష నాయకులు, అభివృద్ధి పనులను అడ్డుకోవడమే లక్ష్యంగా కోర్టులకు వెళ్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. గతంలో గుడి నిధులు, నగలను అడ్డగోలుగా వాడుకున్న వారే ఇప్పుడు విమర్శలు చేయడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. పవిత్రమైన పండుగ వేళ కూడా నీచ రాజకీయాలు చేస్తూ, పచ్చని నర్సీపట్నం లో విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్న ప్రతిపక్షాల తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ఆమోదం

### - పార్వతీపురం మన్యం జిల్లాలో సంబరాలు




**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని పార్లమెంటు ఆమోదించిన చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. ఈ శుభపరిణామాన్ని స్వాగతిస్తూ ప్రతి గ్రామంలోనూ ప్రజలు, ప్రజా ప్రతినిధులు సంబరాలు జరుపుకొని హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్, పార్వతీపురం మున్సిపాలిటీ కార్యాలయాల్లో ప్రత్యేక వేడుకలు నిర్వహించుకున్నట్లు కలెక్టర్ చెప్పారు. అనంతరం అయన మాట్లాడుతూ, అమరావతి మన రాష్ట్ర రాజధానిగా ఖరారు కావడం ఐదు కోట్ల ఆంధ్రుల కల సాకారమవ్వడమేనని పేర్కొన్నారు. దేవతల రాజధానిగా పిలవబడే 'అమరావతి' పేరు మన రాష్ట్ర రాజధానికి రావడం అత్యంత సంతోషదాయకమని అన్నారు. రాజధానిగా అమరావతి ఆమోదం పొందడంతో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని, ఆంధ్రప్రదేశ్ను స్వర్ణాంధ్రగా మార్చడానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలు బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని తమ ఆనందాన్ని పంచుకున్నారు. "అమరావతి రాజధానిగా ఆమోదం పొందడం మనందరికీ ఒక గొప్ప అనుభూతిని కలిగించే విషయమన్నారు. మన రాష్ట్రాన్ని స్వర్ణధామంగా తీర్చిదిద్దేందుకు మనమంతా కలిసికట్టుగా పని చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు," తెలియజేస్తున్నట్లు కలెక్టర్ వ్యాఖ్యానించారు. అంతకుముందు జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, డీఆర్ఓ కే.హేమలతలతో కలిసి కలెక్టర్ జ్యోతిని వెలిగించి, కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం, మున్సిపల్ అధికారులు, మహిళలు, పెద్ద సంఖ్యలో ప్రజలు

## పౌర్ణమి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణా తరగతులు : డాక్టర్ నారాయణరావు



**అనకాపల్లి టౌన్ , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** పౌర్ణమి సేవా సంస్థ సేవా కార్యక్రమంలో భాగంగా 17 సం॥ల నుండి ఉచిత పాలిటెక్నిక్ శిక్షణా తరగతులు కళ్యాణి నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ నారాయణ రావు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా ఉచిత పాలిటెక్నిక్ శిక్షణా తరగతులు శనివారం నుండి ప్రారంభమవుతున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణ రావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు పూర్తి చేసుకుని పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు వారి ఉచిత శిక్షణ కొరకు సేవా సంస్థలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇస్తున్న ఈ సంస్థలో చేరి మంచి ర్యాంకులు సాధించాలన్నారు. కళ్యాణి నర్సింగ్ హోమ్ మేడ మీద ఈ తరగతులు జరుగుతాయి అన్నారు. . కోచింగ్ లో పాల్గొన వలసినదిగా అన్ని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పాలిటెక్నిక్ పరీక్షను సునాయాసంగా సాధించడానికి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలు పొందే అవకాశం పొందాలన్నారు . దరిమిలా పాలిటెక్నిక్ విద్యలో అన్ని పరిశ్రమలలోనూ, ఉద్యోగ అవకాశాలు పొందగలరని, భవిష్యత్తు బంగారమయం చేసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. అప్లికేషన్లు కావాలనుకునేవారు కళ్యాణి నర్సింగ్ హోమ్ వద్ద సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సేవాసంస్థ సభ్యులు కారవర్ల పక్షులు అదికోట, సాకు శ్వరరావు, కార్యవర్గ బి. కాశీ, కర్రీ త్రినాధరావు, కే.సుబ్రహ్మణం, ఆళ్ల మాధవ్, రమా బాటు బి, శివాజీ, ఏ .శ్రీమవాసరావు, 5 భోగలింగం, భాస్కర్ లి బందం పాల్గొన్నారు. ఈ పాలిటెక్నిక్ కోచింగ్ అప్లికేషన్లలు ౨ కళ్యాణీ నర్సింగ్ హోం నందు అందు బాటులో ఉన్నవి అన్నారు. ఈ నెంబర్లు సంప్రదించాలన్నారు 92915 33977, 98482 404468, 9490743777..

## యేసుక్రీస్తు మానవాళి పాపాల కోసం తన ప్రాణాల్ని అర్పించిన రోజు గుడ్ ఫ్రైడే



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** ప్రభువైన ఏసుక్రీస్తు మానవాళి పాపాల కోసం తన ప్రాణాల్ని అర్పించిన మహోన్నతమైన దినమే గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటామని ఎస్ రాయవరం మండలంలోని పలు క్రీస్తు దేవాలయాలు పాస్టర్లు తెలిపారు. ఎస్ రాయవరం మండలంలోని పలు గ్రామాల్లో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు దేవాలయాల్లో ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఎస్ రాయవరం మండలం తిమ్మాపురం గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఆర్.సి.యం దేవాలయంలోని సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సిలువను చేతబట్టి భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డురోడ్డు ప్రధాన రహదారి వద్ద మానవహారంగా ఏర్పడి క్రీస్తును శిలువ వేసిన విధానాన్ని ప్రదర్శించారు. అడ్డరోడ్డులోని పురవీధుల్లో సంఘ సభ్యులు భారీ ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని దార్లపూడి పెదగుమ్మాలూరు, కొరుప్రోలు పెదైద ఉప్పలం, ఎస్ రాయవరం, లింగరాజుపాలెం తదితర గ్రామాల్లోని క్రీస్తు దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలు నిరైవహి ంచారు. ఈ సందర్భంగా క్రీస్తు సంఘ నిర్వాహకులు మాట్లాడుతూ శిలువపై యేసు పలికిన ఏడు మాటలను వివరించారు. ఏసుక్రీస్తు శిలువ మరణాన్ని స్మరించు కుంటూ వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు.

## పూర్ణపాడు - లాభేసు వంతెన పెండింగ్ పనులు పూర్తి చేయాలి

### - వంతెన నిర్మాణం పూర్తికి సాధన కమిటీ పాదయాత్ర కు రంగం సిద్ధం



**జియ్యమ్మవలన , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** పూర్ణపాడు -లాబేసు వంతెన పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం పై వత్తిడి చేసేందుకు, ఏప్రిల్ 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు సాధానకమిటీ సభ్యులు తెలిపారు. కొమరాడ మండలంలో తొమ్మిది పంచాయతీలు 40 కి పైగా గ్రామాలకు ఎంతో ఉపయోగకరమైన నాగవళి నదిపై నిర్మించాల్సిన పూర్ణపాడు లాభేసు వంతెన పెండింగ్ పనులును ప్రభుత్వం ప్రక్కను పెట్టిందన్నారు. పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని కోరుతూ పూర్ణపాడు లాబేస్ వంతెన సాధన కమిటీ,పాదయాత్ర ప్రారంభిస్తుందన్నారు.

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వాకాడ ఇందిరా మాట్లాడుతూ 2006లో ప్రారంభించిన ఈ వంతెన పనులు నేటికీ 20 సంవత్సరాలైనా పూర్తికాని పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సాధన కమిటీ ఆధ్వర్యంలో గతంలో అనేక విధాలుగా రిలే నిరాహార దీక్షలు ధర్నాలు, రాస్తారోకోలు నిరసనలు, చేపడితే వంతెన పనులు 70 శాతం వరకు పనులు చేసి, ఇంకా 30 శాతం పనులు పూర్తి చేయలేదన్నారు. ఈ పోరాటానికి మేధావులు ప్రజాసంఘాల నాయకులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మరియు మాజీ సర్పంచ్ కొండ గొర్రె అప్పలస్వామి గిరిజన సంఘం జిల్లా కమిటీ నాయకులు హెచ్ రామారావు అలాగే వెంకటేష్ పాల్గొన్నారు.

## సోమిదేవపల్లి వద్ద వరాహనది గట్టును పరిశీలించిన నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్



- వరహా రక్షణ గట్టు నిర్మాణానికి రూ.10 కోట్ల మంజూరు
- 185 మీటర్లు రక్షణ గోడ నిర్మాణం కుత్వరలో టెండర్లు

**ఎన్ రాయవరం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** ఎన్. రాయవరం మండలం సోమిదేవపల్లి వద్ద సుమారు రూ. 10 కోట్ల రూపాయలుతో నిర్మించనున్న వరహానది గట్టు ప్రాంతాన్ని శుక్రవారం చిన్ననీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీరు వై. శ్రీనివాస రావు పరిశీలించారు. రాష్ట్ర హోంశాఖ, విపత్తుల నిర్వహణశాఖా మంత్రి, స్థానిక శాసన సభ్యురాలు వంగలపూడి అనిత సోమిదేవపల్లి వద్ద వరహానది రక్షణ గోడ నిర్మాణంకు రూ. 10కోట్లు మంజూరు చేయించారు. దీనితో వరహానది గట్టునిర్మాణం జరగవలిసిన ప్రాంతాన్ని స్థానిక ఇంజనీరింగ్ అధికారులుతో కలిసి సి ఇ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఇరిగేషన్ అధికారులు తయారుచేసిన ప్రతిపాదనలు ఆయన పరిశీలించి, స్థానిక అధికారులుకు పలుసూచనలు చేసారు. వరహానదిగట్టు కొట్టుకు పోయిన ప్రాంతంలో 185 మీటర్లు మేరకు రక్షణగోడను నిర్మించి, మూలపాలెం కాలువకు నీరు మళ్ళించేందుకు అవసరమైన నిర్మాణలు చేపట్టనున్నట్లు సి ఇ శ్రీనివాసరావు తెలిపారు. ఈ పనులుకు సంబంధించిన టెండర్లు ప్రక్రియ త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు. రాష్ట్రంలో జలధార పథకం క్రింద చెరువులు అభివృద్ధికోసం ప్రత్యేక ప్రణాళిక రూపొదించినట్లు ఆయన తెలిపారు. చెరువుల అభివృద్ధి తో భూగర్భ జలాలు పెంపు,జలాల పునఃద్దరణకు సంబంధించిన ఈ పథకం క్రింద కేంద్రప్రభుత్వం 60శాతంనిధులు అందచేస్తుందని, 40శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఆయన వెంట చిన్నతరహా నీటిపారుదలశాఖ డిప్యూటీ చీఫ్ ఇంజనీరు ఆంజనేయులు ,సూపరింటెండెంట్ ఇంజనీరు పి. అప్పలనాయుడు, కార్యనిర్వాహక ఇంజనీరు వి. బాలసూర్యం, డిఇఇ ఎంవి సురేష్ కుమార్, ఎఇ ఎ ఎ భాను తదితరులు పాల్గొన్నారు.

## కూటమితోనే మత్స్యకారుల అభివృద్ధి సాధ్యం

### ఏపీ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య



**కంచరపాలెం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** మత్స్యకారుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నడుకుదిటి అర్జున, ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు అన్నారు. డాబాగార్డెన్స్, వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకార సామాజిక వర్గంలో గల 14 ఉప కులాలకు వారి జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆయా కులాల అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి చేశారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల మత్స్యకారులు ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాలలో అక్రమంగా చేపల వేట చేస్తూ మత్స్య సంపదను అక్రమంగా దోచుకు వెళ్తూ, రాష్ట్ర మత్స్యకారులపై దాడులు చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితులలో మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి మోపిదేవి వెంకట రమణరావు, నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లారని తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి రాష్ట్ర సముద్ర జలాల్లో రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు మాత్రమే చేపల వేట చేసుకోవాలని నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాల మత్స్యకారుల చేపల వేటను ఆపాలని ఉద్దేశంతో గస్తీ బోట్లను మంజూరు చేసి నిరంతరం సముద్రంలో పటిష్టమైన నిఘా ఏర్పాట్లు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, సమస్య పరిష్కారానికి కృషి చేసిన మత్స్యకారుల నాయకులకు సమాఖ్య తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అర్జున, ముత్యాలు తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో అధిక సంఖ్యలో ఉన్న వాడ బలిజ కులానికి చెందిన వారికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ పార్లమెంట్ స్థానాలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి నామినేటెడ్ పదవులు ఇవ్వలేదన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వాడబలిజ అభివృద్ధి, సంక్షేమ కార్పోరేషన్, శాసన మండలి ఎన్నికలలో వాడబలిజ మత్స్యకారులకు అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే నెయ్యిల, జాలరి, పట్టపు, కులాలకు కూడా ప్రత్యేక కార్పొరేషన్లు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. సమావేశంలో 14 ఉప కులాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా క్రైస్తవ సోదరుల గుడ్ ఫ్రైడే వేడుకలు



**శృంగవరపుకోట , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** శృంగవరపుకోట నియోజకవర్గంలోని కొత్తవలసలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవసోదరులు కొత్తవలస నుంచి కొండ డాబా వరకు శిలువయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఏసు పడిన బాధలు ప్రదర్శన రూపంలో కళ్లకు కట్టినట్టు చూపించారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏసుక్రీస్తు ని శిలువ వేసిన రోజునిగుర్తుకు తెచ్చుకుంటూ కొత్తవలసలో ఆర్.సి.యం కొండ డాబా విశ్వాసకులు శుక్రవారం శిలువ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవ సోదరులు ప్రజలు సిలువ మోస్తున్న ఏసుప్రభు వేసధారంలో ఉన్న ప్రసన్న ను చూసి నిజమైన ఏసుప్రభును చూసినట్లుగా మైమరచిపోయి వారి మనసు లోపల ఉన్న బాధను కన్నీళ్ళ రూపంలో బయటకు తెచ్చుకొని బాధపడ్డారు... శాంతి స్వరూపుడు దేవదూత అయిన ఏసుప్రభువుకు మేకులు వేసి శిలువ వేసిన సందర్భాన్ని తలుచుకొని కన్నీరు మున్నీ రయ్యారు. విచారణ



కర్త గొంగాడ రాజు ఆధ్వర్యంలో కొత్తవలస ఎస్బిఐ నుంచి కొండ డాబా వరకు 3 కిలోమీటర్లు ఏసు వేషాదారిప్రసన్న శిలువ మోస్తూ, క్రీస్తు పడిన బాధలను ప్రదర్శించారు. విశ్వ శాంతి కోసం ఈశిలువ యాత్రలు ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు నిర్వహిస్తున్నారని కొండ డాబా నిర్వాహకులు కర్త గోంగాడ రాజు పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఎండను సైతం లెక్క చేయకుండా సిలువను మోస్తూ యేసుపై ఉన్న భక్తిని ప్రదర్శిం చారు. దారి పొడుగునా క్రైస్తవులు ప్రార్థనలు చేస్తూ హల్లెలూయ అని ఏసుప్రభు ని తలచుకుంటూ యేసు బాధలు స్మరిం చుకున్న విశ్వాసకులు. దారి పొడుగునా క్రైస్తవ సోదరులు క్రీస్తును స్తుతిస్తూ కొండ డాబా చేరుకున్నారు. కొండ దాబా వద్ద ఏసు ను సిలువ వేస్తూ నిర్వహించిన సన్నివేశం అందరి హృదయాన్ని కదిలించింది. ఈ కార్యక్రమంలో కొండ డాబా నిర్వాహకులు కర్త గోంగాడ రాజుతో పాటు, క్రైస్తవ మత ప్రచారకులు, విశ్వాసకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## సీయోను చర్చి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



**గాజువాక , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** గుడ్ ఫ్రైడే సందర్భంగా సీయోను ఆరాధన కేంద్రం సారథ్యంలో మజ్జిగ పంపిణీ చలివేంద్రం ఏర్పాటు చేసారు. కార్య క్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి పాల్గొని సీయోను చర్చి చేస్తున్న సేవ కార్యక్రమం లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేత అప్పలరాజు, మరియు సీయోను ఆరాధన కేంద్రం యొక్క కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## కమర్షియల్ గ్యాస్, ప్రాణాధార మందుల ధరల పెరుగుదలపై ఎస్.యు.సి.ఐ నిరసన



**కంచరపాలెం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** కమర్షియల్, వంటగ్యాస్, ప్రాణరక్షక మందుల ధరలను పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఎస్.యు.సి.ఐ. (కమ్యూనిస్ట్) వ్యతిరేకిస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రవాష్ ఘోష్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల నుండి ప్రజలను రక్షించాల్సింది పోయి, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేవలం 25 రోజుల వ్యవధిలోనే 19 కిలోల కమర్షియల్ పెట్రోలియం గ్యాస్ సిలిండర్ ధరను రూ. 218 పెంచిందని తెలిపారు. ఏప్రిల్ 1 నుండి దీని మార్కెట్ ధర రూ. 2208 కి చేరిందని, అలాగే బిజెపి ప్రభుత్వం గృహ వినియోగ ఎల్ పి జి సిలిండర్ ధరను రూ.60, కమర్షియల్ సిలిండర్ ధరను రూ. 114.50 పెంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నింటికీ మించి ప్రభుత్వం 700-900 రకాల ప్రాణ రక్షక మందుల ధరలను కూడా పెంచేసిందని తెలిపారు. సామాన్య ప్రజలు ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల భారంతో సతమతమవుతున్న తరుణంలో, ఈ పెంపు మరింత కుంగదీస్తుందని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక స్వభావాన్ని మరోసారి బట్టబయలు అయిందని తెలిపారు. కాబట్టి ధరల పెరుగుదలను ప్రభుత్వం ఉపసంహరించుకునేలా ఒత్తిడి తీసుకురావడానికి ప్రజలందరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటాం

**- బాధిత కుటుంబాలకు మాజీ డిప్యూటీ సిఎం పుష్ప శ్రీవాణి. భరోసా**



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** కొమరాడ మండలంలోని కళ్లికోట, కోటిపాం,శివిని గ్రామాలలో అలాగే గరుగుబిల్లి మండలం సుంకి గ్రామంలో ఇటీవల అకాల మృతిచెందిన వై సి పి కార్యకర్తల కుటుంబాలను మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి శుక్రవారం పరామర్శించి అండగా ఉంటామని అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. మృతి చెందడానికి కారణాలు, ప్రస్తుత ఆ కుటుంబాల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇంటిలో దిక్కుగా ఉండే వ్యక్తులు ఒక్కసారిగా కుటుంబానికి దూరం కావడం చాలా భాధాకర విషయమని , ఆ లోటును భర్తీ చేయలేమన్నారు. ధైర్యంగా ఉండాలని .ఎప్పుడు ఏ సహకారం అవసరం అయినా స్థానిక నాయులులు ద్వారా సంప్రదించాలని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఆమెతో పాటు అయా మండల కన్వీనర్స్, మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ సర్పంచ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖ పర్యటన

**- "తరగిరి" నౌక కమిషనింగ్ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా హాజరు**

**విశాఖ సిటీ , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** భారత ప్రభుత్వ రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం విశాఖపట్నం చేరుకున్నారు. ఆయన పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉదయం న్యూఢిల్లీ నుండి బయలుదేరిన ఆయన మధ్యాహ్నం 11:45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడి నుండి నావల్ డాక్‌యార్డ్‌కు వెళ్లి మధ్యాహ్నం 12:20 గంటల నుండి 1:30 గంటల వరకు ఐఎన్ఎస్ "తరగిరి" నౌక కమిషనింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3:00 నుండి 4:00 గంటల వరకు నావల్ సదుపాయాలను పరిశీలిస్తారు. అనంతరం సాయంత్రం 4:15 నుండి 5 గంటల వరకు నావల్ సైన్స్ అండ్ టెక్నాలజికల్ లాబొరేటరీ ను సందర్శిస్తారు. సాయంత్రం 5:15 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి రాత్రి న్యూఢిల్లీకి చేరుకుంటారు.

# విశాఖలో అంబరాన్నంటిన అమరావతి రాజధాని సంబరాలు

**- అమరావతికి ఏపీ రాజధానికి చట్టబద్ధత వచ్చిన వేళ సందడి**

**- ప్రజలు, విద్యార్థులు, యువత.. అధికారులు, నేతల్లో వెల్లువిరిసిన ఆనందం**






**విశాఖ సిటీ , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతి బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించడం ప్రజల్లో అపార ఆనందాన్ని నింపింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా సాధించిన ఈ చారిత్రాత్మక విజయాన్ని విశాఖపట్నం జిల్లాలో గురువారం సాయంత్రం ఘనంగా జరుపుకొన్నారు. జిల్లావ్యాప్తంగా క్యాండిల్ ర్యాలీలు, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి సంబరాలు చేపట్టారు. జిల్లాలోని 607 సచివాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ఇదే ఉత్సాహం కనిపించింది. ఏడు నియోజకవర్గాల పరిధిలో కూడా ఆయా శాసన సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధుల సమక్షంలో సంబరాలు జరిగాయి. ఈ క్రమంలో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కలెక్టరేట్ భవనాన్ని విద్యుదీపాలతో అలంకరించారు. పాఠశాలలు, కళాశాలు, వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మన రాజధాని అమరావతి పేరుతో వేడుకలు నిర్వహించు కున్నారు. యువత బైక్ ర్యాలీలు చేపట్టారు. అమరావతి రాజధానిగా అభివృద్ధి చెంది దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, జిల్లా వ్యాప్తంగా సంబరాలు కొనసాగాయి. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో గోపాలపట్నం నుంచి శ్రీహరిపురం వరకు మెగా బైక్ ర్యాలీ నిర్వహించడం విశేషంగా నిలిచింది. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తి, రాజ్యాంగ విలువలతోనే ఈ విజయాన్ని సాధించామని నాయకులు పేర్కొన్నారు.

**గాజువాకలో తెదేపా రాష్ట్ర**

అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో నిర్వహించిన సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారీగా తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు కేక్ కటింగ్, పటాకులు పేల్చుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తర నియోజకవర్గంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కార్యాలయం వద్ద కూడా ఘన సంబరాలు నిర్వహించారు. అమరావతి రాజధానిగా ఆమోదం పొందడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల ఆశయాలు నెరవేరిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు సీతంపేటలోని జనసేన కార్యాలయం వద్ద అమరావతి రాజధాని సంబరాలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమిలి, పెందుర్తి, తూర్పు నియోవజకవర్గాల పరిధిలో అమరావతికి చట్టబద్ధత వచ్చిన బిల్లుపై ఆనందం వ్యక్తం చేస్తూ స్థానిక నేతలు, ప్రజలు సంబరాలు జరుపుకొన్నారు. కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఇదిలా ఉండగా డీఆర్డీఏ, యూసీడీ, స్వర్ణ గ్రామం- స్వర్ణ వార్డు సచివాలయాల పరిధిలో సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. మహిళలు దీపాలు వెలిగించి వారి అభిమానాన్ని చాటుకున్నారు.





## పాడేరులో మిన్నంటిన "జయహో అమరావతి" సంబరాలు

**- ఏజెన్సీ ప్రాంతంలోనూ రాజధాని పట్ల సానుకూల స్పందన**




**పాడేరు రూరల్ , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ రాజధాని బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించిన నేపథ్యంలో పాడేరు జిల్లాలో సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లా కేంద్రంలో "జయహో అమరావతి" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, ఇతర జిల్లా అధికారులతో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. అమరావతికి లభించిన చారిత్రాత్మక గుర్తింపును పురస్కరించుకుని అధికారులు కలిసి భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణ మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. రాష్ట్ర భవిష్యత్తుకు అమరావతి కేంద్ర బిందువుగా నిలుస్తుందనే ఆకాంక్ష ఈ వేడుకల్లో స్పష్టంగా ప్రతిఫలించింది. జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని రాజధాని బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఆమోదాన్ని స్వాగతిస్తూ జిల్లా యంత్రాంగం ఉత్సాహంగా పాల్గొనడం గమనార్హం. వివిధ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరిలోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఏజెన్సీ ప్రాంతమైన పాడేరు వంటి ప్రాంతంలో కూడా రాజధాని అంశంపై ఇంతటి సానుకూల స్పందన వ్యక్తమవడం విశేషంగా నిలిచింది. ఈ వేడుకలతో పాడేరు కలెక్టరేట్ ప్రాంగణం "జయహో అమరావతి" నినాదాలతో మార్మోగింది

## అమరావతికి చట్టబద్ధత..నర్సీపట్నంలో అంబరాన్నంటిన సంబరాలు



**నర్సీపట్నం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** నర్సీపట్నంలో అమరావతి రాజధాని సంబరాలు అంబరాన్నంటాయి. ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి పార్లమెంటులో చట్టబద్ధత లభించిన నేపథ్యంలో నర్సీపట్నంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకున్నారు. రాష్ట్రంలో చీకట్లు తొలిగి వెలుగులు వచ్చినట్లుగా సూచిస్తూ, ఆనంద జ్యోతుల పేరిట స్కై లాంతర్లను గాలిలోకి వదిలారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి, ఇతర టీడీపీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. అమరావతి రాజధానిగా చట్టబద్ధత కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తో పాటు ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మొదటి నుంచి ఒకే రాజధాని నిర్ణయానికి నిబద్ధతతో కట్టుబడి ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. అమరావతిని రాజధానిగా నిర్మిస్తూనే, విశాఖను ఆర్థిక రాజధానిగా, రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్ది అన్ని ప్రాంతాల సమ్మిళిత వృద్ధికి అప్పట్లోనే చంద్రబాబు రూపకల్పన చేశారని గుర్తు చేశారు.



## ఘనంగా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఐఏఎస్ ఆత్మీయ వీడ్కోలు



**పాడేరు రూరల్ , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం, సిబ్బంది ఆయనకు ఘనంగా, ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం పాడేరు పండుగ వాతావరణాన్ని తలపించింది.

**భారీ ఊరేగింపు**

పాడేరులోని అంబేద్కర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కలెక్టర్‌పై తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. పూల వర్షం, దింసా నృత్యాలు, గిరిజన సంప్రదాయ కళారూపాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది. కలెక్టరేట్ వద్ద విద్యార్థినులు నృత్యాలతో స్వాగతం పలికారు. ఫ్లూట్, గిటార్ వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

**సత్కార సభ**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సభలో జిల్లా అధికారులు కలెక్టర్‌ను పూలమాలలు, బొకేలు, దుస్సాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, దినేష్ కుమార్ జిల్లా అభివృద్ధి కోసం నిస్వార్థంగా సేవలందించారని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యల పట్ల ఆయన చూపిన నిబద్ధత మరువలేనిదని తెలిపారు. సమర్థుడైన, సౌమ్యుడైన అధికారిగా జిల్లా యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని ప్రశంసించారు.

**అధికారుల అభిప్రాయాలు**

సహాయ కలెక్టర్ కె. సాహిత్ మాట్లాడుతూ, ఈ జిల్లాలో పనిచేయడం ద్వారా కలెక్టర్ వద్ద నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. ఆయనను గురువుగా భావిస్తున్నానని అన్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమాని శ్రీపూజ మాట్లాడుతూ, కలెక్టర్‌తో కలిసి పనిచేయడం గర్వకారణమని, గిరిజన సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. అరకు కాఫీ అభివృద్ధికి ఆయన ఇచ్చిన మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.

**కలెక్టర్ స్పందన**

కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో పనిచేయడం ప్రతిరోజూ ఒక సవాలుగా అనిపించిందని, ప్రతి రోజు కొత్త అనుభవాలను నేర్చుకునే అవకాశం లభించిందని అన్నారు. గిరిజన యువత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అధికారులు ప్రజల సమస్యలను ఓర్పుతో విని, నిజమైన సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. అలాగే, అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడం, వివిధ అవార్డులు సాధించడం ఆనందకరమని పేర్కొన్నారు. అల్లూరి జిల్లాను 2029 నాటికి ఆర్గానిక్ జిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

**ఇతర కార్యక్రమాలు**

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, పాత్రికేయులు పాల్గొన్నారు. శిక్షణ కాలం పూర్తి చేసుకున్న అసిస్టెంట్ కలెక్టర్‌ను కూడా ఈ సందర్భంగా సత్కరించారు.



## రంగాల గురునాయుడు కుటుంబ సభ్యులకు ఐదు లక్షలు చెక్కు అందజేత

**- ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో చెక్కు పంపిణీ**



**మునగపాక , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** మునగపాక మండలం నాగలాపల్లి గ్రామానికి చెందిన రంగాల గురు నాయుడు ప్రమాదవశాత్తు మరణించిన కారణం వల్ల జనసేన క్రియా శీలక సభ్యత్వం ఐదు లక్షల రూపాయలు చెక్కు ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహాయ సహకారాలతో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మృతి చెందిన కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు ఎల్లపు వెంకట భాస్కరరావు కు గురు నాయుడు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇనుప గ్రిల్ డ్రైన్ కవర్ మధ్య కాలు చిక్కుకొని మహిళకు గాయాలు




**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ ఆసుపత్రి గేటు వద్ద కాలువపై ఉన్న ఐరన్ గ్రిల్ డ్రెయిన్ కవర్ (ఇనుపచట్రం) లో మహిళ కాలు ఇరుక్కొని మహిళకు గాయాలు అయిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. అనకాపల్లి మండలం కొత్తూరు నర్సింగరావుపేటకు చెందిన ఎం పావని ఆరోగ్య సమస్య కారణంగా వైద్యం చేయించుకోవడానికి జిల్లా ఆస్పత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకొని మందులు తీసుకుంది. అనంతరం ఇంటికి వెళ్ళు క్రమంలో ప్రధాన గేటు వద్ద కాలు పై ఉన్న ఇనుప రాడ్డులు, ఇనుప గొట్టాలతో ఏర్పాటుచేసిన ఇనుప చట్రంలో పొరపాటున కాలు ఇరుక్కుపోయింది. దీంతో ఆమె కేకలు వేయగా సమీపంలో ఉన్న సెక్యూరిటీ గార్డ్ వచ్చి జాగ్రత్తగా కాలును బయటకు తీసి సపరిచర్యలు చేశాడు. ఈ సందర్భంగా రోగులు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన చట్రంలో రాడ్డుకు రాడ్డుకు మధ్య దూరం ఎక్కువగా ఉండడంతో ఈ సమస్య వచ్చిందన్నారు.గతంలో రాడ్డుకు రాటుకు మధ్య దూరం చాలా తక్కువగా ఉండేదని నూతనంగా తయారు చేయించిన ఇనుప చట్రంలో కొంచెం ఎక్కువ గ్యాప్ ఉండడంతో ఈ సమ స్య తలెత్తుతుందని, అధికారు లు సరిచేసి రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా చేయాలని వారు కోరారు.

## అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు



**రంపచోడవరం , ఏప్రిల్ 03 (మనసులో మాట) ప్రతినిధి :** పోలవరం జిల్లా దేవీపట్నం మండలం గొందూరు మాతృశ్రీ గండి పోశమ్మ,అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 500 మంది పైగా భక్తులు హాజరై అమ్మవారు దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలానికి వాస్తవ్యులు అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## వైసీపీ నుంచి జనసేన పార్టీలోకి భారీ చేరిక.. ఎమ్మెల్యే సమక్షంలో జాయిన్ అయినా మద్దాల ధనలక్ష్మి, నాగప్పరావు




**మునగపాక , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** మునగపాక మండలం టీ శిరసుపల్లి గ్రామాలకు చెందిన వైసీపీ సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి, మద్దాల నాగ అప్పారావు, 200 మంది వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరారు. అచ్యుతాపురం క్యాంపు కార్యాలయంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌వారందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా జగన్తో పాటు ఆ పార్టీ నాయకులతీరు మారలేదని విమర్శించారు.ఈ కార్య క్రమంలో కార్యక్రమంలోజనసేన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# మాయదారి యాప్‌లు..యువత పాలిట శాపాలు

## బదులుగా హత్యలు..బలవన్మరణాలు




- నేటి యువత యాప్ లో డేటింగ్
- విజ్ఞానం పెరిగేకొద్దీ...అజ్ఞానపు అంచుల్లోకి
- యాప్ లో రుణాలు...యమపాసాలు
- బస్టాండ్, రైల్వే స్టేషన్ ,ఎయిర్ పోర్ట్... ఎక్కడ చూసినా సెల్ ఫోన్ సంభాషణ
- యువత పెడు ద్రోవ
- ప్రాణాలను బలిగొంటున్న...యాప్ ల రద్దు కై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలి
- మౌనిక హత్య ఒక ఉదాహరణ




**మల్కాపురం ( కే ఉదయ్ కుమార్ , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** విజ్ఞానం పెరిగే కొద్దీ అజ్ఞానం మరింత ముందుగా తిష్టహో వేస్తూ నేటి యువతను వెంటాడుతూ వారి వారి జీవితాల్లో విషాదాన్నే మిగులుస్తుంది. అనేది నగ్నసత్యం. కానీ నేటి యువత సెల్ ఫోన్లలో యాప్లను ప్రతి రోజు ఒక దినచర్యగా తీసుకొని, సెల్ ఫోన్ కి అంకితమై పోతున్నారు. దీనిలో భాగంగానే బస్టాండ్ , రైల్వే స్టేషన్, రైళ్లలో, ఎయిర్పోర్ట్, వివిధ కార్యాలయాల్లో ఎక్కడ చూసినా యువత సెల్ ఫోన్లతోనే సంభాషిస్తూ తమ సమయాన్ని అంతా వృధా చేస్తూ దర్శనమివ్వడం మనం చూస్తూనే ఉన్నాం. యాప్ లో డేటింగ్... వివిధ యాప్ లో (డేటింగ్ )అంటే గంటను తరబడి ఒకరితో ఒకరు మెసేజ్లు ద్వారా సంభాషించడం పరిచయం పెంచుకోవడం తోపాటు అది ప్రేమ వ్యవహారంగా మారడం, ఇదే వారికి కొరకరాని కొయ్యగా తయారయిందని చెప్పవచ్చు. ఇది వారి జీవితాలలో మరణ శాసనంగా మారుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ విషయాన్ని యువత గ్రహించకపోవడంతో యాపుల ఉచ్చులో దిగుతున్నారు. దీనిలో భాగంగానే ఈ మధ్యకాలంలో గాజువాకలో ఒక దారుణమైన హత్య జరగడం రాష్ట్రమంతా ఉలిక్కిపడే విధంగా ఈ హత్య గావించబడడం ప్రతి ఒక్కరి మనసును కలిసివేసింది. గాజువాకలో నివాసం ఉంటున్న వివాహితుడైన ఓ నేవీ అధికారి, చింతాడ రవీంద్ర, యాప్ లో డేటింగ్ ద్వారా పరిచయమైన మౌనిక అనే ప్రియురాలితో కొన్ని సంవత్సరాల తరబడి సహజీవనం సాగిస్తూ ఈ ప్రేమ వ్యవహారం సాగుతూనే ఉంది. దీనిలో భాగంగానే గత కొద్ది రోజుల క్రితం రవీంద్ర భార్య పుట్టింటికి వెళ్లడంతో ఇదే అదునుగా తీసుకొని రవీంద్ర తన ప్రియురాలని గాజువాక నివాసానికి రప్పించుకొని గుట్టుగా సహజీవనం వీరిద్దరి మధ్య ఆ రెండు రోజులు ఏం జరిగిందో తెలియదు గానీ, రవీంద్ర మౌనికను హత్య చేసి, అతి కిరాతకంగా శరీర భాగాలను విడివిడిగా చేసి, కొన్ని అవయవాలను ఫ్రిడ్జ్ లో పెట్టి, మరికొన్ని అవయవాలను అడవివరం ముల్లల పొదల్లో వేసి, గాజువాక పోలీస్ స్టేషన్ కు వచ్చి లొంగి పోవడం జరిగింది. ఈ కేసు పై గాజువాక పోలీసులు నిందితుని అరెస్టు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సంఘటన యావత్ ప్రపంచం నలుమూలలకు సోషల్ మీడియా వివిధ మాధ్యమాల ద్వారా కోడై కూసింది. ఈ వార్తల వ్యాప్తి కూడా, కొంతమేరకు జరుగుతున్న సంఘటనలు కు మరింత ప్రేరేపిస్తాయని చెప్పుకోవచ్చు.

**వివిధ యాప్ ల ద్వారా రుణాలు......**

నేటి యువత తల్లితండ్రుల భయం లేకపోవడంతో యువత పెడు ద్రోవ పట్టడం, తో పాటు లేనిపోని గొడవలకు పాల్పడడం, తోపాటు మద్యం, గంజాయి మత్తు పదార్థాలకు బానిసలై, చేతిలో డబ్బులు లేక ఆన్లైన్లో వివిధ యాప్ లా ద్వారా రుణాలు తీసుకుని, అవి చెల్లించలేని పరిస్థితుల్లో యాప్ సంస్థల నుంచి ఒత్తిళు రావడంతో ఆ అప్పులు తీర్చలేక సతమతమవుతూ ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితుల్లో నేటి యువత ఆత్మహత్యలు కూడా చేసుకునే సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

**ముందుగా తల్లిదండ్రులు మార్పు రావాలి......**

తమ తమ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే ముందుగా తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికల తో పాటు దిన చర్యను కూడా గమనిస్తూ ఉండాలి. అంతేగాని అత్యంత ఖరీదైన సెల్ ఫోన్లో, ద్విచక్ర వాహనాలు, కొని ఇస్తూ, గొప్పలు చెప్పుకోకుండా చెడు వ్యసనాలకు గురికాకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది.

**చట్టాల్లో మార్పులు రావాలి.....**

జరుగుతున్న పరిణామాలు దృశ్య చట్టంలో మార్పులు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే హత్యలు చేయడం వాటికి ప్రేరేపించే విధంగా సహాయ సహకారాలు అందించడం కేసుల విషయంలో చట్టంలో మరింత కఠిన తరమైన మార్పులు తెస్తే గాని ఇటువంటి సంఘటనలను కొంతమేరకైనా అరికట్టవచ్చు. దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరింత లోతుగా ఆలోచించి చట్టసభల్లో ఈ విషయాలు పై చర్చించి, నిర్ణయం తీసుకున్నట్లయితే ఇటువంటి సంఘటనలకు ఫుల్ స్టాప్ పెట్టవచ్చు.

## కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ఏఓ గా గంటా



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 :** రిటైర్డ్ డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసర్ గంటా మోహన్ రావు పార్వతీపురం మన్యం జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏ.ఓ)గా ఇకపై బాధ్యతలు నిర్వహిస్తారని కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు శుక్రవారం ప్రకటించారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ/ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా కార్యాలయానికి సంబంధించిన సమాచార వ్యవహారాలన్నీ ఇకపై ఏ.ఓ. నిర్వహిస్తారన్నారు. ఇకపై కార్యాలయం నుండి నాయకులకు, కార్యకర్తలకు సమాచారం తెలియ జేయడం, వారి నుండి సమాచారాన్ని సేకరించడం ఏవో ద్వారా జరుగుతుందన్నారు. కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించిన బాధ్యతలు మోహన్ రావు నిర్వహిస్తారన్నారు. జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా విషయాలకు సంబంధించి ఏ. ఓ. కు సహకరించాలని ఆయన కోరారు.

## హోలీ క్రాస్ చర్చిలో గుడ్ ఫ్రైడే ర్యాలీ



**గాజువాక , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** గుడ్ ఫ్రైడే మహోత్సవం హోలీ క్రాస్ చర్చ్ ఆధ్వర్యంలో పవిత్ర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కణితి రోడ్డులో ఎస్ఎఫ్ ఎస్ స్కూలు ఆవరణ నుండి పాత గాజువాక జంక్షన్ మీదగా 70వ వార్డు సర్వీస్ రోడ్ లో ఉన్న చర్చ్ వరకు యేసు క్రీస్తు వేషధారి ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పుర ప్రజలు పాల్గొన్నారు. గుడ్ ఫ్రైడే మహోన్నత త్యాగాలను , మానవజాతికి సమ భావం సమతా వాదం శాంతియుత జీవనం వైపు తన ఆచరణతో బోధనలతో నడిపిస్తున్న యేసు క్రీస్తును రోమన్ సామ్రాజ్యం నియంతృత్వం పాలకులు శిక్ష విధించి కర్కశీగా సిలువపై వేలాడదీసి, దేహానికి మేకులు దిగ్గొట్టి దారుణంగా హత్య చేసిన ఈ రోజు యేసు క్రీస్తు త్యాగానికి అమరత్వనికి చిహ్నం గా ప్రపంచ మానవాళిగా గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటారు అని ఫాదర్ ఆర్జీ ప్రకాష్ అన్నారు.

## అమరావతి బిల్లు ఆమోదం.. రాష్ట్రానికి స్వర్ణయుగానికి నాంది

**- మాజీ మండల అధ్యక్షుడు మారిశెట్ల వెంకటేశ్వరావు**



**రంపచోడవరం , ఏప్రిల్ 03 (మనసులో మాట) ప్రతినిధి :** అమరావతి బిల్లుకు లోక్ సభ, రాజ్యసభలో ఆమోదం లభించడం పట్ల దేవీపట్నం మాజీ మండల అధ్యక్షులు మారిశెట్ల వెంకటేశ్వరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరావతి రాజధాని నిర్మాణం రాష్ట్రానికి సమగ్ర అభివృద్ధికి పునాది వేస్తుందని తెలిపారు. ఆధునిక మౌలిక వసతులు, మెరుగైన పరిపాలనతో అమరావతి దేశంలోనే ఆదర్శ రాజధానిగా అవతరించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతి అభివృద్ధి వలన దేశీయ, విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షితమై పారిశ్రామిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని, యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగావకాశాలు కలుగుతాయని చెప్పారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూడా ఇది తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ఆయన స్వాగతిస్తూ, అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసి ప్రజల ఆశలను నెరవేర్చాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అమరావతి బిల్లు ఆమోదంతో రాష్ట్రవ్యాప్తంగా ఆనంద వాతావరణం నెలకొందిని ఆయన పేర్కొన్నారు.

## నేరడి బ్యారేజి..రామ్మోహన్ నాయుడు కృషి ఫలితమే

**వంశధార ప్రాజెక్ట్ కమిటి ఛైర్మన్ అరవల రవీంద్ర**



**శ్రీకాకుళం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** నేరడి బ్యారేజి నిర్మాణం ద్వారా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి, వ్యవసాయాధారిత సంపదకు అసలైన చరిత్రాత్మక అడుగు పడిన సందర్భంగా, ఆ దిశగా విరామం ఎరుగని పోరాటం చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు వంశధార ప్రాజెక్ట్ కమిటి ఛైర్మన్ అరవల రవీంద్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వంశధార నదిపై నేరడి బ్యారేజి నిర్మాణానికి సంబంధించి నదీహొజలాల ట్రిబ్యునల్ తుది తీర్పు రావడం, దానికి అనుగుణంగా కేంద్ర జలశక్తి శాఖ తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ద్వారా నిర్మాణాత్మక ప్రాజెక్టు కోసం మాత్రమే కాకుండా, శ్రీకాకుళం జిల్లా రైతాంగం, చిరు, మధ్యతరగతి రైతుల భవిష్యత్తును సంపూర్ణంగా మార్చే అవకాశాలు ఏర్పడ్డాయని అయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా చిక్కుపడిన ఈ సున్నితమైన, క్లిష్టమైన నదిజలాల విషయంలో మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అలుపెరగని పోరాటం చేశారని రవీంద్ర అన్నారు. .పార్లమెంట్, జాతీయ స్థాయి వేదికలను ఉపయోగించి ఈరోజు పరిష్కారం అయ్యేలా కృషి చేసారని అన్నారు. ట్రిబ్యు నల్ గొట్టా బ్యారేజి వద్ద వంశధార నదిపై మొత్త o115 టిఎంసి జలాల లభ్యతను ఖరారు చేయగా, దానిలో సగం నీరు సిక్కోలు రైతన్న వాడుకుని సిరుల పంటలు పండిస్తారని ఆనందం వ్యక్తం చేశా రు. ఈ నిర్ణయం ద్వారా శ్రీకాకుళం జిల్లా సాగునీటి పరిధి గణనీయంగా పెరిగి, వ్యవసాయ సామర్థ్యం మరింత పెరగనుందని అన్నారు. ఇంతటి పెద్ద సమస్యను సుస్థిరంగా పరిష్కరించడంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, కేంద్ర రాష్ట్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చె న్నాయుడు లకు అరవల రవీంద్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనుమతులు వచ్చిన నేపథ్యంలో నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కోరారు.

## ఐజేయు నూతన అధ్యక్షుడు, సెక్రటరీ జనరల్ సన్మానించిన అనకాపల్లి జిల్లా ఏపీయూడబ్ల్యూజే..ఎపిఈఎంజేఏ నాయకులు



**నర్సీపట్నం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐ జె యు) జాతీయ అధ్యక్షుడిగా పంజాబ్ రాష్ట్రానికి చెందిన బల్వీందర్ సింగ్ జమ్ము, సెక్రటరీ జనరల్ గా ఆంధ్రప్రదేశ్ చెందిన డి.సోమ సుందర్ లు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. విజయవాడలో జరుగుతున్న ఐజేయు 11వ ప్లీనరీ సందర్భంగా ఆదివారం ఐ.జె. యూ. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీయూ డబ్ల్యూజే) రాష్ట్ర కార్యదర్శి సి. హెచ్. బి. ఎల్. స్వామి, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీఈఎంజేఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల కిషోర్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎ.డి.బాబు, కే.రాధాకృష్ణ లు సన్మానించి, అభినందించడం జరిగింది.

## ఆదివాసి ప్రజలకు బతుకులకు రక్షణ కల్పించే చట్టాల కోసం అడ్డుపడడం నా పాపమా!



**చింతపల్లి , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నాని కూడా భావన లేకుండా నాపై దాడికి ప్రేరేపించిన గిరిజనేతర్లను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని... జీకే వీధి పోలీస్ శాఖ వారికి, ఎంపీడీవో, మండల రెవెన్యూ అధికారులు వారికి అందజేసిన వినతి పత్రం అందజేసిన ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్. ,రింతాడ గ్రామపంచాయతీ పరిధిలో రింతాడ గ్రామం భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ భూభాగానికి చెందిన రింతాడ గ్రామంలో 78/1 సర్వేనెంబర్ గల గ్రామకంఠ భూమిలో గిరిజనేతరులు 1/ 70 భూ బదలాయింపు చట్ట నిబంధనలను ఉల్లంఘించి, చట్టవిరుద్ధంగా భవనాన్ని అక్రమ నిర్మాణం చేపడుతున్న విషయాన్ని ఫిర్యాదు చేయగా దాని నిమిత్తం స్పందించి ఆ నిర్మాణం అధికారి వారు ఆపేమని ఆదేశించినప్పటికీ, ఆ సమయంలో స్థానిక ఉప సర్పంచ్ గా ఆ ప్రాంతాన్ని అధికారి వారితో నేను సందర్శించడం జరిగింది. నా బాధ్యతగా ప్రజలకు సేవలందిస్తూ అందిస్తూ ఆదివాసి హక్కుల చట్టాల్ని ఉల్లంఘన జరుగుతుందని, మా ఆదివాసి ప్రజలకు బతుకులకు రక్షణ కల్పించే చట్టాలను రక్షణకై, అమలు ముందుకు వెళ్తున్న నన్ను టార్గెట్ చేసి, రాజ్యాంగ బద్ధమైన అధికార పదవిలో ఉన్నానని భావన కూడా చూడకుండా, స్థానిక అధికారి వారి చెప్పిన ఆదేశాలను లెక్కచేయకుండా గౌరవ రింతాడ సర్పంచ్ గారి భర్త గారు,భార్య సర్పంచ్ పదవి అధికారంతో భర్త సూపర్ సర్పంచిగా చలమణి అవుతూ,ఆ సూపర్ సర్పంచ్ ను అడ్డంగా పెట్టుకుని గిరిజనేతరుడు గ్రామంలో తప్పుడు దృవపత్రాలు చూపి, తమ ఆర్థిక అంగ రాజకీయ బలాన్ని ఉపయోగించి ఇక్కడ నివసిస్తున్న అమాయక ఆదివాసి ప్రజలను మాయ మాటలతో లోబర్చుకొని మా ఆదివాసి చట్టాలను ఉల్లంఘించిందే కాక, సూపర్ సర్పంచ్ గా చలామణి అవుతున్న సర్పంచ్ గారి భర్తను అండదండలతో, సూపర్ సర్పంచ్ మరియు కొంతమంది గ్రామ పెద్దలను వెనకేసుకొనొచ్చి మూకు ముమ్మడిగా నాపై దాడికి ప్రేరేపించిన గిరిజనేతర్లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జీకే వీధి పోలీస్ స్టేషన్ ఈరోజు ఫిర్యాదు చేయడం జరిగింది. రెవెన్యూ పంచాయతీ అధికారి వారు కూడా తక్షణమే స్పందించి అక్రమంగా ఆక్రమించిన స్థలాలలో జరిగిన నిర్మాణ కట్టడాలను కూల్చివేయాలని మండల ఎంపీడీవోకి, మండల డిప్యూటీ రెవెన్యూ అధికారి వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## వెలమ విద్యార్థులు ఉన్నత చదువుల్లో బాగా రాణించాలి : ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** వెలమ కుల విద్యార్థులు చదువులో బాగా రాణించి ఉన్నత చక్రాలకు చేరుకోవాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాది శ్రీనివాసులు నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం అనకాపల్లి జిల్లా వెలమ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో అనకాపల్లి మరియు పరిసర ప్రాంత పేద పిల్లలకు ఉచిత పాలిటెక్నిక్ మరియు ఏపీ ఆర్ జె సి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సంఘఅధ్యక్షులు డాక్టర్ డి సింహాచలం నాయుడు మాట్లాడుతూ ఈ కోచింగ్ సెంటర్ విద్యారంగం లో అనుభవజ్ఞులు అయిన ఉపాధ్యాయులచే నిర్వహిం చడం జరుగుతుందన్నారు. అనకాపల్లి మరియు పరిసర ప్రాంత విద్యార్దులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, బాగా చదివి ఉన్నత ర్యాంకులు తెచ్చుకోవాలని ఆయన కోరారు. ఆ విధంగా మీ తల్లిదండ్రులకు, మన సంఘానికి, పుట్టిన గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితి గా విచ్చేసిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ గాదె శ్రీనివాసులు నాయుడు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంతమంచి అవకాశాన్ని మీకు అందచేస్తున్న సంఘ ప్రతినిధులకు మంచి పేరు వచ్చేలా బాగా చదివి మంచి ర్యాంకులను సాధించాలని పిల్లలను ఆశీర్వదించి, కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సంఘ ప్రతినిధులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్సులతో పాటు ఆర్థిక కార్యదర్శి ఆర్ కృష్ణకుమార్ సంఘ ప్రతినిధులు పి శ్రీరామమూర్తి, జి అర్జున్, ఎల్ సూర్యనారాయణ, ఎం. రాంబాబు మాస్టారు, డాక్టర్ సందీప్, రాము మాస్టారు, రొంగల దేముడు బాబు, రొంగల శ్రీనివాసరావు, నాగరాజు, జాగాన ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం : డా.యువరాజ్



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 :** జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. యువరాజ్ జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డితో కలిసి పాచిపెంట మండలం పెద కంచూరు గ్రామాన్ని పర్యటించి గ్రామ సమీపంలో అల్యూమినియం స్మెల్టర్ యూనిట్ ఏర్పాటుకు సంబంధించి ముందస్తు సాధ్యాసాధ్యాలను పరిశీలించ డానికి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ, సర్వేయర్, అటవీశాఖ అధికారులతో మాట్లాడి భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన అప్రోచ్ రోడ్ల నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై గల అవకాశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ యువరాజ్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలంగా భూముల వినియోగంపై సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల అధికారి సీతారామ్, పాచిపెంట మండల తహసీల్దార్ రవి, పరిశ్రమల ప్రోత్సాహక అధికారి బ్రహ్మాజీ, ఏపీఐఐసీ అధికారులు, సర్వేర్లు, సచివాలయ సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతి రైతుల కష్టాలు, కన్నీళ్లు మరియు త్యాగాలు ఫలించాయి



**శ్రీకాకుళం , ఏప్రిల్ 03 ( మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతి ని నెలకొల్పేందుకు అమ రావతి రైతులు సాగించిన పోరాటం విజయం సాధి ంచింది; వారి అపార మైన కష్టాలు, కన్నీళ్లు మరియు త్యాగాలు ఎట్టకేలకు ఫలించాయి. పార్లమెంటు ఉభయ సభలలోనూ, పార్టీలకు అతీతంగా -TDP, బీజేపీ, జనసేన మరియు కాంగ్రెస్ సహా ప్రతి ఒక జాతీయ ప్రాంతీయ పార్టీ అమరావతి ఏకకంఠం ఎన్నుకున్నారు , అయిదు కోట్ల ఆంధ్రుల కల నెరవెరింది , రైతుల త్యాగం ఫలించింది , రైతులు చేసిన పర్ధం చరిత్రలో లికించబడతయి , అమరావతి శాశ్వత రాజధానిగా చరిత్రలో చిరస్థాయిగా లికించబడుతోంది. అమరావతి శాశ్వత రాజధాని కావాలి ,అమరావతి శాశ్వత రాజధాని బిల్లు ప్రవేశపెడు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ , అమరావతి రాజధాని కావాలనీ కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , బీజేపీ ఆంధ్ర ప్రదేశ్ అధినేత పి. వి. ఎన్. మాధవ వారి ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. అమరావతి రాజధాని గా ఎంపులోక్‌సభలో ,రాజ్యసభ అమరావతి బిల్లు ఆమోదం పొందిన ఈ చారిత్రక సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది పౌరులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. నేటి రోజు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక కీలకమైన మలుపుగా నిలుస్తుంది. అమరావతిని మన రాష్ట్ర ఏకైక, శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ అమరావతి బిల్లు ఆమోదం పొందడం అనేది, మన ప్రజల సంకల్పానికి, స్థైర్యానికి మరియు ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తుంది. 33,000 ఎకరాలకు పైగా భూమిని అర్పించి, సాటిలేని త్యాగం చేసిన అమరావతి ప్రాంత రైతాంగానికి నా ప్రగాఢ గౌరవాలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను; వారి ఈ విశ్వాసపూర్వక చర్య తరతరాల పాటు గుర్తుండిపోతుంది. అమరావతి నిర్మాణానికి దృఢమైన పునాది వేసిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వాన్ని కూడా నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ కలను సాకారం చేయడంలో నిరంతర మద్దతు అందించిన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరియు చీణూా ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. గత ప్రభుత్వపు తిరోగమన, ఏకపక్ష నిర్ణయాల వల్ల తలెత్తిన సవాళ్ల నడుమ –రైతుల పోరాటాలు, మహిళల ఆవేదన మరియు యువత ఎదుర్కొన్న అనిశ్చిత భవిష్యత్తు వంటి క్లిష్ట పరిస్థితులలోనూ – ఆంధ్రప్రదేశ్ ప్రజలు అద్భుతమైన స్పష్టతను మరియు ధైర్యాన్ని ప్రదర్శించారు. ఒక స్థిరమైన చీణూా ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా, వారు ప్రగతిని, స్థిరత్వాన్ని మరియు తమ ఆశయాలకు అనుగుణమైన భవిష్యత్తును ఎంచుకున్నారు. పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించడంతో, ఆంధ్రప్రదేశ్ ప్రజలలోనే కాకుండా పారిశ్రామికవేత్తలు మరియు పెట్టుబడిదారులలో కూడా ఒక బలమైన, నూతన విశ్వాసం చిగురించింది. అమరావతి ఇకపై కేవలం ఒక రాజధానిగా మాత్రమే కాకుండా, ఆశకు, స్థైర్యానికి మరియు సమిష్టి సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుంది. 'స్వర్ణ ఆంధ్ర 2047' కలను సాకారం చేయడంలో అమరావతి కీలక పాత్ర పోషిస్తుందని, అలాగే ప్రధానమంత్రి మోదీ 'వికసిత్ భారత్ 2047' దార్శనికతకు గణనీయమైన తోడ్పాటును అందిస్తుందని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను.

## పి.ఆర్.సి కమిషన్ నియమించి ఐ.ఆర్ వెంటనే ప్రకటించాలి

**- భోగాపురం ఏపిఎన్‌జిఓ అధ్యక్షులు కొమ్మూరు దుర్గారావు డిమాండ్**



**నెల్లిమర్ల , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** అమ రావతిని శాశ్వత రాజధానిగా చట్ట బద్ధత కల్పించడంపై ఏపి ఎన్‌జిఒ సంఘం స్వాగతిస్తున్నట్లు ఏ పి ఎన్ జి ఓ సంఘం భోగాపురం అధ్యక్షులు కొమ్మూరు దుర్గారావు, కార్యదర్శి అప్పలనాయుడు తెలియ జేశారు. ఆయిన శుక్రవారం భోగాపురంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పి.ఆర్. సి.. కమిషన్ వెంటనే నియమించి ఐ. ఆర్.. ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగుల సరెండర్ లీవ్ గత నాలుగేళ్లగా బకాయి ఉన్న మొత్తాలను విడుదల చేయాలని కోరారు..అదేవిదంగా జి. పి. ఎఫ్.. ఏ. పి. జి. ఎల్.. రిటైర్ ఉద్యోగుల బకాయలు.. మెడికల్ రియంబర్స్ మెంట్ బకాయలు చెల్లింపుకు ప్రభుత్వం 7000 కోట్లు రూపాయలు విడుదల చేయడం పై హర్షం వ్యక్తం చేశారు.అందుకు కృషి చేసిన రాష్ట్ర అధ్యక్ష. కార్య దర్శులు..విద్యాసాగర్..డి.వి.రమణ ను అభినందించారు.

## క్వాలిటీ విషయంలో కట్టుబడి ఉన్నాం




**పాయకరావుపేట , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** మెయిన్ రోడ్డు విస్తరణ పనుల్లో క్వాలిటీ విషయంలో కట్టుబడి ఉన్నట్లు టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు యాళ్ల వరహాలబాబు ,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,టీడీపీ మండలపార్టీ అధ్యక్షులు చించెలపు పద్దు,టీడీపీ నాయకులు గూటూరు శ్రీను,రాష్ట్ర నాటకరంగం అకాడమీ డైరెక్టర్ పల్లావిలియంకేరీ వీరంతా తెలియచేసారు.పాయకరావుపేట పట్టణ టీడీపీ కార్యాలయం వద్ద శుక్రవారం ఈసందర్బంగా స్థానిక విలేకరులతో వీరు మాట్లాడారు. వైస్సార్సీపీ నాయకులు చేసిన ఆరోపణలు అవాస్తవాలు అంటూ వీరంతా మాట్లాడారు. రోడ్డు విస్తరణ పనుల నాణ్యత నాణ్యత విషయంలో కాంట్రాక్టర్, ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు.అసలు రోడ్ విస్తరణ నిర్మాణపనులు పూర్తవ్వకుండానే నాణ్యత గురించి మాట్లాడుతున్నారంటే వాళ్ళకు ఈవిషయపై సరైన అవగాహన లేదని అన్నారు. రోడ్ కొలతలు ఏ లేయర్ ఎంత వేయాలి అన్న విషయాలపై సబ్జెక్ట తెలిస్తే మాట్లాడాలని అన్నారు. హోం మంత్రి అనిత కూటమి నాయకులు పూర్తిగా నాణ్యతకు కట్టుబడి ఉంటా మన్నారు. రోడ్ నాణ్యత విషయంలో కాంట్రాక్టర్, సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. పుంతరోడ్ లో కల్వర్ట్ సమస్య హోం మంత్రి అనిత దృష్టికి స్థానిక నాయకులు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. గత రెండు నెలల క్రితం ఎండివో శాంక్షన్ చేసారని టెండర్ స్థాయికి వెళ్లిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నట్లు తెలిపారు.ఉచిత బస్సు. గ్యాస్ పథకం, అన్నదాత సుఖీభవ అలాగే ప్రతియేటా జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తుందన్నారు.

డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు అలాగే కానిస్టేబుల్ నియామకాలు ఇంకా నక్కపల్లి మండలంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా ఉద్యోగాలు కల్పన చేస్తున్నట్లు చెప్పారు. వాళ్ల వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. వాళ్ల ప్రభుత్వ హయాంలో రోడ్లు వేసిన దాఖలాలు లేవన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యత పట్ల హోం మంత్రి అనిత దిశా నిర్దేశం చేశారని అన్నారు. నిర్మాణ పనులు పూర్తయ్యాక మాట్లాడాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అలాగే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవ్వని హామీలు కూడా కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్న సంగతి రాష్ట్ర వ్యాప్తంగా తెలిసిందేనని అన్నారు. వైస్సార్ నాయకులు మాట్లాడిన మాటలు ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్ర హోంమంత్రి అనిత ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి జరుగుతుందన్నారు.వాళ్ల ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఏం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కంకిపాటి వెంకటేశ్వరరావు,మజ్జూరి నారాయణరావు, బొందు కాశీ విశ్వనాథం, పెద్దిరెడ్డి శ్రీను, సిహెచ్ పేర్రాజు, జూరెడ్డి ప్రసాద్, గొల్లపల్లి నాగు, బోడపాటి శ్రీను, పెదిరెడ్డి పండు, పెంకే గోవిందు, ఏమిలి దుర్గాప్రసాద్, జగ్గన్నదొర, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో దొంగతనాలు పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 :** వేసవి కాలంలో జిల్లాలో దొంగతనాలు జరిగేందుకు అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు. వేసవి కాలంలో చాలా మంది కుటుంబ సమేతంగా ప్రజలు స్వగ్రామాలకు, పర్యటనలకు వెళ్ళడం, ఇళ్ళను ఖాళీగా వదిలి ఇతర ప్రాంతాలకు వెల్లడం, ఆరుబయట నిద్రించడం వలన దొంగతనాలు, చోరీలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కావున, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళే సమయంలో స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, మున్సిపల్ ప్రాంతాల్లో అనగా విజయనగరం 1వ, 2వ పట్టణ, రూరల్, నెల్లిమర్ల, రాజాం, బొబ్బిలి ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం (ఎల్.హెచ్.ఎం.ఎస్) సేవలను వినియోగించు కోవాలన్నారు. పోలీసులకు ముందస్తుగా సమాచారం ఇవ్వడం వలన గస్తీ, పెట్రోలింగు సమయాల్లో ఆయా ఇళ్ళపై ప్రత్యేకంగా నిఘా పెట్టే అవకాశం ఉంటుందన్నారు. ఎల్.హెచ్.ఎం.ఎస్. యాప్ ను మొబైల్ ఫోన్లలో డౌన్లోడు చేసుకొని, పోలీసుశాఖకు రిక్వెస్ట్ పంపినట్లయితే స్థానిక పోలీసులు ఆయా ఇండ్ల పరిసరాల్లో ప్రత్యేకంగా కెమెరాలను ఏర్పాటు చేసి, ఆయా ఇండ్లను నిరంతరం గమనిస్తూ, పర్యవేక్షిస్తుంటారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు.అదే విధంగా పరీక్షలు పూర్తయి వేసవి సెలవులు కారణంగా ఇంటి వద్దనే ఉంటున్న తమ పిల్లలను ఒక కంట కనిపెడుతుండాలన్నారు. ఈతల కోసం చెరువులు, నదులు, నూతుల్లో దిగకుండా చూడాలని, నిపుణుల పర్యవేక్షణలోనే ఈత నేర్చుకొనే శిక్షణ పొందాలన్నారు. పిల్లల్లో నైతిక విలువలు పెంచేందుకు, వారిలో క్రీడా ప్రతిభను, డ్రాయింగ్, సింగింగు, డాన్స్ వంటి సృజనతాత్మకమైన కళలను, నైపుణ్యాలను వెలికితీసే విధంగా చర్యలు చేపట్టాల న్నారు. పిల్లలు చెడు స్నేహాలకు, వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా వారి ప్రవర్తనను గమనిస్తుండాలని, వారిపై ప్రేమ కనబరుస్తూనే వారు ఎక్కడకు వెళ్ళింది, ఎవరితో స్నేహం చేస్తున్నది, వారు ఏమి చేస్తున్నది గమనించాలని తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ ఎ.అర్.దామోదర్ సూచించారు.వేసవి కాలంలో దొంగతనాలను నియంత్రించేందుకు జిల్లా పోలీసుశాఖ నైట్ పెట్రోలింగును, గస్తీని ముమ్మరం చేస్తున్నప్పటికి, ప్రజలు కూడా దొంగతనాల నియంత్రణకు తమవంతు బాధ్యతగా కొన్ని జాగ్రత్తలను పాటించాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ దొంగతనాలు జరగకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలని కోరుతూ జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కొన్ని సూచనలు చేసారు.కొన్ని ముఖ్యమైన సూచనలు:ఇంటిపై నిఘా పెట్టుకొనేందుకు ఇంటి పరిసరాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇంటిలోకి ఇతరులు ప్రవేసించకుండా తలుపులను, కిటికీలను వేయాలని, బలమైన గడియలను, తాళాలను వేయాలన్నారు. ఇండ్లను తరుచూ గమనించే విధంగా నమ్మకమైన వ్యక్తులకు సమాచారం అందించాలన్నారు. రాత్రి సమయాల్లో ఇంటి ఆవరణంలో లైట్లు వెలిగేలా చూడాలన్నారు. ఇంటి పరిసరాల్లో అపరిచిత వ్యక్తులు తిరుగుతున్నట్లయితే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100/112కు సమాచారం అందించాలన్నారు. విలువైన వస్తువులను, ఆభరణాలను ఇంటిలో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవడం ఉత్తమమన్నారు.బయట ప్రాంతాలకు వెళ్ళుతున్న విషయాలను సోషల్ మీడియాలోను, వాట్సాప్ స్టేటస్ ల్లో పెట్టవద్దని ప్రజలకు సూచించారు.

## విపత్తు నిర్వహణపై అవగాహన కార్యక్రమం

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 :** ఎం.వీ.జీ.ఆర్–ఎన్.ఎస్.ఎస్ యూనిట్, 5వ బెటాలియన్ ఏపీఎస్పీ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం సహకారంతో శుక్రవారం కళాశాల ప్రాంగణంలో విపత్తు నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. విపత్తు సంసిద్ధత, ప్రతిస్పందన వ్యూహాలు, మరియు అత్యవసర పరిస్థితులలో సమాజ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.ప్రధాన రిసోర్స్ పర్సన్, ఇన్స్పెక్టర్ ఎస్. చంద్ర శేఖర్, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నేటి ప్రపంచంలో విపత్తు నిర్వహణపై అవగాహన యొక్క అత్యంత ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఆయన రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్.డీ.ఆర్.ఎఫ్) యొక్క పాత్రలు మరియు బాధ్యతలను వివరిస్తూ, అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడటానికి విపత్తు నిర్వహణ నైపుణ్యాలను పొందడంలో యువత భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను ప్రముఖంగా తెలియజేశారు. 25 మంది సభ్యుల విపత్తు ప్రతిస్పందన బృందం, ముఖ్యంగా తుఫానులు మరియు వరదల వంటి విపత్తుల సమయంలో ఉపయోగించే వివిధ పరికరాలు మరియు పద్ధతులను ప్రదర్శిస్తూ ప్రత్యక్ష ప్రదర్శనలు మరియు ఆచరణాత్మక తరగతులను నిర్వహించారు. నదులు, సముద్రాలలో వ్యక్తులను ఎలా రక్షించాలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అలాగే ఉరుములు, మెరుపులు, అగ్నిప్రమాదాలు, భూకంపాలు, రైలు ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి వారికి అవగాహన కల్పించారు.ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, సీ.పీ.ఆర్ శిక్షణ, ప్రాథమిక శారీరక పరీక్షా పద్ధతులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.



విపత్తుల తీవ్రత, అనూహ్యతపై అవగాహన కల్పించేందుకు ఈ బృందం ఆంధ్రప్రదేశ్కు చెందిన వాస్తవ సంఘటనలను కూడా ప్రదర్శించింది. విపత్తుల నివారణకు సంబంధించిన వివిధ అంశాలు, సాధనాలపై ఏర్పాటు చేసిన ఒక ప్రదర్శనను విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి జి. శివ ప్రసాద్, ఆర్.ఎస్.ఐ; కె. భాస్కర రావు, ఆర్.ఎస్.ఐ; ఎం.వీ.జీ.ఆర్–ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. షణ్ముఖ రావు; డా. జి. ఆంజనేయులు, ఈ.సీ.ఈ ప్రొఫెసర్ ఎం.వీ.జీ.ఆర్ బాలుర హాస్టల్ వార్డెన;? ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు; అధ్యాపకులు, విద్యార్థులు హాజరయ్యారు.

## అమరావతి చట్టబద్ధతపై గాజువాక 75 వార్డు లో సంబరాలు..పల్లా నాయకత్వంలో టిడిపి శ్రేణుల సంబరాలు



**గాజువాక , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించిన సందర్భంగా గాజువాక 75 వార్డు లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు తో పులి లక్ష్మీబాయి రమణారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆనందోత్సాహాలతో వేడుకలు జరిపారు . నినాదాలతో ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా పులి లక్ష్మీబాయి రమణారెడ్డి మాట్లాడుతూ, అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు న్యాయం చేసిన చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఇది కేవలం రాజధాని నిర్ణయం మాత్రమే కాకుండా, తెలుగుజాతి ఆత్మగౌరవానికి దక్కిన గౌరవమన్నారు. రైతుల త్యాగాలు, ప్రజల శాంతియుత పోరాటం ఫలితంగా ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. గత వైసీపీ పాలనలో అమరావతిని నిర్లక్ష్యం చేసి, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళంలోకి నెట్టారని పల్లా విమర్శించారు. రాజధాని అంశంపై ప్రజలను అయోమయంలోకి నెట్టి అభివృద్ధిని అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. ఇప్పుడు కేంద్రం స్పష్టంగా అమరావతిని చట్టబద్ధ రాజధానిగా గుర్తించడం ద్వారా అన్ని అనుమానాలకు తెరపడిందన్నారు. ఇకపై అమరావతి అజేయమని, రాష్ట్రానికి స్పష్టమైన గుర్తింపుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రాజధాని విషయంలో అపోహలు, తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, అభివృద్ధి వ్యతిరేక శక్తుల మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అమరావతి బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ కి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి, కూటమి ప్రభుత్వ సంకల్పంతోనే ఈ చారిత్రాత్మక విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాజువాక 75 వార్డు లో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకోవడం ప్రజల్లో అమరావతిపై ఉన్న విశ్వాసాన్ని మరోసారి స్పష్టంచేసిందని పులి లక్ష్మీబాయి రమణారెడ్డి గా అన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దాడ సోము నాయుడు, సిరిముసిరి శ్రీనివాసు రావు, కడవల రమణ, దొమ్మేటి సోము నాయుడు, మొల్లి రమణ, నీలపు అప్పలరెడ్డి, తదితరులు పాల్గున్నారు.

## మృత్యువుతో పోరాడి..వైద్యులని గెలిపించి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 :** కళ్ళు తెరవని ఆ పసిగువ్వ వైద్యులకే సవాల్ విసినట్టు అయింది. తన కడుపులోకి తల్లి పాలు వెళ్ళటం లేదు..ఏ ద్రవ పదార్థం ఇమడటం లేదు. తను పడే నరకం..ఆ దేవుడుకి తప్ప ఎవరికీ తెలియటం లేదు. సమస్య ఎక్కడ వుందో వైద్యులకు కూడా అంతుచిక్కటం లేదు. వైద్యులు వివిధ రకాల పరీక్షలు చేశారు. ఎన్నో విధాలుగా ఆ పసికందును పరిశీలించారు. అది రోగమూకాదు...జబ్బు కూడా కాదు. ఎక్కడో సుమారు 20 లక్షల మందికి వచ్చే ఒక అనూహ్య పరిణామ దశ. ఎమెచ్యూర్ టరాటోమా అని వైద్య భాషలో చెబుతారు. కానీ అదే అని ధ్రువీకరించడానికి ఎందరో వైద్యులు పరీక్షలు చేశారు. చివరికి విజయనగరంలోని వెంకట పద్మా హాస్పటల్‌కు వచ్చారు. ఆ తల్లిదండ్రులు..చందక సాయి ప్రసాద్, శిరీషలు...ఆ పిల్లని ఒడిలో వేసుకుని "వైద్యోనారాయణో హరి' అనే నానుడిని గుర్తుచేసుకుని, డాక్టర్ వేంకటేశ్వరరావు బృందాన్ని నమ్మారు. అతనిమీద భారాన్ని వేశారు. ఒక ధైర్యాన్ని పొందారు. కారణం తను 35 ఏళ్ళ అనుభవం ఉన్న వైద్యులు. చాలా క్రిటికల్ సమస్యలని కూడా చేధించి గోల్డ్ మెడల్ పొందారు. ఇక ఎమైనా తన బిడ్డకు తానే రక్షణ అనే నిర్ణయానికి వచ్చారు. ఆ పసిబిడ్డ... వైద్యుల అన్ని పరీక్షలను తట్టుకుంది. విచిత్రమేమిటంటే..తల్లి పాలు లేకుండా నరాలద్వారా ద్రవాలు అందించినా...తనేకే ఇది పరీక్ష కాదు అన్నట్లు ఉండేది. ఎన్నో అంశాలను పరీక్షించి..పరిశీలించి ఆఖరికి ఎందరో వైద్యులను సంప్రదించి చివరికి డాక్టర్ వేంకటేశ్వర రావు ఆ పసికందుని పీడిస్తున్నది టెరాటోమా అని గుర్తించారు. వెంటనే తన వైద్యబృందాన్ని అప్రమత్తం చేశారు. ప్రతీ క్షణం ఆ పసికందును కంటికి రెప్పలా చూశారు. హఠాత్తుగా రక్తం పోవడం..రక్తం వాంతులు అవడం...పొటాషియం తగ్గిపోవడం...ఇన్‌ఫెక్షన్లు రావడం ఒకటికాదు..ఎన్నో రకాల మార్పులను చూస్తున్నారు. ఎప్పటికప్పుడు తగిన తనిఖీతో పాటు సకాలంలో తగిన వైద్యం అందించారు. ఇంతవరకూ





ఒక పద్ధతి . ఇక ఆమెకు ఆపరేషన్ చేయాలి. బహుశా మూడు ఇంచెల కణితి ఉండచ్చు అని వైద్యులు భావించారు. ఎది ఎమైనా అరుదైన ఈ కేసును డీల్ చేయాలని ఛాలెంజ్‌గా తీసుకున్నారు. డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ శ్రీకాంత్(అనస్తీషియా)వైద్యుల సహకారంతో పాటు రమారమి 15మంది బృందం ఆ ఆపరేషన్‌కు సిద్ధం చేశారు. ఏ నిమిషంలోనైనా పాప ప్రాణం విడవచ్చు. మత్తు ఏ మోతాదులో ఇవ్వాలో చాలా నిశితంగా గమనించారు. ఒక్కొక్క లేయర్‌గా మెదడు, ఎముకలు, జుత్తు.. పెరగాలి కానీ, ఆ పాపలో ఏ లేయర్ స్పందించటం లేదు. ప్రతిక్షణం వైద్యులు పాపని కనిపెడుతూ...చికిత్సకు ఉపక్రమించారు. మత్తు మందు తగిన మోతాదులో ఇవ్వడానికి చాలా ఆలోచించారు. డాక్టర్ గిరిప్రసాద్ ఇస్తున్న వైద్యం కూడా చాలా క్రిటికల్ పొజిషన్ నుంచి బయటపడే మార్గాన్ని ఆలోచించింది.చికిత్స జరిగింది. ఆశ్చర్యం ఏమిటంటే మూడు ఇంచెలు ఉంటుందని భావించిన కణితి అరకిలో ఉంది. పాప పుట్టిన బరువు 2.68 కిలోలు. అందులో 500 గ్రాములు కణితే ఆక్రమించింది. 25 సెకెండ్స్ దాటినా ఊపిరి ఆడక చనిపోవచ్చు. దానిని కూడా దృష్టిలో పెట్టుకుని చికిత్స చేసి అరకిలో కణితి తీసారు. అక్కడ వైద్య లందరికీ ఇది పరీక్షాసమయమే..తమ వైద్యవిజ్ఞానంపై ..విశ్వాసంతో సక్సెస్ అయ్యారు. ఈ విషయమై..డాక్టర్ వేంకటేశ్వరరావు శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. వైద్యుల సాహసోపేత నిర్ణయం..వారి నమ్మకం...మా ఆసుపత్రిపై తల్లిదండ్రులకు ఉన్న భరోసా వెరసి.. ఆపరేషన్ సక్సెస్ అయిందని ఆ పికందును చూపారు. నిజానికి ఈ పక్సెస్‌లో హిరో... "ఆ పాప'. అని వైద్యులు శ్రీకాంత్, గిరిప్రసాద్ తెలిపారు.

## రోజురోజుకు వేడెక్కిపోతున్న ఎండలు

**- నిర్మాణస్యంగా ఉన్న అనకాపల్లి అచ్యుతాపురం మెయిన్ రోడ్డు**

**మునగపాక , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** ఒక్కసారిగా వాతావరణం లో మార్పులు సంభవించడంతో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 8 గంటలు నుండి విపరీతమైన ఎండలు కాయడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో ఎప్పుడు జనాలతో రద్దీగా ఉండే అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు జన సంచారం లేకపోవడంతో నిర్మాణస్యంగా తయారయింది. ఎప్పుడు లేని స్థాయిలో ఈ సంవత్సరం వాతావరణంలో పెను మార్పులు సంభవించి 40, 50 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు ఉపాధి కూలీలు ఎండ వేడిమి లేకపోవడంతో సక్రమంగా పనులు సాధించుకునేవారు. అయితే ఎండలు పూర్తిస్థాయిలో వేడి ఎక్కడంతో ఉపాధి కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పని చేసే చోట కనీసం టెంట్లు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఎండవేడిమికి పిల్లలు వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అప్పుడప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో ఇంటిలో ఉండలేక బయటకు రాలేక నానా అగసాట్లు పడుతున్నారు.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# కలియుగ కర్ణుడు కోట్ల రఘు

- ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవలోనూ అగ్రేశ్వరుడే
- పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి రూ 30 వేలు విరాళం



**నెల్లిమర్ల , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** జనసేన నాయకులు, కొవ్వాడ అగ్రహారం మాజీ సర్పంచ్ కోట్ల రఘు తన ఉదార స్వభావంతో మరోసారి వార్తల్లో నిలిచారు. అటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా నిలుస్తూనే, ఇటు సామాజిక సేవలోనూ తనదైన ముద్ర వేస్తూ 'కలియుగ కర్ణుడు' అనే పేరును సార్థకం చేసుకుంటున్నారు.

**ఆలయ నిర్మాణానికి భారీ విరాళం:**

పూసపాటిరేగ మండలం, పోరాం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవంలో రఘు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి తన వంతుగా రూ. 30,000 ఆర్థిక సహాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

**నిరంతర సేవ:**

నియోజకవర్గ పరిధిలో ఎక్కడ ఆలయ నిర్మాణాలు చేపట్టినా, తక్షణమే స్పందించి ఆర్థిక సాయం అందించడం ఆయనకు అలవాటుగా మారింది.

**సొంత నిధులతో గ్రామాభివృద్ధి:**

సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కొవ్వాడ అగ్రహారాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కేవలం ప్రభుత్వం పైనే కాకుండా, తన సొంత నిధులను సైతం వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టడం విశేషం. ఆలయ నిర్మాణానికి ఆర్థికంగా సహకరించినందుకు గానూ పోరాం గ్రామ ఆలయ కమిటీ సభ్యులు కోట్ల రఘుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మికతను, సామాజిక బాధ్యతను సమతూకంతో నడిపిస్తున్న ఆయన తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# విజయనగరంలో బొత్స సత్యనారాయణను కలిసిన విద్యార్థి నేత గంగాధర్ రీమల



**చింతపల్లి , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** విజయనగరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన పార్టీ పెద్దలు, సీనియర్ నాయకుడు మరియు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ నివాసంలో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రీమల గంగాధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, యువత పాత్ర, విద్యార్థి విభాగ కార్యకలాపాలు తదితర అంశాలపై చర్చించారు. ఉత్తరాంధ్రలో పార్టీ మరింత బలపడేందుకు విద్యార్థి నాయకులు కృషి చేయాలని బొత్స సత్యనారాయణ సూచించారు. గంగాధర్ మాట్లాడుతూ పార్టీ ఆశయాలను యువతలో విస్తరింపజేసేందుకు తమ వంతు కృషి కొనసాగిస్తా మని తెలిపారు. ఈ సమావేశం సౌహార్ద వాతావరణంలో జరిగింది.

# వృద్ధులను ఆదుకోవడం నేటి యువత బాధ్యత

- మాతృభూమి సేవా సంఘం అధ్యక్షుడు అల్లక రాజు

**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** ముద్దులను మానవతా దృక్పథంతో ఆదికొంటకు యువత ముందుకు రావాలని మాతృ భూమి సేవా సంఘం అధ్యక్షులు అల్లక రాజు పిలుపునిచ్చాడు. ఎమ్మెల్సీ, ఫెంపా గౌరవ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు టిడి జనార్ధన జన్మదిన పురస్కరించుకొని ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యులసంక్షేమ సంఘం, మాతృ భూమి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో హృదయ శాంతి వృద్ధుల ఆశ్రమం వెంకుపాలెం నందు ఉచిత వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. శిబిరంలో భాగంగా వృద్ధులకు బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి, మందులు ఇవ్వడం జరిగింది. అలాగే వృద్ధులకు అవసరమైన కాస్మోటిక్స్, సబ్బులు, షాంపు అందజేయడం జరిగింది. ఆశ్రమ నిర్వాహకులు పొలమరశెట్టి ఆనందరావుతో కలిసి వారికి కూడా పరీక్షల నిర్వహించి ఆశ్రమ నిర్వహణ, వృద్ధుల సమస్యలపై చర్చించడం జరిగింది. ప్రతి నెల ఈ సంఘం ద్వారా వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇస్తామని ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షులు అల్లక రాజుగారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరభద్రరావు, శివకోటి ,శేఖర్,బోండా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన అమరావతి సంబరాలు..జిల్లా వ్యాప్తంగా మిన్నంటిన వేడుకలు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 :** భారత పార్లమెంటు అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా ఆమోదిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడంతో విజయనగరం జిల్లావ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. దశాబ్దాల నిరీక్షణకు తెరపడటంతో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి సంబరాలు జరుపుకుంటున్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గాల్లో పండగ వాతావరణం నెలకొంది. ముంగిట ముగ్గులు.. వాడవాడలా దీపావళి. రాజధానిపై స్పష్టత రావడంతో జిల్లాలోని ప్రతి ఇల్లూ కళకళలాడుతోంది. మహిళలు తమ ఇంటి ముంగిట అందమైన రంగవల్లులు తీర్చిదిద్ది, దీపాలు వెలిగించి తమ సంతోషాన్ని చాటుకున్నారు. బాణాసంచా పేలుళ్లతో వీధులన్నీ హోరెత్తాయి. పలుచోట్ల యువత, ప్రజా సంఘాలు భారీ ర్యాలీలు నిర్వహించి "జై అమరావతి" అంటూ నినాదాలు చేశారు. స్వీట్లు పంచుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దేదీప్యమానంగా ప్రభుత్వ కార్యాలయాలు ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లాలోని కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ భవనాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాత్రి వేళ ఈ కాంతులు నగరానికి కొత్త శోభను తీసుకువచ్చా యి. ప్రజల హర్షం: రాజధాని విషయంలో అనిశ్చితి తొలగి పోవడంతో రాష్ట్ర అభివృద్ధికి మార్గం సుగమమైందని మేధావులు, వ్యాపార వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అమరావతి శాశ్వత రాజధానిగా స్థిరపడటం ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతానికి కూడా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని జిల్లా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి, పార్లమెంటు నిర్ణయంతో విజయనగరం జిల్లాలో నెలకొన్న ఈ ఉత్సాహం మరో దీపావళిని తలపిస్తోంది.

# ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిగా పార్లమెంటు బిల్లు ఆమోదంపై టీడీపీ కార్యాలయంలో సంబరాలు



**చీడికాడ , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిగా పార్లమెంట్లు బిల్లు ఉభయ సభలో ఆమోదం పొందిన చారిత్రాత్మక ఘటముగా మండలంలో అప్పులరాజుపురం టిడిపి కార్యాలయంలో చీడికాడ పిఎసిఎస్ అధ్యక్షులు గవి రెడ్డి జగన్నాథం టిడిపి నాయకులు గవిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దీపాలు వెలిగించి స్వీట్లు పంచి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా జగన్నాథం శ్రీనివాసరావు మాట్లాడుతూ అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి పునాది పడిందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రాజధాని నిర్మాణానికి కట్టుబడి ఉందని ఈ నిర్ణయం నిరూపించిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆనందాన్ని తెలియజేస్తూ శాశ్వత రాజధాని అమరావతి కూటమి ఐక్యత. వర్ధిల్లాలి అని అంటూ నినాదాలు చేశారు.

# బిసిల హక్కుల రక్షణ కోసం...ఈనెల 11 నుంచి ఆమరణ దీక్ష



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03 :** భారత చైతన్య యువజన (బి.సి.వై. )పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఈనెల 11 నుంచి చేయనున్న ఆమరణ దీక్షకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని ఆపార్టీ జిల్లా కన్వీనర్ మరిచెర్ల కృష్ణ మూర్తి నాయుడు పిలుపు నిచ్చారు. స్థానిక కనపాక యూత్ హాస్టల్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలు, ఈ రాష్ట్ర జనా భాలో సగం. కానీ ఆర్థిక అభివృద్ధిలో తరతరాలుగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలలో కేవలం ఒక వర్గం వారు మాత్రమే రాజకీయ పదవులను అలంకరిస్తూ ఉండటం వల్ల మిగతా అన్ని కులాల వారు నానాటికి కుంగిపోతున్నారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీల హక్కుల పరిరక్షణకై ఏప్రిల్ 11 నుంచి బోడె రామచంద్ర యాదవ్ నిర్వహించనున్న ఆమరణ దీక్షకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయాన్నే దీక్షా శిబిరంగా మార్చి పూలే-మండల్ భవన్ వేదికగా, బీసీ ధర్మ దీక్ష పేరుతో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతున్నారని వివరించారు. బీసీ రక్షణ చట్టం. ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే, బీసీలపై జరుగుతున్న దాడుల నుంచి, సామాజిక వివక్ష నుంచి వారిని కాపాడేందుకు ఒక కఠినమైన చట్టం చేయాలని, అమరావతిలో వెయ్యి ఎకరాలు బి.సి. భవనాలకు, వారి పిల్లల చదువులకు భూమి కేటాయించాలని, శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేపట్టాలని, బిసిల, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో నలభై నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేసి స్వయం ఉపాధి కల్పించాలని డిమాండ్లతో రామచంద్ర యాదవ్ దీక్షకు దిగుతున్నారని వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మర్రాపు జగదీష్, మాలతి, రంభ సూర్యనారాయణ, మరిశర్ల తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 3 స్థానంలో ఆదివాసీ ప్రాంతాల్లో ప్రత్యేక నియమాక చట్టం అమలు చేసి ఆదివాసులకు న్యాయం చేయాలి

## జనసేన మండల ఉపాధ్యక్షుడు సిద్దార్థ్ మార్కు



**గూడెం / సీలేరు , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** ఈ రోజు ఆదివాసీల కోసం ఆదివాసి ప్రాంతాల్లో ఉన్నా చట్టాలను హక్కులను ప్రభుత్వం లు అధికారులు తప్పకుండా అమలు చేయాలని అదేవిధంగా జీవో నెంబర్ 3 స్థానంలో ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక నియమాక చట్టం అమలు చేసి ఆదివాసులకు న్యాయం చేయాలని ఆదివాసి ప్రాంతాల్లో తప్పకుండా 1/70 చట్టం అమలు చేయాలని గత 145 రోజులుగా ఆదివాసి ప్రాంతాల్లో తిరుగుతూ అన్ని విషయాలు ప్రజలకు తెలియ చేస్తూ అవగాహన కల్పించి చివరగా జిల్లా ప్రధాన కూడలిలో ఆదివాసి( జెయెసి)రాష్ట్ర కన్వీనర్ రాజన్న దొర గారి టీమ్ మరియు ప్రజాసంఘాలు ఉద్యోగ సంఘాలు ఆదివాసి లు అందరూ కలిసి సత్యాగ్రహ యాత్రను విజయవంతం చేశారు ..కానీ ఇప్పటికీ మన ఆదివాసీల లో ఐక్యత లేకపోవటం ఇలాంటి మంచి ఉద్యమాల కోసం ముందుకు రాకపోవటం చాలా బాధాకరం జై ఆదివాసి జై జై ఆదివాసి అంటు తన ఆవేదన వ్యక్తం చేశారు.



# రైతులు పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యం కల్పించాలి




**వి మాడుగుల , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** మాడుగుల నియోజకవర్గ లో రైతులు పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న గిరిజన సంఘం జిల్లా ఉపా ద్యాక్షులు బిటి దొర డిమాండ్ చేసారు,శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో గిరిజన వ్యవసాయ కార్మిక సంఘాల ముఖ్య కార్యకర్తలు సమావేశం కె సన్యాసి నాయుడు అధ్యక్షతన జరిగింది అనంతరం వారు, మాట్లాడారు, ఈసంవత్సరం గిరిజన రైతులు పండించిన జీడి పంటలకు మార్కెట్ సౌకర్యం లేక పోవడం పూత దశలో టిదొమ తెలుగులు వచ్చి పంటలు పూర్తిగా పోయాయని వీరిని ఆదు కోవసిన ప్రభుత్వం పూర్తిగా గిరిజన రైతులను నిర్లక్ష్యం చేస్తోందని అగ్రహం వ్యక్తం చేశారు,దీని వల్ల రైతుపై అదారపడ్డ కూలిలకు గాని రైతులకు గాని పూర్తిగా పనులు లెకుండా పొయాయని పేర్కొన్నారు దేవరాపల్లి లాంటి కాయ గూరలు మార్కెట్ లో కనీస సౌకర్యాలు లెక పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు

రైతే రాజు అని రైతులను అన్నివిధాలుగా ఆదు కుంటామని ఎన్నికల హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం రైతులు సమస్యలు పూర్తిగా గాలికి వదిలేశారు, పోయారని రైతంగం వ్యవసాయ కార్మికులు గిరిజనులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 19 న దేవరాపల్లి లో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు దీనికి జిల్లా నలుమూలలు నుండి కూలీలు గిరిజన రైతులు హజరు అవుతారని తెలిపారు వెంటనే రైతులు పండించిన అన్ని రకాలు పంటలకు గిట్టుబాటు ధర కల్పిచి మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు ఈకార్య క్రమంలో కె ఈశ్వరావు సీహెచ్ చినదేముడు డి శంకర్ యం ఎర్రునాయుడు జె ఈశ్వరావు పోతురాజు దేముడు తదితరులు పాల్గొన్నారు

# మారుమూల గిరిజన పల్లెలకు బస్సు సౌకర్యం కల్పించాలి

- ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొరను కోరిన బీజేపీ నేత దుక్కేరి ప్రభాకరరావు



**గూడెం / సీలేరు , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** రాష్ట్రంలోని మారుమూల గిరిజన గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించి, గిరిపుత్రుల ప్రయాణ కష్టాలను తీర్చాలని బీజేపీ నేత దుక్కేరి ప్రభాకరరావు కోరారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అరకు నియోజకవర్గ సీనియర్ నాయకులు దొన్ను దొరను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన గిరిజన నేతకు ఆర్టీసీ చైర్మన్ వంటి కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల ఆదివాసీలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గిరిజన ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న రవాణా సమస్యలను ప్రభాకరరావు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు నేటికీ సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ముఖ్యంగా అత్యవసర వైద్యం, ఉన్నత విద్య, ఉద్యోగ రీత్యా పట్టణాలకు వెళ్లే గిరిజనులు, సాయంత్రం వేళల్లో తిరిగి తమ నివాసాలకు చేరుకోవడానికి సొంత వాహనాలు లేక, ప్రైవేటు రవాణా సౌకర్యం అందుబాటులో లేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి మారుమూల గ్రామాలను గుర్తించి తక్షణమే ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని, తద్వారా స్త్రీలు, వృద్ధులు, చిన్నారులకు ప్రయాణ భారంతో పాటు కష్టాలు కూడా తప్పుతాయని ఆయన విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ పథకం గిరిజన ప్రాంతాల్లో అద్భుత ఫలితాలను ఇస్తోందని ప్రభాకరరావు కొనియాడారు. గతంలో నిత్యవసర వస్తువుల కొనుగోలుకు లేదా ఇతర పనుల నిమిత్తం పట్టణాలకు వెళ్లాలంటే మహిళలకు ప్రయాణ ఖర్చులు భారంగా ఉండేవని, ఇప్పుడు ఉచిత ప్రయాణం వల్ల ఆ డబ్బు ఆదా అవుతోందని చెప్పారు. ఆ విధంగా మిగిలిన సొమ్మును గృహిణులు తమ కుటుంబ పోషణ అవసరాలకు వినియోగించుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని, ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోందని పేర్కొన్నారు.బీజేపీ నేత విన్నపంపై ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొర సానుకూలంగా స్పందించారు. గిరిజన ప్రాంత ప్రజల రవాణా కష్టాలను తాను స్వయంగా చూశానని, మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సాధ్యమైనంత త్వరగా ఆయా మార్గాల్లో మెరుగైన సేవలందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌర్ణమి సేవా సంస్థ అధ్వర్యంలో అనకాపల్లి లో ఉచిత పాలిటెక్నిక్ కోసింగ్



**అనకావల్లి ప్రతినిధి , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు లోని కళ్యాణి నర్సింగ్ హోమ్ మీటింగ్ హాల్ లో పౌర్ణమి సేవా సంస్థ అధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ కోచింగ్ సెంటర్ ను నిర్వహిస్తు న్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె.కె.వి.ఎ నారాయణరావు అన్నారు. శుక్రవారం కోచింగ్ సెంటర్ కరపత్రాన్ని డాక్టర్ నారాయణరావు తదితరులు అవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నిష్ణాతులైన అధ్యాపక బృందం చే 16 ఏళ్ళుగా ఎంతో వ్యయప్రయాసలతో ఈ ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పేద విద్యార్థులు కోచింగ్ సెంటర్ ద్వారా తర్ఫీదు పొంది మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయి కి ఎదగాలన్న ఉద్దేశ్యం తోనే ప్రతిఏటా ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థుల భవిష్యత్ బంగారు బాటకావాలన్నదే తన సంకల్పమన్నారు.

అసక్తి ఉన్న వారికి కళ్యాణి నర్సింగ్ హోమ్ లో అప్లికేషన్స్ అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు 92915 33977, 98482 40468 నెంబర్ తో సంప్రదించాలని డాక్టర్ నారాయణరావు కోరారు. ఈ కార్యక్రమం లో పౌర్ణమి సేవా సంస్థ ప్రతినిధులు పి. ఆదికోటి, బి. సోమేశ్వరరావు, బి. కాశి, కర్రి త్రినాధ రావు, కె. సుబ్రహ్మణ్యం, ఆళ్ళ మాదవ్, కె. రమణబాబు, బి. శివాజీ, ఎ. శ్రీనివాసరావు, ఎస్. భోగలింగం, మళ్ళ భాస్కరరావు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

# దోసూరు పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం



**అచ్యుతాపురం , ఏప్రిల్ 03 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం దోసూరు పంచాయతీ గండివాని పాలెం నుంచి కొల్లివానిపాలెం గ్రామం వరకు అత్యంత ప్రతిష్టా త్మకమైన రోడ్డు నిర్మాణం పూర్తి చేసుకుని ఈరోజు ప్రారంభోత్సవం చేసిన ఎలమంచిలి నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ మరియు కూటమి నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేసినందుకు మరియు గండివాని పాలెం మరియు కొల్లివానిపాలెం గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల కలను పూర్తి చేసినందుకు ప్రత్యేకంగా గౌరవ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
శనివారం 4 ఏప్రిల్ 2026





# మెమోనా.. డ్రామానా..?

- బూతులాట నుండి మెమోల వరకు..
- అధికారుల మధ్య ముదిరిన వివాదం!
- రోడ్డెక్కిన సచివాలయ ఉద్యోగులు..
- కమిషనర్‌పై పోలీసులకు ఫిర్యాదు!
- గతంలో డీఈతో ఘర్షణ.. ఇప్పుడు సెక్రటరీతో రగడ:
- ఉన్నతాధికారుల మౌనంపై విమర్శలు!

**పిఠాపురం, (మనసులో మాట)ఏప్రిల్ 3:** పిఠాపురం పురపాలక సంఘంలో గత కొద్దిరోజులుగా సాగుతున్న అంతర్గత పోరు ఇప్పుడు పతాక స్థాయికి చేరింది. మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు, శానిటరీ సెక్రటరీ గుమ్మడి సుధీర్ మధ్య నెలకొన్న వివాదం స్థానికంగా పెను దుమారాన్ని రేపుతోంది. ఒకరిపై ఒకరు విమర్శలు, మెమోలు, వివరణలతో సాగుతున్న ఈ వ్యవహారం చూస్తుంటే.. ఇది నిబంధనల అమలు కోసం జరుగుతున్న 'మెమో'ల పర్వమా? లేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఆడుతున్న 'డ్రామా'నా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**ఉద్యోగుల ఉప్పెన.. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు**

కమిషనర్ కనకారావు సెక్రటరీ సుధీర్‌ను అసభ్య పదజాలంతో దూషించినట్లు చెబుతున్న ఆడియో లీక్ కావడంతో సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున భగ్గుమన్నారు. ఆడియో వైరల్ అయిన మరుసటి రోజే ఉద్యోగులందరూ ఏకమై మున్సిపల్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. కమిషనర్ తీరును తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు. అనంతరం పాడ ప్రాజెక్టు డైరెక్టర్ శివరాం ప్రసాద్ కి,అలాగే పట్టణ పోలీస్ స్టేషన్‌లో కమిషనర్‌పై ఫిర్యాదు అందజేశారు. అధికారుల మధ్య ఉండాల్సిన మర్యాదలను కమిషనర్ కాలరాస్తున్నారని ఉద్యోగ సంఘాలు మండిపడ్డాయి.

**మెమోకు సుధీర్ దీటైన జవాబు!**

ఈ 'బూతులాట' రగడ కొనసాగుతుండగానే, మున్సిపల్ అధికారులు మార్చి 30న సుధీర్‌కు విధుల్లో అలసత్వం వహించారంటూ మెమో జారీ చేశారు. దీనిపై ఏప్రిల్ 2న సుధీర్ ఇచ్చిన వివరణ ఇప్పుడు శాఖా పరంగా చర్చనీయాంశమైంది. జాబ్ చార్ట్ ప్రకారమే తాను విధులు నిర్వహిస్తున్నానని, అటెండెన్స్ విషయంలో నిబంధనలనే పాటిస్తున్నానని ఆయన కుండబద్దలు కొట్టారు. దీంతో ఇప్పుడు "సుధీర్ మాట నెగ్గుతుందా? లేక కమిషనర్ దూకుడు కొనసాగుతుందా?" అన్నది ఆసక్తికరంగా మారింది.

**పునరావృతమవుతున్న పాత చరిత్ర!**

ప్రస్తుత వివాదం నేపథ్యంలో గతంలో కమిషనర్ తీరుపై జరిగిన చర్చలు మళ్ళీ తెరపైకి వస్తున్నాయి. గతంలో కౌన్సిల్ హాల్‌లో డి.ఇ తో కమిషనర్ ఘర్షణ పడిన ఉదంతాన్ని రాజకీయ వర్గాలు గుర్తు చేస్తున్నాయి. అప్పట్లో కూడా కమిషనర్ పోకడలపై విమర్శలు వచ్చినా, ఉన్నతాధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ఉద్యోగులు రోడ్డెక్కినప్పటికీ మున్సిపల్ శాఖ ఉన్నత అధికారులు మౌనం వహించడంపై మేధావి వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి.

**వ్యవస్థపై ప్రభావం.. చర్యలు ఉంటాయా?**

ఉద్యోగ విధుల నియమాల ప్రకారం ఇరువురిని కట్టడి చేయకపోతే, ఈ వివాదం మొత్తం మున్సిపల్ వ్యవస్థపైనే తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రజాశ్రేయస్సు కోరేవారు హెచ్చరిస్తున్నారు. కమిషనర్ తన బూతులాటను కట్టిపెడతారా? లేక ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాలి. ప్రస్తుతం పిఠాపురంలో ఈ 'కమిషనర్ వర్సెస్ సుధీర్' ఎపిసోడ్ ఎక్కడిదాకా వెళ్తుందోనని అటు రాజకీయ వర్గాలలోను ఇటు ప్రజలలోను తీవ్ర చర్చ నడుస్తుంది..

## 'నైబర్‌హుడ్ వర్క్‌స్పేసెస్' విధానం అమలు

- రిమోట్ వర్క్‌కు ప్రోత్సాహం పెట్టుబడుల ఆకర్షణకు అడుగులు
- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 3 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఐటీ రంగాభివృద్ధికి మరింత ఊతమిస్తూ, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ & గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (జీసీసీ) పాలసీ 4.0 .. 20242029 లో భాగంగా "నైబర్‌హుడ్ వర్క్‌స్పేసెస్" అనే వినూత్న విధానాన్ని ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న ఫ్లెక్సిబుల్ మరియు డిస్ట్రిబ్యూటెడ్ వర్క్ మోడల్స్ నేపథ్యంలో, వ్యక్తిగత ఉద్యోగులు, ఫ్రీలాన్సర్లు మరియు చిన్న వ్యాపారాలు వృత్తిపరమైన కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా ఫర్నిచర్, ఐటీ పరికరాలు, హై-స్పీడ్ ఇంటర్నెట్ వంటి మౌలిక వసతుల కొరతతో పాటు, అధిక వ్యయభారం వారికి ఇబ్బందులను కలిగిస్తున్నదని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం "నైబర్‌హుడ్ వర్క్‌స్పేసెస్" విధానాన్ని రూపొందించింది. ఈ విధానం ద్వారా తక్కువ ఖర్చుతో ఉమ్మడి, వృత్తిపరంగా నిర్వహించబడే కార్యాలయ మౌలిక వసతులు అందించబడతాయి. హై-స్పీడ్ ఇంటర్నెట్, ప్రత్యేక డెస్కులు, సమావేశ గదులు వంటి సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. అదనంగా, ఈ కేంద్రాలలో నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు, డిజిటల్ వనరులు, సామాజిక భాగస్వామ్య కార్యక్రమాలు కూడా అందించబడతాయి. దీంతో రిమోట్ వర్కర్లు, ఫ్రీలాన్సర్లు, స్టార్టప్‌లు మరియు చిన్న సంస్థలకు మరింత మద్దతు లభించి, సహకారం, నెట్‌వర్కింగ్ మరియు నైపుణ్యాభివృద్ధికి అవకాశాలు విస్తరించనున్నాయి. ప్రభుత్వం ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించిన అనంతరం "ఆంధ్రప్రదేశ్ నైబర్‌హుడ్ వర్క్‌స్పేసెస్ పాలసీ 20252030"కు ఆమోదం తెలిపినది. ఈ విధానం అమలు తేదీ నుండి 5 సంవత్సరాలపాటు లేదా తదుపరి విధానం ప్రకటించే వరకు అమల్లో ఉంటుంది. ఈ విధానంలో పేర్కొన్న ప్రోత్సాహకాలు, తరువాత జారీ చేయబడే కార్యాచరణ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన పెట్టుబడిదారులకు వర్తింపజేయబడతాయి. ఆంధ్రప్రదేశ్ నెఎబర్‌హుడ్ వర్క్ స్పేస్ పాలసీ 202530 కింద, రిమోట్‌గా పనిచేసే పారిశ్రామికవేత్తలు, వ్యక్తిగత నిపుణులు, ఫ్రీలాన్సర్లు మరియు సూక్ష్మ సంస్థలకు వర్క్‌స్పేస్ సౌకర్యాల కల్పన నిమిత్తం, వర్క్ స్పేస్ లను లీజుకు ఇవ్వదలచిన వారు ఆంధ్రప్రదేశ్ నెఎబర్‌హుడ్ వర్క్ స్పేస్ పాలసీ 202530 కింద, రిమోట్‌గా పనిచేసే పారిశ్రామికవేత్తలు, వ్యక్తిగత నిపుణులు, ఫ్రీలాన్సర్లు మరియు సూక్ష్మ సంస్థలకు వర్క్‌స్పేస్ సౌకర్యాల కల్పన నిమిత్తం, వర్క్ స్పేస్ లను లీజుకు ఇవ్వదలచిన డెవలపర్లు నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.

వివరాలు & దరఖాస్తు కోసం: https://investandhra.ap.gov.in or www.apts.gov.in వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ విధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సమ్మిళిత ఆర్థిక వృద్ధి, ఉపాధి అవకాశాల పెరుగుదల మరియు ఐటీ రంగ విస్తరణకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్ని వివరాలు కొరకు జిల్లా ఐటీ మేనేజర్ 7207702737 సెల్ నెంబరు నందు సంప్రదించాలి.

## అనధికార పాల విక్రయాలపై కఠిన చర్యలు

- ఎఫ్ఎస్ఎస్ఏఐలో నమోదు తప్పనిసరి
- లైసెన్స్ లేకుండా పాల విక్రయాలు చేస్తే రూ.5 లక్షల వరకు జరిమానా
- జిల్లాలో పాల నాణ్యతపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ - విక్రేతలు వెంటనే నమోదు కావాలి
- పశు సంవర్ధక శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో సంయుక్త బృందం ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 3:** జిల్లాలో అనధికారికంగా పాల విక్రయాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. కల్తీ పాలు ఘటనల నేపథ్యంలో జిల్లాలోని అన్ని స్థాయిల పాల ఉత్పత్తి దారులు, విక్రేతలు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) వద్ద నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ టీ శ్రీనివాసరావు (డీఏహెచ్ఓ), జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ కే సుప్రియ లకు తగిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఆదేశించారు. జిల్లాలో పాలు, పాల ఉత్పత్తులు, మాంసాహార పదార్థాల నాణ్యతపై పర్యవేక్షణను కట్టుదిట్టం చేయడానికి పశు సంవర్ధక శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో సంయుక్త బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 651 మంది పాల విక్రేతలు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని అధికారులు



తెలిపారు. అదే విధంగా సుమారు 650 మంది ఇంటింటికి పాలు సరఫరా చేసే వ్యక్తులు, మరో 725 మంది అనధికారిక పాల విక్రేతలు, షాపు యజమానులు, పాల సహకార సంఘాలు లైసెన్స్ లేకుండా పాల సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలో పాల నాణ్యతను కాపాడడం కోసం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాల సరఫరా కోసం లైసెన్స్ పొందాలని సూచించారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండా పాల విక్రయాలు నిర్వహిస్తున్న వారిపై రూ. 5 లక్షల వరకు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు కొనసాగిస్తే మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాల విక్రయాలు చేసే వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి వివరాలు ఎఫ్ఎస్ఎస్ఏఐ వెబ్ సైట్ లో పేర్లు నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే పశుసంవర్ధక సహాయకులు తమ పరిధిలో ఉన్న పాల విక్రేతలను గుర్తించి, వారికి అవగాహన కల్పిస్తూ తప్పని సరిగా పేర్లు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పశు సంవర్ధక అధికారి టీ శ్రీనివాస రావు తెలియజేశారు. పాల విక్రేతలు ఎఫ్ఎస్ఎస్ఏఐ నమోదు కోసం అధికారిక వెబ్‌సైట్ https://foscos.fssai.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, అలాగే సమీప వెటర్నరీ ఆసుపత్రి లేదా పశుసంవర్ధక సహాయకులను సంప్రదించి కూడా నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కే సుప్రియ సూచించారు.

రిజిస్ట్రేషన్ చేసుకోకుండా కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### కాకినాడ జిల్లా లో ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ శాఖా ల పని తీరు పై...

## కలెక్టర్ ఎంఎం హరేంధిర ప్రసాద్ సమీక్ష

**కాకినాడ (మనసులో మాట )ఏప్రిల్ 3..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జిల్లాలో అమలు తీరు, వివిధ శాఖల పురోగతిపై నూతన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల ముఖ్య అధికారులతో సమీక్ష నిర్వహించారు.



వ్యవసాయం, వైద్య ఆరోగ్యం, పాఠశాల విద్యా, మున్సిపాలిటీ, ఇరిగేషన్, జిల్లా ప్రజా పరిషత్, పంచాయతీరాజ్, డీఆర్డీఏ, మత్స్య, పబ్లిక్ హెల్త్, జాతీయ రహదారులు, శిశు సంక్షేమ మహిళాభివృద్ధి తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ చర్చించారు. ప్రస్తుతం ఆయా శాఖల్లో జరుగుతున్న కార్యకలాపాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు భవిష్యత్తులో మరింత పురోగతిని కనబరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వివిధ శాఖలలో జరుగుతున్న కార్యకలాపాలు జిల్లాలో సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. ఇందుకు ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి మరింత పురోగతిని కనబరిచేందుకు అధికారులు అవసరమైన పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎన్.మల్లిబాబు, ఎన్.శ్రీధర్, కాకినాడ కమిషనర్ ఎస్వీవీ సత్యనారాయణ, వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, డీఈవో పి.రమేశ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దానాల్లో కన్నా అన్నదానం ఎంతో గొప్పది

**-జాంపేట రిజర్వ్ పోలీసు లైన్ శ్రీ కోదండ రామ దేవాలయంలో అన్న ప్రసాద సమర్పణలో పాల్గొన్న ఎస్పీ**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 3:** అన్ని దానాలలో కన్నా అన్నదానం ఎంతో గొప్పదని జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ అన్నారు. గత నెల 27 తేదీన నిర్వహించిన శ్రీరామ నవమి సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ పాల్గొన్నారు. స్థానిక రాజమహేంద్రవరం జాంపేట రిజర్వ్ పోలీస్ లైన్ నందు వేంచేసియున్న శ్రీ కోదండరామ దేవాలయంలో జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ స్వయంగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానంలో వందలాది భక్తులు, ప్రజలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ..."అన్నదానం ఎంతో శ్రేష్ఠమైనది అని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మన మధ్య సౌభ్రాతృభావాన్ని పెంపొందిస్తాయని, ఇవి మన సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేస్తాయి" అని అన్నారు. శ్రీరాముల వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏ.ఆర్) ఎల్ చించి రెడ్డి, డీఎస్పీ (ఎస్ బీ) బీ రామకృష్ణ, డీఎస్పీ (ఏ ఆర్) రవికుమార్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం అండగా ఉంటుంది

- ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలన్నదే నా ఆకాంక్ష
- మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం (మనసులోమాట) ఏప్రియల్03..** పట్టణంలోని లెప్రసీ కాలనీలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.7 లక్షల వ్యయంతో చేపడుతున్న సీలింగ్ మరమ్మత్తులు ఇతర అభివృద్ధి పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందన్నారు. ప్రతి వర్గానికి సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ సాంకేతికత, పారదర్శకతతో పరిపాలనను ప్రజలకు చేరువ చేస్తున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి సేవలందిస్తున్నారని మంత్రి అన్నారు. లెప్రసీ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం మరియు సేవా సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. దాదాపు 30 సంవత్సరాలుగా పాడైపోయిన సీలింగ్ మరమ్మత్తులతో పాటు ఇతర అవసరమైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సురక్షితమైన నివాస వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ టీడీపీ వైస్ ప్రెసిడెంట్ చందమామ వాసు, టీడీపీ పట్టణ కార్యదర్శి కవల నానాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ టీడీపీ నాయకులు రెడ్డి సురేష్, కంచుమర్తి బాబురావు, స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.


## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

**మండపేట ఆర్.సీ.ఎం చర్చ్ వద్ద పెద్ద ఎత్తున ప్రార్ధనలు**




**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 3..** సకల మానవాళి పాప పరిహారార్థమై క్రీస్తు తన ప్రాణాన్ని బలిగా అర్పించిన రోజును గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటామని రోమన్ క్యాథలిక్ చర్చ్ ఫాదర్ చింతాడ మరియదాస్ అన్నారు. గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని శుక్రవారం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ మరియదాసు మాట్లాడుతూ సమస్త మానవాళి రక్షణ కోసం తన ప్రాణాలను సిలువలో అర్పించిన మహనీయుడు యేసు క్రీస్తు అని కొనియాడారు. అదేవిధంగా అలనాడు క్రీస్తు సిలువ మరణాన్ని ధ్యానించుకుంటూ చర్చి వద్ద నుండి బస్టాండ్ వరకు తిరిగి చర్చ వద్దకు పాదయాత్ర కొనసాగించారు. అనంతరం చర్చ్ లో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చర్చి ఫాదర్ మరియదాస్ క్రీస్తు సందేశాన్ని, గుడ్ ఫ్రైడే విశిష్టతను భక్తులకు బోధించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీస్తుని కన్నీటితో స్మరించుకున్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



# రాజమండ్రిలో ఆకట్టుకున్న క్రైస్తవుల ప్రదర్శన

రాజమహేంద్రవరం లో శుభ శుక్రవారం సందర్భంగా క్రైస్తవులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. యేసయ్య త్యాగాన్ని స్మరించుకున్నారు. రాజమహేంద్రవరం రూరల్ కొంతమూరు నుండి కాలినడకన ప్రదర్శనగా బయల్దేరి నగరంలోని పలు ప్రధాన జంక్షన్ల మీదుగా సాగింది.

-రాజమహేంద్రవరం (మనసులో మాట)





# గ్రోత్ ఇంజిన్ రాష్ట్ర ప్రజలకు కాదు..
# చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లకే గ్రోత్ ఇంజిన్!

- లక్షల కోట్లు అప్పు చేసి ఆంధ్ర ప్రజలను పప్పుకూడు తినిపిస్తున్న చంద్రబాబు వర్గం
- ఉన్న నగరాలను రూ. పది వేల కోట్లతో రాజధానిగా అభివృద్ధి చేయొచ్చు
- గ్రోత్ సెంటర్ లేకుండా రాజధాని నిర్మాణం ప్రజాధనం వృధా
- రెండు లక్షల కోట్లలో 5 శాతం ఖర్చుపెడితే విశాఖపట్నం, మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు నగరాలను అభివృద్ధి చేయవచ్చు
- కేంద్రంలో చంద్రబాబు కూటమి భాగస్వామ్యంగా ఉన్నప్పుడు రాజధానికి అప్పులతో పనేముంది?
- సవరించిన విభజన చట్టంలో నిధుల మాట లేనప్పుడు రాజధాని అమరావతి నిర్మాణం సాధ్యమా??
- రాజధాని అప్పులు నేటితరం, భవిష్యత్తు తరానికి గుది బండ
- వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే రాజధాని మారొచ్చు
- రాష్ట్ర ప్రజల భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం కేంద్రంపై నిధులు ఒత్తిడి తేవాలి
- రాజ్యాంగం ప్రకారం చట్టాల్లో సవరణలు మామూలే
- చంద్రబాబు సామాజిక వర్గం వారే రాజధాని అమరావతిని వ్యతిరేకిస్తున్న వైనం
- మీడియా సమావేశంలో రాజధాని అమరావతిపై చంద్రబాబు ప్రభుత్వం తీరుపై మాజీ ఎంపీ భరత్ రామ్ తీవ్ర విమర్శలు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 3:** లక్షల కోట్ల వ్యయంతో మునిగిపోయే ప్రాంతంలో అమరావతి పేరుతో చంద్రబాబు ప్రభుత్వం రాజధాని నిర్మాణం చేయడం రాష్ట్ర ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోయి, పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తీవ్రంగా విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రానికీ రాజధాని మధ్య ప్రాంతంలో లేదని, ఏ రాజధాని కూడా ఒక రోజులో, ఒక సంవత్సరంలో నిర్మాణం జరగలేదని 100 ఏళ్ళు జరిగాయని అన్నారు.

దేశంలోని ముంబాయి, ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, వంటి రాష్ట్రాల రాజధానులు అన్ని 50 -60 సంవత్సరాల పాటు ఎందరో నాయకుల నిరంతర కృషి వల్ల జరిగాయని ఉదాహరించారు. అయితే చంద్రబాబు నాయుడు మాత్రం తాను అధికారంలో ఉన్న పరిమిత కాల వ్యవధిలోనే ప్రపంచంలోనే అద్భుతమైన రాజధాని నిర్మాణం అంటూ లక్షల కోట్లు అప్పులు చేయటం రాష్ట్ర ప్రజల ఎత్తిన పెనుభారం పడుతుందని అన్నారు. అమరావతి పేరుతో రాష్ట్ర ప్రజల మనోభావాలను రెచ్చగొట్టే విధంగా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో వాతావరణం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇప్పటికే విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాలు అభివృద్ధి చెంది ఉన్నాయని ఈ నగరాల్లో కేవలం పదివేల కోట్లు ఖర్చు చేస్తే దేశంలో ప్రస్తుతం ఉన్న రాష్ట్రాల రాజధానులతో తక్కువ సమయంలో సమానంగా అభివృద్ధి చెందవచ్చునన్నారు. వచ్చేది వర్షాకాలం అని గత సంవత్సరం చూశామని ఏ రాష్ట్ర రాజధాని మునిగే ప్రాంతంలో లేదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఈ కోణంలోనే మాజీ ముఖ్యమంత్రి జగన్ 'మావిగన్' ప్రతిపాదన చేశారని.. ఆయన నిర్ణయం రాష్ట్ర ప్రజల భవిష్యత్తు రీత్యా సముచితమైన నిర్ణయం అన్నారు. ఈ ప్రతిపాదనపై సోషల్ మీడియాలో అడ్డగోలుగా జగన్ ను ట్రోలింగ్ చేయడం అనుచితం అన్నారు. సీపోర్టు, ఎయిర్‌పోర్టుల కనెక్టివిటీ ఉన్నటువంటి గ్రోత్ ఇంజన్ కలిగిన రాజధాని ప్రాంతం విభజిత ఆంధ్రప్రదేశ్ కు అవసరమని అన్నారు. లక్షల కోట్ల అప్పులతో అమరావతి రాజధాని నిర్మాణం చేయటం పట్ల చంద్ర బాబు సొంత సామాజిక వర్గంలోనే మాజీ అధికారులు, మేధావులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు వ్యతిరేకత కలిగి ఉన్నారన్నారు. చాలామంది మేధావులు రాజధాని నిర్మాణం ఒకటి రెండేళ్లల్లో అయ్యేది కాదని అది నిరంతర ప్రక్రియ అని లక్షల కోట్లు ఒకే ప్రాంతంలో కుమ్మరించడం సరైనది కాదని అంటున్న సంగతిని భరత్ గుర్తు చేశారు. అమరావతి రాజధాని నిర్మాణం రాష్ట్ర ప్రజలకు గ్రోత్ ఇంజన్ కాదని, కేవలం చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లకే నని భరత్ ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో 3 లక్షల కోట్ల రూపాయల పైబడి అప్పులు, ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వంలో 3 లక్షల కోట్ల రూపాయల పైబడి అప్పులతో రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుందన్నారు. వడ్డీ రూపేణా వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల అభీష్టం మేరకు మార్పు చేయవచ్చునోమోనని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వ పార్టీలు చంద్రబాబు నాయుడు మద్దతు లేకుండా కేంద్ర ప్రభుత్వం మనుగడ సాధించలేని స్థితిలో ఉందని, ఈ పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి అమరావతి నిర్మాణానికి అప్పులు కాకుండా గ్రాంట్లు నిధులు ఎందుకు తెచ్చుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. అప్పులు కాకుండా కాకుండా గ్రాంట్లు మీద నిధులు తెచ్చుకుని అమరావతి నిర్మాణం చేపట్టినట్లయితే తమ పార్టీ స్వాగతిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం మంగళవారం, శుక్రవారం ఏడీబీ, ఆర్ బీఐ, నాబార్డ్ హడ్కో, ఆర్థిక సంస్థల నుండి వేల కోట్ల రూపాయలకు అప్పుల కోసం క్యూలో నిలబడుతుందని విమర్శించారు. రాజధాని అమరావతి పేరుతో చంద్రబాబు నాయుడు వర్గం దోచుకో దాచుకో రీతిలో వ్యవహరిస్తోందని, ఢిల్లీలో సైతం పార్లమెంట్ కొత్త భవనానికి రూ .630 కోట్లతో నిర్మిస్తే ఇక్కడ సచివాలయానికి రూ.14 వేల కోట్లు ఖర్చు చేయటం ఇందుకు నిదర్శనమని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడుకు చిత్తశుద్ధి ఉన్నట్లయితే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి విభజన చట్టం లోని స్పెషల్ ప్యాకేజీలు అమలు పరిచేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. బీహార్ వంటి రాష్ట్రాలలో విభజన చట్టంలోని హామీలను కేంద్రంపై ఒత్తిడి చేసి అమలు చేసుకుంటున్నాయని, ఎంతో విజనరీ నాయకుడుగా చెప్పుకునే చంద్రబాబు నాయుడుకు మోడీ ని ఎందుకు అడగలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. లక్షల కోట్ల అప్పులతో నిర్మించే రాజధాని అమరావతి నిర్మాణం పట్ల భవిష్యత్తు తరాలను అప్పులు ఊబిలోకి నెడుతున్న చంద్రబాబు కూటమి ప్రభుత్వ చర్యల పట్ల రాష్ట్ర ప్రజలు ఆలోచించుకోవాలని భరత్ విజ్ఞప్తి చేశారు.



# బీజేపీ జనతా వారధి

## - పలు సమస్యలపై వచ్చిన విజ్ఞాపనలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 3:** 'మీ సమస్య - మా బాధ్యత' అనే నినాదంతో ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమాన్ని స్థానిక క్వారీ ఏరియాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సపల్లి హారిక ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుండి వినుతులను స్వీకరించారు. గ్రామాల్లో మంచినీటి సమస్యలు, పాలమూరులో డ్రెయినేజీ, రహదారులు, సీటీఆర్ రోడ్డు లో పెరిగిన దొంగతనాలు, వికలాంగులు పింఛన్ల తదితర సమస్యలపై వినపత్రాలు వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని అడబాల రామకృష్ణ తెలిపారు. ప్రజాసేవే పరమావధిగా, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ రోజు వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమ జోనల్ ఇన్చార్జ్ బొమ్ముల దత్తు, రాష్ట్ర నాయకులు, జనతా వారధి జిల్లా కన్వీనర్ శివరామ కృష్ణంరాజు, యానాపు ఏసు, పడాల హత్తి రామ్, డాక్టర్ అనూరాధ, అడబాల రామకృష్ణ, కాలేపు సత్య సాయిరాం, వీరా వీరాంజనేయులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దామెర్ల ఆర్ట్ గ్యాలరీకి మహర్దశ

## - తేజస్విని చొరవకు మాదేటి హర్షం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 3:** చారిత్రక చిత్రకళా సంస్థ దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ పునర్వైభవం పొందబోతోంది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖ హామీ ఇచ్చిన రెండు రోజులకే తొలి దశలో లక్షలాది రూపాయల వ్యయంతో ఆర్ట్ గ్యాలరీ భవనాల రక్షణ ప్రారంభించడం చిత్రకళా రంగానికి దక్కుతున్న గౌరవమని రాజమండ్రి చిత్ర కళానికేతన్ ప్రతినిధులు మాదేటి రవిప్రకాష్, టేకి మృత్యుంజయరావులు శుక్రవారం హర్షం ప్రకటించారు. ఆర్ట్ గ్యాలరీ పాత- కొత్త భవనాలకు రంగులు వేయడం, ఇతర పనులు చివర దశకు చేరుకుంటున్నాయని వారు తెలిపారు. గత నెల మార్చి 8న తమ విజ్ఞప్తిపై ఆర్ట్ గ్యాలరీ రెండు భవనాలనూ పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ క్రియేటివ్ కల్చరల్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, రెండు రోజులకే పనులను ప్రారంభించే క్రియాత్మక చర్యలు చేపట్టడం ఆశ్చర్యం కలిగించిందని రవిప్రకాష్, మృత్యుంజయరావు ఓ సంయుక్త ప్రకటనలో ఆనందాన్ని వ్యక్తం చేశారు. తేజస్వి స్పందించిన తీరు చిత్రకళాకారులకు ఎంతో ఆనందం కలిగించిందని, ప్రస్తుతం భవనం లోపలా బయటా పెయింటింగ్ పనులు జరుగుతున్నాయని వారిరువురూ తెలిపారు. పుష్కరాలనాటికి గ్యాలరీలోని చిత్రాలను శాస్త్రీయంగా భద్రం చేసి, ప్రదర్శనకు ఉంచాలని రవిప్రకాష్ తేజస్వినిని కోరగా అందుకు ఆమె సానుకూలంగా స్పందించారు.

# అన్నార్తుల సేవలో 'స్వర్ణాంధ్ర'

- 2000వ రోజు సేవలు.. - 10 లక్షలకు చేరిన లబ్ధిదారుల సంఖ్య
- కష్టంలో ఉన్నవారికి స్వర్ణాంధ్ర సేవలు అమూల్యమని ఓఎన్జీసీ ఎస్ఈ ఎం భాస్కరరావు
- కోవిడ్ నుండి గ్యాస్ కష్టాలను అధిగమించి స్వర్ణాంధ్ర సేవలు
- దాతలకు కృతజ్ఞతలు తెలిపిన గుబ్బల రాంబాబు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 3:** నిరంతర సేవకుడు, డొక్కా సీతమ్మ వారసుడు, స్వర్ణాంధ్ర సేవా సంస్థ ముఖ్య నిర్వాహకుడు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రీ మొబైల్ ఫుడ్ సర్వీసు సేవలు శుక్రవారం నాటికి 2000వ రోజుకి చేరుకున్నాయి. ఈ సందర్భంగా స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రి వద్ద, గోదావరి పుష్కరాల రేవు వద్ద గుబ్బల రాంబాబు ఓఎన్జీసీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం భాస్కరరావుతో కలసి అవసరార్థులకు ఆహార పదార్థాలు వడ్డించారు. ముఖ్య అతిథి భాస్కర్ రావు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారికి, ఆపదలో ఆసుపత్రి వైద్యం కోసం వచ్చిన వారికి మొబైల్ ఉచిత అన్నదాన సేవలు ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల నుండి రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులు బంధువులకు స్వర్ణాంధ్ర సేవలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్నారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకుడు రాంబాబు మాట్లాడుతూ తాము కరోనా తరువాత ఆహారం దొరకక నగరంలో ఎవరూ ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో స్థాపించిన మొబైల్ ఫుడ్ సర్వీస్ ఆరు వసంతాలు దాటి నేడు 2000వ రోజు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కరోనా తరువాత ఉద్యోగ, ఉపాధి కోల్పోయిన కార్మికులు, ఆసుపత్రుల్లో వైద్యం నిమిత్తం నగరానికి వస్తున్న వారికి చాలా మంది ఆహారం దొరకక అవస్థలు పడుతున్నారన్నారు. వారి అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని నిరంతరాయంగా దాతల సహకారంతో ఈ సేవలను కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ఇప్పటి వరకు సుమారు 10 లక్షల మందికి భోజన సదుపాయం కల్పించామని, 24 వేల 600 మంది వలంటీర్లు, 16 వేల పని గంటలు వెచ్చించి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, అధికార అనధికార ప్రముఖులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ప్రజల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని తమ సేవలను ఇలాగే కొనసాగిస్తామని, ఊపిరి ఉన్నంత వరకు స్వర్ణాంధ్ర సేవా సంస్థ అన్నార్తుల ఆకలి తీర్చడానికి ఎల్లప్పుడూ ముందంజలోనే ఉంటుందన్నారు. హెల్పింగ్ హాండ్స్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ అనూప్ జైన్ మాట్లాడుతూ సేవకు తూర్పు గోదావరి జిల్లా ప్రజలు మారుపేరుగా నిలుస్తారని, అటువంటి నిత్య సేవకుడు స్వర్ణాంధ్రనే తన ఇంటి పేరుగా మార్చుకుని రాంబాబు పేదల ఆకలి తీర్చుతున్నారన్నారు. ఆయనకు తమ వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. ప్రభుత్వాసుపత్రి వద్ద గుజరాత్ ఓఎన్జీసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం భాసప్కరరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నదాన సేవల్లో స్వచ్ఛందంగా పాల్గొని సేవలందిస్తున్న వాలంటీర్స్ ను, సిబ్బందిని, వంటవారిని రాంబాబు సత్కరించారు. కార్యక్రమంలో బాలాజీ, దువ్వాడ రాజా, కర్రి కాశీ విశ్వనాథ్, ప్రేమ్, సూర్య, రాజేష్, ప్రసాద్, సూరిబాబు, స్వర్ణాంధ్ర సిబ్బంది పాల్గొన్నారు.




# బీసీల హక్కుల సాధనే లక్ష్యం

- బోడె రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు
- రాష్ట్ర బీసీవై పీఏసీ సభ్యుడు అత్తిలి రాజు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 3:** ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ, దమనకాండతో బీసీ ప్రజల హక్కులను హరిస్తున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వ తీరుపై భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) రాష్ట్ర పీఏసీ సభ్యుడు అత్తిలి రాజు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ హక్కుల సాధన కోసం బీసీవై పార్టీ ప్రభుత్వం ముందు ఉంచిన 5 కీలక డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆమరణ నిరాహార దీక్ష..**

బీసీల ఆత్మగౌరవం, హక్కుల రక్షణ కోసం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఈ నెల 11న (మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా) అమరావతిలోని పూలే మండల్ భవన్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో బీసీల సమస్యలపై పోరాడుతుంటే ప్రభుత్వం కనికరించకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. "బీసీల హక్కుల సాధన కోసం సాగుతున్న ఈ పోరాటంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని వీడనాడాలని అత్తిలి రాజు డిమాండు చేశారు. రాజమహేంద్రవరం నగర కన్వీనర్ వనుము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సమావేశంలో బీసీవై పార్టీ కీలక నాయకులు నాగేశ్వరీ శ్రీ (రాష్ట్ర మహిళా కో-కన్వీనర్), మారిశెట్టి సూరి (రాష్ట్ర యూత్ కన్వీనర్), టీ శీతాల్ (రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు), నీలపాల సాయి మణికంఠ (జిల్లా యూత్ కన్వీనర్), ప్రభాకర,(గోపాలపురం కన్వీనర్), జే లక్ష్మణ్ (జిల్లా కో-కన్వీనర్), రాజ్ కుమార్ (నిడదవోలు యూత్ కన్వీనర్), గౌతమ్, సాయి, అంకం నాగేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.



## వృద్ధ దళితుడి చెంపపై కొట్టిన స్పీకర్ అయ్యన్న పాత్రుడుని వెంటనే సస్పెండ్ చేయాలి

**- ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్**



**అమలాపురం(మనసులో మాట) ఏప్రిల్ 3 :** రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఒక దళిత వృద్ధుడిపై చెంపపై కొట్టడం తీవ్ర కలకలం రేపుతోంది. సాక్షాత్తు శాసనసభ స్పీకర్ ఒక దళిత వృద్ధుడిపై చెంప పై కొట్టడం దుర్మార్గమైన చర్య అని ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తక్షణమే స్పందించి అయ్యన్నపాత్రుని క్రమశిక్షణ చర్యల్లో భాగంగా స్పీకర్ పదవి నుండి తొలగించి తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన అమలాపురంలో విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మరిడమ్మ జాతరలో డప్పు కొడుతున్న ఒక వృద్ధుడైన దళితుడిని చెంపపై కొట్టడం తీవ్రంగా ఖండించారు. ఒక ఉన్నతమైన పదవులో ఉన్న వ్యక్తి ఇలాంటి దుశ్చర్యకు పాల్పడం పట్ల ఆయన మండిపడ్డారు. ఈ కూటమి ప్రభుత్వంలో దళితులు పట్ల వివక్షత చూపుతున్నారని దీనికి ఈ అయ్యన్నపాత్రుడు చేసిన ఘటనే నిదర్శనమన్నారు. అయ్యన్న పాత్రుడు పొట్టకూటికోసం వచ్చిన కళాకారుడుపై తన ప్రతాపం చూపడం ఎంతవరకు సమంజసంమని తెలుగుదేశం పార్టీ దళితుల పట్ల ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారో ఈ ఘటనే నిదర్శనమన్నారు. ఈ ఘటన జరిగిన తర్వాత పక్కనే ఉన్న పోలీసు అధికారులు కూడా స్పీకర్ ను కష్టంలోకి తీసుకోకుండా ఆయనకు వత్తాసు పలకడం ఎంతవరకు న్యాయమని ఆయన ఆరోపించారు. దుర్మార్గమైన ఈ కూటమి పాలనలో దళితులు పట్ల ఎంత వివక్షతో చూపుతున్నారో అర్థమవుతుందని ఇంత జరిగినా హోం మంత్రి ఈ ఘటనపై ఎందుకు స్పందించడం లేదని ఇజ్రాయిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దళితుడిపై చేయి చేసుకున్న అయ్యన్నపాత్రుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే సస్పెండ్ చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ హెచ్చరించారు.

## ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

**- క్రైస్తవ సోదర సోదరీమణులందరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు**

**- ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 3 :** ఏసుక్రీస్తు త్యాగానికి, ప్రేమకు, కరుణకు ప్రతీక గుడ్ ఫ్రైడే అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం నియోజవర్గ క్రైస్తవ సోదరి సోదరీమణులకు ఎమ్మెల్యే అంజిబాబు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి, కరుణ సందేశాలతోపాటు క్రీస్తు నేర్పిన సేవ, దయ, సోదరభావం ఇప్పటికీ ఎప్పటికీ మానవాళికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. క్రీస్తు త్యాగాల జ్ఞాపకంగా జరుపుకునే గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదర సోదరీమణులందరూ ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు.

# సామర్లకోటలో ఎమ్మెల్యే చినరాజప్ప ప్రజాదర్బార్



**సామర్లకోట (మనసులో మాట) ఏప్రిల్ 3;** పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట రైతు భవనంలో శుక్రవారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రజా దర్బార్ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ప్రజా దర్బార్ ద్వారా వచ్చే దరఖాస్తులను నియోజకవర్గ పరిధిలోని అధికారులకు, జిల్లా అధికారులకు అందిస్తూ, ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్లో ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించడం అనంతరం 36 మంది పేదలకు వైద్యసికిచర్ల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు ఎమ్మెల్యే చినరాజప్ప అందించారు. గత జగన్ ప్రభుత్వం జగన్ ఫోటోతో పాసు పుస్తకాలను అందించగా, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ రాజ్యముద్రతో భూయజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలు, నూతన పింఛన్లు కోరుతూ ప్రజలు ఎమ్మెల్యే చినరాజప్పకు వినతి పత్రాలు అందించారు. ఆయా పిటిషన్లపై చర్యలు చేపడతామని ఎమ్మెల్యే చిన్న రాజప్ప హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు నిమ్మకాయల రంగనాగు,రాజా సూరిబాబు రాజు, బడుగు శ్రీకాంత్, మూసిరెడ్డి శ్రీరాములు, అడబాల కుమారస్వామి, జార్జి చక్రవర్తి, యార్లగడ్డ రవిచంద్ర, కంటే జగదీష్ మోహన్, గోల్టి సత్యనారాయణ, పడాల వీరబాబు, అరుణ వంశీ, కాళ్ల రవీంద్ర, కాపవరపు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కోటనందూరు సి బి యం చర్చిలో శుభ శుక్రవారం ఆరాధన



**కోటనందూరు (మనసులో మాట) ఏప్రిల్ 3..** కోటనందూరు సిబియం చర్చిలో సంఘ ప్రెసిడెంట్ అడ్డాల నాని బాబు ఆధ్వర్యంలో శుభశుక్రవారం ఆరాధన ఘనంగా జరిగింది. ముందుగా విశ్వాసులు అందరూ మందిరం లోనికి చేరి సిలువ ధ్యాన గీతాలు ఆలపించి దేవుడిని ఘనపరిచారు. అనంతరం క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు కంటే ముందుగా క్రీస్తు అనుభవించిన శ్రమలు, ఘోరమైన అవమానమల ఘట్టమును అడ్డాల నానిబాబు వివరించారు.అన్ని గ్రంధాలలో వ్రాయబడినట్లు "సర్వ పాప పరిహారార్ధం రక్త ప్రోక్షణమవశ్యకం,తద్రిక్తం పరమాత్మే నా పుణ్యదానబలియాగం" అనే శ్లోకానికి నెరవేర్పుగా సర్వ మానవాళి యొక్క పాపాలను, నివారించడానికి స్వయంగా దేవాది దేవుడే పరమును విడిచి తనను తాను తగ్గించుకుని రిక్తునిగా చేసుకుని సర్వ మానవాళి పాపములను, చాపములను, తన మీద వేసుకుని సిలువలో మన కొరకు తన ప్రాణమము అర్పించి తన యొక్క పవిత్రమైన రక్తము ను కార్చి ప్రజలను విమోచించాడు. ఎవరైతే క్రీస్తును అంగీకరించి క్రీస్తు రక్తముతో శుద్ధికరింపబడతారో వారు రక్షింపబడతారని తెలియజేశారు. అనంతరము క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు తెలియజేశారు. 1వ మాట తండ్రి వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుడి అనే మాటను నత్తల జాన్ వివరించారు. 2వ మాట నేడు నీవు నాతో కూడా పరదైసు లో ఉంటావు అనే మాటలు ఎన్ సురేష్ కుమార్ మాస్టారు వివరించారు. 3వ మాట అమ్మా ఇదిగో నీ కుమారుడు అనే మాటను కొరుప్రోలు కన్నబాబు వివరించారు. 4వ మాట నా దేవా నా దేవా నీ వేల నా చేయి విడిచితివి అనే మాటను బోడపాటి రూపస్ రాజు వివరించారు. 5వ మాట నేను దప్పిక గొనుచున్నాను అనే మాట నందిక చిన సత్యనారాయణ వివరించారు. 6వ మాట సమాప్తమైనది అనే మాటను సునీల్ కుమార్ మాస్టారు వివరించారు. 7వ మాట తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను అనే మాటను సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ ఎం మరిడియ్య వివరించి చివరి ఘట్టమును అనగా ఏసుక్రీస్తు శిలువపై మరణించినప్పుడు భూకంపం ఏర్పడిందని, చీకటి అలుముకుందని, సమాధులు తెరవబడ్డాయని, దేవాలయం తెర చిరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి బి సి ఎన్ సి గోదావరి అసోసియేషన్ సలహా సంఘం సభ్యుడు నందిక జాన్ విక్టర్, సంఘ సెక్రటరీ తొమ్మండ్రు సత్తిబాబు, వైస్ ప్రెసిడెంట్ గంటేడ యేసురత్నం, జాయింట్ సెక్రెటరీ గరిసింగు చిన్నబాబు, జాయింట్ ట్రెజరర్ పూతే నానిబాబు పాల్గొన్నారు.

# అమరావతికి చట్టబద్ధత.. రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకం

**- వక్ఫ్ బోర్డు సభ్యులు హాజీ ముకర్రం హుస్సేన్,బషీర్**



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్3:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం లభించడం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయి అని, ఇది ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధికి శుభపరిణామమని స్టేట్ వక్ఫ్ బోర్డు సభ్యులు హాజీ ముక్రరం హుస్సేన్, కోనసీమ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ బషీర్ లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2014లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించి, ఒక పక్కా ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపట్టిందని గుర్తు చేశారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రంలో తీవ్ర అనిశ్చితి సృష్టించిందని, దీనివల్ల పెట్టుబడులు రాక, యువతకు ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిందని విమర్శించారు. భవిష్యత్తులో ప్రభుత్వం మారినా రాజధాని విషయంలో ఎలాంటి గందరగోళం ఉండకూడదనే ఉద్దేశంతో, కేంద్ర ప్రభుత్వం అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెడుతూ చట్టబద్ధత కల్పించడం హర్షణీయమన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయని, తద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడి యువతకు ఉపాధి లభిస్తుందని దీనిద్వారా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

ఈ చారిత్రాత్మక నిర్ణయానికి సహకరించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎంపి. షరీఫ్ పార్లమెంటు సభ్యులకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అమీర్, ఆజం, మొహిద్దీన్, నిజాముద్దీన్, ఎస్ లాల్, ఖాదరవల్లి, షరీఫ్, మున్వర్, వలి,అలీ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధి లక్ష్యంగా పాలన

**ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో రాంబాబు, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణమూర్తి**



**కాజులూరు (మనసులో మాట) మార్చి 3..** గ్రామీణాభివృద్ధిలో పంచాయతీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందనీ గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, పారదర్శక పాలన సాధనలో పంచాయతీలు ప్రధానంగా నిలుస్తాయనీ ఎంపీడీవో రాంబాబు, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆర్యవటం గొల్లపాలెం మంజేరు పెనుమల్ల కాజులూరు కుయ్యేరు గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో జే రాంబాబు, మతుకుమిల్లి ఒంటితాడి శీల తిప్పరాజుపాలెం గ్రామాలలో డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణమూర్తి ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు స్వీకరించారు.

ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, వారు పంచాయతీల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగుతామన్నారు గ్రామాల్లో ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి, స్వచ్ఛత, తాగునీటి సరఫరా, రహదారుల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి గ్రామాల పర్యటనలు నిర్వహిస్తూ, తక్షణ పరిష్కారానికి కృషి చేస్తున్నమనీ తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామన్నరు. గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతామన్నారు ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తమన్నారు. డిజిటల్ సేవలను ప్రోత్సహిస్తూ, పంచాయతీల పనితీరును ఆధునికీకరించడంపై కూడా దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఈ-గవర్నెన్స్ ద్వారా సేవలను వేగవంతంగా, పారదర్శకంగా అందించే దిశగా అడుగులు వేస్తమన్నారు.యువతను గ్రామాభివృద్ధిలో భాగస్వాములుగా మార్చేందుకు వివిధ కార్యక్రమాలు చేపడతామని పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్ల నాటకం, చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి కార్యక్రమాలు కూడా చేపడతామని గ్రామాలను హరితవనాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వనుము వెంకట సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు సూర్య ప్రకాష్ , రవికుమార్ , శ్రీనివాస్ ,కే . ఈశ్వరి , సోమసుధ , సుబ్బరాయుడు, హేమాదేవి , శృతి , రవికుమార్ , వీరబాబు, తాజా మాజీ సర్పంచులు సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అనపర్తి (మనసులో మాట)ఏప్రిల్ 3:** తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పంచాయతీ ఎన్నికలు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ప్రభుత్వం జారీచేసింది. ప్రతిపాదించిన ఉత్తర్వులకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అమోదం తెలియ చేయడం జరిగిందని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి . శాంత మణి తెలియ చేశారు.

అందులో అనపర్తి మండలానికి సంబంధించిన 11 గ్రామాలకు ప్రత్యేక అధికారులు జాబితా ఈ విధంగా ఉంది. అనపర్తి, పీరా రామచంద్రపురం,పెడపర్తి గ్రామాలకు ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, కుతుకులూరు,పొలమూరు గ్రామాలకు మండల తహసిల్దార్ డివిఎన్ అనిల్ కుమార్, దుప్పలపూడి, పులుగుర్త మహేంద్రవాడ గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో పి. శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీ నరసాపురం కొప్పవరం గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో పి.శాస్త్రి లను నియమిస్తూ జాబితా విడుదల చేశారు.



# సామర్లకోటలో గుడ్ ఫ్రైడే

**సామర్లకోట, (మనసులో మాట) ఏప్రిల్ 3;** సామర్లకోటలో శుక్రవారం గుడ్ ఫ్రైడేను క్రైస్తవులు పెద్ద ఎత్తున కోలాహలంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు శిలువలో మరణించిన సందర్భాన్ని పురస్కరించుకుని క్రైస్తవ ప్రజలు గుడ్ ఫ్రైడే అనగా శుభ శుక్రవారం వేడుకలను నిర్వహించడం ప్రతిఏటా రివాజిగా కొనసాగుతోంది. క్రైస్తవులు 40 రోజుల పాటు ఉపవాస దీక్ష చేపట్టి, ప్రత్యేక ప్రార్థనలతో శుభ శుక్రవారంను నిర్వహించడం జరుగుతోంది. పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోట పెద్దాపురం తదితర ప్రాంతాల్లో క్రైస్తవ మందిరాలు గుడ్ ఫ్రైడే వేడుకలతో ప్రార్థనలు జరిగాయి. సామర్లకోట ఆర్సీఎం సెర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిలువ యాత్ర, నాటక ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. సామర్లకోట ప్రధాన వీధుల వెంట సిలువ యాత్ర ర్యాలీ నిర్వహించారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్, బిరాక బాప్టిస్ట్ చర్చ్, ట్రూ గాస్పెల్ చర్చ్, సాలేము బాప్టిస్ట్ చర్చ్, శాంతి బాప్టిస్ట్ చర్చ్ ఆంధ్రజ్యోతి బాప్టిస్ట్ చర్చ్, అగస్తాన్ లూథరన్ చర్చ్, ఇమ్మానియేల్ చర్చ్ తదితర క్రైస్తవ మందిరాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు.

## జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదాన పథకాన్ని రూ 50 వేలు విరాళం




**కొత్తపేట (మనసులో మాట ఏప్రిల్ 3..** జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం లో నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి,విశాఖపట్నం చెందిన మండ రశ్మిస్నగ్ధ రూ, 50,వేలు116 విరాళాన్ని ఆలయ ఈవో భాగవతుల వెంకట రమణమూర్తి, చైర్మన్ మేర్ల నాగేశ్వరరావు లకు అందజేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

# కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం

**గణేష్ ఈసీఈ కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 3 :** డిజిటల్ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, ఉద్యోగ అవకాశాలకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మారుతీ టాకీస్ సెంటర్ ఎదురుగా గణేష్ ఈసీఈ కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ను శుక్రవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. సాంకేతికతతో కూడిన నిత్యజీవితంలో కంప్యూటర్ అక్షరాస్యత వ్యక్తిగత ప్రగతికి, వృత్తిపరమైన ఎదుగుదలకు సోపానంగా నిలుస్తుందన్నారు. ప్రపంచంతో పోటీ పడాలంటే తప్పకుండా ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం ఉండాలన్నారు. భీమవరం పట్టణంలో కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఇన్ స్టిట్యూట్ హెడ్స్ కోయ రవిచంద్ర, కోయ లక్ష్మి సుచిత్ర మాట్లాడుతూ భీమవరంలో రెండో బ్రాంచ్ ను ప్రారంభించామని, బేసిక్, సాఫ్ట్ వేర్, అకౌంటింగ్, యానిమిషన్ కోర్సెస్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ వంటి మరెన్నో వాటిలో శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సమ్మర్ స్పెషల్ క్లాస్ లు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో దాసాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ దారపురెడ్డి త్రివిక్రమ్, మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ షబీనా బేగం, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ స్థల పరిశీలన



**ఐ. పోలవరం, (మనసులో మాట )ఏప్రిల్ 3..** మురమళ్ల లో నిత్య కల్యాణం పచ్చతోరణం గా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయ పునః నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని దేవాదాయశాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ దాట్ల సుబ్బరాజు చొరవతో పునః నిర్మాణం చేపడుతున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి మార్చి 20 న జీర్ణోదరణ కార్యక్రమం జరిపి ఆలయ మండపాలను తొలగించారు. డిప్యూటీ ఇంజినీర్ శ్రీ ఉదయ్ కుమార్, చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ, అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ తో కలిసి స్థలాన్ని పరిశీలించి మార్కింక్ చేశారు..

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక



## రూ.74.20 కోట్లతో లొల్ల లాకులు ఆధునీకరణ

**నిధుల మంజూరు చేసిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీ.ఎం.పవన్ కళ్యాణ్, యువ నాయకుడు లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**కొత్తపేట (మనసులో మాట) ఏప్రిల్ 3..** నిధుల మంజూరుకు విశేష కృషి చేసిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని స్వయంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. దశాబ్దాల కల కోనసీమ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న లొల్ల లాకులు ఆధునీకరణకు ప్రభుత్వం ఎట్టకేలకు నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి లొల్ల లాకులు ఆధునికరణపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు అయ్యా అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, జలవనరుల శాఖ గోదావరి సెంట్రల్ డెల్టా వ్యవస్థ ఆధునీకరణ, ఆత్రేయపురం గ్రామం సమీపంలోని జీసీ ప్రధాన కాలువ 13.200 కిలోమీటర్లు వద్ద ఉన్న లొల్ల, రాలి వేర్, లాక్స్ ఇప్పటికే ఉన్న లాక్స్, వైర్లు, వంతెనల దిగువ భాగంలో డి.యల్.ఆర్.బి పునర్నిర్మాణానికి పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. లొల్ల లాకులు నుండి మూడు పంట కాలువలు పునర్నిర్మాణం ద్వారా రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు అమలాపురం బొబ్బర్లంక రోడ్డులో లొల్ల లాకులు సమీపంలో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు వినియోగించనున్నారు. అమలాపురం పార్లమెంట్ పరిధిలోని కోనసీమ ప్రాంతంలో గల ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 16 మండలాల రైతులకు మేలు జరగనుందన్నరు.

## దుర్గా ప్రసాద్ కి విద్యా భూషణ్ పురస్కారం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 3:** సిటీ మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పీ దుర్గాప్రసాద్ ను 'అనిరా చారిటబుల్ ట్రస్టు' (గుంటూరు) విద్యా భూషణ్..ఉగాది పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ మేరకు ఆ ట్రస్టు డైరెక్టర్ టీవీ కృష్ణారావు నుండి వర్తమానం అందింది. ఏప్రిల్ 5వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు గుంటూరు లో మదర్ థెరిసా భవన్ లో జరిగే కార్యక్రమం లో ముఖ్య అతిథి కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ సహాయం మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా దుర్గా ప్రసాద్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు.

## 4న జిల్లా సమీక్షా సమావేశం



**ఏలూరు, ఏప్రిల్, 3(మనసులో మాట)..** జిల్లా సమీక్షా సమావేశం (డిఆర్ సి) ఈనెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో ఉదయం 10 గంటలకు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరుగుతుంది. జిల్లా మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. సమావేశంలో వివిధ శాఖల ద్వారా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల ప్రజల సంతృప్తిస్తాయి పెంచేందుకు తీసుకోవలసిన చర్యలు, పిజిఆర్ ఎస్ ద్వారా అందిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం, తదితర అంశాలపై సమీక్షిస్తారు.

# పేదల సంక్షేమమే - ప్రభుత్వ లక్ష్యం



**కాజులూరు (మనసులో మాట) మార్చి 3...** పేదల జీవితాల్లో వెలుగులు నింపడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంతి సుభాష్ అన్నారు. శుక్రవారం కాజులూరు మండలం జగన్నాధగిరి లో పేద ప్రజలకు చేయూతగా, అనాధలకు రక్షకంగా నిలుస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. పి-4 కార్యక్రమంలో భాగంగా "మార్గదర్శి బంగారు కుటుంబం"లో భాగంగా ఒక పేద కుటుంబానికి నూతన గృహ నిర్మాణానికి ఫౌండేషన్ అందించిన సహాయం ప్రశంసనీయమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్మించిన నూతన గృహం గృహప్రవేశ కార్యక్రమానికి మంత్రి హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, నారా లోకేష్ మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగవంతంగా అమలవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాజులూరు ఎంపీడీవో రాంబాబు ,జనసేన నాయకురాలు నల్లా వసంత హరిణి ,పి. రాజా, తెలుగుదేశం పార్టీ నాయకులు ధవులూరు సురేష్, యల్లా సత్తిబాబు, అమ్మలకంటి సత్తిబాబు, జనసేన నాయకులు అన్యం శ్రీరామ్, చిక్కాల దొరబాబు, మండల జనసేన అధ్యక్షుడు బోండా వెంకన్న,, మండల తెదేపా అధ్యక్షుడు చవాకుల నారాయణమూర్తి, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు గొప్పన లక్ష్మి, బీజేపీ ఇన్‌చార్జ్ దూడల శంకరనారాయణ, కొండమూలి సత్యనారాయణ, సంపతి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు జలాశయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి..**





**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 3..** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం కాకినాడ జిల్లాను అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఏలేశ్వరం లోని ఏలేరు జలాశయాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జలాశయం లోని ప్రస్తుత నీటి సామర్థ్యం, ఏలేరు జలాశయం నుంచి తాగునీటి సరఫరా, పోలవరం ఎల్ఎంసి ద్వారా వచ్చే నీళ్లు, పంటకు దిగువకు విడుదల చేస్తున్న నీరు, రోజువారి మెయింటినెన్స్ వంటి వివరాలను ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న మాణిహంస పవర్ హౌస్ ను పరిశీలించి, పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏలేరు జలాశయానికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఉపాధి హామీ పని ద్వారా శుభ్రం చేయించాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవో వర్మ కు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నేడు ఏలేరు జలాశయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఏలేరు జలాశయం నీటి సామర్థ్యం తాగునీటి సరఫరా పోలవరం ఎల్.ఎం.సీ ద్వారా వస్తున్న నీటి వివరాలు దిగువకు విడుదల చేస్తున్న సాగునీటి వివరాలను స్థానిక ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రతియేటా దిగువకు 60 వేల హెక్టార్లకు అవసరమైన నీటిని విడుదల చేయడం జరుగుతుందని రోజు వారి మైఇంటినెన్స్ కు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలకు సంబంధించి చర్యలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాను అభివృద్ధి దశగా నడిపించే చర్యలో భాగంగా నేడు క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు ఆయన వివరించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఏలేశ్వరం తహసీల్దార్ కె.కుసరాజు, ఎంపీడీవో వర్మ ఏలేరు జలాశయం ఈఈ కాశీ వెంకటేశ్వరరావు, డీ ఈ లు డి. శ్యాం ప్రసాద్, తమ్మయనాయుడు, వర్క్ ఇన్స్పెక్టర్ జి నాగ వెంకటేశ్వరరావు ఇతర అధికారి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి 'చట్ట' రక్షణ..

**ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌లకు కృతజ్ఞతలు తెలిపిన నులుకుర్తి**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 3..** ఆంధ్రప్రదేశ్ జీవనాడి, కలల రాజధాని అమరావతికి పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధమైన రక్షణ లభించడంపై కాకినాడ రూరల్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. అమరావతి భవితవ్యంపై పార్లమెంట్ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని కొనియాడారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని కాకినాడ రూరల్ మండలం స్వామినగర్ లో నులుకుర్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున దీపాలు వెలిగించి, కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి మద్దతుగా నిలిచి ఆయన కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా రాజధాని విషయంలో నెలకొన్న అనిశ్చితికి తెరపడిందని, ఇకపై అమరావతికి తిరుగులేదని ధీమా వ్యక్తం చేశారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరిన వేళ, కేంద్రం అందించిన ఈ చట్టబద్ధమైన హామీ రాజధాని అభివృద్ధికి గట్టి పునాది వేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయం కేవలం ఒక ప్రాంతానిది కాదని, న్యాయం కోసం పోరాడిన ప్రతి సామాన్యుడి విజయమని ఆయన అభివర్ణించారు. ఇంతటి భారీ విజయం వెనుక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పం, మంత్రి నారా లోకేష్ కఠోర శ్రమ దాగి ఉన్నాయని చెబుతూ వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా ఎదుగుతుందని, దానికి ఈ చట్టబద్ధతే శ్రీరామరక్ష అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మట్టా రాము, యలమంచిలి భాస్కర్, కొండ వినాయక్, చోడిశెట్టి పాపారావు, డి రెడ్డి, కుడిపూడి వీరబాబు, జాజిమొగ్గలు సత్యనారాయణ, నాగరాజు, నేమలి శ్రీను, కొండా వరలక్ష్మి, కడియాల లీలావతి, కడియాల స్వామి, దొమ్మేటి కామేశ్వరి, జాజిమొగ్గల కుమారి, పారా శ్రీను, చెల్లిపోయిన రమేష్, కర్రి రాము, సంతోష్ రావు, ఇంధన రాంబాబు, ముచ్చుపల్లి వాసు, చుక్కల ప్రభాకర్, వీ రాజు, గింజాల నూకరాజు, కర్రి చల్లారావు బుచ్చిపల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బండారులంక సర్పంచ్ కు ఘన సన్మానం



**అమలాపురం( మనసులోమాట) ఏప్రిల్ 3 :** అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పెనుమాల సునీత దంపతులను గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. గ్రామ టిడిపి అధ్యక్షులు పిచ్చిక శ్యామ్, శ్రీశైల దేవస్థానం మాజీ పాలకవర్గ సభ్యులు చింతా శంకరమూర్తి, యువ నాయకుడు కాశిన బాబి ఆధ్వర్యంలో గజమాలతో చిరు సత్కారం చేశారు. సర్పంచ్ పదవీకాలంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, తాగునీరు, రహదారులు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని గ్రామ పెద్దలు ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాల ప్రతినిధులు కలిసి సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. పలువురు ప్రసంగిస్తూ సర్పంచ్ చేసిన సేవలను కొనియాడారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకురాలు అని పార్టీలకతీతంగా అనేకమంది పాల్గొని అభివర్ణించారు. సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారం లేకుండా ఏ అభివృద్ధి సాధ్యంకాదని, అందరి సహకారంతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు పుణ్యమంతుల రజిని,బూత్ కమిటీ అధ్యక్షులు కొండా సత్యనారాయణ రాజు, యువనాయకులు ఈతకోట రాజేష్, మల్లవరపు ఏడుకొండలు, దంగేటి శ్రీరామ్, కరాటం ప్రవీణ్, గంగుమళ్ళ ఏసుబాబు,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దళితుల భూములు ఆక్రమిస్తున్న వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- **మద్దూరిలంక గ్రామంలో ఉన్న దళితుల భూములు దళితులకే అప్పగించాలి**
- **మద్దూరి లంక గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దళితులు పెద్ద ఎత్తున ఆందోళన**
- **జై భీమ్ దళిత ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు చోళ్ళ రాజు డిమాండు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 3:** తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం మద్దూరి లంక గ్రామంలో ఉన్న దళితుల భూములు దళితులకు అప్పగించాలని భీమ్ దళిత ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు చోళ్ళ రాజు డిమాండు చేశారు. గత 50 సంవత్సరాల కాలంగా దళితుల ఆధ్వర్యంలో పశువుల మేత కోసం15 ఎకరాల భూమిని వినియోగిస్తున్నామని తెలిపారు. శుక్రవారం మద్దూరు లంక గ్రామంలోని మాజీ సర్పంచ్ ఆకుల వీర వెంకట సత్యనారాయణ, గుమ్మడి రాంబాబు, కప్పల సుదర్శన్, కడియం చిరంజీవిలతో కలసి ఆక్రమణకు గురైన భూమిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 50 సంవత్సరాల కాలంగా మద్దూరు లంక గ్రామంలోని సర్వే నెంబర్ ఆర్.ఎస్. 32 భూమిని ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి గ్రామంలోని దళితులు పశుగ్రాసం ( మేత ) కోసం 15 ఎకరాల భూమిని వినియోగిస్తున్నామని తెలిపారు. దళితులకు చెందిన భూమిని పురుషోత్తపల్లి గ్రామానికి చెందిన ముళ్లపూడి సుబ్బారావు అనే వ్యక్తి నకిలీ పట్టాలు పుట్టించి తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. దళితులకు చెందిన భూమిలో జేసీబీల సహాయంతో చెట్లు తొలగిస్తు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. సర్వే నంబర్ ఆర్.ఎస్ 32 కు సంబంధించిన 15 ఎకరాల భూమికి 1981 సంవత్సరం నుంచి మద్దూరి లంక గ్రామానికి చెందిన కప్పల సుదర్శన్ అనే వ్యక్తి పన్నులు చెల్లిస్తున్నారని వివరించారు. దళితులకు చెందిన భూమిని అగ్రవర్ణాలకు చెందిన ముళ్ళపూడి సుబ్బారావు అనే వ్యక్తి అక్రమంగా అబ్జర్వ్ చేస్తున్నాడని అతని పై చర్యలు తీసుకుని దళితుల భూమిని దళితులకు అప్పగించాలని డిమాండు చేశారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ కు, తహసీల్దార్ల దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా మద్దూరి లంక గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, దళితులు పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళన నిర్వహించారు.

## బీసీలకు తక్షణమే రక్షణ చట్టం అమలు చేయాలి



**అమలాపురం (మనసులోమాట) ఏప్రిల్ 3:** బిసిలకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రక్షణ చట్టం అమలు చేయాలని బిసివై పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్టా వీరబాబు గౌడ డిమాండ్ చేసారు. శుక్రవారం అమలాపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విజయవాడలో భారీ సమావేశం నిర్వహించడం జరిగిందని, ఆ సమావేశంలో 5 డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందనన్నారు. బిసి రక్షణ చట్టం అమలు, రాజధాని ప్రాంతంలో బిసిలకు 1000ఎకరాల కేటాయింపు, బిసి కులాల అన్ని కార్పొరేషన్లకు నిధులు, సమగ్ర కుల గణన, విద్యా-ఉద్యోగ-స్థానిక సంస్థలు- చట్ట సభలలో 44 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రభుత్వం గతంలో హామి ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై ఏప్రిల్ 10 నాటికి స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ఏప్రిల్ 11న విజయవాడలో బిసివై పార్టీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారదీక్ష చేయడం జరుగుతుందని ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసారు. బిసి నాయకులు మట్టపర్తి సూర్య చంద్రరావు దాడులకు గురై బానిసలుగా బిసి కులస్తులు అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నారని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగానే బీసీ రక్షణ చట్టం తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీవై పార్టీ నాయకులు సంసాని రామకృష్ణ కాండ్రేగుల నరసింహం. దొమ్మేటివెంకటరావు. దూనబోయిన పల్లంరాజు, బొక్కా సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ ని కలసి శుభాకాంక్షలు తెలిపిన బిసి నాయకులు



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 3..** కాకినాడ జిల్లా నూతన కలెక్టర్ హరేందిర ప్రసాద్ వారిని మర్యాదపూర్వకంగా కలిసిన 93 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కర గణేష్ బాబు యునైటెడ్ ఫ్రంట్ చైర్మన్ చొల్లంగి వేణుగోపాల్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ సిటీలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న రైతు బజార్లో దళారీలను తొలగించి నిజమైన రైతులకు అవకాశం కల్పించాలని, మాస్టర్ ప్లాన్ రోడ్డును అమలు చేయాలని,అచ్చుట నివసిస్తున్న నివాశీల కు చర్చ్కికి మసీదుకి షాపింగ్ కాంప్లెక్స్ కు మనపార్టీ ఆఫీసుకు రాజ మార్గాలు కల్పించాలని, నిజమైన రైతును పండించే పంట వినియోగదారుల తక్కువ ధరకు కూరగాయలు అందించే విధంగా రైతు బజార్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా ప్రయోజనాల కోసం పెట్టించడం జరిగిందని ఇది చంద్రబాబు నాయుడు 'కల' ఈ సమస్యల మీద తక్షణ చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని కలెక్టర్ తో ఆయన చెప్పారు. దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించినందుకు వారికి 93 బీసీ కులాల ఐక్యవేదిక తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి దంపతులు

**అనపర్తి (మనసులో మాట)ఏప్రిల్ 3:** అనపర్తి శ్రీ శ్రీ శ్రీ బాపనమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా గురువారం అమ్మవారిని దర్శించుకున్న, అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏడుకొండలు,మల్లిడి వీరాఘవ రెడ్డి (వీరయ్యకాపు), మల్లిడి సునీల్ రెడ్డి, టి వి . రామా రెడ్డి, చింత శ్రీనివాస్ రెడ్డి, గుంటూరు శ్రీను, మల్లిడి అబ్బు, మల్లిడి వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## షారోను క్రైస్ట్ చర్చి గుడ్ ఫ్రైడే



**మొగల్తూరు, (మనసులో మాట) ఏప్రిల్ 3 :** నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు మండలం పాతకాలవ నందు గల షారోను క్రైస్ట్ చర్చ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మంచి శుక్రవారం గుడ్ ఫ్రైడే చర్చి వద్ద నుంచి పాతకాలవ మహల్ సెంటర్ వరకు చిన్నారులు సండే స్కూల్ విద్యార్థులు చక్కటి తెల్లని వస్త్రాలు ధరించి, మార్గం గుండా హోసన్న జయమే అంటూ గీతాలను ఆలపిస్తూ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న షారోను క్రైస్ట్ చర్చ్ వ్యవస్థాపిక,ఫౌండర్ విలయం సంపత్, మరియు వసంత, ఇరువురు మాట్లాడుతూ రక్షకుడైన ఏసుప్రభు,శిలువలో మరణించి ప్రజలకు జీవాన్ని ఇచ్చారని ముఖ్యంగా సిలువలో ఏడు మాటలు తండ్రి విరుఏమి చేయుచున్నారో వీరు ఎరగరు గనుక క్షమించు, నేడు నీవు నాతో కూడా పరదేశిలో ఉందవని నిశ్చయముగా చెప్పుచున్నాను, అమ్మా ఇదిగో నీ కుమారుడు, ఏలి ఏలి లామా సభక్త దేవా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి, దప్పికొనుచున్నాను, సమస్తము సమప్తమాయెను, తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించు కుంటున్నాను, అంటూ సిలువలో ఏడు మాటలు దేవాతి దేవుడు పలికాడని అన్నారు ప్రతి ఒక్కరు రక్షకుడైన యేసయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని, బైబిల్ మతం కాదు ఒక మంచి మార్గమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్స్,దీపక్,సింధు,సంఘ పెద్దలు వినయ్,జాన్సన్, మరియు సంఘ కాపరి వై జయ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శిగా వడ్లమూడి



**రాజోలు ఏప్రిల్ 3 మనసులోమాట:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం కడలి గ్రామానికి చెందిన వడ్లమూడి ప్రకాష్ రావు కు జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి గా నియామక ఉత్తర్వులు అందాయని శుక్రవారం తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, నగరం మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమ, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చింత తమ్మిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు వాడ్రేవు పాపయ్య పంతులు, నియోజకవర్గ ఇన్చార్జ్ అడబాల రాంబాబు, రాజోలు మండల అధ్యక్షురాలు చెల్లింగి వెంకట నాగ లక్ష్మి దుర్గాదేవి తదితరులు ప్రకాష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెద్దాపురం మండలం లోని రైసు మిల్లులు గ్యాస్ ఏజెన్సీ, దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ

### చేసిన రాష్ట్ర పౌర సరఫరా శాఖ కమిషనర్ కే. కన్నబాబు, కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**పెద్దాపురం (మనసులో మాట) ఏప్రిల్ 3..** రాష్ట్ర పౌర సరఫరా శాఖ కమిషనర్ కె. కన్నబాబు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పౌరసరఫరాల అధికారులతో కలిసి పెద్దాపురం మండలంలో రైస్ మిల్లు మిల్లు, గ్యాస్ ఏజెన్సీ, దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఆయన పెద్దాపురంలోని శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు దగ్గర నుంచి రైస్ మిల్లుకు చేరే విధానం, మిల్లుకు చేరిన తర్వాత కస్టమ్ మిల్లింగ్ చేసే విధానం, మిల్లులో గల సీఎంఆర్ గన్ని బ్యాగ్స్, ధాన్యం కొనుగోలు కోసం ఉపయోగించే గన్ని బ్యాగ్స్, రైస్ మిల్లింగ్ చేసేటప్పుడు సార్ టెక్స్ మిషనరీ ఉపయోగించే విధానం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నూకలు పర్సంటేజ్ ఎఫ్సీఐకి ఇచ్చే విధానం కార్పొరేషన్ కు ఇచ్చే విధానం అని అడిగి తెలుసుకున్నారు. మిల్లులో గల గన్ని బ్యాగ్స్, ధాన్యం కొరకు ఉపయోగించే యుజ్డ్ గండి బ్యాగ్స్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. రైస్ మిల్ యొక్క మిల్లింగ్ కెపాసిటీ, సీఎంఆర్ డెలివరీ చేసే విధానం , ఫోర్టిఫైడ్ కొరకు ఉపయోగించే మిషనరీ విధివిధానాలను పరిశీలించారు. జిల్లా పౌర సరఫరా సంస్థ మేనేజర్ వారి టెక్నికల్ సిబ్బందికి త్వరితగతిన బిల్లింగ్ పూర్తిచేయాలని పాలసీ ప్రకారం అన్ని సక్రమంగా చేయాలని ఆయన సూచించారు.

అనంతరం కమిషనర్ కన్నబాబు పెద్దాపురంలో గల చౌక దుకాణం నెంబరు 16ను సందర్శించారు. ఈపాస్ యంత్రం ద్వారా కాటుదారులకు ఏ విధంగా సహాయ పడుతుంది, బిల్లింగ్ స్కేల్ ఆఫ్ డిస్ట్రిబ్యూషన్ పరిశీలించారు. ఈపాస్ యంత్రం ద్వారా కార్డుదారులకు పంపిణీ చేసే సమయంలో బ్లూటూత్ ద్వారా కరెక్ట్ గా పేమెంట్ వస్తున్నదా వంటి అంశాలను గుర్తించి, అక్కడ ఉన్న లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి పంపిణీ విషయములు లో ఏదైనా ఇబ్బందులు ఉన్నాయా సక్రమంగా సరుకుల పరిమాణం, నాణ్యత సక్రమంగా ఉంటున్నాయో లేదో అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన పెద్దాపురంలోని హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీస్ ని సందర్శించారు. గాయత్రి హెచ్ పి ఏజెన్సీస్ వద్ద ఉన్న సిబ్బందితో మాట్లాడిన ఏజెన్సీలో పెండింగ్ బుకింగ్స్ సంబంధించిన వివరములు రిజిస్టర్లు మరియు ఆన్లైన్ రికార్డులను తనిఖీ చేసి వివరాల ఆరా తీశారు. ఆన్లైన్ రికార్డు పెండింగ్ బుకింగ్స్ వరములను పరిశీలించి కొంతమంది కన్స్యూమర్ తో ఫోన్ ద్వారా మాట్లాడి వారు ఓటిపి ద్వారా డెలివరీ జరిగిన వివరములు అన్నిటిని పరిశీలించారు. కమర్షియల్ సిలిండర్లు ప్రయారిటీ ప్రకారం హాస్పిటల్స్ కు, ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ఇవ్వాలని ఆయన తెలిపారు. హోటల్స్ ఇతర రెస్టారెంట్లకు ప్రాధాన్యత ప్రకారం 70 శాతం సిలిండర్లను ఆయిల్ కంపెనీ నుండి పొంది ఇబ్బందులు లేకుండా సరఫరా చేయవలెనని ఆదేశించారు. వాస్తవముగా జరుగుతున్న విషయంలను తెలుసుకొని సంబంధిత విషయములపై స్పందించి తగినట్లుగా పరిశీలించవలసిందిగా సిలిండర్లు ఎక్కడ కొరతలేదని కమీషనర్ పౌరసరఫా శాఖ కే. కన్నబాబు తెలిపారు. ఈ పర్యటనలో కమిషనర్ కన్నబాబు వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆర్.ఆర్.రాజు, పౌరసర పురావ సంస్థ జిల్లా మేనేజర్ ఎం దేవులా నాయక్, ఏఎస్వో, టెక్నికల్ సిబ్బంది, పెద్దాపురం తహసీల్దార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలని డిమాండ్

### - 10 వ రోజు రిలే నిరాహారదీక్ష కొనసాగించిన జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్...



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 3..** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద మార్చి 25 తేది న ప్రారంభమైన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం కి 10 వ రోజుకి చేరింది. సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిజిహెచ్ లో సెక్యూరిటీ గార్డ్స్ కి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం నిర్లక్ష్యం వీడి సెక్యూరిటీ గార్డ్స్ తో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఆందోళన కొనసాగుతూనే ఉంటుందన్నారు. 10 వ రోజు దీక్షల్లో సెక్యూరిటీ గార్డ్స్ లంకే ధర్మ, కె. భాగ్యలక్ష్మి, పోతుల దేవి, లు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు లతో పాటు చెక్కా ధర్మారావు, అప్పన్న, బాలరాజు, శ్రీనివాస్, రమణ, దుర్గా ప్రసాద్, సోమరాజు, ఆదినారాయణ, దీపక్ , గోవిందు, భాస్కరరావు, షఫీ ఖాన్, చిలకమ్మా, తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లరేవు సర్పంచ్ అరుణ సుహాసిని దేవి సేవలు ప్రశంసనీయం

### - పాలకవర్గ సభ్యులకు ఘన సత్కారం



**తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 3:** మండల కేంద్రమైన తాళ్లరేవు గ్రామ పంచాయతీ సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి చేసిన సేవలు ప్రశంసనీయమని జెడ్పిటిసి సభ్యులు దొమ్మేటి శామ్యూల్ సాగర్ అభినందించారు. పాలకవర్గ పదవీకాలం పూర్తయి నేపథ్యంలో పాలక వర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. గ్రామ సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, రెడ్డి బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ వార్డు సభ్యులను పంచాయతీ కార్యదర్శి బండి రాజేంద్రప్రసాద్, నాయకులు దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2021లో పాలకవర్గం ఏర్పడినప్పటినుంచి కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. అదేవిధంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో అందరిని ఆదుకున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, వార్డు సభ్యులు, అధికార్లకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమశీలో వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు కాదా గోవింద కుమార్, పోలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, నాయకులు నడింపల్లి వినోద్, అత్తిలి బాబురావు, రోళ్ల చక్రవర్తి, గంజా సూరిబాబు, గాజి రాజు సతీష్ రాజు, కొళ్ళు శ్రీను, బొంతు మోహన్, భూసారపు పద్మారావు, అద్దేపల్లి సత్తిరాజు, నడింపల్లి సుబ్బరాజు, గంధం రాంబాబు, పంచాయితీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లికి సిపిఎం సంపూర్ణ మద్దతు

### - ఎన్డీఏ అభ్యర్థి మల్లాడిని ఓడించాలి - సిపిఎం యానాం కార్యదర్శి దుర్గాప్రసాద్ పిలుపు




**యానాం (మనసులో మాట) ఏప్రిల్ 3:** ఏప్రిల్ 9వ తేదీన జరగనున్న యానాం అసెంబ్లీ ఎన్నికల్లో యానాం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస అశోక్ కి సిపిఎం పార్టీ తరపున సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు సిపిఎం పార్టీ యానాం కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ తెలిపారు. శుక్రవారం ముమ్మిడివరం సిపిఎం పార్టీ నాయకులు తో కలిసి అయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 9వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయనకు సిపిఎం పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఎన్డీఏ కూటమి భాగస్వామ్యంలో ఉన్న ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లాడి కృష్ణారావుని ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు సకిలె సూర్యనారాయణ, వాకపల్లి వెంకటేశ్వరరావు, కే సత్యనారాయణ, టి శ్రీనివాసరావు, ఎస్ శ్రీనివాసరావు, ఎస్ రాంబాబు, తిరుకోటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 3ఎన్ కార్ కేర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం, (మనసులో మాట) ఏప్రిల్ 3 :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భీమవరం పట్టణానికి ఎన్నో కార్పొరేట్ స్థాయి కంపెనీలు తరలివస్తున్నాయని, ప్రతి వ్యాపార రంగం ఎంతో అభివృద్ధి సాధించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం - ఉండి రోడ్డులో "3ఎన్ కార్ కేర్ ను శుక్రవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. నేటి ఆధునిక యుగంలో కార్ల వినియోగం ఎంతో పెరిగిందని, కార్ల రక్షణ కోసం ఎన్నో రకాలు వాడుతున్నామన్నారు. పెయింట్ ప్రొటెక్షన్ ఫిల్మ్, సిరామిక్ కోటింగ్, ఇంటీరియర్ వంటి ఎన్నో సర్వీసులకు హైదరాబాద్, విజయవాడ వంటి చోట్లకు వెళ్లేవాళ్లమని, ఇప్పుడు అన్ని సర్వీసులు భీమవరంలో అందుబాటులోకి వచ్చాయన్నారు. 3 ఎన్ కార్ కేర్ హెడ్ ఎం త్రినాద్ మాట్లాడుతూ కార్ ర్రాప్, సన్ ఫిల్మ్, పెయింట్ ప్రొటెక్షన్ ఫిల్మ్, సిరామిక్ కోటింగ్, ఇంటీరియర్ మరెన్నో సర్వీసులను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, కొత్తపల్లి నాగరాజు, గ్రంధి రవితేజ, మాగాపు ప్రసాద్, భగత్ సింగ్, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ బాల త్రిపుర సుందరీ సమేత శ్రీ రామాలుంగేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యానోత్సవాల్లో భాగంగా

# వైభవంగా తెప్పోత్సవం

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 3..** కాకినాడ లోని సూర్యారావుపేట లో ఉన్నా శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామి అమ్మ వారి కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి పిండాల చెరువులో స్వామి వారి తెప్పోత్సవం కన్నుల పండుగ గా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం రాత్రి విద్యుద్దీపాలు, పూలతో అలంకరించిన హంస వాహనంపై మేళ తాళాలు, వివిధ రకాల బృందాల వాయిద్యాలు నడుమ భక్తజన రంజకంగా తెప్పోత్సవం నిర్వహించారు. ఆలయ చైర్మన్ గ్రంధి బాబ్జి, ఈవో వీర్రాజు చౌదరి, కమిషనర్ సత్యనారాయణ, కమిటీ సభ్యులు నేమాని సత్యనారాయణ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ భద్రకాళి సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దివ్య కల్యాణాల్ని నిర్వహించి అనంతరం తెప్పోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలే కమిటీ సభ్యులు నల్లూరు తులసి, చెక్క సుమిత్ర, వీర ప్రభావతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో

# ఉచిత పాలిసెట్ కోచింగ్ సెంటర్



ఉండి, (మనసులో మాట) ఏప్రిల్ 3 : ఎస్ఎఫ్ఐ పశ్చిమగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పాలిసెట్ కోచింగ్ సెంటర్ భీమవరం విష్ణు కాలేజీ సీతా పాలిటెక్నిక్ నందు నిర్వహించబడుతుందని ఉండి మండల ఎస్ఎఫ్ఐ నాయకుడు రోహిత్ తెలిపారు పదో తరగతి పరీక్ష అనంతరం ఈ కోచింగ్ నిర్వహించడం జరుగుతుంది ఏప్రిల్ 4 తేదీ నుంచి బి సీతా పాలిటెక్నిక్ కళాశాలలో ఈ కోచింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఈ కోచింగ్ నిర్వహించడం జరుగుతుంది. పదవ తరగతి చదివిన తర్వాత ఇంజనీరింగ్ వైపు ఆసక్తి ఉన్న విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యను అభ్యసించడం వలన ఇంజనీరింగ్ లో ఇతర విద్యార్థులకంటే వీరికి ఉత్తీర్ణత శాతం ఎక్కువ ఉంటుంది. పాలిటెక్నిక్ తర్వాత ఉద్యోగ అవకాశాలు కోరుకునే విద్యార్థులకు రైల్వే మిషనరీ ఎలక్ట్రికల్ మరియు ఐటి పరిశ్రమల్లో అవకాశాలు ఉంటాయి. పాలిటెక్నిక్ విద్య అభ్యసించడం ద్వారా విద్యార్థి ప్రస్తుత ఇండస్ట్రియల్ సంబంధించిన పూర్తిస్థాయి స్కిల్స్ మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్ను అందుకోగలుగుతాడు. పాలిటెక్నిక్ విద్య ఇతర విద్యుల లాగా అధిక ఫీజులు కలిగి ఉండదు కావున ఏ విద్యార్థి అయిన ఫీజు చెల్లించ గల అందుబాటులో ఉండగలరు మరియు స్కాలర్షిప్ సదుపాయం కలదు. ఎస్ఎఫ్ఐ అనేది విద్యార్థి ఉద్యమాలలోనే కాదు విద్యార్థుల భవిష్యత్తు కోసం మరియు సేవ చేయడంలో కూడా ముందుంటాము. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఉండి మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కే రోహిత్ కే గోవింద్ ప్రకటనలో పేర్కొన్నారు.

## వాడపల్లి బక్తులకు బీజేపీ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ ఏర్పాటు





**కొత్తపేట మనసులో మాట మార్చి 3..** ప్రస్తుత వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు బీజేపీ సీనియర్ నేత, ఆత్మ కమిటీ డైరెక్టర్ మద్దింశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రావులపాలెం ఆర్టీసీ బస్ స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంచినీటి పంపిణీ ప్రారంభించి పాదచారులకు త్రాగునీరు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో పాదచారులకు, వాడపల్లి భక్తులకు ఈ మంచినీటి పంపిణీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మద్దింశెట్టి శ్రీనివాసరావు చేస్తున్న సేవాకార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కంకటాల వెంకటరత్నం (నాని), ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి బొర్రా ఆంజనేయులు గౌడ్, కముజు మహాలక్ష్మి రావు, దైవాల నాగేశ్వరరావు, నాగు, సత్తిబాబు, నారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు

### ఏలేశ్వరం లోని యు టి ఎఫ్ కార్యాలయం లో

# ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్

**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 3..** స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఈనెల ఆరో తేదీ నుండి ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి జట్ల సోమరాజు శుక్రవారం తెలిపారు. స్థానిక ఎండిఓ కార్యాలయం వెనక నూతనంగా నిర్మించిన యుటిఎఫ్ కార్యాలయం లో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు అనుబయజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన, ఉచిత స్టడీ మెటీరియల్ డైలీ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈనెల ఆరవ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని మరిన్ని వివరాల కోసం 8019521021,6301233897,9491575119, నంబర్లను సంప్రదించవలసిందిగా ఆయన తెలిపారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# అమరావతి సాధన లో షరీఫ్ పాత్ర కీలకం...

## ఆయన్ని రాజ్య సభ కు పంపాలి... తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్....

**మండపేట (మనసులో మాట ) ఏప్రిల్ 3..** రాష్ట్ర రాజధాని అమరావతి సాధన లో ఏం ఏ షరీఫ్ పాత్ర కీలకమని ఆయన్ని రాజ్యసభ కు పంపాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ పేర్కొన్నారు. విజయం అనేది ఒక్కరి కృషి కాదనీ అనేక మంది త్యాగాలు, పోరాటాలు సహనాల సమాహారం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, అన్ని ఆటంకాలను విద్రోహ చర్యలను అధిగమించి పార్లమెంట్ ఉభయ సభల సమ్మతి పొందడం ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు. త్వరలో రాష్ట్రపతి ఆమోద ముద్ర పడబోతున్న ఈ శుభ తరుణంలో కృతజ్ఞతలు, అవమానాలు, భౌతిక దాడులు ఎదుర్కొని కూడా రాజీ పడకుండా పోరాటం సాగించిన అమరావతి రైతులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారి పట్టుదలే ఈ విజయానికి పునాదనీ పేర్కొన్నారు.

ఈ ఉద్యమాన్ని చిత్తశుద్ధితో ముందుకు నడిపించిన నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ బీజేపీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహోన్నత వ్యక్తి ఎం. ఏ. షరీఫ్ అని కొనియాడారు. అన్నింటికంటే ముఖ్యంగా, అమరావతి కి వ్యతిరేకంగా మూడు రాజధానుల ప్రతిపాదనను విధాన మండలిలో రాజ్యాంగబద్ధంగా అడ్డుకుని, అమరావతికి చట్టబద్ధత సాధించడంలో కీలక పాత్ర పోషించిన మాజీ చైర్మన్ ఎం. ఏ. షరీఫ్ కి ప్రాంతాలకు అతీతంగా ఆంధ్రప్రదేశ్ పౌరులు కృతజ్ఞతలు తెలుపుతున్నారనీ చెప్పారు.

అప్పటి వైసీపీ పరిపాలకులు పవిత్ర దేవాలయం లాంటి శాసనమండలిలో షరీఫ్ ని కులం, మతం పేరుతొ దూషించారని ఆరోపించారు.

వైసీపీ శాసనమండలి సీనియర్ సభ్యుడు బొత్స సత్యనారాయణ అసభ్యమైన పదజాలంతో దుర్భాషలాడిన ఆ రోజు చట్ట సభలో నీతి, నిజాయతికీ మారు పెరైన చైర్మన్ షరీఫ్ ప్రవర్తించిన తీరు మండలి చరిత్రలో మరపురాని ఘట్టమన్నారు. ఏ ప్రలోభాలకు లొంగకుండా, భౌతిక దాడులను సైతం లెక్కచేయకుండా ధైర్యంగా నిలబడి అమరావతిని సజీవంగా నిలిపిన ఆయన నిబద్ధత నిజంగా అభినందనీయమని కొనియాడారు. అంతటి నిబద్ధత కలిగిన మహనీయుడిని కేవలం ఒక సలహాదారు పదవితో పరిమితం చేయడం సరికాదనీ విమర్శించారు. ఆయన సేవలను విలువలను దేశానికి పరిచయం చేసేలా, పెద్దల సభ అయిన రాజ్యసభకు పంపడం ఎంతైనా సముచితమని పేర్కొన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా పి.మల్లవరం వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు




**తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 3:** పి.మల్లవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ ఈవో వేణుగోపాలరావు నేతృత్వంలో ఆలయ అర్చక బృందం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు, అదేవిధంగా పౌర్ణమి రోజున స్వామి వారి రథోత్సవం, తీర్థం కార్యక్రమాలు కన్నుల పండుగ జరిగాయి. అదేవిధంగా సదాత్యము స్వామి వారి తెప్పోత్సవము, శ్రీ పుష్పయాగం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ కార్యక్రమాలలో ఉంగరాల వెంకటేశ్వరరావు ధూళిపూడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## తుని పట్టణానికి సంబంధించిన సమస్యల పై

# క్షేత్రస్థాయి పరిశీలన

### - కలెక్టర్ ఎం ఎన్ హరేంద్రర ప్రసాద్...



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 3..** కాకినాడ నూతన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం తుని పటానికి సంబంధించి డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదించిన ఎస్ అన్నవరం రామకృష్ణ నగర్ కాలనీ వెనుక ఉన్న కొండ పోరంబోకు స్థలాన్ని పరిశీలించారు. స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మురుగునీటి శుద్ధి కర్మాగారం (ఎస్.టీ.పీ) ఏర్పాట్లు భాగంగా అవసరమైన స్థల సేకరణకు సంబంధించి తుని పట్టణం పరిధిలో ఉప్పరావు కాలనీ వెనుక ఉన్న స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి, అధికారులు విరగడం తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మురుగునీటి శుద్ధి కర్మాగారం (ఎస్.టీ.పీ) ద్వారా నివాస, వాణిజ్య, పారిశ్రామిక వనరుల నుంచి వచ్చే మురుగునీటిని శుద్ధి చేసే లక్ష్యంతో ఏర్పాటు చేయనున్న ప్రాజెక్టు అవసరమైన భూసేకరణ సేకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఇందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులకు సూచించారు.

ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట తుని తహసీల్దార్ జీ.వి.ఎస్.ప్రసాద్, తుని కమిషనర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి బిల్లుకు పార్లమెంట్ ఆమోదంతో... రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ కార్యాలయంలో...

# ఘనంగా రాజధాని సంబరాలు




**కాకినాడ (మనసులో మాట ) ఏప్రిల్ 3..** ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించడంతో ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. శుక్రవారం ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని పురస్కరించుకుని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో అమరావతి రాజధాని సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ, అమరావతిని శాశ్వత రాజధానిగా చట్టబద్ధత కల్పించడం రాష్ట్ర ప్రజలందరికీ గొప్ప శుభపరిణామమని అన్నారు. ఇకపై అమరావతిని ఎవరూ మార్చలేరని స్పష్టం చేశారు. లోక్‌సభ, రాజ్యసభల్లో ఈ బిల్లుకు విస్తృత మద్దతు లభించిందని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మినహా ఇతర పార్టీలు మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారని విమర్శిస్తూ, భవిష్యత్తులో అమరావతి హైదరాబాద్, బెంగళూరు తరహాలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి వి.వై దాసు మాట్లాడుతూ పార్లమెంట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి బిల్లు ఆమోదం లభించడం అభినందనీయమన్నారు. ఇకపై రాజధాని అంశంపై ఎలాంటి అనిశ్చితి ఉండదని, రాష్ట్ర అభివృద్ధికి ఇది దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. బిల్లుకు మద్దతు తెలిపిన ఎంపీలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు

పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తర్వాత రాజధాని అంశంపై ఉన్న అనిశ్చితి పూర్తిగా తొలగిపోవడంతో ప్రజల్లో అపూర్వమైన ఆనందం నెలకొన్నదన్నారు. జయహో అమరావతి పేరిట రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు జరుపు కుంటు న్నారన్నారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, అమరావతికి శాశ్వత రాజధాని హోదా లభించడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచే ఘట్టమని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ప్రజల దీర్ఘకాల ఆకాంక్షలకు న్యాయం చేసిన నిర్ణయమని అభిప్రాయపడ్డారు. సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2014లో తెలుగుదేశం ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించి అభివృద్ధి పనులను వేగంగా చేపట్టిందని గుర్తుచేశారు. అయితే 2019 తర్వాత మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్రం అభివృద్ధి విషయంలో వెనుకబడి అయోమయంలో పడిందని విమర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు, టీడీపీ మహిళా నాయకురాలు ఏటుకూరి నాగమణి, నాయకులు గింజల శ్రీనివాసులు, ఐ టి డి పి సభ్యులు పాలిక సతీష్ , సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తదితరులు మాట్లాడుతూ, పార్లమెంట్‌లో అమరావతి బిల్లుకు ఆమోదం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అంకంరెడ్డి రామునాయుడు, జున్నూరి బాబ్జి, కామాడి దశరథ్, ఆనంద్ న్యూటన్, పబ్బినేడి అజయ్ కుమార్, పుల్ల మురళి, బర్ల శ్రీనివాస్, కర్రి సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు హాజరై సంబరాల్లో పాల్గొన్నారు.

# 3వేల మెజారిటీతో తన గెలుపు ఖాయం

- గెలిచిన వెంటనే పేదలకు ఇళ్లపట్టాల పంపిణీ
- అక్రమ పర్యాటక ప్రాజెక్టులతో మల్లాడి అవినీతికి పాల్పడ్డారు...
- ఈఫిల్ టవర్, ఐలాండ్-5లో కట్టడాలతో ఎవరికి మేలు..
- కోట్ల అవినీతి సొమ్ము ఎక్కడికి చేరింది..?
- పరిశ్రమలను బలవంతంగా మూయించి వేశారు..
- 50 మంది వృద్దులు కూడా లేని ఓల్డేజ్ హోమ్ లో కోట్లలో లావాదేవీలా..?
- ఎన్నికల ప్రచారంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తీవ్ర విమర్శలు



**యానాం (మనసులో మాట) ఏప్రిల్ 3:** ఏప్రిల్ 9న జరగనున్న యానం అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, సుమారు మూడువేల పైచిలుకు ఓట్లతో భారీ విజయాన్ని సాధిస్తానని సిట్టింగ్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పట్టణ పరిధిలోని బాలయోగి నగర్, ఫ్రాన్సతిప్ప, సాలికోట తదితర ప్రాంతాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో విజయం సాధించన వెంటనే అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ ప్రారంభిస్తానని తెలిపారు. ఈ ఎన్నికల్లో తాను 3 వేలకు పైగా భారీ ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధిస్తున్నానని, మే 4న యానాం ప్రజలకు నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫ్రాన్స్ తిప్పలో పలువురు మహిళలు ఆయనను ఇళ్లపట్టాలు ఇవ్వాలంటూ అశోక్ వద్ద ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇప్పటికే పది ఎకరాల స్థలంను పరిశీలించానని ఈ నేపథ్యంలో గత ఆర్ఎఒగా పనిచేసిన అంకిత్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి స్థలాన్ని ప్రభుత్వం ద్వారా రిజిస్ట్రేషన్ చేయడానికి సిద్ధపడ్డానని అయితే దీనికి సంబంధించి సమావేశం ఆర్ఎఒ ఆఫీసులో జరగాల్సి వుండగా దానిని జరుగకుండా మల్లాడి అడ్డుకున్నారన్నారని ఆరోపించారు. అనంతరం ఆయనను బదిలీ చేసారన్నారు. గత 25 ఏళ్లుగా కోట్లాది రూపాయిలతో టవర్లు , విగ్రహాలు, ఐలాండ్-5 వంటి భారీ అక్రమ , అవినీతి పర్యాటక ప్రాజెక్టులకు తప్ప మౌలిక సౌకర్యాలకు నిధులు కేటాయించలేదన్నారు. దీంతో నాణ్యమైన వైద్యం, విద్య, నిరుద్యోగులకు ఉపాధి లేకుండా పోయిందని, యానాం ప్రాంతం వెనుబడిశీదని, వాటిని సరిచేయడానికి తాను ప్రయత్నిస్తుంటే తనను మల్లాడి కృష్ణారావు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రీజెన్సీ పరిశ్రమ ద్వారా ఎంతోమందికి ఉపాధి కలిగేదని పలు కారణాలతో అది మూతపడేందుకు కారుకులయ్యారన్నారు. రూ.25 కోట్లు పెట్టుబడి పెట్టి ఫ్యాక్టరీ యంత్రాలకు మరమ్మత్తులు చేయించి నడపడానికి ఆ సంస్థ చైర్మెన్ జివెన్ నాయుడు ప్రయత్నిస్తే మల్లాడి అడ్డుకున్నారని కార్మికుల ఉపాధికి గండికొట్టారని విమర్శించారు. ఆయన స్వార్థ రాజకీయాలు ఏకపక్షదోరణి వల్లే పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. తాను విజయం సాధించినవెంటనే రీజెన్సీని తెరిపిస్తానన్నారు. కేవలం 50 మంది వృద్ధులు ఉండే ఓల్డేజ్ హోమ్ నుంచి కోట్లాది రూపాయిల లావాదేవీలు ఎలా సాగుతున్నాయని దానిపై సిబిఐ విచారణ జరిపించాల్సిన అవసరం ఉందని గొల్లపల్లి తెలిపారు.



# సోమలమ్మ ఆలయంలో అన్న ప్రసాద సమర్పణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 3:** రాజమహేంద్రవరం రూరల్ బుచ్చయ్య నగర్ లో వేంచేసియున్న శ్రీ సోమలమ్మ దేవత 14వ జాతర మహోత్సవాలను పురస్కరించు కుని ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త యసలపు సింహాచలం నాయుడు, చిన్నం ఆనంద్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చేటి కల్పవల్లి శ్రీశ్రీశ్రీ సోమలమ్మ జాతర మహోత్సవాలు గత 14 సంవత్సరాల నుండి నిర్విరామంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఉత్సవాల అనంతరం అన్న సమారాధన కార్యక్రమం భారీ స్థాయిలో నిర్వహిస్తామని ఈ అన్న సమారాధనకు సుమారు 3000 మంది పరిసర గ్రామ ప్రజలు హాజరై అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరిస్తారని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ చెల్లుబోయిన శ్రీను, సెక్రటరీ అట్టాడి శ్రీను, మాదాబత్తుల రాజు, మీసాల రాజు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# 4 న దళిత క్రైస్తవుల రిజర్వేషన్ అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో చర్చాగోష్టి

**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 3..** దళిత క్రైస్తవుల రిజర్వేషన్ అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో ఏప్రిల్ 4 వ తేదీ సాయంత్రం 5 గం కు సుందరయ్య భవన్ లో చర్చాగోష్టి నిర్వహిస్తున్నట్లు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. దళిత క్రైస్తవులకు ఎస్.సి. రిజర్వేషన్ వర్తించదని ఒక కేసు విషయంలో సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన నేపథ్యంలో రిజర్వేషన్ ప్రాతిపదిక సామాజికమా? మతమా? రాజ్యాంగం లో ఏముంది ప్రజలంతా తెలుసు చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. కావున ఏప్రిల్ 4 వ తేదీ శనివారం సాయంత్రం 5 గం కు సుందరయ్య భవన్ లో జరిగే చర్చాగోష్టి లో పాల్గొనడానికి అందరూ ఆహ్వానితులే అని వీరబాబు ఒక ప్రకటన లో తెలిపారు.

# శాంతి, ప్రేమ అలవర్చుకోవాలి..



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) ఏప్రిల్ 3..** తూర్పు గోదావరి జిల్లా మండల కేంద్రం కపిలేశ్వరపురం లోని క్రీస్తు రాజు ఆర్ సి ఎం చర్చ్ లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విచారణ గురువు ఫాదర్ గుత్తికొండ స్లీవరాజ్, ఫాదర్ పవిత్ర యాంటోనీ దేశ ప్రజలు రాజ్యాల మధ్య శాంతి నెలకొల్పాలని, యేసు ప్రభువుకు శిలువ వేసిన రోజనే గుడ్‌ఫ్రైడేగా జరుపుకుంటామనిదేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యంగా ప్రపంచ దేశాల మధ్య శాంతి నెలకొల్పాలని ఫాదర్లు ఆకాంక్షించారు. యేసుప్రభువు సిలువ మరణం ద్వారా చూపిన ప్రేమ, క్షమ మరియు శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గ్రామంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. యేసు ప్రభువును స్మరిస్తూ ప్రార్థనగీతాలు, పాటలు పాడారు. మధ్యాహ్నం వరకు ఉపవాస దీక్షలు నిర్వహించారు.

# వాడపల్లి వెంకన్న ఆలయంలో శ్రీపుష్పోత్సవం



**కొత్తపేట మనసులో మాట మార్చి 3..** వాడపల్లి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్ల శ్రీ పుష్పోత్సవం. ఉదయం విశ్వక్షణ పూజ పుణ్యాహవచనం, తులసి పూజ, హోమం అభిషేకం, కుంకుమార్చన, కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం పల్లకిపై మంగళ వాయిద్యాలు నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం పూలతో అలంకరించిన మందిరంలో శ్రీపుష్పోత్సవం. ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు. భక్తులకు ఏర్పాటు చేశారు.

# ఏలేశ్వరం మండలం లో ఘనంగా గుడ్ ఫ్రైడే




**ఏలేశ్వరం (మనసులో మాట) ఏప్రిల్ 3..** ఏలేశ్వరం మండలం లోని పలు చర్చిలలో క్రైస్తవ సోదర సోదరిలు గుడ్ ఫ్రైడే వేడుకల శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్ సి ఎం చర్చి నుండి మెయిన్ రోడ్, బాలాజీ చౌక్ మీదుగా మేరీ మాత కొండ వరకు సిలువ తో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్సీఎం ఫాదర్ ఎం.రాయప్ప మాట్లాడుతూ ప్రపంచంలో సర్వ మానవాళి శాంతి సహనం సామరస్యంతో మెలగాలన్న ఏసుక్రీస్తు బోధనలను విశ్వాసులంతా ఆచరించాలని పిలుపు నిచ్చారు. ఏసుక్రీస్తు తనని తాను మానవాళి పాపాలకు ప్రాయశ్చిత్తంగా సిలువపై బలియాగం అర్పించిన రోజునే గుడ్ ఫ్రైడే గా జరుపు కోవడం పూర్వ కాలం నుంచి సంప్రదాయం గా జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.



## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి కళ్యాణోత్సవాల లో భాగంగా శ్రీ పుష్పోత్సం

**కొత్తపేట మనసులో మాట ఏప్రిల్ 3..** ప్రసిద్ధిగాంచిన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్ల శ్రీ పుష్పోత్సవం, ఉదయం తులసి పూజ, అభిషేకం కుంకుమార్చన, మంత్రపుష్పం, కార్యక్రమాలను ఆలయధులు నిర్వహించారు. చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి తగు ఏర్పాట్లు చేశారు. భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు.

## అమ్మవారికి 1.5 కేజీల వెండి బహుకరణ...



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 3..** కాకినాడ రూరల్ కరప మండలం లోని కొరుపల్లి గ్రామంలో వేంచేసిన శ్రీ కాశీవారాహి అమ్మవారి ఆలయానికి భక్తులు విపరీతంగా పెరుగుతున్నారు. శుక్రవారం రామచంద్రపురం పరిధిలోని శలపాక గ్రామానికి చెందిన దాతలు 1.5 కేజీల వెండిని అమ్మవారికి విరాళంగా అందజేసారు.

అర్చకులు చెరుకూరి సుబ్బన్న చేతుల మీదుగా ధర్మకర్త చిక్కాల దొరబాబు కు అందజేశారు. అమ్మవారికి ఆభరణాలు చేయించాలని వారు కోరారు. వారికి ప్రత్యేక పూజలు చేయించి ప్రసాదం అంద చేశారు. అంతకుముందు ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఈ కుంకుమ పూజలకు వేల సంఖ్యలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. శుక్రవారం నాటి పూజలకు పదివేల మంది పైగా భక్తులు హాజరయ్యారని అంచనా వేశారు .ఈ సందర్భంగా కాకినాడ రామచంద్రపురం రోడ్డులో పెనుగుదురు నుంచి కరప వరకు ట్రాఫిక్ కు సైతం అంతరాయం ఏర్పడింది. కుంకుమ పూజల అనంతరం ముత్తైదువులకు అమ్మవారి రూపులు అందజేసి అన్నదానం నిర్వహించారు.

### రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ ప్రజా దర్బార్‌కు...

# ప్రజల నుండి భారీ స్పందన



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 3..** కాకినాడలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయంలో ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 46వ వారంలో ప్రజల భారీ స్పందనతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమానికి కాకినాడ నగరం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో అర్జీదారులు తరలి వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు.

ప్రజల సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లే వేదికగా ప్రజాదర్బార్ కొనసాగుతుండటంతో, తమ సమస్యలు పరిష్కారమవుతాయనే విశ్వాసంతో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. ముఖ్యంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు దృష్టికి తమ సమస్య వెళ్లితే త్వరితగతిన పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ప్రజల్లో కనిపించింది. ఈ కార్యక్రమం రాజ్యసభ సభ్యులు కార్యాలయ ఇన్‌చార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి నేతృత్వంలో నిర్వహించబడింది. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, నాయకులు ఆనంద్ నూటన్, గింజిల శ్రీనివాసరావు, జూన్నూరు బాజ్జీలు తదితరులు పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. రేషన్ కార్డుల మంజూరు, సిఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) ద్వారా ఆర్థిక సహాయం, ఇళ్ల స్థలాల కేటాయింపు, వృద్ధాప్య ఇతర పింఛన్ల మంజూరు, ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాల కల్పన, రేషన్ కార్డుల్లో పేర్ల మార్పులు-చేర్పులు వంటి పలు సమస్యలపై మొత్తం 17 అర్జీలు అందినట్లు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి తెలిపారు. అర్జీదారుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిరియాల కొండబాబు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6 నుండి పది మూల్యాంకనం

### - డీఈఓ వాసుదేవరావు - ఏర్పాట్లు పూర్తి - నేడు స్పాట్ నిర్వహణ పై అసిస్టెంట్ లకు శిక్షణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), ఏప్రిల్ 3:** పదవ తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం (స్పాట్) సోమవారం నుండి బీవీఎం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో జరుగునుందని జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవ రావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం బీవీఎమ్ పాఠశాలలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. స్పాట్ వాల్యుయేషన్ లో పనిచేయుటకు గాను మన జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను చీఫ్ ఎగ్జామినర్, అసిస్టెంట్ ఎగ్జామినర్, స్పెషల్ అసిస్టెంట్ లు గా లుగా నియమించినట్టు తెలిపారు. ఆర్డర్లను లీప్ యాప్ నందు ఆయా ఉపాధ్యాయుల వ్యక్తిగత లాగిన్ లో ఉంచటం జరిగిందన్నారు. ఆర్డర్లను డౌన్‌లోడ్ చేసుకుని స్పాట్ విధులకు హాజరు కావాలని తెలిపారు.

**స్పెషల్ అసిస్టెంట్ లకు శిక్షణ..**

స్పెషల్ అసిస్టెంట్లు గానియమితులైన వారికి నేడు (ఈ నెల 4 తేదీ) శనివారం బీవీఎం హైస్కూల్ నందు, మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకూ స్పాట్ వాల్యూషన్ పై శిక్షణ ఉంటుందని, వారంతా విధిగా శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. స్పాట్ వేల్యూషన్ డ్యూటీలు పడిన ఉపాధ్యాయులను విధిగా రిలీవ్ చేసి, వారు సకాలములో విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకొనవలసినదిగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించడమైనదన్నారు. ఈ విషయములో ఏ విధమైన అలసత్వం వహించినా, సంబంధిత డీడీవో లు, సంబంధిత ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు. నిర్దేశించిన అనారోగ్య కారణాల వల్ల తప్ప, స్పాట్ విధుల నుండి ఎవ్వరికీ ఏ విధమైన మినహాయింపులు ఇవ్వబడవని డీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అఫ్ ఎగ్జామ్స్ అమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

### కన్నాయిగూడెం గ్రామంలో

# ముత్యాలమ్మ తల్లి ఆలయానికి శంకుస్థాపన

### హాజరైన ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు



**ఎటపాక( మనసులో మాట) ఏప్రిల్ 3:** పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామంలో ప్రధాన రహదారి పక్కన నూతన ముత్యాలమ్మ తల్లి ఆలయానికి శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమంచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ కన్నప్ప రాజు మరియు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు హాజరై అమ్మవారికి పసుపు కుంకుమ మరియు నవధాన్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్నాయిగూడెం ఆలయ కమిటీ సభ్యులు అతిథులను పుష్పగుచ్ఛం మరియు శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ కన్నప్ప రాజు మాట్లాడుతూ కన్నాయిగూడెంలో ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ కూడా భక్తిశ్రద్ధలతో ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. అలాగే ఆలయ నిర్మాణానికి సహకరించిన వారందరికీ ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏబీసీ చర్చిలో భక్తిశ్రద్ధలతో 'గుడ్ ఫ్రైడే' ప్రార్థనలు..



**పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 3 :** పట్టణంలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన ఆంధ్ర బాప్టిస్ట్ సెంటినరీ చర్చిలో గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోక రక్షణ కోసం ఏసుక్రీస్తు సిలువపై తన ప్రాణాలను త్యాగం చేసిన రోజును స్మరించుకుంటూ క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్లు ఏసుక్రీస్తు సిలువ మరణం, ఆయన పలికిన ఏడు మాటల ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. క్రీస్తు చూపిన ప్రేమ, క్షమాగుణం, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఉదయం నుండి జరిగిన ఈ ప్రత్యేక ఆరాధన కార్యక్రమాల్లో పట్టణంలోని క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని, క్రీస్తు త్యాగాన్ని స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోయింది.

# ఆసుపత్రి పడకపై ఆశ కిరణం

### - మానవతను చాటిన సచివాలయ సిబ్బంది...



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 3..** అనారోగ్యంతో ఆసుపత్రి పడకపై జీవన పోరాటం సాగిస్తున్న ఒక వృద్ధుడి హృదయంలో, ప్రభుత్వం ఆశ కిరణంగా వెలిగింది.

కాకినాడకు చెందిన పెన్షనర్ దులాం రామకృష్ణ ప్రసాద్ కిడ్నీ డయాలసిస్ చికిత్స పొందుతూ ప్రస్తుతం విశాఖపట్నం గాజువాకలోని శీలా నగర్, కిమ్స్ ఆసుపత్రిలో ఉన్నారు. ఎల్.బి. నగర్, రోడ్డు నెం.4లో నివసించే ఆయనకు ఆరోగ్య పరిస్థితి కారణంగా బయటకు రావడం అసాధ్యమైంది.ఇదే సమయంలో, కాకినాడ 46వ డివిజన్ సచివాలయ అడ్మిన్ సెక్రటరీ శివ కుమార్ ఒక అధికారిగా కాదుడ ఒక మనసున్న మనిషిగా స్పందించారు.

ప్రభుత్వ పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధుడి వద్దకు, స్వయంగా విశాఖపట్నం వెళ్లి ఆసుపత్రి గదిలోనే రూ.10 వేల రూపాయల పెన్షన్‌ను అందజేశారు.

ఆ సహాయం అందుకున్న క్షణంలో రామకృష్ణ ప్రసాద్ కళ్లలో మెరిసిన ఆనందభాష్పాలు అక్కడి వాతావరణాన్ని భావోద్వేగంతో నింపాయి. "ప్రభుత్వం మనల్ని మర్చిపోలేదు" అన్న భావన అతని హృదయాన్ని తాకింది. ఈ చిన్న సహాయం కాదు ఒక పెద్ద నమ్మకం. విధి పరిమితులను దాటి, మానవత్వంతో చేసిన ఈ సేవ నిజంగా హృదయాలను హత్తుకునే ఉదాహరణగా నిలిచింది.



### ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న

# సీఎం సహాయనిధి

### - మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, (మనసులో మాట) ఏప్రిల్ 03:

అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ గారు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పిఠాపురం, కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి, లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.

ముందుగా పిఠాపురం టౌన్ 12వ వార్డుకు చెందిన గౌతు లక్ష్మీగణపతికి చెక్కును అందజేసిన ఆయన, అనంతరం కొత్తపల్లి మండలం అమీనాబాద్, పొన్నాడ మరియు మూలపేట గ్రామాల్లో పర్యటించారు. అమీనాబాద్‌కు చెందిన సిద్ది వీర వెంకట సత్యనారాయణ, పొన్నాడకు చెందిన శ్రీమంతుల సాములరాజు, మరియు మూలపేట గ్రామానికి చెందిన గీసాల రాజేష్‌లకు మొత్తం రూ. 4,00,000 (నాలుగు లక్షల రూపాయల) విలువైన చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ.. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం, ప్రతి ఇంటికీ పెద్ద కొడుకుగా బాధ్యత వహిస్తూ, ప్రజల ఆరోగ్య పరిస్థితి బాగోలేనప్పుడు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కష్టకాలంలో పేదలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన...

## రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు...


### - ఏ. కృష్ణమోహన్



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్, 3..** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయాన్ని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ సంచాలకులు ఏ. కృష్ణమోహన్ శుక్రవారం సందర్శించారు. ఆయనకు ముందుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు భూపతి రాజు ఈశ్వర్ రాజు వర్మ (సాయిబాబా రాజు) సమక్షంలో గ్రంథాలయ సిబ్బంది స్వాగతం పలికారు. కృష్ణమోహన్ గ్రంథాలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి గ్రంథాలయ భవనానికి మరమ్మతులు చేయ వలసి ఉందని అధికారులు ఆయన దృష్టికి తీసుకు రావడంతో ఆయన సానుకూలంగా స్పందించి విషయం మంత్రి దృష్టిలో పెడతానని త్వరలోనే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న అన్ని గ్రంథాలయాలను మంచి ఆహ్లాద రమైన వాతావరణం ఉండేలా చూద్దామని అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి అధ్యక్షుడు ఈశ్వరరాజు వర్మ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ఉన్న అన్ని సమస్యలను ఆయన దృష్టి కి తీసుకు వచ్చారు. ఆయన వెంటనే స్పందించి మీరు కూడా మాట్లాడండి నేను సంబంధిత వారికి ఈ సమస్యలన్నీ ఉంచి త్వరితగతిన అన్ని అమలు అయ్యేలా తగు చర్యలు చేపడతానని కృష్ణమోహన్ ఈశ్వర్ రాజు వర్మకు హామీ ఇచ్చారు. ఈశ్వర్ రాజు వర్మ వెంట గ్రంథాలయ సంస్థ సెక్రటరీ పి నాగరాజు, ఎం శ్రావ్య, కిషోర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీలు

### అధికారికంగా బాధ్యతలు స్వీకరణ - మాజీ సర్పంచులకు ఘన వీడ్కోలు



**ఎటపాక( మనసులో మాట) ఏప్రిల్ 3 :** పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని పంచాయతీలలో శుక్రవారం ప్రత్యేక అధికారులు పంచాయతీల బాధ్యతను చేపట్టారు. ఏప్రిల్ రెండవ తారీఖు తో సర్పంచుల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం ఎన్నికలు వచ్చేవరకు ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీలు ఉండాలని, వారి సమక్షంలోనే పంచాయతీలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఎన్నికలు వచ్చేంతవరకు ప్రభుత్వం వారిని నియమించింది. అలాగే పదవి విరమణ చేసిన సర్పంచులను అధికారులు వారిని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. అలాగే ఎటపాక మండలంలోని నందిగామ సచివాలయం పరిధిలోని నందిగామ, మురుమూరు గ్రామాలకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఎటపాక మండల ఎంఈఓ రాజులుని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీల బాధ్యత చేపట్టిన అనంతరం వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్యదర్శి పెనుబల్లి సాయిబాబు, రైతు సంఘం నాయకులు చంద్ర రఘు, గుడపర్తి నాగయ్య, బానోత్ ధర్మానాయక్, పడాల సత్యనారాయణ, కొత్తపల్లి రమేష్, చౌటపల్లి సూరిబాబు, రాంబాబు మరియు పంచాయతీ కార్యదర్శి సునీల్, మాజీ సర్పంచులు అలాగే గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సేవలు అందరికీ సమానంగా అందాలి

**- ఫిర్యాదు దారులను అధికారులు పదేపదే రప్పించుకుంటే కఠిన చర్యలు తప్పవు**
**- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...**



**ఏలూరు/ఆగిరిపల్లి, ఏప్రియల్ 03 (మనసులో మాట)..** ఆగిరిపల్లి మండలం కలుటూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాధర్బార్ కు విషశ స్పందన లభించింది. రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఈ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా ప్రతి ఒక్కరిని పలకరించి వినతులు స్వీకరించారు. క్షుణ్ణంగా ఒక్కొక్కటి పరిశీలించి అధికారులకు తక్షణమే సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా ఈ ప్రజాధర్బార్లో రెవెన్యూ,ఇంటి స్థలాలు కోసం ఇంటి రుణాల కోసం, సామాజిక పింఛన్లు మరియు రోడ్లు డ్రైనేజీ మరియు విద్యుత్ సమస్యలు, రాగా ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వీలైనంత త్వరగా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని ప్రజలను ప్రభుత్వ ఆఫీసులో చుట్టూ పదేపదే రప్పించు కుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకవేళ సమస్య పరిష్కారం కాని యెడల ఎందుకు సమస్య పరిష్కారం కాలేదు దానికి కారణం సంబంధించిన పూర్తి వివరణ ప్రజలకు తెలియ జేయాలని అధికారులకు సూచించారు.

## రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



సామర్లకోట పిఠాపురం రోడ్డు సాయిబాబా గుడి సమీపన శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో సామర్లకోట ఉప్పు వారి వీధి చెందిన చల్లా బత్తుల రాజు (50) అనే వ్యక్తి మృతి చెందాడు. ప్రమాదం తనకు తాను పడిపోయాడా, లేదా ఎవరైనా వాహనంతో ఢీకొట్టి వెళ్లిపోయారా, ఏ విధంగా ప్రమాదం జరిగిందనే సమాచారం తెలియాల్సి ఉంది. రోడ్డు ప్రమాద ఘటనకు సంబంధించి సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గొల్లప్రోలులో రాజకీయ సెగ

**- జనసేన జెండా దిమ్మల ధ్వంసం - భగ్గుమన్న కార్యకర్తలు**



**పిఠాపురం (మనసులో మాట) ఏప్రిల్ 3 :** గొల్లప్రోలు పట్టణంలోని 17వ వార్డులో రాజకీయ కక్షలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. జనసేన పార్టీ జెండా దిమ్మలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటన రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది.

**కక్షసాధింపు చర్యే - జనసేన ఆవేదన స్థానిక సమాచారం ప్రకారం..**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై అభిమానంతో కార్యకర్తలు నిర్మించుకున్న జెండా దిమ్మలను నేలమట్టం చేయడం పట్ల జనసేన శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇది ముమ్మాటికీ రాజకీయ కక్షసాధింపేనని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు తగవని వారు మండిపడుతున్నారు. ఈ ఘటన వెనుక కూటమిలో వేరే పార్టీ నేతల ప్రోద్బలం ఉందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**నాయకుల మౌనంపై విమర్శలు**

ఇంత పెద్ద ఎత్తున ఉద్రిక్తత నెలకొన్నా.. వార్డు ఇంచార్జ్ మొగిలి రాజా, టౌన్ ఇంచార్జ్ మామిడాల సూరిబాబు ఇప్పటివరకు స్పందించకపోవడంపై జనసేన కార్యకర్తలు స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ జెండా దిమ్మల ధ్వంసంపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వెంటనే కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.
పరిస్థితి విషమించకుండా పోలీసులు వెంటనే జోక్యం చేసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని జనసేన వర్గాలు హెచ్చరించాయి. ప్రస్తుతం 17వ వార్డులో భారీగా జనం గుమికూడటంతో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

### రైల్వే మౌలిక సదుపాయాలకల్పనకు

# దక్షిణ మధ్య రైల్వే ప్రాధాన్యత

**- రద్దీని తగ్గించడంలో మరియు ప్రయాణ సమయాన్ని ఆదా చేయడంలో దోహదం... !**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 3..** దక్షిణ మధ్య రైల్వేలోని రైల్వే నెట్‌వర్కుపరిధి భారతదేశం లోని దక్షిణ, ఉత్తర భాగాలను కలుపుతూ దక్షిణ భారత దేశానికి ముఖ ద్వారంగా నిలుస్తుంది. గూడూరు నుండి బల్హార్షా వరకు ఉన్న రైలు మార్గం సరుకు రవాణా, కోచింగ్ రైళ్లు రెండింటిని నిరంతర ప్రవాహంతో ఒక గ్రాండ్ ట్రంక్ మార్గంగా పనిచేస్తుంది. కాజీపేట నుండి సికింద్రాబాద్ మీదుగా వాడికి వెళ్లే రైలు మార్గం కూడా అధిక సాంద్రత గల నెట్‌వర్క్‌గా పరిగణించ బడుతుంది. ఈ జోన్‌లోని ప్రధాన రైల్వే నెట్‌వర్క్ అత్యంత రద్దీగా ఉంది. ఈ రద్దీని తగ్గించి, రాకపోకలను సులభతరం చేసేందుకు, 2025-26 ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై ఈ జోన్ ప్రత్యేక దృష్టి సారించింది.

తదనుగుణంగా జోన్ 194.57 కిలోమీటర్ల మేర ట్రాక్ జోడింపు సాధించబడింది . వీటిలో నూతన రైలు మార్గాలు , రైల్వే లైన్ల డబ్లింగ్, రైల్వే లైన్ల ట్రిపుల్లింగ్ నిర్మాణం ఉన్నాయి.

నూతన రైలు మార్గాలు మల్లవరం కనిగిరి మధ్య 35.93 కి.మీ

డబ్లింగ్ 78.768 కి.మీ. పణ్యం నంద్యాల ( 13.488 కి.మీ. ), బాసర నవీపేట ( 17 కి.మీ. ), కాజీపేట వద్ద బైపాస్ లైన్ ( 21.46 కి.మీ. ), వాడి వద్ద బైపాస్ లైన్ ( 22.70 కి.మీ. ) , తాండూరు వద్ద (' వై ' )వై అనుసంధానం ( 1.95 కిమీ ) మరియు పెద్దపల్లి వద్ద బి వైపాస్ లైన్ ( 2.17 కిమీ ).

ట్రిప్లింగ్ - 79.872 కి.మీ బల్హార్షా మాణిక్‌ఘర్ (6.91 కి.మీ. ), రెచ్ని రోడ్ బెల్లంపల్లి ( 9.636 కి.మీ. ),

బెల్లంపల్లి మందమర్రి (7.52 కి.మీ. ), మోటుమర్రి మధిర ( 5.80 కి.మీ. ), మహబూబాబాద్ నెక్కొండ ( 30.416 కి.మీ. ) ఖమ్మం డోర్నకల్ (19.59 కి.మీ.)

విద్యుదీకరణ 2025-26 సంవత్సరంలో 325 కిలోమీటర్ల మేర ట్రాక్ విద్యుదీకరణ పూర్తిచేయబడింది.

జోన్ చేసిన నిరంతర కృషి ఫలితంగా గూడూరు నుండి విజయవాడ,కాజీపేట మీదుగా బల్హార్షా వరకు విస్తరించి ఉన్న కీలకమైన గ్రాండ్ ట్రంక్ మార్గం లో మూడవ లైను పనులు దాదాపు పూర్తయ్యాయి.

సుమారు 700 కిలోమీటర్ల మేర ఈ పనులు పూర్తి కాగా, కేవలం పెదవడ్లపూడి కృష్ణా కెనాల్ మధ్య 7 కి.మీ., డోర్నకల్ మహబూబాబాద్ మధ్య 20 కి.మీ., మరియు సిర్పూర్ కాగజ్‌నగర్ ఆసిఫాబాద్ మధ్య 11 కి.మీ. మేర ఉన్న చిన్న చిన్న విభాగాలు మాత్రమే ఇంకా మిగిలి ఉన్నాయి. ఇది దక్షిణం నుండి ఉత్తరానికి ప్రయాణీకుల, సరుకు రవాణా సాఫీగా సాగడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, ఈ జోన్‌లోని కీలకమైన మరియు ముఖ్యమైన కూడళ్లైన కాజీపేట, వాడి మరియు పెద్దపల్లి వద్ద బైపాస్ లైన్ల నిర్మాణం కూడా, ఎటువంటి జాప్యం లేకుండా రైలు రాకపోకలను నిరంతరాయంగా కొనసాగించడానికి ఎంతగానో దోహదపడుతుంది. తాండూరు వద్ద నిర్మించిన వై అనుసంధానం, తాండూరు పరిసర ప్రాంతాల నుండి ప్రారంభమయ్యే సరుకు రవాణాను, అలాగే కీలకమైన ముంబై మార్గంలో ప్రయాణీకుల రైళ్ల రాకపోకలను మెరుగుపరుస్తుంది. మల్లవరం కనిగిరి మధ్య కొత్త రైలు మార్గాన్ని ఏర్పాటు చేయడం ద్వారా, ఆ మార్గం వెంబడి ఉన్న మారుమూల గ్రామాలను రైలు నెట్‌వర్క్‌లోకి తీసుకువచ్చి, వాటి అభివృద్ధికి ఇది ఎంతగానో ఊతమిస్తుంది.

మౌలిక సదుపాయాల వృద్ధిలో ఇదే వేగాన్ని కొనసాగించేందుకు, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026-27) బడ్జెట్ కేటాయింపులు కూడా అధికంగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో రూ . 11,012 కోట్లుగా ఉన్న మూలధన వ్యయం (కేపెక్స్) 18.3శాతం పెరుగుదలతో, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ . 13,026 కోట్లు కేటాయించారు . కొత్త లైన్ల కోసం రూ . 1315 కోట్లు , డబ్లింగ్ కోసం రూ . 5083 కోట్లు, ట్రాక్ పునరుద్ధరణల కోసం రూ . 1908 కోట్లు, ట్రాఫిక్ సౌకర్యాల కోసం రూ . 403 కోట్లు, రోడ్డు భద్రతా పనుల కోసం రూ. 683 కోట్లు కేటాయించబడ్డాయి.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ముఖ్యంగా నిర్మాణం, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, సిగ్నల్ అండ్ టెలికాం ఆపరేటింగ్ విభాగాలలో జోన్ అధికారులు, సిబ్బంది ప్రదర్శించిన సమిష్టి కృషిని అభినందించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెంచిన బడ్జెట్ కేటాయింపులు, జోన్ వ్యాప్తంగా రైలు మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి సహాయపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని ఆయన దక్షిణ మధ్య రైల్వే జట్టుకు దిశానిర్దేశం చేశారు.





## పిఠాపురంలో భక్తిశ్రద్ధలతో క్రీస్తు సిలువ యాత్ర..

**పిఠాపురం,( మనసులో మాట) ఏప్రిల్ 03:** పిఠాపురం పట్టణంలో గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని ఏసు క్రీస్తు త్యాగాన్ని స్మరిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఆర్.సి.యం చర్చి ఫాదర్ కె.వి. కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీస్తు జీవిత త్యాగాన్ని చాటిచెప్పేలా క్రైస్తవ సోదరులు క్రీస్తు వేషధారణలతో పట్టణ పురవీధులలో 'సిలువ ఘట్టాలను' ప్రదర్శించారు. ఏసుప్రభువు అనుభవించిన కష్టాలను, ఆయన చూపిన క్షమాగుణాన్ని ఈ ప్రదర్శన ద్వారా కళ్లకు కట్టినట్లు వివరించారు. ఫాదర్ కె.వి. కిరణ్ ఈ సందర్భంగా ఫాదర్ కె.వి. కిరణ్ మాట్లాడుతూ.. లోక రక్షణ కోసం తన ప్రాణాలను బలి ఇచ్చిన ఏసు క్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు. దేశ ప్రజలందరూ క్రీస్తు బోధనలను అనుసరిస్తూ, ఒకరికొకరు ప్రేమ, శాంతి మరియు సమాధానాలతో కలిసి మెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. లోక కల్యాణం మరియు శాంతి కోసం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో పట్టణంలోని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ



**అనపర్తి ( మనసులో మాట)ఏప్రిల్ 3:** అనపర్తి మండలం అనపర్తి దేవి చౌక్ సెంటర్ లో, అమరావతి రాజధాని బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిన సందర్భంగా, హర్షం వ్యక్తం చేస్తూ అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి మరియు కొవ్వొత్తులతో ఘనంగా ర్యాలీ చేసి వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి, తమలంపూడి సుధాకర్ రెడ్డి, కొవ్వూరు శ్రీనివాస్ రెడ్డి, కర్రి వెంకటరామారెడ్డి, సత్తి దేవానంద రెడ్డి, కర్రి శేషారత్నం, జుత్తుక సూర్య కుమారి మరియు తెలుగు మహిళలు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాళ్లరేవులో వైస్సార్సీపీ ఆందోళన

**తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 3:** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి ఆర్ నాయుడును బర్త్ రఫ్ చేయాలని కోరుతూ శనివారం తాళ్లరేవులో వైఎస్ఆర్సిపి ఆందోళన చేయనుంది. స్థానిక ప్రధాన రహదారిలోని పెద్ద వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవింద కుమార్ తెలిపారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ సమక్షంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని గోవింద్ కుమార్ కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం అపవిత్రం చేసిన చైర్మన్ బిఆర్ నాయుడుని ప్రజలు మనోభావాన్ని దెబ్బతినకుండా, వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పని ఉంటే గానీ బయట తిరగవద్దు

**- వేసవి వేడి నుండి రక్షించుకోండి...**
**- ఆరోగ్య సూత్రాలు పాటించండి...**
**- అంగర లో అవగాహనా సదస్సులు...**



**కపిలేశ్వరపురం (మనసులో మాట ) ఏప్రిల్ 3..** ప్రస్తుత కాలం లో వేసవి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుతుందడం తో ప్రజలు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య అత్యవసరం అయితే తప్ప ఆరు బయట తిరగవద్దని అంగర పి హెచ్ సి వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకీ అవగాహన కలిగించారు. ముఖ్యం గా చిన్నారులు, వృద్దుల వేసవి వేడి తట్టుకోలేక వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుందని అన్నారు హెల్త్ సూపర్వైజర్ నానిబాబు, వెన్నేటి వెంకటేశ్వర్లు అన్నారు. వడదెబ్బ తగిలితే తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా వారు ఓ అర్ ఎస్ పాకెట్స్ పంపిణీ చేశారు.ఈ అవగాహన సదస్సులో అంగర పీహెహెచ్ సి వైద్య ఆరోగ్య సిబ్బంది ఉన్నారు

### ప్రలోభాలకు లొంగకుండా ఐదు సంవత్సరాలు వైయస్సార్సీపీ పార్టీకి

# అండగా నిలవడం గర్వించదగ్గ విషయం..

## - మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



**ధర్మవరం ఏప్రిల్ సున్నా (మూడు మనసులో మాట)..** ధర్మవరం రూరల్ పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా సర్పంచులు గా ఉంటూ, ప్రలోభాలకు లొంగకుండా ఐదేళ్ల పార్టీగా అండగా నిలవడం గర్వించదగ్గ విషయము అని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో సర్పంచులకు ఆత్మీయ సభను వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయ ఒత్తిడిలు భరించి కష్టపడి పని చేశారని మీ నిబ్బ దత్తత మరువలేమని రాబోయే రోజుల్లో పార్టీలో మంచి స్థానం కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు. చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్లాల్సిన అవసరము ఉందని వారు స్పష్టం చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో ఎప్పుడూ తన మార్పుతో వైఎస్సార్సీపీ జెండా రెపరెపలాడుతుందని తెలిపారు. సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టి ఐదేళ్లపాటు పార్టీని నమ్ముకుని నా వెంట సర్పంచులు నడిచారని మీకు అన్నివేళలా రుణపడి ఉంటారని వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో పార్టీలో మరింత ఉన్నతమైన ప్రాధాన్యత ఇచ్చి తీరుతామని వారు భరోసా కల్పించారు. నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, మండలాలకు చెందిన వైఎస్ఆర్సిపి సర్పంచులకు ఇటువంటి ఆత్మీయ సభను కేతిరెడ్డి తో పాటు సతీమణి సుప్రియ కూడా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సర్పంచులు కేతిరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. ధర్మవరం నియోజకవర్గంలో 70 మంది సర్పంచులకు గాను 64 మంది వైఎస్సార్సీపి పార్టీ తరపున గెలవడం జరిగిందని తెలిపారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే త్రలోభాలకు లొంగి 11 మంది దాకా వేరే పార్టీలో మారడం జరిగిందన్నారు వారందరికీ భవిష్యత్తులో పార్టీలో చోటు ఉండదు అని వారు స్పష్టం చేశారు. గ్రామ కమిటీల సభ్యులతో కలిసి సమిష్టిగా పనిచేసి త్వరలో జరగనున్న సర్ ఓటు సర్వేలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కుట్రలు మోసాలు చేయడంలో చంద్రబాబును మించిన వారు ఎవరు లేరని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి పనులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నా కూడా అధికార పార్టీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు మండిపడ్డారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి రాజధానిగా చట్ట సవరణలు చేసి పార్లమెంటు ఉభయ సభలలో పెట్టి బిల్లును ఆమోదం తెలుపుకున్న వీరు ప్రత్యేక హోదా ఎందుకు అడగడం లేదని వారు ప్రశ్నించారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలన పూర్తిగా గాడి తప్పిందని తెలిపారు.



# ఇంకెన్నాళ్లు రాయలసీమను మోసం చేస్తారు

- శ్రీభాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని రాయలసీమలో పెట్టాలి...
- రాజధాని కోసం ఏర్పాటు అయినా శివరామ కృష్ణ కమిటీ కూడా విజయవాడ ప్రాంతం లో సరైంది కాదన్నారు...
- అభివృద్ధి చెందిన కోస్తాలోనే అన్ని ప్రాజెక్టులు...
- రాజకీయ పార్టీలన్నీ కోస్తా ప్రాంతంకు ఊడిగం చేస్తున్నాయి...
- నిత్యం కరువులతో విలవిలాడుతున్న సీమలో ఎక్కడ అభివృద్ధి...
- రాయలసీమ కోసం క్రియాశీలక ఉద్యమం...
- కోస్తా ప్రాంత అభివృద్ధికి ఇక్కడి నాయకుల భజన సిగ్గు చేటు...
- ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం ఓబులేసు యాదవ్ మండిపాటు
- ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడప ఆర్ట్స్ కళాశాలలో నిరసన...

**కడప, ఏప్రిల్3 (మనసులో మాట) :** నిత్యం కరువు, నిరుద్యోగంతో విలవిలాలడుతున్న రాయసీమ ప్రాంతాన్ని నిలువునా మోసం చేస్తూ కోస్తాలో అమరావతిని రాజధానికి చట్టభద్దత ఇవ్వడం రాయలసీమ కు చీకటి దినం అని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం ఓబులేసు యాదవ్ అన్నారు. శుక్రవారం కడప ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థుల తో కలిసి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ ఇక్కడి కరువును చూసే ఈ ప్రాంతం అభివృద్ధికి శ్రీ భాగ్ ఒప్పందం ద్వారా సీమ లో రాజధాని ఏర్పాటు చేయాలనీ నిర్ణయించారు. దీని కోసం దశబ్దలుగా ఇక్కడి ప్రజలు ఉద్యమించారు. రాష్ట్ర విభజన సమయం లో కూడా రాజధాని కోసం ఏర్పాటు అయినా శివరామ కృష్ణ కమిటీ కూడా విజయవాడ చుట్టూ పక్కల 500 కి. మీ పరిధి లో రాజధాని ఏర్పాటు వద్దని నివేదిక ఇచ్చింది, అయినా కూడా కోస్తా నాయాకుల ఆధిపథ్యం లో అన్ని రాజకీయ పార్టీ లను లొంగదిసుకొని అక్కడే రాజధాని ఏర్పాటుకు చట్టభద్దత చేసుకున్నారు. మరి దేశంలోనే దారుణంగా వెనుకబడిన రాయలసీమ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.రాష్ట్ర విభజన లో వున్నా రాజధాని, పోలవరం, ఎయిమ్స్ హాస్పిటల్, మెట్రో ట్రైన్ కేంద్ర విద్యాసంస్థలు, రైల్వే జోన్ ఇలా ప్రతిదీ కోస్తాకే పరిమితం అయ్యాయి. దీనికి రాయల సీమ నాయకులు కోస్తా నాయకుల చేతుల్లో కీలుబొమ్మలు అయిపోయారు. సిగ్గు లేకుండా అమరావతి రాజదానికి చట్ట బద్ధతే చేస్తే ఇక్కడ సంబరాలు చేసుకుంటున్నారు కానీ ఈ ప్రాంతంలోని సాగు నీటి ప్రాజెక్టులు, వాటికి నీళ్లు, ఇక్కడి పారిశ్రామికంగా అభివృద్ధి, మంచి విద్యా సంస్థలు పట్టవు.ఇంకా మధ్యలోనే ఆగిపోయిన కడప బెంగళూరు రైల్వే లైన్, కడప ఉక్కు పరిశ్రమ, అనంతపురం లోని సెంట్రల్ యూనివర్సిటీ ఇలా ప్రతిది అన్యాయానికి గురవుతుంటే ఇక్కడి నాయకులు కోస్తా ప్రాంతంలో రాజధాని సంబరాలు చేసుకొంటున్నారు. సీమ ప్రజలారా ఇలాంటి నాయకులను నిలదీస్తేనే ఈ ప్రాంతం బాగుపడుతుంది... సీమ అభివృద్ధి కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు నిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వంశీ, వర్కింగ్ ప్రెసిడెంట్ శివ కేశవ, సీనియర్ నాయకులు మధు, నాయకులు సాయి, జస్వంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 5న స్వర్గీయ ఘంటసాల వర్ధంతిని జయప్రదం చేయండి

ధర్మవరం ఏప్రిల్ 03 (మనసులో మాట) పద్మశ్రీ గంటసాల వర్ధంతి ఈనెల 5న కళాజ్యోతి ప్రాంగణంలో సాయంత్రం ఐదు గంటలకు ఘంటసాల వర్ధంతిని నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు కుంటి మల నారాయణ, వైస్ ప్రెసిడెంట్ జగ్గా వేణుగోపాల్, కార్యదర్శి బాలకొండ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 5వ తేదీన ఘంటసాల వర్ధంతి సందర్భంగా అంగడి శివప్రసాద్ కాకినాడ బృందంచే సాయంత్రం ఏడు గంటలకు పాటలకచేరి నిర్వహించడం జరుగుతుందని. జాతీయ రహదారుల సూపరిండెంట్ ఇంజనీర్ సంజీవ రాయుడు కార్యక్రమానికి అతిథిగా పాల్గొంటా రని అన్నారు. కావున ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కోరారు.

### పెంచలకోన బ్రహ్మోత్సవాలను

# అత్యంత వైభవంగా నిర్వహిస్తాం

## - వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ





**నెల్లూరు జిల్లా ప్రతినిధి (మనసులో మాట )ఏప్రిల్ 03:** నెల్లూరు జిల్లా వెంకటగిరినియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రాపూరు మండలం నందు పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఈ ఏడాది అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెంకటగిరి శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారు తెలిపారు. ఈ రోజు సదరు దేవస్థానం ప్రాంగణంలో వివిధ శాఖల ముఖ్య అధికారులతో ఏర్పాటు చేసిన బ్రహ్మోత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆయన ఆలయ ప్రాంగణాన్ని, ఏర్పాట్లను బ్యాటరీ వాహనంలో తిరిగి పరిశీలించారు. ఏప్రిల్ 27వ తేదీన గోనుపల్లి నుండి స్వామివారు పెంచలకోనకు చేరుకోవడంతో ఉత్సవాలు ప్రారంభమై, మే 3వ తేదీ వరకు సంప్రదాయబద్ధంగా ఉత్సవాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే గారు వివరించారు.

మన జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్న నేపథ్యంలో, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందన్నారు. ముఖ్యంగా సులభతరమైన దర్శనం, నాణ్యమైన భోజన సదుపాయం (అన్నదానం), తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. గత సంవత్సరం ఉత్సవాల్లో పారిశుధ్య విభాగం అద్భుతంగా పనిచేసిందని సభాముఖంగా అధికారులు ప్రశంసించారు. ఈ ఏడాది కూడా అదే స్ఫూర్తితో, మరింత మెరుగ్గా ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. పోలీస్, రెవెన్యూ, ఫైర్, అటవీ శాఖ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా సీసీ కెమెరాలతో కూడిన ఒక ప్రత్యేక 'కంట్రోల్ రూమ్' ను ఏర్పాటు చేయాలని అధికారులుకు తెలిపారు. దెబ్బతిన్న రోడ్లు, ప్రహరీ గోడల మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత ఆర్ అండ్ బీ (=&దీ) అధికారులను ఆదేశించారు. భక్తులతో సిబ్బంది మరియు అధికారులు అత్యంత మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, ఎవరిపైనా దురుసుగా ప్రవర్తించరాదని ఎమ్మెల్యే గారు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఎమ్మెల్యే శ్రీ కురుగొండ్ల రామకృష్ణ కోరారు. ఈ సన్నాహక సమావేశంలో ఆర్డీఓ, డీఎస్పీ, దేవస్థానం ఈఓ, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# బత్తలపల్లిలో ఆర్డిటి కార్యక్రమం

## - మాంచో ఫెర్రర్‌ను కలిసిన ప్రజాసంఘాలు



**బత్తలపల్లి, ఏప్రిల్ 3 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లిలోని ఆర్డిటి ఫీల్డ్ ఆఫీస్‌లో ప్రజాసంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్డిటికి ఫారెన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఖీజ=ూ) అనుమతి లభించిన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద ప్రజల అభ్యున్నతికి ఆర్డిటి సంస్థ మరింత విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఇంకా వారు మాట్లాడుతూ, ఎఫ్‌సీఆర్ఏ అనుమతి కోసం నిరంతరం కృషి చేసి, ఎలాంటి ఆందోళనలు లేకుండా సమన్వయంతో ముందుకు సాగినట్టు తెలిపారు. ధర్మవరం బియస్పాపి ఇంచార్జి మాట్లాడుతూ, ఆర్డిటిలో 20 సంవత్సరాలకు పైగా సేవలందిస్తున్న ఉద్యోగులకు తగిన జీతాలు లభించడం లేదని, ఇది వారికి ఆర్థిక భారంగా మారిందని పేర్కొన్నారు. ఆర్డిటి ఆసుపత్రి మరియు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు పెంచాలని, అలాగే గతంలో ఉన్న విధంగా స్టాఫ్ పిల్లలకు ఉచిత విద్యా సదుపాయం, ఇతర సంక్షేమ పథకాలు కొనసాగించాలని కోరారు. దీనిపై స్పందించిన మాంచో ఫెర్రర్, ఉద్యోగుల సంక్షేమం సంస్థ బాధ్యత అని, అన్ని అంశాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విజయానికి ప్రతి ఒక్కరి కృషి కారణమని ఆయన అభినందించారు. భవిష్యత్తులో ఆర్డిటి సేవలను మరింత విస్తరించి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కమతం కాటమయ్య, ఎస్సీ జనసంఘం రాష్ట్ర ఇంచార్జి మాల్యవంతం రామ్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుళ్లాయప్ప, ధర్మవరం డివిజన్ ఇంచార్జి సంఘాల శ్రీనివాస్, జిల్లా నాయకులు గరిసినపల్లి బాబు, నిడిగాళ్లు జవాబు మోహన్, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉమ్మల చంద్రశేఖర్, దళితుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ముస్తూరు రామకృష్ణ (మాజీ ఆర్డిటి టీచర్), గుమ్మాలకుంట బాబు తదితరులు, ఆర్డిటి సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం

## - అల్లూరులో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి




**కోవూరు , అల్లూరు(మనసులో మాట )ఏప్రిల్ 3:** నెల్లూరు జిల్లా అల్లూరు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో శుక్రవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే ఆత్మీయంగా కలుసుకున్నారు. ప్రజల సమస్యలను నేరుగా విన్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్‌లో వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తాగునీరు, రహదారులు, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, భూమి వివాదాలు వంటి పలు అంశాలపై ప్రజలు తమ సమస్యలను వ్యక్తం చేశారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి,సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గరగా తీసుకురావడం మా లక్ష్యం. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించడం కోసం నిరంతరం కృషి చేస్తాం" అని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అల్లూరు మండల అభివృద్ధిపై కూడా ఈ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని, రహదారుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాల మెరుగుదల, వ్యవసాయానికి అవసరమైన సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై పార్టీ నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రైతాంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు అవసరమైన నీటి వనరులు, ఎరువులు, విత్తనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. "రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది. రైతుల సమస్యల పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను. రైతాంగానికి అన్ని విధాలుగా అండగా ఉంటాను" అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో పెరిగిందని, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులురెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ పలగాటి శ్రీనివాసరెడ్డి, అల్లూరు పట్టణ అధ్యక్షులు రామిశెట్టి కృష్ణ చైతన్య, మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజేంద్ర, రాష్ట్ర కమిటీ కార్యదర్శి రేబాల శంకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, బండి అమర్ రెడ్డి,సామంతుల కిరణ్ కుమార్ రెడ్డి,సాగునీటి సంఘం అధ్యక్షులు మేడ కృష్ణారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు కలికి చంద్రశేఖర్ రెడ్డి,మండల జనసేన అధ్యక్షులు కారుమంచి కార్తీక్ శర్మ, గద్దగుంట ఎంపీటీసీ చెముకుల చంగయ్య,మండల ౹ాూజా అధ్యక్షులు,ఎందటి హరికృష్ణ, మర్రిపోయిన సురేంద్ర,ఊటు శ్రీకాంత్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## ఏప్రిల్ 25న పలమనేరులో జాతీయస్థాయి సాహితీ సదస్సు

**పలమనేరు ఏప్రిల్ 3 (మనసులో మాట) :** తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి మరియు పలమనేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల ఇరవై ఐదవ తేది శనివారం చిత్తూరు జిల్లా పలమనేరులో జాతీయ స్థాయి సాహితీ సదస్సు మరియు కవి సమ్మేళనం నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు పి.తులసినాథం నాయుడు,పలమనేరు బాలాజీ తెలిపారు. మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.150 మందికి మాత్రమే పాల్గొనే అవకాశం ఉందన్నారు. పాల్గొన్న వారందరికీ అతిథులచే ప్రశంసా పత్రం మరియు సత్కారం ఉంటుందని తెలిపారు.

పాల్గొనదలచిన వారు 9553429770 నంబర్ కు వారి వివరాలను వాట్సాప్ లో ఏప్రిల్ పదవ తేదీలోగా పంపి నమోదు చేసుకోవాలన్నారు.

ప్రముఖ రచయితలు,సాహితీ వేత్తలు,విమర్శకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## కార్ - ఆటో ఢీకొని వ్యక్తి మృతి



**కడప, ఏప్రిల్3 (మనసులో మాట) :** వైయస్సార్ కడప జిల్లా, ప్రొద్దుటూరు ఉప్పాగు ప్రాంతంలో కారు ఆటో ఢీకొనగా వ్యక్తి మృతి. జమ్మలమడుగు వైపు వెళ్తున్న టాటా నెక్సన్ కెఎ 53 ఎంఎల్ 3452 కార్ ఆటోను ఢీకొనగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. సంఘటన స్థలంలోనే వ్యక్తి మృతి చెందగా, ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియవలసి ఉంది.

# జాతీయ స్థాయిలో క్రీడలు నిర్వహించడం ద్వారా గుర్తింపు

**- ఎమ్మెల్యే పాశం**





**నెల్లూరు జిల్లా ప్రతినిధి (మనసులో మాట )ఏప్రిల్ 03:** జాతీయ స్థాయిలో ఎ-5 హోటల్ లో క్రీడలు నిర్వహించడం ద్వారా గుర్తింపు ఉంటుందని, క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశాలు ఉంటాయని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. చిల్లకూరు మండలం బూదనం సమీపంలో ఉన్న ఎ-5 హోటల్ లో నిర్వహించిన టెన్నీస్ పోటీల విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. చిల్లకూరు మండలంలోని బూదనం సమీపంలో ఏర్పాటై ఉన్న ఎ-5 హోటల్ లో జాతీయ స్థాయిలో టెన్నీస్ పోటీలు నిర్వహించారు.వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు సింగిల్స్, డబుల్స్ పోటీల్లో తలపడ్డారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ హాజరై విన్నర్స్,రన్నర్స్ జట్లకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ..జాతీయ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా గూడూరుకు గుర్తింపు ఉంటుందన్నారు.ఈ పోటీలు ఎ-5 హోటల్ లో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. క్రీడాకారులు ప్రతిభ కనపరిచి అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో బద్రి గిరి పోటీలు నిర్వహించడం సంతోషదాయకమని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హోటల్ అధినేత బద్రి గిరి, సి.ఏ రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ప్రకటనతో ఇందుకూరుపేటలో
# మిన్నంటిన సంబరాలు



**మనసులో మాట ,కోవూరు - ఇందుకూరుపేట ఏప్రిల్-3:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ టీడీపీ పార్టీ శ్రేణులు, యువత మరియు అమరావతి మద్దతుదారులు వేమిరెడ్డి దంపతుల సూచనలతో సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతిని రాజధానిగా ఖరారు చేయడం అనేది కేవలం ఒక ప్రాంత నిర్ణయం కాదు, ఇది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ విజయం ఎన్నో పోరాటాల తర్వాత ప్రజల ఆకాంక్ష నెరవేరింది అన్నారు. ఈ నిర్ణయం ద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయని, తద్వారా మన యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మేము నమ్ముతున్నాము తెలిపారు. ఎన్నో పోరాటాల తర్వాత ప్రజల ఆకాంక్ష నెరవేరిందని, అమరావతి నిర్మాణంతో నవ్యాంధ్ర మళ్లీ ప్రగతి పథంలో పయనిస్తుందని ఈ సందర్భంగా కూటమి నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, పార్లమెంటరీ అధికార ప్రతినిధి పొన్నుబోయిన చెంచు కిషోర్ బాబు, మండల ఉపాధ్యక్షులు కూకటీ వెంకటేశ్వర్లు రెడ్డి, కో-ఆపరేటివ్ బ్యాంక్ సభ్యులు పెనుబల్లి కృష్ణ చైతన్య, మండల తెలుగు యువత అధ్యక్షులు కదురు చంద్ర రెడ్డి, ఉప సప్పచ్ కదురు రాధా కృష్ణ రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో నిఘా



ధర్మవరం ఏప్రిల్ 03 (మనసులో మాట) జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ధర్మవరం,బుక్కపట్నం ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు, ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక నిఘాను శుక్రవారం డ్రోన్ కెమెరాలతో పోలీసు శాఖ ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించింది. ధర్మవరం టూ టౌన్, బుక్కపట్నం అటవి ప్రాంతాలలో టూటౌన్ సిఐ రెడ్డప్ప తన సిబ్బందితో నిఘా నిర్వహించారు. అనంతరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పలు ప్రాంతాలలో డ్రోన్ ద్వారా అ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, అనుమానాస్పదగా కనిపించే వాటిని రికార్డు చేయడం జరిగింది అని తెలిపారు.పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.



## శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి కుంబాభిషేకంలో పాల్గొన్న డాక్టర్ మురుగన్

**పలమనేరు ఏప్రిల్3 (మనసులో మాట) :** రూరల్ మండలంలోని జార వారి పల్లె పంచాయతీకి చెందిన కాపల్లి గ్రామంలో క్రొత్తగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి కుంబాభిషేకంలో పాల్గొనడానికి పలమనేరు పట్టణంగంటవూరు బీసీ కాలనీ ఉన్న శ్రీ శ్రీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, స్వర్ణ నంది అవార్డు గ్రహీత, అన్నదాన కర్త, డాక్టర్ మురుగన్ కాపల్లి గ్రామానికి విచ్చేశారు. ఆయనకు కాపల్లి గ్రామస్తులు మేళ తాళాలతో ముత్యాలమ్మ గుడికి పూజ నిర్వహించే తట్టను తలపై పెట్టుకుని ఆయనను గుడి వద్ద వరకు ఆలయ అర్చకులు మేళ తాళాలతో స్వాగతం పలికారు. ముత్యాలమ్మ గుడిలో కుంభాభిషేకం, అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాపల్లి గ్రామంలో నూతనంగా చేపట్టిన ఆలయం వద్ద శుక్రవారం ఉదయం నుండి సాయంకాలం వరకు అన్నదానం డాక్టర్ మురుగన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, సిద్ధారెడ్డి తో పాటు కాపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరు డయాలసిస్ కేంద్రం పరిశీలించిన పీఏసీఎస్ చైర్మన్



**సర్వేపల్లి మనసులో మాట ( ఏప్రిల్ 3)..** పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌ను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పీఏసీఎస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా డయాలసిస్ కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరును ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మస్తాన్ బాబు మాట్లాడుతూ డయాలసిస్ కేంద్రంలో ప్రతిరోజూ సుమారు 20 మంది రోగులు డయాలసిస్ చేయించుకుంటున్నారని తెలిపారు. ఎనిమిది పడకల ద్వారా ఈ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 4951 క్యుములేటివ్ సెషన్ల ద్వారా రోగులకు వైద్య సేవలు అందించామని వివరించారు.రోగులకు ఇంకా మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రత్యేక చొరవ తో ఏర్పాటుచేసిన ఈ డయాలసిస్ సెంటర్లో సేవలు కూడా అంతే స్థాయిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్, మేనేజర్ పవన్,నాయకులు బొద్దులూరు .మల్లిఖార్జున్ నాయుడు,అలుపూరు శ్రీనివాసులు,పెంచల నాయుడు , తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం, నేత్రదానం చేయండి

**ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి**



**ధర్మవరం ఏప్రిల్ 03 (మనసులో మాట)..** రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి. రక్తదానం కోసం యువతీ, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమవంతుగా సమాజానికి చేయూతనివ్వాలని ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయచంద్రా రెడ్డి యువతి యువకులతో కలిసి ధర్మవరం పట్టణంలోని ఆత్మీయ ట్రస్ట్ కార్యాలయం నందు గోడ పత్రికలను ఆవిష్కరించి పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదాన శిబిరం యొక్క తేదీని త్వరలో ప్రకటిస్తామని, అంతవరకు రక్తదానంపై, నేత్రదానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

18 సంవత్సరములు నిండిన యువతీ యువకులు కనీసం 45 కిలోల బరువు కలిగి ఉండి, తగిన హిమోగ్లోబిన్ శాతం కలిగిన వారు ప్రతి మూడు నెలలకు ఒకమారు స్వచ్ఛంద రక్తదానం చేయవచ్చునని, అలాగే నేత్రదానం చేయడానికి అందరూ ముందుకు రావాలని, మరణానంతరం తమ కళ్ళను దానం చేయడానికి వాగ్దాన పత్రం సమర్పించి, కళ్ళు లేని వారికి కంటి చూపు రావడానికి కారకులు కావాలని విజ్ఞప్తి చేశారు.

# గుండెపోటుతో బీజేపీ నాయకుడు చేనేత చిట్టా రమణ అకాల మరణం

- చిట్టా రమణ మృతిపై మంత్రి సత్య కుమార్ యాదవ్ సంతాపం
- ఫోన్ ద్వారా కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సత్య కుమార్ యాదవ్
- చేనేత చిట్టా రమణ మృతిపై హరీష్ బాబు నివాళులు, కుటుంబానికి పరామర్శ



**ధర్మవరం, ఏప్రిల్ 03 (మనసులో మాట)..** ధర్మవరం పట్టణంలోని చంద్రబాబు నగర్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, చేనేత చిట్టా రమణ శుక్రవారం ఉదయం గుండెపోటుతో అకాల మరణం చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, వారి నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కఠిన సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ విషాద సంఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి వారి బాధను పంచుకున్నారు. చిట్టా రమణ సేవలను స్మరించుకుంటూ, ఆయన పార్టీకి చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. అలాగే, మంత్రి గారు ధర్మవరం వచ్చిన వెంటనే స్వయంగా కుటుంబ సభ్యులను పరామర్శిస్తానని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇస్తూ, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.



## చికెన్ వ్యర్థాల వాహనం పట్టివేత

సర్వేపల్లి ఏప్రిల్ 3(మనసులో మాట) వెంకటాచలంలో గురువారం రాత్రి పోలీసులు వాహనాల తనిఖీల్లో భాగంగా నెల్లూరు రూరల్ డిఎస్పి జి శ్రీనివాసరావు వాహనాలను పరిశీలించారు. ఈ తనిఖీలలో గూడూరు వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న చికెన్ వ్యర్థాల వాహనాన్ని గుర్తించడం జరిగింది. గుర్తించిన వాహనాన్ని సీజ్ చేశారు. వాహనంలోని వ్యర్థాలను సమీపంలోని అడవిలో జెసిబి సహాయంతో గుంట తీసి మత్స్య శాఖ అధికార సమక్షంలో పూర్తి చేయడం జరిగింది. వెంకటాచలం సీఐ సుబ్బారావు వాహనదారులపై కేసు నమోదు చేయడం జరిగింది.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శనివారం 04 ఏప్రిల్ 2026


# కల్తీ మామిడితో తస్మాత్ జాగ్రత్త!

## కార్బైడ్ పండ్లతో క్యాన్సర్ ముప్పు.. నకిలీలపై సజ్జనార్ హెచ్చరిక



**హైదరాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):** మామిడి పండ్ల సీజన్ మొదలైంది. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు కాల్షియం కార్బైడ్ రసాయనాలతో పండ్లను కృత్రిమంగా పండిస్తున్నారు. ఇలాంటి కల్తీ పండ్ల వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ అంశంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఎక్స్ వేదికగా స్పందించారు. వేసవి కాలంలో మార్కెట్ కు వస్తున్న నోరూరించే మామిడి పండ్ల మాటున ప్రాణాంతకమైన విషకోరలు దాగున్నాయని సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి కల్తీ మామిడిని గుర్తించాలని కోరారు. కార్బైడ్ వాడే వ్యాపారుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. మార్కెట్లలో ఎక్కడైనా కల్తీ పండ్ల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు డయల్ 100 లేదా హేచ్-ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212 కు కాల్ చేయవచ్చని సజ్జనార్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఎస్టీల సంక్షేమంపై సర్కార్ నిర్లక్ష్యం!

## రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసీఆర్ దే

### ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వని దుస్థితి.. బడ్జెట్ నిధుల ఖర్చులో భారీ కోత

## సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

**నారాయణపేట, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

గిరిజనుల రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఆయన హాజరయ్యారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు ఆత్మగౌరవం కల్పించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

### గిరిజనులకు కాంగ్రెస్ చేసింది సున్నా

ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని హరీశ్ రావు మండిపడ్డారు. బడ్జెట్ లో ఎస్టీలకు 2,730 కోట్లు కేటాయించి, కేవలం 50 కోట్లే ఖర్చు చేయడం దారుణమన్నారు. గిరిజన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్ కు ప్రకటించిన 100 కోట్లు ఎక్కడ అని ప్రశ్నించారు. ఎస్టీల ఓట్లు కావాలి కానీ వారి సంక్షేమం పట్టదా అని నిలదీశారు.

### తెలంగాణలో దగా.. కేరళలో గొప్పలా?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో లంబాడీలను దగా చేసి, కేరళలో ఆరు గ్యారెంటీలు అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని వారిని జైలులో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కొడంగల్ లో ఏ గ్రామంలోనైనా వంద శాతం రుణమాఫీ జరిగిందో చూపాలని సవాల్ విసిరారు. అక్కడ గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీస్తున్నారని చెప్పారు.

### పాలమూరు ఎత్తిపోతలపై నిర్లక్ష్యం

పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. కేసీఆర్ కు పేరొస్తుందనే భయంతో ప్యాకేజీ-3 పనులను నిలిపివేశారని విమర్శించారు. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి పాలమూరు ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ఏం చేశారని కేరళలో ప్రచారం?

### ఆరు గ్యారంటీలపై పచ్చి అబద్ధాలు.. బీసీలకు కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలి

## రేవంత్ పై కిషన్ రెడ్డి ధ్వజం!

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**



కేరళ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిలో ఎన్ని నెరవేర్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏమీ చేయకుండా కేరళలో ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. గతంలో కేసీఆర్ చేసిన తరహాలోనే రేవంత్ రెడ్డి కూడా ప్రజలను మోసం చేస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో అమలు చేయని పథకాలను కేరళలో అమలు చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. భవిష్యత్తులో తెలంగాణలోనూ ఇదే తరహా అబద్ధాలు చెప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బీసీలకు బీజేపీ అన్యాయం చేసిందని అనడంపై కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు బీసీల కోసం కాంగ్రెస్ ఏం చేసిందో రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని దుయ్యబట్టారు. కేరళలో పచ్చి అబద్ధాలతో పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు.

# టెక్స్ టైల్ లో తెలంగాణ అగ్రగామి

## దక్షిణాసియా టెక్స్ టైల్స్ రాజధానిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

- పెట్టుబడిదారులకు పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని హామీ
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా లక్ష్యం
- గ్రీన్ టెక్స్ టైల్ హబ్ ల అభివృద్ధికి ప్రాధాన్యం
- ఆసియా టెక్స్ టైల్స్ కాన్ఫరెన్స్ లో సీ ఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

తెలంగాణ రైజింగ్ లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీ ఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ లోని హెచ్ ఐ సీ సీ లో నిర్వహించిన ఆసియా టెక్స్ టైల్స్ కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్ కు గొప్ప చరిత్ర ఉందని, అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు.

### దక్షిణాసియా టెక్స్ టైల్స్ రాజధానిగా తెలంగాణ

టెక్స్ టైల్స్ కేవలం పరిశ్రమే కాదని, లక్షలాది మంది చేనేత కార్మికుల జీవితమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్ టైల్స్ రాజధానిగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుంచి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారని ఆయన గుర్తుచేశారు. టెక్స్ టైల్ రంగం మన డీ ఎన్ ఏ లోనే ఉందని గర్వంగా చెప్పారు. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్ లాంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు.

### తెలంగాణ రైజింగ్ 2047 విజన్

రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్ ను వివరిస్తూ 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ ను సీ ఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యమని వివరించారు. వరంగల్ లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. పత్తి ఉత్పత్తిలో, పత్తి నాణ్యతలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని గుర్తుచేశారు.

### పెట్టుబడులకు పూర్తి సహకారం

పారిశ్రామికవేత్తలకు సరైన భాగస్వామిగా ఉంటామని సీ ఎం భరోసా ఇచ్చారు. మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, వేగవంతమైన అనుమతులతో పాటు ప్రపంచ స్థాయి విధానాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ లాంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇకపై టెక్స్ టైల్ ఎకోసిస్టమ్ ను మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు.

### ఫ్యాషన్ హబ్ గా హైదరాబాద్

ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్ గా హైదరాబాద్ మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. నెట్ ఫ్లిక్స్ లాంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలను ప్రారంభించడాన్ని ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ తో పాటు హాలీవుడ్ కు కూడా హైదరాబాద్ కేంద్రంగా మారుతున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్ ను ఇక్కడి నుంచే అందించేలా పరిశ్రమను ప్రోత్సహిస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణే తమ తొలి ప్రాధాన్యమని స్పష్టం చేస్తూ, గ్రీన్ టెక్స్ టైల్ హబ్ లను అభివృద్ధి చేస్తామని ఆయన ప్రకటించారు.





# సుప్రీం తీర్పు హర్షణీయం!

### ప్రభుత్వ పారదర్శకతకు గుర్తింపు
### ఆశావహులకు పెద్ద ఊరట
### దుష్ట శక్తుల కుట్రలు ఛేదించాం
### నిరుద్యోగుల్లో తిరిగి విశ్వాసం
### టీజీపీఎస్సీకి సీఎం అభినందనలు



**హైదరాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ గ్రూప్-1 ఉద్యోగ నియామకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇది ఉద్యోగ నియామకాల పట్ల తమ ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి దక్కిన గుర్తింపుగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### ఆశావహులకు ఊరట

కొలువుల కోసం సంవత్సరాల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, కన్నవారి కష్టంపై ఆధారపడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు కాలం వెళ్లదీసిన గ్రూప్-1 ఆశావహులకు ఈ తీర్పు పెద్ద ఊరటగా చెప్పుకొచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చీ రావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చిందని గుర్తుచేశారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

### కుట్రల ఛేదన

ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను, కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్ నిర్మాణంలో తొలి గ్రూప్-1 అధికారులుగా యువతను భాగస్వాములను చేశామని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు మరోసారి సీఎం అభినందనలు తెలియజేశారు.

### పారదర్శకంగా ప్రక్రియ

ప్రభుత్వ ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేశారని కొనియాడారు. తద్వారా నిరుద్యోగ యువతకు వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించారని పేర్కొన్నారు. అత్యంత పారదర్శకంగా ఈ నియామకాలను పూర్తి చేసిన టీజీపీఎస్సీ ఛైర్మన్, ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు.





# అమరుడు కొమురయ్యకు కేసీఆర్ నివాళి

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘన నివాళి అర్పించారు. ప్రజా వ్యతిరేక పాలనపై తెలంగాణ ప్రజల తిరుగుబాటుకు సంకేతంగా నిలిచిన కొమురయ్య అమరత్వం, నాటి రాచరిక పాలకుల నుంచి నేటి పాలకుల వరకు సాగుతున్న ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అనంతరం పదేళ్ల పాటు స్వయం పాలనను దేశానికే ఆదర్శంగా నిలబెట్టుకోవడంలో అమరుల త్యాగాల స్ఫూర్తి ఇమిడి ఉందని కేసీఆర్ అన్నారు. ఈ అభివృద్ధి పథంలో ప్రతి ఒక్కరి త్యాగం దాగి ఉందని గుర్తుచేశారు. తమ ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, రాజకీయ హక్కుల కోసం తెలంగాణ సబ్బండ కులాల పోరాటాన్ని పాలక ప్రభుత్వాలు గుర్తించాలని కేసీఆర్ పేర్కొన్నారు. రాజ్యాంగ పరమైన హక్కులను ప్రజలకు అందించగలిగిన నాడే దొడ్డి కొమురయ్య వంటి ఎందరో తెలంగాణ అమరులకు, త్యాగధనులకు నిజమైన ఘన నివాళి అర్పించినట్లవుతుందని స్పష్టం చేశారు.

# పర్యాటక రంగానికి కొత్త ఊపు!

**మంత్రిని కలిసిన స్పెషల్ సీఎస్, ఎండీ**

**మౌలిక వసతుల కల్పనపై ఫోకస్..నూతన ప్రాజెక్టులకు దిశానిర్దేశం**



**హైదరాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ వాణి ప్రసాద్, పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) ఎండీ పీ గౌతమి శుక్రవారం సచివాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును కలిశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారికి మంత్రి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, నూతన ప్రాజెక్టులపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర పర్యాటక వైభవాన్ని చాటేలా ప్రణాళికలు ఉండాలని అధికారులను ఆదేశించారు.

# చెరువుల పునర్జీవనానికి శ్రీకారం!

**6 కోట్లతో రెండు చెరువుల అభివృద్ధి**

**పనులను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ**

**అమృత్ 2.0 కింద సుందరీకరణ**

**నగర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం**



**వరంగల్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

నగరంలోని చెరువుల పునర్జీవనం, సుందరీకరణే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అమృత్ 2.0 పథకం కింద పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో సుమారు 6 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం ప్రారంభించారు. దేశాయిపేట చిన్నవడ్డేపల్లి చెరువు, ఉర్సుగుట్టలోని రంగ సముద్రం చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ఈ ప్రాజెక్టును రూపొందించారు. చెరువుల కట్టల బలోపేతం, ఇతర మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ కలెక్టర్ సత్య శారద పాల్గొన్నారు. వారితో పాటు కార్పొరేటర్లు సురేష్ జోషి, మరుపల్ల రవి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు.

# స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

- నాడు మాట్లాడిన రేవంత్ ఇప్పుడు ఎందుకు మౌనం?
- టి.ఆర్.ఎస్ పేరు ఖాళీగా ఉంది.. ఎవరైనా వాడుకోవచ్చు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత,

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ మితిమీరిపోతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ముఖ్యంగా సెంట్రల్ సిలబస్ స్కూళ్లు 30 శాతం వరకు ఫీజులు పెంచి సామాన్యులను పీడిస్తున్నాయని తెలిపారు.

**ప్రభుత్వ వైఖరిపై విమర్శలు**



గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫీజుల నియంత్రణ చట్టం కోసం డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యల కంటే వ్యక్తిగత విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక అసెంబ్లీని నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలను అరికట్టకపోతే పాఠశాలల ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు, ఆసుపత్రులను ముఖ్యమంత్రి స్వయంగా ప్రారంభిస్తూ వారి దోపిడీని ప్రోత్సహిస్తున్నారా అని నిలదీశారు.

**రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు**

రాజకీయ అంశాలపై స్పందిస్తూ.. 'తెలంగాణ రాష్ట్ర సమితి' పేరు ప్రస్తుతం అందుబాటులో ఉందని, ఆ పేరును ఎవరైనా వాడుకోవచ్చని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాము ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల తోనే ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. బీ.ఆర్.ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని, త్వరలోనే పాత పేరు.. కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తామని వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి.

# ఇసుక ఆదాయం మాఫియా పాలు!

- లెక్కలు తేల్చాలని మన్నె క్రిశాంక్ డిమాండ్
- కాంగ్రెస్ హయాంలో పెరిగిన ధరలు
- నిజాలు దాచడం సరికాదని హితవు

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

తెలంగాణలో ఇసుక తవ్వకాల ఆదాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో వచ్చిన ఆదాయాన్ని వక్రీకరిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ఇసుక ఆదాయం కేవలం 39 కోట్లు ఉంటే, కేసీఆర్ నాయకత్వంలో అది 886 కోట్లకు చేరిందని గుర్తుచేశారు. అప్పట్లో టన్ను ఇసుక ధర 645 రూపాయలే ఉండేదని, ఇప్పుడు సాండ్ బజార్ పేరుతో 1600 రూపాయలకు పెంచి ప్రజలపై భారం మోపుతున్నారని ధ్వజమెత్తారు. సర్వీస్ చార్జీలు 3 రూపాయల నుంచి 100 రూపాయలకు పెంచినా ఆదాయం పెరగకపోవడం అనుమానాస్పదమన్నారు.

**మాఫియా హస్తం?**

తవ్వకాల సమయాన్ని పెంచినా, 24 గంటల రవాణాకు అనుమతిచ్చినా రాబడి రెట్టింపు కాలేదని.. ఈ సొమ్మంతా సాండ్ మాఫియా చేతుల్లోకి వెళ్తోందని ఆరోపించారు. పర్యావరణ నిబంధనలను కూడా గాలికి వదిలేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్ఓ గుర్రం మల్సూర్ గతంలో టీఎస్ఎండీసీ ఎండీగా పనిచేశారని, ఆయనకు వాస్తవాలు తెలుసని క్రిశాంక్ అన్నారు. ప్రభుత్వం చెబుతున్న తప్పుడు గణాంకాలపై మల్సూర్ వెంటనే స్పష్టత ఇవ్వాలని



డిమాండ్ చేశారు. ఇసుక ఆదాయంపై పారదర్శకంగా పూర్తి వివరాలు బయటపెట్టాలని హితవు పలికారు.

# వంద సీట్లు మావే.. ప్రతిపక్షాలకు కాలం చెల్లింది!

**బీఆర్ఎస్ లో ఆధిపత్య పోరు.. రోడ్డున పడ్డ పార్టీ**

**రాముడి పేరుతో బీజేపీ ఓట్ల రాజకీయం**

**సంక్షేమ పథకాలే కాంగ్రెస్ కు శ్రీరామరక్ష**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలనం**



**మంచిర్యాల, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి ఇక్కడ స్థానం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం ఉందని, ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా 100 సీట్లు గెలుచుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్ లో ఇంటి గొడవలు**

బీఆర్ఎస్ లో అంతర్గత కలహాలు తారాస్థాయికి చేరాయని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని.. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో ఆ పార్టీ పరిస్థితి రోడ్డున పడిందని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని, అసెంబ్లీకి కూడా రావడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో నేతల జేబులు నిండాయని, వారు చేసిన అప్పులను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కడుతోందని మండిపడ్డారు.

**దేవుడి పేరుతో రాజకీయం**

ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుతోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. రాముడేమైనా బీజేపీ జాగీరా అని ప్రశ్నించారు. కులం, మతం పేరుతో రాజకీయం చేసే ఆ పార్టీని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. గత 12 ఏళ్లలో కేంద్రం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను కేంద్రం అమ్మేస్తోందని ఆరోపించారు.

**ప్రజా సంక్షేమమే ధ్యేయం**

సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా నడుస్తోందని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయని.. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు. ఇందిరా గాంధీ నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ నాయకులు పేదల కోసమే పని చేస్తున్నారని కొనియాడారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్, స్థానిక నేతలు పాల్గొన్నారు.



# బీసీలను వంచించిన కాంగ్రెస్!

**బడ్జెట్ నిధుల్లో సర్కార్ కోత.. యాదవులకు దక్కని గొర్రెల పథకం**

**రిజర్వేషన్ల హామీలు అటకెక్కాయి.. కొమురయ్యకు హరీశ్ రావు నివాళి**

**మహబూబ్ నగర్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

బీసీలతో పాటు కురుమ, గొల్ల, యాదవులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలో ఆయన విగ్రహానికి హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఎంఎల్ సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నివాళులు అర్పించారు.

**బడ్జెట్ నిధుల మళ్లింపు**

బీసీలకు బడ్జెట్ లో వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి, కేవలం 7 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారని హరీశ్ రావు మండిపడ్డారు. ఈ విషయంలో అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీసినట్లు తెలిపారు. యాదవులకు గొర్రెల పంపిణీ, నగదు బదిలీ పథకాల విషయంలో కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు. కనీసం మంత్రివర్గంలో కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని ఆక్షేపించారు. కేసీఆర్ హయాంలో కొమురయ్య జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు.

**బీసీ రిజర్వేషన్లపై మోసం**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు విద్య, ఉద్యోగాల్లో వారిని విస్మరించిందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. గిరిజన, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.

**పాలమూరు అభివృద్ధిపై చర్చ**

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ అభివృద్ధికి హరీశ్ రావు ఎంతో కృషి చేశారని కొనియాడారు. గతంలో 14 రోజులకు ఒకసారి నీళ్లు వచ్చే పరిస్థితి ఉంటే, బీఆర్ఎస్ హయాంలో ప్రతిరోజూ నీళ్లు ఇచ్చామని చెప్పారు. రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు పాలమూరు ప్రాజెక్టు పనులను 90 శాతం పూర్తి చేశామని వివరించారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.

# రేవంత్ రెడ్డి దిగిపోవాలని ప్రజల ఆకాంక్ష

- కాంగ్రెస్ కు కాలం చెల్లింది
- మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
- రెండేళ్లలోనే పాలనపై తీవ్ర వ్యతిరేకత
- ప్రాణహిత జలాల విషయంలో నిర్లక్ష్యం
- ఈ నెల 13న బీఆర్ఎస్ లోకి మాజీ ఎమ్మెల్సీ!



**జగిత్యాల, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు రానున్న రోజుల్లో ఊహించలేని విధంగా ఉంటుందని ఆ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జోస్యం చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనేది కార్యకర్తల కోరిక మేరకే ఉంటుందని స్పష్టం చేశారు. జగిత్యాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

## రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు

రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసుగొచ్చిన రాష్ట్ర ప్రజలు.. రేవంత్ రెడ్డి పోవాలనే ఆలోచనకు వచ్చారని జీవన్ రెడ్డి అన్నారు. ప్రజల సంక్షేమంతో పాటు ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ముఖ్యంగా తెలంగాణకు జీవనాడి అయిన ప్రాణహిత జలాలను వాడుకోవడంలో రేవంత్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. నదీ జలాలను వినియోగించుకోకపోవడం పాలకుల అసమర్థతకు నిదర్శనమని ధ్వజమెత్తారు.

## బీఆర్ఎస్ లోకి జీవన్ రెడ్డి?

బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తనపై చూపిస్తున్న అభిమానానికి జీవన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఆయన ఈ నెల 13న బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం అందుతోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే జగిత్యాలకు వెళ్లి జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 6న కేటీఆర్ ఆయనను కలిసే అవకాశం ఉంది.

## గులాబీ గూటికి ముహూర్తం ఖరారు

ఈ నెల 13న మంచి ముహూర్తం ఉండటంతో ఆ రోజు జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. జగిత్యాల ప్రాంతంలో బలమైన నేతగా ఉన్న ఆయన పార్టీలోకి వస్తే బీఆర్ఎస్ కు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ కు, క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేసిన జీవన్ రెడ్డి.. నిత్యం జనంలోనే ఉంటూ రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు.

# కొమురయ్య పోరాటం చిరస్మరణీయం!

- పద్మావతి కాలనీలో విగ్రహావిష్కరణ
- తొలి అమరుడికి యెన్నం నివాళి
- సామాజిక సమానత్వానికి కృషి చేయాలి
- నిజాం అరాచకాలపై పోరాడిన యోధుడు
- ఘనంగా జయంతి వేడుకలు




**మహబూబ్ నగర్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించేందుకు అందరూ కృషి చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యెన్నం నివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొమురయ్య జయంతిని పురస్కరించుకుని పద్మావతి కాలనీలో ఆయన విగ్రహాన్ని యెన్నం ఆవిష్కరించారు. జిల్లా కుర్వ సంఘం నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## స్ఫూర్తిదాయకం కొమురయ్య జీవితం

నిజాం కాలంలో దొరల అరాచకాలకు, సమాజంలోని అసమానతలకు వ్యతిరేకంగా కొమురయ్య చేసిన పోరాటాన్ని ఎమ్మెల్యే కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని చెప్పారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో సమానత్వం, న్యాయం కోసం అందరూ పని చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ.. సామాజిక న్యాయం కోసం కొమురయ్య చేసిన సేవలు ఆదర్శప్రాయమని తెలిపారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొంది అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, కుర్వ సంఘం అధ్యక్షుడు సుధ నరసింహులు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర పాల్గొన్నారు. అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరయ్యారు.







# మంత్రులకు ఘన స్వాగతం!

## మొక్కలు అందజేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

## టీపీసీసీ ప్రతినిధి మహేశ్ కుమార్ రాక

**మంచిర్యాల, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

మంచిర్యాల పట్టణంలో పలు కార్యక్రమాలకు హాజరయ్యేందుకు విచ్చేసిన రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు జిల్లాలో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద, టీపీసీసీ ప్రతినిధి మహేశ్ కుమార్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి మొక్కలను అందజేసి సాదరంగా ఆహ్వానించారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మంత్రులు జిల్లాలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చించనున్నారు.

# ఇంటి పన్ను చెల్లింపుదారులకు బంపర్ ఆఫర్!

**మద్దూర్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మున్సిపల్ అధికారులు తీపి కబురు అందించారు. కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూర్ మున్సిపాలిటీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను ముందస్తుగా చెల్లించే వారికి రాయితీ ప్రకటించారు. ఈ నెల 1వ తేదీ నుండి ఏప్రిల్ 30వ తేదీ వరకు ఇంటి పన్నులు చెల్లించే వారికి మొత్తం పన్నులో 5 శాతం డిస్కౌంట్ లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ తప్పకుండా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## అభివృద్ధికి సహకరించండి

సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా మున్సిపాలిటీలో మెరుగైన వసతుల కల్పనకు మార్గం సుగమం అవుతుందని కమిషనర్ పేర్కొన్నారు. రాయితీ గడువు ముగియక ముందే పన్నులు కట్టి ఆర్థిక వెసులుబాటు పొందాలని ప్రజలకు సూచించారు.



# సైన్యంలో చేరేందుకు మరో అవకాశం!

## ఏప్రిల్ 10 వరకు దరఖాస్తుకు గడువు పొడిగింపు

## ఆర్మీ రిక్రూట్ మెంట్-2027 కోసం వెసులుబాటు

## మెరిట్ ప్రాతిపదికన పారదర్శక నియామకాలు

## దళారులను నమ్మవద్దని అధికారుల హెచ్చరిక



**హైదరాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

భారతీయ సైన్యంలో చేరాలనుకునే యువతకు శుభవార్త. రిక్రూట్‌మెంట్ ఇయర్ 2027 కోసం దరఖాస్తు చేసుకునే గడువును ఆర్మీ అధికారులు పొడిగించారు. ఫిబ్రవరి 13, 2026న విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం గతంలో ఏప్రిల్ 1 వరకు ఉన్న గడువును ఇప్పుడు ఏప్రిల్ 10, 2026 వరకు పెంచారు. నిర్ణీత సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తి చేయలేకపోయిన అర్హులైన యువతీ యువకుల కోసం ఈ అదనపు అవకాశం కల్పించారు. ఆసక్తి గల అభ్యర్థులు నూతన గడువు ముగిసేలోపు అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ జాయిన్ ఇండియన్ ఆర్మీ డాట్ ఎన్ ఐ సీ డాట్ ఇన్ ద్వారా దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వయసు, విద్యార్హత, శారీరక ప్రమాణాల వివరాలను వెబ్‌సైట్‌లో సరిచూసుకోవాలని కోరారు. సైన్యంలో నియామకాలు పూర్తిగా ఆటోమేటెడ్, పారదర్శక పద్ధతిలో జరుగుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి సిఫార్సులకు తావులేదని, కేవలం మెరిట్ ఆధారంగానే ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. మధ్యవర్తులు, మోసపూరిత ఏజెంట్ల మాటలు నమ్మి అభ్యర్థులు మోసపోవద్దని హెచ్చరించారు. సాయుధ దళాల్లో దేశానికి సేవ చేసేందుకు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పుదుచ్చేరి ఎన్నికల ప్రచారంలో భట్టి విక్రమార్క!

## కూటమి అభ్యర్థులను గెలిపించాలని విన్నపం

## తెలంగాణ అభివృద్ధి నమూనాపై వివరణ

## నియామక పత్రాల అందజేత, సంక్షేమ పథకాల అమలు

## 10.8 శాతానికి చేరిన రాష్ట్ర వృద్ధి రేటు

## 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం



**పుదుచ్చేరి, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛను కాపాడుకోవడానికి కాంగ్రెస్, డీఎంకే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పుదుచ్చేరి పీ సీ సీ అధ్యక్షుడు విద్యలింగంతో కలిసి ఆయన మనవేలి, ఎం బాలం నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ అభ్యర్థులు అనంతరామన్, లక్ష్మీకాంతన్ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుదుచ్చేరి బంగారు భవిష్యత్తు కోసం ఎస్ పీ ఏ కూటమిని గెలిపించడం ఒక్కటే పరిష్కార మార్గమని ఓటర్లకు సూచించారు. ఎన్ డీ ఏ కూటమి చేస్తున్న అసత్య ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని కోరారు.

## తెలంగాణే నిదర్శనం

గ్యారంటీ పథకాల అమలు సాధ్యమా అని సందేహించే వారికి తెలంగాణ రాష్ట్రమే నిదర్శనమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అక్కడ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి క్యాబినెట్ నుంచే హామీల అమలును మొదలుపెట్టామన్నారు. ఇప్పటికే 25 లక్షల రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశామని వివరించారు. సాగు చేసుకునే రైతులకు ఎకరాకు 12 వేల చొప్పున ఏడాదికి 18 వేల కోట్లు రైతు భరోసా కింద అందజేస్తున్నామని తెలిపారు.

## సంక్షేమ పథకాల అమలు

తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం వల్ల నెలకు ఆరు వేల నుండి ఏడు వేల రూపాయల వరకు ఆదా అవుతోందని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకువచ్చామని, నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. అలాగే 67,173 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని వివరించారు. మహిళలను బస్సుల యజమానులుగా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

## ఆర్థిక వృద్ధి.. భవిష్యత్ విజన్

పన్నులు పెంచకుండానే అభివృద్ధి సాధ్యమని తెలంగాణలో నిరూపించామన్నారు. రాష్ట్ర వృద్ధి రేటు 10.8 శాతానికి చేరిందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్-2047 ప్రకారం 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని నిలపనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు.

# లారీని ఢీకొన్న కారు.. ఇద్దరు బలి!

**బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద ఘోర ప్రమాదం**

**నుజ్జునుజ్జైన కారు.. ఇద్దరి మృతి.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**




**కరీంనగర్, ఏప్రిల్ 3 (మనసులో మాట):** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్–పెద్దపల్లి బైపాస్ లోని బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద ఆగివున్న లారీని ఓ కారు పక్క నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులను సయ్యద్ అబ్దుల్ రెహమాన్ (19), సయ్యద్ అతియాబ్ హుస్సేన్ (21)గా పోలీసులు గుర్తించారు. కారులో ఉన్న మరో ప్రయాణికుడు ఎండీ అదునాన్ పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. మరో వ్యక్తి ఎండీ అబ్రార్ కారులో నుంచి కిందకు దూకడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ప్రమాద ధాటికి కారు ఒకవైపు భాగం పూర్తిగా ధ్వంసమై నుజ్జునుజ్జయ్యింది. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలిని పరిశీలించిన పోలీసులు వివరాలు సేకరించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

# దొంగనోట్ల గుట్టురట్టు!

**మంచిర్యాలలో ముఠా అరెస్ట్**

**రూ. 5.98 లక్షల ఫేక్ కరెన్సీ స్వాధీనం**

**ఒకే సీరియల్ నంబర్ తో దొరికిపోయిన కేటుగాళ్లు**

**కాకినాడ నుంచి తెచ్చి చలామణి**



**మంచిర్యాల, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

మంచిర్యాల జిల్లాలో దొంగనోట్ల వ్యవహారం కలకలం రేపింది. పక్కా సమాచారంతో పోలీసులు ఫేక్ కరెన్సీ ముఠా గుట్టురట్టు చేశారు. నిందితుల నుంచి లక్షల రూపాయల విలువైన నకిలీ నోట్లను స్వాధీనం చేసుకుని వారిని కటకటాల వెనక్కి పంపారు. ఫిబ్రవరి 25న ఓ పెట్రోల్ బంకులో ముఠా సభ్యులు మూడు 500 రూపాయల నోట్లు ఇచ్చారు. అయితే ఆ నోట్లపై ఒకే సీరియల్ నంబర్ ఉండటాన్ని బంక్ సిబ్బంది గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ నకిలీ నోట్ల దందా బయటపడింది. పోలీసులు రంగంలోకి దిగి లోతుగా విచారణ చేపట్టారు. ప్రధాన సూత్రధారి కానుగంటి క్రాంతి సహా 13 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 5,98,500 విలువైన ఫేక్ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల నుంచి 12 సెల్ ఫోన్లు, మూడు వాహనాలను సీజ్ చేశారు. నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ దందాకు పాల్పడినట్లు విచారణలో తేలింది. ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడలో తెలిసిన వారి ద్వారా ఈ ఫేక్ నోట్లు తెచ్చి చలామణి చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులందరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో ఇంకా ఎవరికైనా సంబంధం ఉందా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

# మేడారంలో పెను విషాదం!

**రాతి కట్టడం కూలి బాలుడికి గాయాలు**

**తీవ్ర ఇన్ ఫెక్షన్ తో చిన్నారి కాలు తొలగింపు**

**పూజారి రమేశ్ కుమారుడికి తప్పని ప్రమాదం**

**కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు**

**ములుగు, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

ప్రముఖ పుణ్యక్షేత్రం మేడారంలో తీవ్ర విషాదం నెలకొంది. ఊహించని రీతిలో జరిగిన ప్రమాదం ఒక చిన్నారి జీవితంలో చీకటి నింపింది. మేడారం పూజారి సిద్ధబోయిన రమేశ్ కుమార్ కొడుకు యువన్‌పై ఒక్కసారిగా రాతి కట్టడం కూలి పడటంతో ఈ దారుణం జరిగింది. వెంటనే తల్లిదండ్రులు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు. బాలుడు యువన్ ఆడుకుంటున్న సమయంలో సమీపంలోని ఒక రాతి కట్టడం ఒక్కసారిగా అతడిపై పడింది. ఈ ప్రమాదంలో బాలుడి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే యువన్ తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బాలుడిని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయం తీవ్రంగా ఉండటంతో ఇన్ ఫెక్షన్ సోకకుండా ఉండేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో కాలును తొలగించాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు. తమ కళ్ల ముందు ఆడుకోవాల్సిన బిడ్డ ఇలా కాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో వారి ఆవేదన చూసి స్థానికులు సైతం చలించిపోయారు. చిన్నారి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు శాయశక్తులా కృషి చేస్తున్నారు.

# కదులుతున్న బస్సు నుంచి దూకి వ్యక్తి మృతి!

**చిన్న మాసాన్‌పల్లి వద్ద విషాద ఘటన**

**రాయపోల్, ఏప్రిల్ 3 (మనసులో మాట):** రాయపోల్ మండల పరిధిలోని చిన్న మాసాన్‌పల్లి శివారులో శుక్రవారం రాత్రి ఒక విషాద ఘటన చోటుచేసుకుంది. కదులుతున్న ఆర్టీసీ బస్సు నుంచి ఒక్కసారిగా కిందకు దూకడంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన సందుల నర్సింలు హైమద్‌నగర్ స్టేజి వద్ద బస్సు ఎక్కారు. ఆయన గజ్వేల్ మండలంలోని బెజగామాకు వెళ్లాల్సి ఉంది. అయితే ప్రయాణంలో భాగంగా బస్సు చిన్న మాసాన్‌పల్లి ప్రాంతానికి చేరుకోగానే.. తన స్టేజీ వచ్చిందని నర్సింలు భావించారు. బస్సు వేగంగా ఉండగానే ఒక్కసారిగా కిందకు దూకేశారు. కిందపడటంతో నర్సింలు తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

# వరంగల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుపై ఏసీబీ పంజా!

- ఇద్దరు అధికారుల ఇళ్లలో సోదాలు
- లక్షలాది నగదు, కేజీల కొద్దీ బంగారం స్వాధీనం
- ఫోన్ పే ద్వారా 42 లక్షల లంచాలు
- అధికారి ఇంట్లో 254 ప్రభుత్వ పత్రాలు
- అవినీతి తిమింగలాల గుట్టురట్టు



**వరంగల్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలకు పాల్పడుతున్న ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ల అవినీతి బండారాన్ని బయటపెట్టారు. కార్యాలయంతో పాటు అధికారుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు చేపట్టి భారీగా నగదు, ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

**ఫోన్ పే ద్వారా లంచాల వసూళ్లు**

సబ్ రిజిస్ట్రార్–1 జమాలపురం రామనరసింహరావు, రిజిస్ట్రార్–2 దేవులూరి ఆనంద్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులకు షాకింగ్ నిజాలు తెలిశాయి. డాక్యుమెంట్ రైటర్లతో వీరు జరిపిన వాట్సాప్ చాటింగ్, ఫోన్ పే లావాదేవీలను పరిశీలించగా సుమారు 42 లక్షల రూపాయల వరకు లంచాలు తీసుకున్నట్లు తేలింది. కేవలం గత ఏడాది కాలంలోనే ఇంత మొత్తంలో వసూళ్లకు పాల్పడినట్లు ఏసీబీ ఆధారాలు సేకరించింది.

**ఇళ్లలో అక్రమ ఆస్తుల కుప్పలు**

అధికారుల ఇళ్లలో జరిపిన సోదాల్లో 24.61 లక్షల రూపాయల నగదు, 819 గ్రాముల బంగారు ఆభరణాలు, 2.6 కిలోల వెండి, 30 లక్షల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్లను గుర్తించారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు నిర్ధారించి ఈ వివరాలను ప్రభుత్వానికి పంపనున్నట్లు ఏసీబీ వెల్లడించింది. కార్యాలయంలో పూర్తి కాని 70 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

**అధికారి ఇంట్లో ప్రభుత్వ పత్రాలు**

ఈ సోదాల్లో మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఒక అధికారి ఇంట్లో ఏకంగా 254 ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పత్రాలు లభించడం అధికారులను విస్మయానికి గురిచేసింది. ప్రభుత్వ కార్యాలయంలో ఉండాల్సిన ఈ పత్రాలు అధికారి ఇంట్లో ఎందుకు ఉన్నాయనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అనధికారికంగా డాక్యుమెంట్ రైటర్లను నియమించుకుని, వారు పంపిన పత్రాలకే ప్రాధాన్యత ఇస్తూ సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ ఇద్దరు అధికారులపై ఏసీబీ కేసులు నమోదు చేసింది. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న డిజిటల్ ఆధారాలను పరిశీలిస్తున్నారు.

# గచ్చిబౌలి పబ్ పై ఈగల్ టీం పంజా!

- ఏడుగురు డ్రగ్స్ వినియోగదారులు అరెస్ట్
- క్వేక్ అరేనా పబ్ లో అర్ధరాత్రి సోదాలు
- 64 మందికి పరీక్షలు.. ఏడుగురికి పాజిటివ్
- ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు
- డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక



**హైదరాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు తెలంగాణ స్టేట్ టాస్క్ ఫోర్స్ కు చెందిన ఈగల్ బృందం మెరుపు దాడులు చేపట్టింది. విశ్వసనీయ సమాచారం మేరకు కొండాపూర్ లోని "క్వేక్ అరేనా పబ్" పై అర్ధరాత్రి సమయంలో ఆకస్మిక దాడి నిర్వహించారు. గచ్చిబౌలి పోలీసులతో కలిసి సైబరాబాద్ నార్కోటిక్స్ బృందం ఈ సోదాల్లో పాల్గొంది. పబ్ లో జరిగిన ప్రత్యేక పార్టీలో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు ఆరు బృందాలుగా విడిపోయి తనిఖీలు చేశారు. మొత్తం 64 మంది అనుమానితులను గుర్తించి, ఏబీఓఎన్ఎన్ యూరిన్ టెస్ట్ కిట్స్ ద్వారా పరీక్షలు చేశారు. వీరిలో ఏడుగురు గంజాయి, మెతాంఫెటమైన్, బెంజోడియాజిపిన్ వంటి డ్రగ్స్ వాడినట్లు తేలింది. మోనిష్ ఉమేష్, పృథ్వీరాజ్, అభిషేక్, రిషబ్, హరీత్, జ్యోతిరాదిత్యలకు టీహెచ్‌సీ పాజిటివ్ రాగా.. రితేష్ కు ఏఎంపీ, మెత్ పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. పట్టుబడిన వారు డ్రగ్స్ వాడినట్లు అంగీకరించారు. వీరిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్లు 8(సీ), 27(ఏ), 27(బీ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, వారిని డీ–అడిక్షన్ కేంద్రాలకు పంపేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ దాడిలో పాల్గొన్న విదేశీ ఆర్టిస్టులు, డీజేలకు నిర్వహించిన పరీక్షల్లో నెగటివ్ ఫలితాలు వచ్చాయి. యువత డ్రగ్స్ కు బానిసై నేరాల బాట పట్టవద్దని ఈగల్ బృందం సూచించింది. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని కోరింది. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం కోసం 8712671111 నంబర్ కు లేదా టోల్ ఫ్రీ 1908 కు కాల్ చేయాలని కోరారు. డ్రగ్ ఫ్రీ సమాజం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రాజ్యాధికారం దిశగా బీసీలు కదలాలి!

- కొమురయ్య స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం
- త్యాగాలు మనవి.. భోగాలు అగ్రవర్ణాలవా?
- ప్రభుత్వాల తీరుపై బీసీ సంఘాల ఆగ్రహం
- రాజ్యాధికారమే ఏకైక పరిష్కారం
- చిక్కడపల్లిలో ఘనంగా జయంతి వేడుకలు




**హైదరాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

దొడ్డి కొమురయ్య 99వ జయంతిని పురస్కరించుకుని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరం చైర్మన్ చిరంజీవులు మాట్లాడుతూ నైజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో వేలాది మంది అమరులయ్యారని గుర్తుచేశారు. నాడు పటేల్, పట్వారీ వ్యవస్థల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడితే, నేడు కూడా అదే తరహా దోపిడీ సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**త్యాగాలు మనవి.. భోగాలు వారివి**

తెలంగాణ సాయుధ పోరాటంలో వేల ఎకరాల భూమి భూస్వాముల చేతుల్లోనే ఉండేదని, నేటికీ పరిస్థితులు మారలేదని చిరంజీవులు పేర్కొన్నారు. త్యాగాలు బీసీలు చేస్తే భోగాలు మాత్రం అగ్రవర్ణాలు అనుభవిస్తున్నాయని విమర్శించారు. బీసీ మహిళల రిజర్వేషన్ల విషయంలో కేంద్రం, రాష్ట్రం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని మండిపడ్డారు. కులగణనలో బీసీ కాలమ్ లేకుండా చేశారని ఆరోపించారు. బీసీలు కేవలం రాయితీలపై కాకుండా ఆత్మగౌరవంతో రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

**అగ్రవర్ణాల చేతుల్లోనే పాలన**

బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు పోరాటాలు చేస్తుంటే 10 శాతం ఉన్న అగ్రకులాలు పాలనను శాసిస్తున్నాయని విమర్శించారు. భూభారతి పేరుతో పేదల భూములను దోచుకుంటున్నారని ఆరోపించారు. 80 ఏళ్లుగా బీసీలు కొట్టుమిట్టాడుతున్నారని, కొమురయ్య స్ఫూర్తితో రాజ్యాధికారం సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**పోరాట యోధుడు కొమురయ్య**

ఎల్కట్టి విజయకుమార్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన యోధుడు కొమురయ్య అని కొనియాడారు. రజాకర్ల వారసులను గద్దె దించాలని బైరి శేఖర్ పిలుపునిచ్చారు. రైతాంగ పోరాటంలో కొమురయ్య పాత్ర అజరామరమని అంబాల నారాయణ గౌడ్, అయిలి వెంకన్న గౌడ్ పేర్కొన్నారు. మన ఓట్లతోనే గెలిచి మనపైనే జులుం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం శోచనీయమని దుర్గయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొమురయ్య త్యాగం చిరస్మరణీయం!

- రైతుల హక్కుల పోరాట యోధుడికి నివాళి
- సామాజిక న్యాయమే కొమురయ్యకు ఇచ్చే గౌరవం
- యువతకు స్ఫూర్తిదాయకం ఆయన జీవితం
- సంగారెడ్డిలో మంత్రి దామోదర రాజనర్సింహ




**సంగారెడ్డి, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రైతుల హక్కుల కోసం, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన ధైర్యసాహసాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. పోతిరెడ్డిపల్లిలోని కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం కొమురయ్య చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆయన స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని సూచించారు. మహనీయుల ఆశయాలను సాకారం చేయడం ద్వారానే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

యువతకు స్ఫూర్తి

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ ఉద్యమానికి నాంది పలికిన అమరవీరుడు కొమురయ్య అని ప్రశంసించారు. యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొంది సమాజానికి సేవ చేయాలని కోరారు. సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను పాటిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్ పర్సన్లు కూన వనిత, సుమలత శ్రీకాంత్ పాల్గొన్నారు. బీసీ సంక్షేమ అధికారి జగదీశ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం మల్లయ్య, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి పాండు, బీసీ సంఘం యూత్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బాసర అభివృద్ధికి సర్కార్ మొగ్గు!

- ఈ నెల 6న సీఎం పర్యటన
- ఏర్పాట్లు పర్యవేక్షించిన సుదర్శన్ రెడ్డి
- భక్తులకు సౌకర్యాల కల్పనే లక్ష్యం
- అధికారుల సమన్వయంతో పనులు పూర్తి చేయాలి



**బాసర, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ నెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటనను పురస్కరించుకుని ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ తో కలిసి బాసరలో పర్యటించారు. ముందుగా బాసరకు చేరుకున్న సుదర్శన్ రెడ్డికి కలెక్టర్ అభిలాష అభినవ్ స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముఖ్యమంత్రి పూజలు చేసే ప్రాంతం, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే స్థలాలను వారు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఆలయ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఇందులో భాగంగానే బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు పాల్గొన్నారు. తహసిల్దార్ పవన్ చంద్ర, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తితో పాటు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# రైతుల పోరాటానికి సబితమ్మ మద్దతు!

- పరిగిలో 11వ రోజుకు చేరిన రిలే దీక్షలు
- భూసేకరణకు వ్యతిరేకంగా రైతుల గళం
- మీ వెంటే మేమంటూ బీఆర్ఎస్ హామీ
- అధైర్యపడకండి.. అండగా ఉంటామన్న సబితారెడ్డి



**పరిగి, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

ఇండస్ట్రియల్ పార్కు పేరుతో భూములు సేకరించడాన్ని వ్యతిరేకిస్తూ రైతులు చేపట్టిన పోరాటం 11వ రోజుకు చేరింది. కడ్లాపూర్, రాపోల్ గ్రామాల్లో 1200 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం సేకరించాలని చూడటాన్ని నిరసిస్తూ రైతులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. శుక్రవారం వీరికి మద్దతుగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సంఘీభావం తెలిపారు. రైతులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని సబితా ఇంద్రారెడ్డి భరోసా ఇచ్చారు. "మీ కోసం మేము కూడా మీ పోరాటంలో భాగమై ఆసరాగా ఉంటాం.. అన్ని రకాలుగా అండగా నిలుస్తాం" అని ఆమె పేర్కొన్నారు. మీ భూములు తీసుకోకుండా చివరి వరకు పోరాటం చేద్దామని రైతులకు పిలుపునిచ్చారు. అభివృద్ధి పేరిట పేద రైతుల భూములను లాక్కోవడం సరికాదని మహేష్ రెడ్డి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాపోల్, కడ్లాపూర్ గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. తమ భూములను కాపాడుకునే వరకు దీక్షలు విరమించేది లేదని రైతులు స్పష్టం చేశారు.

# జీహెచ్ఎంసీ భవన అనుమతుల జోరు!

**17,957 నిర్మాణ, లేఅవుట్ అనుమతులు**

**బిల్డ్ నౌ పోర్టల్ తో వేగవంతమైన సేవలు**

**ఖజానాకు 1,172 కోట్ల భారీ ఆదాయం**

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

భవన అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు, లేఅవుట్ అనుమతులను బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా జీహెచ్ఎంసీ విజయవంతంగా మంజూరు చేస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంకాలను శుక్రవారం అధికారులు విడుదల చేశారు. ముఖ్యమంత్రి మార్చి 2025లో ప్రారంభించిన ఈ పోర్టల్ ద్వారా అనుమతుల ప్రక్రియలో వేగం, పారదర్శకత పెరిగినట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ల ద్వారా 1,172.08 కోట్ల రూపాయల ఆదాయం లభించింది. క్రితం ఏడాదితో పోలిస్తే రాబడి పెరగడం గమనార్హం. ఇందులో సీఎంసీ 538.09 కోట్లు, జీహెచ్ఎంసీ 436.47 కోట్లు, ఎంఎంసీ 198.24 కోట్ల ఆదాయం వసూలు చేశాయి. ఇన్‌స్టంట్ రిజిస్ట్రేషన్, ఇన్‌స్టంట్ అప్రూవల్, సింగిల్ విండో విధానాల్లో దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేశారు.

మొత్తం 15,536 నిర్మాణ అనుమతులు మంజూరు కాగా, వాటిలో అత్యధికంగా 12,014 ఇన్‌స్టంట్ అప్రూవల్ కింద జారీ అయ్యాయి. సింగిల్ విండో విధానంలో 2,515, ఇన్‌స్టంట్ రిజిస్ట్రేషన్ కింద 972 అనుమతులు ఇచ్చారు. అదనంగా 29 లేఅవుట్ అనుమతులు, 2,427 ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు జారీ చేసినట్లు జీహెచ్ఎంసీ వెల్లడించింది. బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, దరఖాస్తుదారులకు నేరుగా సేవలు అందుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. దీనివల్ల పారదర్శకత పెరగడమే కాకుండా ప్రభుత్వానికి ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందని వివరించారు.

# చైతన్యంతోనే రాజ్యాధికారం సాధ్యం!

**డబ్బు రాజకీయాలను తిప్పికొట్టాలి**

**ఎల్బీనగర్ లో కొమురయ్య విగ్రహావిష్కరణ**

**బీసీల ఐక్యతపై మధుయాష్కి గౌడ్ పిలుపు**

**బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో బీసీలకు అన్యాయం**



**ఎల్బీనగర్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

ఐక్యత, చైతన్యం ద్వారానే బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగగలరని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు ఆయన హాజరయ్యారు. కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**డబ్బు రాజకీయాలను ఎదుర్కోవాలి**

అనంతరం జరిగిన సమావేశంలో మధుయాష్కి మాట్లాడుతూ.. నిజాం అరాచక పాలన, దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన కొమురయ్య స్ఫూర్తితో బహుజనులు రాజకీయంగా చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాజకీయాలు డబ్బుమయమయ్యాయని, ఆర్థికంగా ఎదుర్కొనే స్తోమత లేకపోయినా చైతన్యం ద్వారా రాజ్యాధికారం సాధించవచ్చని సూచించారు. తెలంగాణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయి అన్ని విధాలా నష్టపోయింది బీసీలేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం వచ్చాక కూడా పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు గొర్రెలు, బండ్లు ఇచ్చి పాలకులు మాత్రం వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు.

**కుల సంఘాల బలోపేతం**

కుల సంఘాల్లోని దోపిడీదారులను గుర్తించి పక్కన పెట్టినప్పుడే సంఘం బలపడుతుందని మధుయాష్కి తెలిపారు. కుల సంఘాల భవనాలను కార్పొరేట్ విద్యాసంస్థలకు ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాపార ధోరణిని అడ్డుకోవాలని కోరారు. గతంలో నగరంలో కల్లు దుకాణాల మూసివేతపై తాను చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. చైతన్యం లేకనే బీసీలు ఎన్నికల్లో గెలవలేకపోతున్నారని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ కురుమ, ఎల్బీనగర్ అధ్యక్షుడు మల్లేష్ కురుమ పాల్గొన్నారు. వారితో పాటు బీసీ యువజన సంఘం నేత శ్యాం కురుమ, రవికుమార్, ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అశోక్ గౌడ్, రామారావు, సత్యనారాయణ హాజరయ్యారు. వివిధ డివిజన్ల అధ్యక్షులు వేణుగోపాల్ యాదవ్, రేణు గౌడ్, శరత్ యాదవ్ తో పాటు కుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిప్పిరి సభకు సర్వం సిద్ధం!

**ఈ నెల 6న సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ**

**1200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన**

**బాసర అభివృద్ధికి 300 కోట్లు.. పుష్కరాలకు 500 కోట్లు**

**మంత్రులు జూపల్లి, వివేక్ ఆధ్వర్యంలో ఏర్పాట్ల పరిశీలన**



**ఆదిలాబాద్, ఏప్రిల్ 3 (మనసులో మాట):**

ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ఈ నెల 6న నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, ప్రేమ్ సాగర్ రావుతో కలిసి ఆయన సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. బోథ్ నియోజకవర్గంలో సుమారు 1200 కోట్ల వ్యయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. వీటిని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దనున్నట్లు మంత్రి జూపల్లి వెల్లడించారు. అలాగే బాసర సరస్వతి ఆలయ అభివృద్ధికి 300 కోట్లు, 2027 గోదావరి పుష్కరాల కోసం కుంభమేళా తరహాలో 500 కోట్లతో ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 600 కోట్ల విలువైన ఇతర అభివృద్ధి పనులకు కూడా శ్రీకారం చుట్టనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, తాగునీరు వంటి సౌకర్యాల్లో ఎక్కడా లోటుపాట్లు ఉండకూడదని మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. పిప్పిరి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరైతే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. 6న మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి పిప్రి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. సభా ప్రాంగణంలో శిలాఫలకాల ఆవిష్కరణతో పాటు లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ జరుగుతుందని వివరించారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కులు, సీఎం కప్ అవార్డులు, గ్రామ పంచాయతీలకు ఐఎస్ఓ సర్టిఫికేషన్లు అందజేయనున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్ తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# గనుల ముప్పు.. అవగాహనే రక్ష!

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 4వ తేదీన అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని 2005లో ప్రారంభించింది. యుద్ధాలు, సాయుధ పోరాటాలు ముగిసిన తర్వాత కూడా భూమిలో మిగిలి పోయిన మందు పాతరలు, పేలుడు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం. అంతే కాకుండా, వీటిని నిర్మూలించ డానికి జరుగుతున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడం, బాధితులకు సహాయం అందించడం కూడా ఈ దినోత్సవం లక్ష్యాలలో ముఖ్యమైనవి.

యుద్ధాలు ముగిసిన తరువాత కూడా మందుపాతరలు ఒక పెద్ద సమస్యగా మిగిలి పోతాయి. ఇవి పొలాలు, రహదారులు, నివాస ప్రాంతాలు ఇలా ఎక్కడైనా ఉండవచ్చు. వీటి గురించి తెలియని సామాన్య ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, రైతులు, పేదవారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. మందు పాతర పేలినప్పుడు ప్రాణనష్టం జరగవచ్చు లేదా శాశ్వత వైకల్యం సంభవించవచ్చు. అంతే కాకుండా, ఇది దేశాల ఆర్థికాభివృద్ధికి కూడా ఆటంకం కలిగిస్తుంది. వ్యవసాయ భూములు నిరుపయోగంగా మారతాయి, రవాణా వ్యవస్థ స్తంభించి పోతుంది, ప్రజలు భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం ప్రధాన లక్ష్యాలలో...మందు పాతరల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, మందు పాతరల నిర్మూలనకు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న ప్రాజెక్టులకు ఆర్థికంగా, ఇతర విధాలుగా మద్దతు అందించడం, మందు పాతరల బాధితులకు అవసరమైన వైద్య సహాయం, మానసిక మద్దతు, పునరావాస సౌకర్యాలు కల్పించడం, మందు పాతరల సమస్య యొక్క తీవ్రతను తెలియ జేయడం, దీని పరిష్కారానికి అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడం.

ఈ దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజ సంస్థలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి. వీటిలో కొన్ని ముఖ్యమైనవి... మందు పాతరల ప్రమాదాల గురించి అవగాహన కల్పించే ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనకు సంబంధించిన విషయాలపై చర్చాగోష్ఠులు సెమినార్లు ఏర్పాటు చేయడం. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. మందు పాతరల నిర్మూలనలో పాల్గొనే వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం. మందు పాతరల బాధితులకు మానసిక మరియు వైద్య సహాయం అందించడం, వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం. మందుపాతరల సమస్యపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి మీడియా ప్రచారం నిర్వహించడం.

భారత దేశంలో కూడా సరిహద్దు ప్రాంతాలలో మందు పాతరల సమస్య ఉంది. భారత సైన్యం ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడంలో కీలకమైన పాత్ర పోషిస్తోంది. అయితే, ఈ సమస్య తీవ్రతను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. మందు పాతరల గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారు.

మరోవైపు, గనుల తవ్వకం కూడా పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలిగిస్తుంది. గనుల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు నేల, నీరు, గాలిని కలుషితం చేస్తాయి. దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. అంతే కాకుండా, గనుల కోసం అడవులను నరకడం వల్ల వన్య ప్రాణులు వాటి ఆవాసాలను కోల్పోతాయి. జీవ వైవిధ్యానికి నష్టం వాటిల్లుతుంది. గనులలో పనిచేసే కార్మికులకు కూడా ఆరోగ్య సమస్యలు మరియు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి, గనుల తవ్వకం విషయంలో పర్యావరణ హిత విధానాలను అనుసరించడం, కార్మికుల భద్రతను నిర్ధారించడం చాలా ముఖ్యం.

అంతర్జాతీయ గనుల అవగాహన దినోత్సవం కేవలం ఒక రోజుకు మాత్రమే పరిమితం కాకూడదు. మందు పాతరల సమస్య తీవ్రతను గుర్తించి, దీనిని నిర్మూలించ డానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి. బాధితులకు సహాయం అందించడానికి ముందుకు రావాలి. భవిష్యత్ తరాలకు సురక్షితమైన ప్రపంచాన్ని అందించడమే మనందరి లక్ష్యం. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి మందుపాతరల గురించి అవగాహన పెంచుకోవడం, ఈ సమస్యపై పోరాడటానికి కలిసి రావడం చాలా అవసరం.


రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

# అసమాన శాస్త్ర పరిశోధకుడు విలియం క్రూక్స్

విలియం క్రూక్స్ ప్రఖ్యాత బ్రిటిష్ భౌతిక, రసాయన శాస్త్రవేత్త. క్రూక్స్ రేడియో వికిరణ మాపకం ఆవిష్కర్త. అయన ఉత్సర్గ నాళం రూపకల్పనకు మార్గదర్శి. థాలియం అనే క్రొత్త మూలకాన్ని కనుగొన్నాడు. రాయల్ కాలేజ్ ఆఫ్ కెమిస్ట్రీ, లండన్ లో వర్ణపట శాస్త్రం పై విస్తృత పరిశోధనలు చేశాడు. ఆయన తయారుచేసిన ఉత్సర్గ నాళాన్ని క్రూక్స్ నాళం అనికూడా అంటారు. ఆయన పరిశోధనల ఫలితంగా సెలెనియం యొక్క సంయోగ పదార్థములు కనుగొన బడ్డాయి. ఆయన కేంద్రక రేడియో ధార్మికతను అధ్యయనం చేయుటకు ఉపయోగించే పరికరం ను కనుగొన్నాడు. పదార్థం యొక్క స్థితులలో (ఘన, ద్రవ, వాయు) నాల్గవ స్థితి అయిన ప్లాస్మాను కనుగొనుటలో, ఆ స్థితిని గుర్తించుటలో మొదటి శాస్త్రవేత్తగా నిలచాడు. క్రూక్స్ చేసిన పరిశోధనల వల్ల భౌతిక, రసాయన శాస్త్రాలలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి.

క్రూక్స్ తన జీవన గమనంలో ఒక అంతరిక్ష శాస్త్రవేత్తగా, ఉపన్యాసకునిగా వివిధ ప్రాంతాలలో పనిచేశాడు. భౌతిక, రసాయన శాస్త్రాలలో అనేక పరిశోధనలు చేశాడు. తన పరిశోధన ముఖ్య లక్షణము ప్రయోగముల ద్వారా వివిధ భావనలను, వాస్తవాలను కనుగొనుటగా భావించాడు. ఆయన అభిరుచు లయిన అనువర్తిత భౌతిక శాస్త్రము, ఆర్థిక, ప్రాయోగిక సమస్యలు, మానసిక సంబంధమైన పరిశోధనలు, ఆయనను ఉన్నత వ్యక్తిగా నిలిపింది. ఆయన అనేక అవార్డులు, గౌరవాలను పొందాడు. ఆయన జీవితం ఒక అసాధారణ శాస్త్రీయ కృత్యాలలతో మమేకం అయింది.

సర్ విలియం క్రూక్స్ లండన్ లో 1832 జూన్ 17 లో జన్మించాడు. 1850 నుండి 1854 మధ్య కాలంలో ఆయన కళాశాలలో సహాయకునిగా పనిచేశాడు. అనతి కాలంలో ఆయన కర్బన రసాయన శాస్త్రంలో కాకుండా ఆయనకు ఇష్టమైన రంగంలో ఆయన గురువు విల్‌హెల్మ్ వోన్ హాఫ్మాన్ ప్రేరణతో ప్రవేశించాడు. ఆయన పరిశోధనల ఫలితంగా సెలెనియం యొక్క సంయోగ పదార్థములు కనుగొన బడ్డాయి. ఆయన మొదటి పరిశోధనా పత్రాలను 1851 లో ప్రచురించాడు. ఆయన ఆక్స్‌ఫర్డ్ లో రాడ్‌క్లిఫ్ అబ్జర్వేటరీ విభాగంలో 1854 లో, చెస్టర్ డియోసియన్ ట్రయినింగ్ కళాశాలలో 1855లో ఉపన్యాసకునిగా పనిచేశాడు. 1859 లో ఆయన కెమికల్ న్యూస్ అనే విజ్ఞానశాస్త్ర పత్రికను ప్రారంభించాడు. అనేక సంవత్సరాలు ఆ పత్రికలో వివిధ మార్పులు చేస్తూ నిర్వహించి అన్ని విజ్ఞాన శాస్త్ర జర్నల్స్ లో అగ్రగామిగా నిలిపాడు.



1861 లో క్రూక్స్ థాలియం అనే క్రొత్త మూలకాన్ని కనుగొన్నాడు. ఈ మూలకం వర్ణపటంలో ఆకుపచ్చని కాంతిని ఉద్గారం చేయుటను గమనించాడు. గ్రీకు భాషలో థల్లోస్ అంటే ఆకుపచ్చని ఉద్గారం అని అర్థము. అలా దానికి థాలియం అని నామకరణం చేశాడు. క్రూక్స్ 1871 లో అనే ప్రామాణిక గ్రంథాన్ని రచించాడు. ప్రముఖ శాస్త్రవేత్తలైన బున్సెన్, కిర్కాఫ్లు ప్రవేశపెట్టిన వర్ణపట విశ్లేషణ పద్ధతిని ఉపయోగించి క్రూక్స్ అత్యంత ఉత్సుకతతో పరిశోధనలు కొన సాగించాడు. థాలియంను వర్ణపట విశ్లేషణ సహాయంతో కనుగొన్నాడు. ఆ నూతన ఆవిష్కరణ ఆయనకు ఎనలేని కీర్తిని తెచ్చి తెచ్చింది. ఆయన 1863 లో రాయల్ సొసైటీకి ఫెలోగా ఎంపికయ్యాడు.

ఆయన క్రూక్స్ నాళంను అభివృద్ధి చేశాడు. తద్వారా ఋణధృవ కిరణాల ఆవిష్కరణ జరిగింది. ఆయన అనేక పరిశోధనా పత్రాలను వర్ణపట శాస్త్రం పై ప్రచురించాడు. అల్ప పీడనం వద్ద వాయువుల గుండా విద్యుత్ ను ప్రవహింపజేయు పరిశోధనలలో ఆయన అతి తక్కువ పీడనం వద్ద వాయువుల గుండా విద్యుత్ ను ప్రవహింప జేసినపుడు ఋణ ధృవం (కాథోడ్) నుండి కొన్ని కిరణాలు ఉద్గారమగు చున్నట్లు కనుగొన్నాడు. వాటికి "ఋణధృవ కిరణాలు" అని పిలిచాడు. యివి ప్రస్తుతం స్వేచ్ఛా ఎలక్ట్రాన్ల ప్రవాహంగా పిలువ బడు తున్నాయి. ప్రస్తుతం ఇవి కాథోడ్ కిరణ నాళాలలో ఉపయోగ పడుతున్నాయి. ఈ ఉదాహరణల నుండి ఆయన భౌతిక దృగ్విషయాలను అధ్యయనం చేయుటకు ఉపయోగపడే ఉత్సర్గ నాళాల తయారీలో ప్రసిద్ధి పొందాడు. 1879 లో ఆయన పదార్థం యొక్క స్థితులలో (ఘన, ద్రవ, వాయు) నాల్గవ స్థితి అయిన ప్లాస్మాను కనుగొనుటలో, ఆ స్థితిని గుర్తించుటలో మొదటి శాస్త్రవేత్తగా నిలచాడు. ఆయన కేంద్రక రేడియో ధార్మికతను అధ్యయనం చేయుటకు ఉపయోగించే పరికరం కనుగొన్నాడు.

క్రూక్స్ ఋణధృవ కిరణాలు లక్షణాలపై పరిశోధనలు చేశాడు. అవి ఋజుమార్గంలో ప్రయాణిస్తాయని, అవి వస్తువులపై పడినపుడు ప్రతిదీప్తిని కలుగ జేస్తాయని కనుగొన్నాడు. పదార్థంలో నాల్గవ స్థితి అయిన "ప్లాస్మా" స్థితిని ఆయన కనుగొన్నాడు. దానికి "రేడియంట్ మేటర్" అని పిలిచాడు. ఋణ ధృవ కిరణాలు అనేవి కొన్ని కణాల ప్రవాహమని నమ్మాడు. ఆ తర్వాత జె.జె.థామ్సన్ వాటిని కనుగొనడానికి భూమికను ఏర్పరచాడు. కాథోడ్ కిరణాలలో గల కణాలకు ఎలక్ట్రాన్ లుగా గుర్తించాడు. క్రూక్స్ చేసిన పరిశోధనల వల్ల భౌతిక, రసాయన శాస్త్రాలలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. దీని ఫలితంగా పరమాణువులో కొత్త కణాల ఆవిష్కరణకు మార్గం సుగమమైంది.

1880 తర్వాత క్రూక్స్ ప్రైవేటు ప్రయోగ శాలలో తన పరిశోధనలను చేశాడు. 1895 లో విలియం క్రూక్స్ హీలియం నమూనాను గుర్తించాడు. 1903 లో ఆయన తన దృష్టిని రేడియో ధార్మికత దృగ్విషయాలపై నిలిపాడు. యురేనియం –ఎ (తర్వాత ప్రొటాక్టీనియంగా పిలువ బడుతున్నది. యురేనియాన్ని రేడియో ధార్మిక పరివర్తన ఆధారంగా వేరుచేయ గలిగాడు. ఉత్తేజిత పరివర్తన ఆధారంగా యురేనియం నుండి రేడియో ధార్మిక విఘటనాన్ని గమనించాడు. అదే సమయంలో ఆయన రేడియో ధార్మిక పదార్థం నుండి వెలువడే "జూ-కణముల"ను కనుగొన్నాడు. ఈ కణాలు జింక్ సల్ఫైడ్ తెరను ప్రభావితం చేయుట గమనించాడు. క్రూక్స్ 1909 లో "డైమండ్స్" అనే చిన్న పుస్తకాన్ని రాశాడు. 1910 లో క్రూక్స్ "ఆర్డర్ ఆఫ్ మెరిట్"ను పొందాడు. ఆయన తన భార్య మరణానంతరం 2 సంవత్సరాల తర్వాత లండన్ లో 4 ఏప్రిల్ 1919 లో మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
-9440595494

# రోగనిరోధక శక్తికి రక్షాకవచం.. విటమిన్ సి

విటమిన్ సి, లేదా ఆస్కార్బిక్ ఆమ్లం, ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ మరియు అనేక శారీరక ప్రక్రియలకు అవసరమైన పోషకం. శరీరం దీనిని స్వంతంగా ఉత్పత్తి చేయలేదు కాబట్టి, మనం తీసుకునే ఆహారం ద్వారా లేదా సప్లిమెంట్ల ద్వారా దీనిని పొందాలి.

విటమిన్ సి యొక్క విస్తృత ప్రయోజనాలలో... రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడమే కాకుండా, వాటి పనితీరును కూడా మెరుగు పరుస్తుంది. ఇవి శరీరంలోకి ప్రవేశించే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడటానికి సహాయ పడతాయి. అంతే కాకుండా, విటమిన్ సి యాంటీబాడీల ఉత్పత్తికి కూడా తోడ్పడుతుంది, ఇవి ఇన్ఫెక్షన్లను గుర్తించి నాశనం చేస్తాయి.

కాలాజెన్ ఉత్పత్తిలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. కాలాజెన్ అనేది చర్మం, ఎముకలు, కండరాలు, రక్త నాళాలు, ఇతర కణ జాలాలను కలిపి ఉంచే ఒక ప్రోటీన్. గాయాలు త్వరగా మానడానికి మరియు కొత్త కణజాలం ఏర్పడటానికి ఇది చాలా అవసరం. విటమిన్ సి రక్తపోటును తగ్గించడంలో సహాయ పడుతుంది. రక్త నాళాల పనితీరును మెరుగు పరుస్తుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా కొంత పాత్ర పోషిస్తుంది, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ కావడం వల్ల, ఇది శరీరంలోని కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తుంది. ఈ ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక






ప్రతీ ఏటా ఏప్రిల్ 4న జాతీయ విటమిన్ సి దినోత్సవం జరుపు కుంటారు. ఈ దినోత్సవం ఆరోగ్యానికి విటమిన్ సి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేయడం, దాని ఆరోగ్య ప్రయోజనాలను ప్రచారం చేయడం లక్ష్యంగా ఏర్పాటైంది. విటమిన్ సి అనేది శరీరానికి అత్యవసరమైన పోషక పదార్థం, ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటం మరియు కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

వ్యాధులకు కారణ మవుతాయి. కొన్ని అధ్యయనాలు విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గుతుందని సూచిస్తున్నాయి.

విటమిన్ సి మెదడు పనితీరుకు కూడా అవసరం. ఇది న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తిలో పాల్గొంటుంది, ఇవి మానసిక స్థితి, అభిజ్ఞా పనితీరును ప్రభావితం చేస్తాయి. కొన్ని పరిశోధనలు విటమిన్ సి మానసిక ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక స్థితిని మెరుగు పరచడంలో సహాయ పడుతుందని సూచిస్తున్నాయి.

వయస్సు పెరిగే కొద్దీ వచ్చే కంటి సమస్యల్లో మచ్చల క్షీణత ఒకటి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లతో కలిసి, ఈ సమస్యను నివారించడంలో లేదా ఆలస్యం చేయడంలో సహాయ పడుతుంది.

కొన్ని అధ్యయనాలు విటమిన్ సి ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో సహాయ పడుతుందని సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలలో. ఇది శ్వాస నాళాల్లోని వాపును తగ్గించడంలో సహాయ పడుతుంది.

విటమిన్ సి లోపం వల్ల స్కర్వీ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే, స్వల్పకాలిక లోపం కూడా అలసట, బలహీనత, చిగుళ్ళ వాపు మరియు రక్తస్రావం, చర్మంపై దద్దుర్లు వంటి సమస్యలకు దారితీస్తుంది. ఆహారంలో తగినంత విటమిన్ సి లేకపోవడం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుంది, దీని వలన తరచుగా ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది.

విటమిన్ సి పుష్కలంగా లభించే ఆహారాలు చాలా ఉన్నాయి. నారింజ, నిమ్మ, ద్రాక్షపండు, బత్తాయి, బెర్రీలు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు, బ్రోకలీ, క్యాప్సికం (ముఖ్యంగా ఎరుపు మరియు పసుపు), బంగాళా దుంపలు, టమోటాలు, పాలకూర, క్యాబేజీ, కివి, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ.

విటమిన్ సి నీటిలో కరిగే విటమిన్ కాబట్టి, వంట చేసేటప్పుడు కొంత మొత్తం కోల్పోయే అవకాశం ఉంది. అందువల్ల, పండ్లను మరియు కూరగాయలను పచ్చిగా తినడం లేదా తక్కువ నీటిలో తక్కువ సమయం ఉడికించడం మంచిది.

జాతీయ విటమిన్ సి దినోత్సవం మన ఆరోగ్యానికి ఈ ముఖ్యమైన పోషకం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడం నుండి కణజాల మరమ్మత్తు వరకు అనేక కీలకమైన విధులను నిర్వహిస్తుంది. మన ఆహారంలో విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు మరియు కూరగాయలను చేర్చుకోవడం ద్వారా మనం ఆరోగ్యకరమైన మరియు శక్తివంతమైన జీవితాన్ని గడపవచ్చు. ఈ రోజున, విటమిన్ సి ప్రయోజనాలను గుర్తించి, మన రోజువారీ ఆహారంలో దానిని చేర్చుకోవడానికి ప్రయత్నిద్దాం.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్,
9440595494



# నేను క్రికెట్ ఆడటం వారికి నచ్చడం లేదు

## రహానే సంచలన వ్యాఖ్యలు!

**ఢిల్లీ:** ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు మరో ఓటమి ఎదురైంది. టోర్నీ మొదటి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిన కేకేఆర్.. రెండో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) చేతిలో ఓటమిని చవిచూసింది. ఎస్ఆర్‌హెచ్ నిర్దేశించిన 227 పరుగుల భారీ లక్ష్యంను ఛేదించే క్రమంలో కేకేఆర్ తడబడింది. నిర్ణీత ఓవర్లలో 161 పరుగులకే ఆలౌట్ అయి వరుసగా రెండో ఓటమిని మూటగట్టుకుంది. ఈ ఓటమితో కేకేఆర్ అభిమానులు నిరాశకు గురయ్యారు. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన కెప్టెన్ అజింక్య రహానే.. 10 బంతుల్లో 8 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరారు. కీలకమైన సమయంలో నెమ్మదిగా ఆడి తక్కువ పరుగులకే అవుట్ కావడంతో.. రహానే స్ట్రైక్‌రేట్‌పై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. ఆధునిక టీ20 ఫార్మాట్‌కు తగ్గట్లుగా రహానే ఆడలేకపోతున్నారనే వాదనలు వినిపించాయి. వాటిపై రహానే ఘాటుగా స్పందించాడు. తన సక్సెస్ చూడలేకనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారంటూ మండిపడ్డాడు. తాను క్రికెట్ ఆడటం కొందరికి నచ్చడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో జింక్స్ స్పందిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. 'నా స్ట్రైక్‌రేట్‌పై విమర్శలు చేసేవారికి అసలు క్రికెట్ గురించి తెలుసో లేదో అర్థం కావడం లేదు. బహుశా వారు సరిగ్గా మ్యాచ్‌లు చూడటం లేదేమో. లేదా నాపై ఏదైనా ప్రత్యేక అజెండాతో ఉన్నారేమో అనిపిస్తోంది. నా సక్సెస్ చూసి కొందరు అసూయ పడుతున్నారు. అందుకే నా ఆటను తక్కువ చేసి మాట్లాడుతున్నారు. కేవలం ఒక్క ఇన్నింగ్స్ ఫెయిల్యూర్‌ను బట్టి నా ఉద్దేశాలను తప్పుబట్టడం సరికాదు. నేను క్రికెట్ ఆడటం, విజయం సాధించడం వారికి నచ్చడం లేదు. బయట నా గురించి నెగెటివ్‌గా మాట్లాడుతున్నా సరే.. నాపై చర్చ జరుగుతున్నందుకు నేను సంతోషంగానే ఉన్నాను. వారిని ఏదైనా మాట్లాడుకోనివ్వండి' అని రహానే ఆవేదన వ్యక్తం చేశాడు.

# వైభవ్ సూర్యవంశీని చూసి నేర్చుకో పంత్..

## మైఖేల్ వాన్ సంచలన వ్యాఖ్యలు!

### రూ. 27 కోట్ల ఆటగాడిపై ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ విమర్శలు..

### టీమ్ ఇండియాలో చోటు దక్కాలంటే ఐపీఎల్‌లో చెలరేగాల్సిందే

**ఢిల్లీ:** ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ప్రదర్శనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అటు బ్యాటర్‌గా, ఇటు కెప్టెన్‌గా పంత్ తీవ్రంగా నిరాశపరుస్తున్న తరుణంలో ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పంత్ తన ఆటతీరును మార్చుకోవాలని, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తరహాలో దూకుడు ప్రదర్శించాలని సూచించారు. బుధవారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన పంత్, 9 బంతుల్లో కేవలం 7 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మెగా వేలంలో రూ. 27 కోట్లు పెట్టి కొనుగోలు చేసినప్పటికీ, పంత్ లక్నో జట్టును కనీసం ప్లే ఆఫ్స్‌కు కూడా చేర్చలేకపోయారని విమర్శలు వస్తున్నాయి. పంత్ నైపుణ్యంపై తనకు ఎటువంటి సందేహం లేదని, అతను ప్రపంచంలోని ఏ దేశానికైనా సులభంగా ప్రాతినిధ్యం వహించగల సామర్థ్యం ఉన్న ఆటగాడని వాన్ పేర్కొన్నారు. అయితే, టీమ్ ఇండియాలో చోటు దక్కించుకోవాలంటే మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంటుందని హెచ్చరించారు. ప్రస్తుతం భారత జట్టులో ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, జితేష్ శర్మ వంటి వికెట్ కీపర్ల నుంచి పంత్‌కు తీవ్రమైన పోటీ ఎదురవుతోందని గుర్తు చేశారు. జాతీయ జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలంటే పంత్ ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇవ్వాలని వాన్ అభిప్రాయపడ్డారు. "పంత్ తన బ్యాటింగ్ స్థానాన్ని మార్చుకోవాలి. ఓపెనర్‌గా కాకుండా మూడో స్థానంలో వచ్చి, వైభవ్ సూర్యవంశీలా బంతిని మైదానం బయటకు పంపే ప్రయత్నం చేయాలి. తాను 48 బంతుల్లోనే సెంచరీ చేయగలననే ఆత్మవిశ్వాసంతో ఆడాలి" అని సూచించారు. ఐపీఎల్ ముగిసేలోపు పంత్ తన ఫామ్ పుంజుకోకపోతే టీమ్ ఇండియా భవిష్యత్తు ప్రణాళికల్లో అతని స్థానం ప్రశ్నార్థకం అయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.






# చెపాక్ కోటలో పంజాబ్ 'పంజా'

## చెన్నైకి సొంత గడ్డపై షాక్!

- ఐపీఎల్ ఏడో మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ ఘన విజయం
- భారీ స్కోరును అవలీలగా ఛేదించిన పంజాబ్ బ్యాటర్లు
- మెరిసిన శ్రేయాస్ అయ్యర్, ప్రియాంశ్ ఆర్య
- వృథా అయిన ఆయుష్ మ్హాత్రే, శివమ్ దూబే శ్రమ



**చెన్నై:** ఎంఏ చిదంబరం (చెపాక్) స్టేడియం వేదికగా శుక్రవారం జరిగిన ఐపీఎల్ ఉత్కంఠభరిత పోరులో చెన్నై సూపర్ కింగ్స్ కు చేదు అనుభవం ఎదురైంది. భారీ స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ జట్టు ఐదు వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై 209 పరుగుల భారీ స్కోరు సాధించినా.. పంజాబ్ బ్యాటర్ల సమష్టి కృషితో ఆ లక్ష్యం చిన్నబోయింది. ఎనిమిది బంతులు మిగిలి ఉండగానే పంజాబ్ జట్టు విజయాన్ని ముద్దాడింది.

### చెన్నై ఇన్నింగ్స్ సాగిందిలా..

టాస్ గెలిచిన పంజాబ్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ కు దిగిన చెన్నై జట్టుకు ఆయుష్ మ్హాత్రే అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 43 బంతుల్లోనే 73 పరుగులు సాధించి పంజాబ్ బౌలర్లపై ఆధిపత్యం చెలాయించాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే తనదైన శైలిలో సిక్సర్లతో చెలరేగాడు. 27 బంతుల్లో 45 పరుగులతో అజేయంగా నిలిచాడు.



ఇన్నింగ్స్ చివర్లో సర్ఫరాజ్ ఖాన్ పూనకం వచ్చినట్లు ఆడాడు. కేవలం 12 బంతుల్లోనే 32 పరుగుల విధ్వంసకర ఇన్నింగ్స్ తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. దీంతో చెన్నై నిర్ణీత ఇరవై ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 209 పరుగుల భారీ స్కోరు సాధించింది. పంజాబ్ బౌలర్లలో విజయ్ కుమార్ వైశాక్ నాలుగు ఓవర్లలో 38 పరుగులిచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. యుజ్వేంద్ర చాహల్ మూడు ఓవర్లలో 21 పరుగులిచ్చి ఒక వికెట్ తీయగా, మార్కో జాన్సెన్ భారీగా పరుగులు (4 ఓవర్లలో 43) సమర్పించుకుని ఒక వికెట్ తో సరిపెట్టుకున్నాడు.

### లక్ష్య ఛేదనలో పంజాబ్ పంజా..

210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ ఏ దశలోనూ తడబడలేదు. ఓపెనర్ ప్రభ్ సిమ్రాన్ సింగ్ 34 బంతుల్లో 43 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు గట్టి పునాది వేశాడు. ఆ తర్వాత శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. 29 బంతుల్లోనే 50 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అయితే మ్యాచ్ ను పూర్తిగా పంజాబ్ వైపు తిప్పింది మాత్రం ప్రియాంశ్ ఆర్య. క్రీజులోకి రాగానే బౌండరీల వర్షం కురిపించిన ప్రియాంశ్.. కేవలం 11 బంతుల్లోనే 39 పరుగులు సాధించి చెన్నై బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఈ సుడిగాలి ఇన్నింగ్స్ తో పంజాబ్ పని మరింత సులువైంది. 18.4 ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయి 210 పరుగులు సాధించి ఘన విజయం సొంతం చేసుకుంది.

### తేలిపోయిన చెన్నై బౌలర్లు..


సొంత మైదానంలో భారీ స్కోరును కాపాడుకోవడంలో చెన్నై బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. పంజాబ్ బ్యాటర్లను కట్టడి చేయలేక చేతులెత్తేశారు. అన్షుల్ కాంబోజ్ 3.4 ఓవర్లలో 43 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. మ్యాట్ హెన్రీ ఏకంగా 54 పరుగులు సమర్పించుకుని రెండు వికెట్లు తీసుకున్నాడు. ఖలీల్ అహ్మద్ మూడు ఓవర్లలో 28 పరుగులిచ్చినా వికెట్ దక్కించుకోలేకపోయాడు. కచ్చితమైన లైన్ లెంగ్త్ తో బంతులు వేయకపోవడంతో పంజాబ్ సునాయాసంగా లక్ష్యాన్ని చేరుకుంది. ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ టోర్నీలో తమ ఆత్మవిశ్వాసాన్ని అమాంతం పెంచుకోగా, సొంత గడ్డపై అభిమానుల మధ్య ఓడిపోవడం చెన్నైకి తీవ్ర నిరాశను మిగిల్చింది. తదుపరి మ్యాచ్ లలో బౌలింగ్ విభాగంపై చెన్నై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఆ ఒక్క కారణంతోనే ముంబైని వదిలేశా..

### ఇంటర్వ్యూలో టెండూల్కర్ షాకింగ్ కామెంట్..!

**ముంబై :** ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో కొత్త జట్టుకు ఆడుతున్న ఆటగాళ్లలో అర్జున్ టెండూల్కర్ ఒకడు. దిగ్గజ క్రికెటర్ సచిన్ తనయుడిగా మనందరికీ సుపరిచితుడైన అర్జున్ ఈసారి తనకు మరిన్ని అవకాశాలు వస్తాయనే ఆశాభావంతో ఉన్నాడు. లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆడుతున్న ఈ పొడగరి ఆల్‌రౌండర్ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీని ఎందుకు వీడాల్సి వచ్చిందో చెప్పేశాడు. తాజాగా ఒక పాడ్‌కాస్ట్ షోలో మాట్లాడిన అర్జున్ బెంచ్ మీద ఉండడం ఇష్టం లేకనే ముంబైని వదిలేశానని చెప్పాడు. పంతొమ్మిదో సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కు ఆడుతున్న అర్జున్ టెండూల్కర్ ఈసారి తన ముద్ర వేయాలనుకుంటున్నాడు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన ఈ పొడగరి ఆల్‌రౌండర్ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీని వీడడానికి దారి తీసిన కారణాలను వెల్లడించాడు. శుభంకర్ మిశ్రా పాడ్‌కాస్ట్‌లో తన మనసులోని మాటల్ని, బాధను వెళ్లగక్కాడీ యంగ్‌స్టర్. 'ముంబై ఇండియన్స్ తరఫున మీరు కొన్ని మ్యాచ్‌లు ఆడారు. మీ స్వింగ్ కూడా బాగుంది. మీకు మరిన్ని అవకాశాలు వస్తామని ఊహించి ఉంటారు కదా? అని అడిగిన ప్రశ్నకు అర్జున్ ఏ ఆటగాడైనా సరే అలాగే అనుకుంటారు. ఎవరూ కూడా బెంచ్ మీద కూర్చోవాలని కోరుకోరు. అయితే.. అవకాశం వచ్చినప్పుడు బాగా కష్టపడి అద్భుత ప్రదర్శన చేయాల్సి ఉంటుంది' అని అర్జున్ తెలిపాడు. ఆది నుంచి వివాదాస్పదమవుతున్న ఇంప్యాక్ట్ ప్లేయర్ నిబంధనపై కూడా అర్జున్ తన



అభిప్రాయం పంచుకున్నాడు. ఆల్‌రౌండర్ అయినందున ఈ నియమాన్ని వ్యక్తిగతంగా తాను వ్యతిరేకిస్తానని అతడు అన్నాడు. 'ఏ ఫార్మాట్‌లోనైనా పదకొండు మందిని ఎంచుకొని ఆడాల్సి ఉంటుంది. కానీ, ఐపీఎల్‌లో ఇంప్యాక్ట్ ప్లేయర్ నియమం ఉంది. అంతర్జాతీయ టీ20ల్లో, ఇతర దేశాల లీగ్‌లో ఇంప్యాక్ట్ ప్లేయర్ నిబంధన లేదు. ఈ నియమంతో ఆల్‌రౌండర్లకు అవకాశాలు రావడం లేదు. కాబట్టి.. వ్యక్తిగతంగా నేను ఈ నియమాన్ని వ్యతిరేకిస్తాను' అని అర్జున్ వెల్లడించాడు.

### 5 మ్యాచుల్లో 3 వికెట్లు

తొలి మ్యాచ్‌లో తమ జట్టు ఓటమిపై స్పందించిన అతడు .. లక్నో మిడిలార్డర్ పటిష్ఠంగా ఉందని, టీర్నీలో తాము పుంజుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇప్పటివరకూ 5 ఐపీఎల్ మ్యాచుల్లో అర్జున్ 3 వికెట్లు తీశాడంతే. అతడి అత్యుత్తమ ప్రదర్శన.. 1/9.




# ఆది కొత్త సినిమా సైరాబాను

## క్లాప్ కొట్టిన నటుడు కిరణ్ అబ్బవరం


టాలీవుడ్ యంగ్ హీరో ఆది సాయికుమార్ సరికొత్త లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యారు. అన్ని హద్దులను చెరిపేసే ఒక అందమైన ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రానికి 'సైరాబాను' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. ఈ ప్రాజెక్ట్ శుక్రవారం అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. సినీ రంగానికి చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ముహూర్తపు సన్నివేశానికి యంగ్ హీరో కిరణ్ అబ్బవరం క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు రామ్ అబ్బరాజు మరియు సీనియర్ నటుడు సాయికుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ రచయిత కోన వెంకట్ మరియు జైన్స్ నాని చిత్ర స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు. ఇక ఈ మొదటి షాట్‌కు దర్శకుడు యోగి దర్శకత్వం వహించారు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, కృష్ణకాంత్ పరుచూరి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫణి క్రిష్ణ సిరికి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాంధవి శ్రీధర్ కథానాయికగా నటిస్తోంది. శేఖర్ చంద్ర సంగీతాన్ని అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రాఫర్‌గా మరియు ఛోటా కె. ప్రసాద్ ఎడిటర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈ ఫీల్ గుడ్ లవ్ స్టోరీ రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది.



## ఒత్తిడిని తట్టుకునే చిట్కాలతో..

పాత్రలో లీనమవడం ఎంత ముఖ్యమో, దానినుంచి బయటకు రావడం కూడా అంతే ముఖ్యం. షూటింగ్ ఒత్తిడి నుంచి బయటపడటానికి నేను కొన్ని చిన్నచిన్న అలవాట్లను చేసుకున్నాను. సంగీతం వినడం, కాసేపు ఒంటరిగా గడపడం, కుటుంబసభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడటం వంటివి నాకు ఉపశమనాన్ని ఇస్తాయని నటి శ్రీలీల తన అనుభవాలను పంచుకున్నారు. ఫ్రెండ్స్‌తో చిట్‌చాట్ చేయడం నాకు రిలీఫ్‌గా ఉంటుంది. నేను పని ఒత్తిడిని ఇంటికి తీసుకెళ్లకూడదని ప్రయత్నిస్తాను. ఒకవేళ పొరపాటున అలా జరిగినా, పైన చెప్పిన చిన్న చిన్న పద్ధతులు నన్ను మళ్లీ మామూలు స్థితికి తీసుకువస్తాయి. కొన్నిసార్లు పరిస్థితులకు అనుగుణంగా మనల్ని మనం సర్దుబాటు చేసుకుంటూ ముందుకుసాగడమే ఏకైక మార్గం అని శ్రీలీల తెలిపారు. ప్రస్తుతం శ్రీలీల కోలీవుడ్‌లో బిజీగా మారింది. 'పరాశక్తి'తో తమిళనాట అడుగుపెట్టిన ఆమె ధనుష్‌తో కలిసి 'డీ55' (వర్కింగ్ టైటిల్)లో నటిస్తోంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఇది రానుంది. దీనితో పాటు అనురాగ్ బసు దర్శకత్వంలో బాలీవుడ్ ఎంట్రీకి కూడా శ్రీలీల సిద్ధమవుతున్నారు.

## పాకెట్ నవల్ మూవీతో ఎంతో నేర్చుకున్నా




### నటి మాళవికా మోహనన్

ఒంటరితనం వల్ల తాను ఎంతో బాధ పడ్డానని నటి మాళవిక మోహనన్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా మార్చి నెల అనుభవాలను అభిమానులతో పంచుకున్న ఆమె ఈమేరకు పోస్ట్ పెట్టారు. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే.. త్యాగరాజన్ కుమారరాజ దర్శకత్వంలో 'పాకెట్ నవల్' కోసం వర్క్ చేయడం. అత్యుత్తమ దర్శకుల్లో ఆయన ఒకరని నిస్సందేహంగా చెప్పగలను. ఆయన మూవీ మేకింగ్ స్టైల్‌ను గమనించడం.. ఆయన మార్గదర్శకత్వంలో నటిగా నన్ను నేను మలుచుకోవడం.. కెరీర్‌పరంగా అదొక అద్భుతమైన సృజనాత్మక అనుభవం. షూటింగ్‌లో భాగంగా నెలలో చాలా రోజులు చెన్నైలోనే గడిపా. వర్క్ మంచిగానే ఉన్నప్పటికీ ఇంటికి అంతకాలం దూరంగా ఉండటం ఊహించిన దానికంటే ఎక్కువగా కుంగదీసింది. రోజంతా కష్టపడి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఒక్కదాన్నే ఉన్నాననే ఫీలింగ్ అంత సులభంగా తీసుకోలేకపోయా. నా కుటుంబసభ్యులు నన్ను చూడటానికి చెన్నై వచ్చినప్పుడు నాకెంతో ఉపశమనంగా అనిపించింది. చెన్నై, మహాబలిపురంలోని దేవాలయాలను సందర్శించా. ఇష్టమైన భోజనం చేశా. హాయిగా సమయాన్ని ఆస్వాదించా. కొన్ని రోజుల క్రితమే ముంబయికి తిరిగివచ్చా. ఇంటికి దూరంగా ఉన్నాననే భావన నుంచి బయటకు వచ్చేందుకు సాయంత్రం వేళల్లో పడవ ప్రయాణానికి వెళ్లేదానిని అని మాళవిక రాసుకొచ్చారు.




## ఓటీటీలోకి ఎస్ సరస్వతి మూవీ

ఓటీటీలోకి ఎస్ సరస్వతి మూవీ

వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన సైకలాజికల్ థ్రిల్లర్ 'ఎస్. సరస్వతి'. గత నెల మార్చి 6న థియేటర్లలో విడుదలై ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి అడుగుపెట్టింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాలో వరలక్ష్మితో పాటు ప్రకాశ్ రాజ్, ప్రియమణి, జీవా, మురళీ శర్మ, రావు రమేశ్, రాధికా శరత్‌కుమార్ వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. కథ విషయానికి వస్తే, లక్ష్మి అనే ఓ అనాథ మహిళ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ తన కూతురు 'ఎస్. సరస్వతి'ని ఎంతో ప్రేమగా పెంచుకుంటుంది. అయితే ఆగస్టు 15న తన కూతురిని స్కూల్లో దించి ఉద్యోగానికి వెళ్లిన లక్ష్మి.. ఆ తర్వాత తన కూతురు కనిపించడం లేదని, స్కూల్లోనే ఆమెపై అఘాయిత్యం జరిగిందని పోలీసులను ఆశ్రయిస్తుంది. పోలీసులు విచారించగా అసలు అలాంటి పాపే ఆ స్కూల్లో లేదని తేలడంతో కథ ఊహించని మలుపు తిరుగుతుంది. ఇంతకీ ఆ పాప ఏమైంది, లక్ష్మి చెబుతున్నది నిజమా లేక ఇదంతా ఆమె భ్రమా అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సస్పెన్స్ థ్రిల్లర్ సాగుతుంది. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన వారు ఇప్పుడు నేరుగా ప్రైమ్ వీడియోలో ఈ చిత్రాన్ని వీక్షించవచ్చు.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861